**సాంకేతిక నాణ్య ప్రయోగం :** తన కాలంలోని నాణ్యం వెల బంగారు మరియు వెండి ధరకు సరిపోయేటట్లు చేశాడు, 'దినార' అనే బంగారు మరియు 'అదలి' అనే వెండి నాణ్యాలను చెలామణిలోకి తెచ్చాడు. వీటిని కళాత్మకంగా తీర్చితిద్దలేదు. కొన్ని సంవత్సరాల తరువాత రాగి మరియు ఇత్తడి సాంకేతిక నాణ్యాలను చెలమణిలోకి తెచ్చాడు.

నాణ్యాలను ముంద్రిచే అధికారం ప్రభుత్వానికి సూత్రమే వుండలేదు, అందువల్ల ప్రజలంతా వీటిని ముంద్రించటం ప్రారంభమయింది, పరిపాలనలో అధిక ధరతో కూడిన ప్రయోగాలు, భీకర కరువుకాలం, రాజధానిని బదలాయించటంవల్ల ఖజానాపూర్తి ఖాలీ అయింది.

**ఢఖ్ఖన్ నీతి :** మహమ్మద్ బిన్ తుగ్లక్ దక్కన్‌లో గెలిచిన ప్రదేశాలను పరిపాలించాడు. హైదారాబాద్ సమీపానవున్న కాకతీయుల వరంగల్‌ను వశపరుచుకొని, హోయసళల రాజధాని ద్వారసముద్రంను ధ్వంసంచేశాడు. దక్షిణ భారతదేశంలోవున్న మదురై ప్రాంతాన్ని గెలుచుకొని దీన్ని పరిపాలించడానికి జలాలుద్దీన్‌హసన్‌షాను రాజ్య పాలకునిగా నియమించాడు ఈ విధంగా భారతదేశంలో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించిన, ఢిల్లి సుల్తానులలో మహమ్మద్ బిన్-తుగ్లక్ మొదటివాడు.

తుగ్లక్ దూరదృష్టి లేకుండా పెద్దసైన్యంను కుదించివేశాడు. దండయాత్రలు చేయకుండా సమయంను, అదే విధంగా ధనాన్ని ఖర్చుచేసి రాజ్యం క్షీణించేటట్లు చేసి అపార నష్టాన్ని అనుభవించాడు. ఇతను చివరి 11 సంవత్సరాల పరిపాలనలో దక్షిణ భారతదేశంలో 27 సార్లు తిరుగుబాట్లు నడిచి విజయనగం మరియు బహుమని రాజ్యాలు ఏర్పడటానికి కారణమయ్యాయి.

©KTBS Not to be republished

## తరువాతి తుగ్లక్‌లు :

మహమ్మద్ బిన్ తుగ్లక్ తరువాత వచ్చిన పిరోజ్ షా తుగ్లక్ కాలంలో అనేక ప్రజాహిత పనులు అమలులోకి వచ్చాయి. ప్రజలకు కరువులు సంభవించినప్పుడు, పన్నుని రద్దు చేశాడు. మహమ్మద్ బిన్ తుగ్లక్ పన్నులకు అలిసిపోయిన ప్రజలకి పరిహార ధనం కల్పించెను. సుమారు 20 పన్నులను రద్దుచేశాడు. ప్రవేటు గనుల మీద మరియు నీరావరి సౌలభ్యానికి పన్నులు వసూలు చేశాడు.

నగరం, మసీదు, మదరసాలు, ఆనకట్టలు కాలువలు నిర్మించాడు. ఇతను నిర్మించిన ప్రముఖ నగరాలలో జానపుర, ఫతేబాద్, హిస్సార, పిరోజాపుర మరియు పిరోజాబాద్, జానపురం ప్రసిద్ధ విద్యాకేంద్రం యాత్రికులకు ధర్మశాలలను నిర్మంచాడు.

## సయ్యద్ వంశం (క్రీ. శ. 1414-1451)

సుల్తాన్ రాజ్యపాలుడైన ఖజర్‌ఖాన్ సయ్యద్ ఢిల్లిని వశపరుచుకొని దో-అబ్-బియాన్ మరియు గ్వాలియర్‌లలో అధికారాన్ని స్థాపించి తిరుబాట్లను అనచివేసి శాంతి, సుస్థరతను మరియు భద్రతను కల్పించెను. మహమ్మద్ షా అల్లా-ఉద్-దీన్ మరియు అలం షా, ఈ సంతతి ప్రముఖ రాజులు అలం షాను బహలోలోధి ఓడించి సయ్యద్ వంశ పరిపాలనను అంతమొదించాడు.

## లోడి వంశం (క్రీ. శ. 1451-1526)

ఢిల్లి పరిపాలనలో చివరి సుల్తాన్ వంశం. బహులోల్ లోడి, సికిందర్‌లోడి మరియు ఇబ్రహింలోడి ఈ వంశం సుల్తానులు, సికిందర్‌లోడి, బిహార్, బెంగాల్, దొలపూర్ మరియు చందేరి ప్రదేశాలను వశపరుచుకొన్నాడు, డిల్లిలో శాంతి పరిస్థితులను నెలకొల్పాడు.

ఇతని తరువాత సైన్యాది కారియైన ఇబ్రహింలోడి అధ్యక్షుడైనాడు. భారతదేశం మీద దాడి చేయమని రాజ్యపాలకుడైన అలంఖాన్ మరియు దౌలత్ ఖన్ అఫ్ఘన్‌లను ఆజ్ఞాపించాడు. తరువాత బాబర్ భారతదేశం మీదదాడి చేసి సా.శ. 1526లో పాని పట్టుయుద్ధంలో ఇబ్రహింలోడిని ఓడించి, మొగలుల పరిపాలన ప్రారంభించాడు.

## ఢిల్లి సుల్తానుల సేవలు

**పరిపాలన పద్ధతి** : ఢిల్లి సుల్తానులు నిరంకుశ సైన్యంలో ముఖ్యమైన నాయకుడు మరియు న్యాయాదీశులు, సుల్తాన్ పరిపాలన ఖురానేలలో వుండే చట్టాలను చేసేవార, సర్దారులు, అమిరులు మరియు ఉలేమారులు పరిపాలనలో తమ ప్రభావాన్ని చూపించేవారు. కేంద్ర ప్రభుత్వ పరిపాలన, నిర్వహనకు సైన్య నిర్వహణకు విదేశాంగ సంస్థ, పత్ర వ్యవహార సంస్థ, దాన ధర్మ మరియ దత్త సంస్థలు ఉన్నప్పటికి వీటి విచారణకు మంత్రులు మరియు అధికారులు వుండేవారు. రాజ్యాన్ని అనేక ప్రాంతాలుగా విభజించారు. పరిపాలనలో శిక్‌దార్ అమిన్ మరియు చౌకిదారు ముఖ్యలు. గుత్త వసూలు, శాంతికాపాడుట, శిక్షణ ఇచ్చుట వీరి ప్రముఖ కర్తవ్యాలు.

©KTBS Not to be republished

సుల్తానుల కాలంలో ఖరాజ్ (భూమిపైపన్ను) జకాత్, ఉశ్రు, ఖమ్స్ (యుద్ధంలో జయించిన సంపదపై పన్ను) జిజియ, వారసుదారులు లేని ఆస్తి మీద పన్ను దిగుమతి పన్ను ఇంటిపన్ను మొదలైనవి. ఖజానాకు ప్రముఖమైన ఆదాయాలు, పన్ను వసూలు చేసే అధికారులు వుండేవారు. ఖాజీలు ప్రాంతాలలో మరియు పట్టణాలలో న్యాయ విషయంలో సుల్తానుకి సహాయం చేసేవారు.

**సామాజిక వ్యవస్థ** : సుల్తానుల పరిపాలనలో షియా మరియు హిందూ ప్రజలకు ధార్మిక నిర్బంధనలు వుండేవి ముస్లింలను సర్దారులనే ఉన్నత పదవులకు నియమించేవారు. సుల్తానుల పరిపాలనలో సహాయం చేయడానికి హిందూ పన్ను వసూలు చేసే అధికారులను నియమించుకునేవారు వాస్తుశిల్పిని కట్టడ నిర్మాణానికి నియమించుకున్నారు.

బానిస వ్యవస్థ వీరి కాలంలో బాగా పెరిగిపోయింది. యుద్ధఖైదీలను బానిసలుగా నియమించుకొనేవారు. రాజ భవనంలో అనేక మంది స్త్రీలు భానిసలుగా వుండేవారు. స్త్రీలకు తగిన స్థానమానం వుండేది కాదు. పరదా మరియు బాల్యవివాహ పద్ధతి అమలులో వుండేవి. ఉన్నత వర్గ మహిళలు లలితకళలలో పాల్గొనేవారు. గ్రామీణ మహిళలు వ్యవసాయం, గృహపనులలో నిమగ్నమై వుండేవారు.

**ఆర్థిక వ్యవస్థ** : అధిక పన్నుబారం ప్రజలమీద వుండేది. రవాణా మార్గం సరిగాలేనందు వల్ల అన్నిభాగాలలోను వ్యవసాయం ఒకే విధంగా వుండేది కాదు. వ్యవసాయం మూలం, ఢిల్లీలో సుల్తానులకు సొంత ఆదాయంకు ఖార్కానాలు వుండేవి బంగారం, వెండి, సామాగ్రీల తయారి, బట్టలు తయారి, రంగులు వేయటం మొదలగు పరిశ్రమలు వుండేవి.

**సాహిత్యం** : విదేశీ యాత్రికులు, చరితకారులు సుల్తానుల ఆస్తానంలో వుండేవారు. వీరి రచనలు అరబిక్, పర్షియన్ భాషలలో వుండేవి. మహమ్మద్ ఘజని ఆస్థానంలో అల్బరూని అనే ప్రసిద్ధ విద్వాంసుడు వుండేవాడు. ఇతడు తత్వజ్ఞాని, గణిత భూగోళ శాస్త్రజ్ఞుడు, సాహిత్యవేత్త, భారత సామాజిక, ఆర్థిక, ధార్మిక విషయాలు కలిగివున్న తారిక్ ఉల్-హింద్ అనే గ్రంథాన్ని రచించాడు. ఉత్బిఅనే విద్వాంసుడు అరబిక్ భాషలో తారిక్ -ఇ- యామిని హసన నిజామియు తాజల్ మాసిక అనే గ్రంథాన్ని రచించాడు. విన్హాజసిరాజు తబఖల్-ఈ-నాసిరి గ్రంథాన్ని రచించాడు అమిర్ ఖుస్రు అరు ప్రముఖ గ్రంథాలను రచించి, హిందూ-ముస్లిం సంస్కృతి గురించి సలహాలు ఇచ్చాడు. ఇతనిని భారతదేశ కోకిల అని పిలుస్తారు. జియాయుద్దీద్ రచనలలో తారిక్-ఇ-పరోజ్ ఝాయి పిరోజ్ తుగ్గక్ పుతుహాత్ -ఇ- పిరోజ్‌షాహి అనే గ్రంథాలు రచించాడు.

**కళలు-వాస్తుశిల్పం** : ఢిల్లీ సుల్తానులు భారతదేశంలో ఇండో-ఇస్లామిక్, అనే కొత్తశైలి వాస్తుశిల్పను పరిచయం చేశారు. స్తంభాలు, గుమ్మటలు మరియు మీనార్‌లు ఈ శైలి ముఖ్య లక్షణాలు. ఢిల్లీ సుల్తానులు కోట, మసీదు, రాజభవనం, సార్వజనిక కట్టడాలు, మదరాసాలు, ధర్మశాలలను నిర్మంచారు. ఇండో-ఇస్లామిక్ శైలికి ఉదాహరణ : ఢిల్లిలో ఖువత్-ఉల్-ఇస్లాం మసీదు కుతుబ్ మీనార్, అల్తైదర్వాజ జమైత్ ఖానా మసీదులు.

©KTBS Not to be republished



అలై దర్వాజా



కువత్-ఉల్-ఇస్లాం మసీదు

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. గుర్జార-ప్రతిహార రాజపుత్ర వంశ స్థాపకుడు ____________ .
2. పృథ్వీరాజ్ చౌహాన్ మొదటి తరైన్ యుద్ధంలో ____________ ను ఓడించాడు.
3. మహమ్మద్ ఘోరి ప్రముఖ సైన్యాధికారి ____________ .
4. ఢిల్లీ సుల్తానుల పరిపాలనలో మొదటి మహిళ ____________ .
5. ఖిల్జి వంశంలో ప్రసిద్ధరాజు ____________.
6. తుగ్లక్ కాలంలో రాజధానిని ఢిల్లీ నుంచి ____________ కి మార్చారు.

**II. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. రాజపుత్ర రాజులు సాహిత్యానికి చేసిన సేవను రాయండి.
2. ఇల్తుత్‌మిష్ పరిపాలన పద్ధతిని వివరించండి.
3. అల్లావుద్దీన్ ఖిల్జి పరిపాలన సంస్కరణలు రాయండి.
4. మహమ్మద్ బిన్ తుగ్లక్ జారికి తెచ్చిన పరిపాలన సంస్కరణలు ఏవి?
5. ఢిల్లీ సుల్తానుల కళలు-వాస్తుశిల్పానికి చేసిన సేవలేవి? ఉదాహరించండి.

**III. కార్యకలాపాలు**

1. భారతదేశ భూ పటంలో రాజపుత్ర రాజ్యాలను గుర్తించండి.
2. భారతదేశ పటంలో ఢిల్లీ సుల్తానులు గెలిచిన స్థలాలను గుర్తించండి.

**IV. ప్రణాళిక**

ఉపాధ్యాయుని మార్గదర్శనంలో సుల్తానుల స్మారకాలు గురించిన చిత్రాలు, సమాచారం సంగ్రహించి ఆల్బం తయారు చేయండి.

✵✵✵✵✵

# అధ్యాయం-3

# మత బోధకులు మరియు సంఘసంస్కర్తలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *భారతదేశ మత బోధకుల పరిచయం మరియు ప్రతిపాదించిన తత్వాలు, బోధనలు.*
- *శంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు బసవణ్ణల జీవన విధానము, బోధనాలు.*
- *ద్వైత, అద్వైత విశిష్టాద్వైత సిద్ధాంతాలు.*

సుమారు 19వ శతాబ్దం భారతదేశంలో అనేక జాతులు, సంప్రదాయాలు మరియు మూఢనమ్మకాలు వుండేవి. ప్రఖ్యాత భక్తి ఉద్యమకారులు, కాలనుగుణంగా సనాతన ధర్మమును తమతమ దృష్టికోణంలో వ్యాఖ్యానించారు. ఈ విధంగా భక్తి పంథం ఉదయించడానికి కారణమై ఎంది. ధర్మ సంస్కర్తలు భారతీయ ధార్మిక క్షేత్రాలలో వున్న తత్వ సంపదకు వాక్ స్వాతంత్ర్యంకు సాక్షి అయ్యారు. క్రీ.శ 9 నుండి 14 శతాబ్ది కాలంలో శంకరా చార్యులు, రామానుజాచార్యులు మధ్వాచారులు మరియు బసవేశ్వరుడు ధార్మిక సంస్కరణలను అమలు చేసారు.

**శ్రీ శంకరాచార్యులు-అద్వైతం**

శంకరాచార్యులు కేరళలోని కాలటి గ్రామంలో నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తల్లి దండ్రులు ఆర్యాంబ, శివగురులు. శంకరుని బుద్ధిశక్తి బాగా చురుకుతనం, తన ఏడవ సంవత్సరంలో అన్ని సూత్రాలను వల్లివేశాడు. గోవింద భగవత్పాదుల గురువు నుంచి వేద శాస్త్రాలు అధ్యయనం చేశాడు.


శ్రీ శంకరాచార్యులు

శంకరాచార్యులు ఉపనిషత్తులు మరియు బ్రహ్మసూత్రాలు అధ్యయనం చేసి అద్వైత సిద్ధాంతమును ప్రతి పాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం బ్రహ్మ ఒక్కడే సత్యం, మిగిలిన ప్రపంచం మిథ్యా రూపం మాత్రమే, జీవాత్మ పరమాత్మ వేరుకాదు రెండు ఒక్కటే అని చాటి చెప్పాడు.



©KTBS Not to be republished

ఈ ప్రపంచం మిథ్యా, మాయ బ్రహ్మ సూత్రం శాశ్వత సత్యం అంటాడు. జనులు అజ్ఞానులు వీరికి ప్రపంచం మాయ అని తెలియదు మరియు బ్రహ్మ సత్యం అని తెలియదు అందుకే జ్ఞాన మార్గం ద్వారా మనము ప్రపంచం మాయా అని తెలుసుకొని పరమ సత్యవాదుడైన బ్రహ్మ మనవాత్మను విలీనం అప్పుడే మనకు మోక్షం లభిస్తుంది. ఈ విధంగా శంకరాచార్యులు జ్ఞాన మార్గమును బోధించాడు.

జీవాత్మకు ప్రత్యేక అస్థిత్వం లేదు అని, నేనే బ్రహ్మ లేదా 'అహం బ్రహ్మోస్మి' అని వాదించాడు. బ్రహ్మ సత్యం ఇది నిర్గుణం దీనికి లక్షణాలు లేవు మరియు ఆకారము లేదు అని వాదించాడు.

**శ్రీ శంకరాచార్యులు రచించిన గ్రంథాలు** : శంకర భాష్యం, ఆనంద లహరి, సౌందర్యలహరి, శివానొద లహరి, వివేక చూడామణి, ప్రబుద్ధ సుధాకర మరియు దక్షిణామూర్తి స్తోత్రం ముఖ్యమైన గ్రంథాలను రచించిన శంకరుని, 'భజగోవిందం' స్తోత్రం అత్యంత జనప్రియమైంది.

శంకరాచార్యులు కాలినడకతో కన్యాకుమారి నుంచి కాశ్మీరు వరకు మొత్తం భారతదేశం అంత సంచరించి తన అద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించాడు. తన అద్వైత సిద్ధాంత ప్రచారానికి భారతదేశం నాల్గుదిక్కులలో ఐదు మఠాలను స్థాపించాడు. శంకరాచార్యులు భారతీయ చింతనకు కొత్త రూపం మరియు చైతన్యమును తెచ్చాడు.

**శంకరాచార్యులు స్థాపించిన పీఠాలు**

1. బదరినాథ్- జ్యోతిర్ మఠం, 2. ద్వారక - కాళికాపీఠం, 3. పురి- గోవర్ధన పీఠం
4. శృంగేరి -శారదాపీఠం, 5. కంచి-కామకోటి పీఠం

## శ్రీ రామానుజాచార్యులు - విశిష్టాద్వైతం


శ్రీ రామానుజాచార్యులు

శ్రీ రామానుజాచార్యులు చెన్నైకు దగ్గరలోని పెరంబదూర్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి కేసవ సోమయాజి, తల్లి కాంతిమతి. దక్షిణభారతదేశంలో ప్రసిద్ధ విద్యాకేంద్రమైన కంచిలో యాదవ ప్రకాశుని నేతృత్వంలో ఉపనిషత్తులు అధ్యయనం చేశాడు. నంతరం శ్రీరంగానిక వచ్చి అక్కడ మఠాదీసుడైనాడు.శైవధర్మంను అవలంబించే చోళరాజు రామానుజా చార్యునికి వేదిస్తు కష్టాలు పెట్టేవాడు. అప్పుడు కర్నాటక హోయసళలరాజు విష్ణువర్ధన్ ఇతనిని స్వాగతించాడు. మేలుకోటకుపోయి అక్కడ చెలువనారాయణ దేవాలయాన్ని కట్టించాడు.

శ్రీ రామానుజాచార్యులు జన సామాన్యులకు ముక్తి మార్గాన్ని చూపించడానికి అతిగా ఆసక్తి చూపెను. శ్రీరంగంలో నివాసముండే రామానుజాచార్యులు శాస్త్రాలు అధ్యయనం

©KTBS Not to be republished

చేసి, అనేక గ్రంథాలను రచించాడు. వేదాంత సంగ్రహ, వేదాంత సార, వేదాంత దీపిక, శ్రీ భాష్యం, తన మహత్వ పూర్ణ గ్రంథమైన 'గీతం' లో భక్తి తత్వానికి ప్రాధాన్యతనిచ్చాడు.

శ్రీ రామానుజాచార్యులు ప్రతిపాధించిన సిద్ధాంతమును 'విశిష్టాద్వైతం' అని మరియు 'శ్రీవైష్ణవమతం' అనిపిలుస్తారు ఇదే విధంగా ఇతని శిష్యులు 'శ్రీ వైష్ణవులైనారు'. రామానుజాచార్యులు జీవనం మరియు పకృతి బ్రహ్మ అదీనం ఆత్మ మరియు పరమాత్మ ఏక కాలంలో ఒక్కటయ్యేకి సాధ్యంలేదని అని చెప్పాడు. ముక్తికి భక్తి మరియు శరణాగతి (ప్రపత్తి) చాలాముఖ్యమైనవి. జాతివాదమును ఖండించిన రామానుజాచార్యులు భక్తి తత్వమును అన్ని జాతుల వారికి ఉపదేశించాడు. ఏ ఆశలేనప్పుడే భగవంతునికి శరణం కావాలి అని చెప్పాడు. రామానుజాచార్యులు భక్తి మార్గంతో మోక్షం పొందవచ్చు అని వాదించాడు.

ఉత్తర భారతానికి చెందిన సంత రమానంద, రాయిదాసలు రామానుజ సిద్ధాంతంతో ప్రభావితవైనారు. ఈ విధంగా ఉత్తర భారత దేశంలో భక్తి మార్గం వ్యాపించడానికి ఒక దారి అయింది. విజయనగర, తుళువ, అరవీడురాజులు శ్రీవైష్ణవ మతాన్ని అనుసరించారు.

**మీకిది తెలుసుండనీ :**

**దక్షిణ భారతదేశంలో కొన్ని ప్రముఖ శ్రీ వైష్ణవ మఠాలు**

| | |
|---|---|
| 1. యతిరాజమఠం | - మేలుకోటె మరియు శ్రీ పెరంబదూరు |
| 2. పరకాల (బ్రహ్మతంత్రం) మఠం | - మైసూరు |
| 3. అహోబిలం మఠం | - అహోబిలం (గుంటూరు - ఆంధ్ర ప్రదేశ్) |
| 4. అండవన్ మఠం | - శ్రీరంగం |
| 5. వామైమలై మఠం | - సుచీంద్రం |

## శ్రీ మధ్వాచార్యులు - ద్వైతం


శ్రీ మధ్వాచార్యులు

శ్రీ మద్వాచార్యులు కర్నాటకలో ఉడుపి సమీపానగల పాజక అనే గ్రామంలో జన్మించాడు. ఈయన మధ్వగేహభట్టు మరియు వేదవతిల కుమారుడు. విష్ణువు వీరి ఆరాధ్య దేవుడు. మధ్వాచారులు చిన్నతనంలోనె అప్రతిమ పాండిత్యమును పొంది వుండేవాడు. గురువు అచ్యుత పేక్షకుల దగ్గర వేద ఉపనిషత్తులు అభ్యాసము చేశాడు. ఇదే గురువు మధ్వాచారునికి సన్యాస దీక్షను ప్రసాధించాడు. విద్యాభ్యాసం చేసేటప్పుడే ఇతను స్వతంత్ర జ్ఞానశక్తిని అభివృద్ధి చేసుకొన్నాడు. ధర్మశాస్త్రవాద ప్రతి వాదసల్లో తనగురుమనే

©KTBS Not to be republished

ఓడించాడు. ఇతడు 'ద్వైత' సిద్ధాంతమును ప్రతిపాదించాడు. జీవ మరియు పరమాత్ముడు వేర్వేరు అనేది ద్వైత సిద్ధాంతం అర్థం.

మధ్వాచారులు తన సిద్ధాంత ప్రతిపాదనకు తీర్ద యాత్రలు చేసి అనేక ప్రదేశాలలో చర్చల్లో పాలుపంచుకున్నాడు. ద్వారక నుండి శ్రీ కృష్ణుని విగ్రహాన్ని తెచ్చి ఉడిపిలో ప్రతిష్టించాడు. శ్రీ కృష్ణుని పూజకు అష్ట మఠాలను స్థాపించాడు.

| **శ్రీ మధ్వాచార్యులు స్థాపించిన అష్ట మఠాలు** |
|---|
| 1. పలిమారు, 2. ఆదమారు, 3. కృష్ణాపుర, 4. పుత్తిగె, 5. శిరూరు, 6. సోదే, 7. కానేయూరు మరియు 8. పేజావర మఠాలు |

శ్రీ మధ్వాచారుని ప్రకారం ప్రపంచం మాయకాదు. దేవుడు ఎంత సత్యమో ఇది అంతే సత్యం. వీటిలో ఈశ్వరుడు మాత్రం స్వతంత్రుడు. మిగిలిన ప్రపంచం మిథ్య రూపం (భ్రమ) పరమాత్మనికి జీవులకు మర్య స్వామి-సేవకుడు సంబంధముంది. విష్ణువు లేదా నారాయనుడు ఒకడే సర్వోత్తముడు, విష్ణువును భక్తితో పూజించటంవల్ల ఆత్మోద్ధారం మరియు ముక్తి లభిస్తుంది.

**శ్రీ మధ్వాచారుని రచనలు :** గీతాభ్యాసం, తీతాతాత్పర్య నిర్ణయం, మహా భారత తాత్పర్య నిర్ణయం, విష్ణుతత్వ నిర్ణయం భాగవత తాత్పర్య నిర్ణయ, సూత్రబాహ్య, మాయావాదఖండన మొదలైనవి.

మధ్వాచార సిద్ధాంతమును ప్రచారం చేసిన ఇతని ముఖ్య శిష్యులు పద్మనాభ తీర్ధులు, నరహరి తీర్ధులు, విజయేంద్ర తీర్ధులు, వాదిరాజ తీర్ధులు.

## శ్రీ బసవేశ్వరుడు


శ్రీ బసవేశ్వరుడు

శ్రీ బసవేశ్వరుడు విజయాపురం జిల్లా బసవన బాగేవాడిలో మాదరస మరియు మాదలాంబికె పుత్రుడు, సంస్కృతము మరియు కన్నడ భాషను నేర్చుకొని ఉపదేశాలిచ్చాడు. అనంతరం కూడల సంగమానికి పోయాడు. అక్కడ శైవగురువుల సన్నిదిలో లింగదీక్షను తీసుకొని ధ్యాన సాధన చేశాడు ఇతను వీరశైవమతమును అనుసరించాడు. తన కార్యదీక్షతో కలచూరి రాజైసబిజ్జళుని కోశాధికారిగా వుండేవాడు. ఇదే కాలంలో తన ధార్మిక, సామాజిక ఉద్యమును బసవణ్ణ మంగళ వాడేలో ఆరంభించాడు.

బసవణ్ణ శివునికి శరణం అయ్యి, జాతిభేదమును చేయరాదు. పరిశుద్ధభక్తి శివున్ని చేరె నిజమైన మార్గము అని ప్రతిపాదించాడు. ప్రతి ఒక్క మనిషి కష్టించి తినాలి చిన్న పెద్ద లేడావుండరాదు.

©KTBS Not to be republished

సామాజిక స్వావలంబన ''కాయక'', తత్వమును ప్రతిపాదించాడు. బసవేశ్వరుని ఉద్దేశ్యం ప్రజలు కష్టించి పనిచేసి సంస్కృతి అభివృద్ధి చేసుకోవాలి ''కాయకవే కైలాస'', అని ప్రచారం చేశాడు. ఈ తత్వమును అమలు చేయడానికి ప్రయత్నించాడు.

> **మీకిది తెలుసా?**
>
> బసవణ్ణ ఒక వచనంలో ఈ విధంగా తెలియ చేశాడు ప్రతి యొక్క వ్యక్తికి అతని స్థాన-మాన పేదరికం - సిరితనం, జాతి-లింగం ఏవైనా శివుని కృపకు మరియు మొక్షంకు అర్హుడు. అది అందిరికి సాధ్యమే ఎందుకంటే శివుడు మన హృదయంలో వున్నాడు.

బసవేశ్వరుడు బీదర్ జిల్లా బసవ కళ్యాణంలో ''అనుభవ మంటప'' అనే పేరున ఒక చరణ ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించాడు. జాతి మరియు లింగ భేదం లేకుండా సామాజిక ఆర్థిక మరియు ధార్మిక సమస్యలను చర్చించాడు. స్త్రీల స్వాతంత్ర్యం సమానతను ప్రతిపాదించాడు. విషయాలను వచనల రూపంలో సమాజానికి తెలియచేశాడు. ఈ వచన ఉద్యమంలో జాతి బేధం లేకుండా వీరి అనుచరులు ఒకటై ప్రచారం చేశారు. వీరిలో ప్రముఖులు అల్లమప్రభు, అక్క మహాదేవి, సిద్ధారామ, మొలిగె మారయ్య, అంబిగర చౌడయ్య మడివాళ మాచయ్య, మాదార చిన్నయ్య, హరళయ్య కిన్నరి బొమ్మయ్య. వచన కారులు తమ వచనలలో మానవీయ మౌల్యములు ప్రధానంగా చెబుతూ వీరశైవ మతాన్ని ఆచరించారు. ప్రజలు నైతిక మరియు పరిశుద్ధ జీవనానికి మహత్వంను ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఉదార జీవనాన్ని అలవర్చుకోవాలి అని చెప్పారు.

విశ్వలోవున్న మానవులు అందరూ సమానం పుట్టుకతో ఎవరు అస్పృశ్యులు కారు. వీరి ఆచార విచారం నడ-నుడి గలతో మాత్రం అస్పృశ్యులు అవుతారు అని వచనల ద్వారా తెలియచేశాడు. అనేక వచనల ద్వారా వచనకారులు సమాజంలో ఆచరణలోవున్న లోపదోషమును ఎత్తిచూపి పరిష్కరించే ప్రయత్నం చేసేవారు. ఈ వచనోధ్యమ్యంతో కులభేదాలు లేకుండా వారి అనుచరులు కలిసియుండేవారు. వారిలో ప్రముఖులు అల్లమప్రభు, అక్క మహాదేవి, సిద్ధారామ, మొలిగె మారయ్య, అంబిగర చౌడయ్య మడివాళ మాచయ్య, మాదార చిన్నయ్య, హరళయ్య కిన్నరి బొమ్మయ్య మరియు ఇంకా చాలామంది ఉన్నారు. మొత్తానికి సమానత్వ ఆశయాలను సిద్ధాంతంగా పెట్టుకున్న శ్రీ బసవైశ్వరుడు మరియు వచనకారుల సమాజం, సంస్కృతి మరియు సాహిత్యానికి అపారమైన సేవ చేశారు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. శ్రీ శంకరాచార్యులు కేరళలోని ______________ లో జన్మించాడు
2. ప్రపంచం మాయ, బ్రహ్మమాత్రం సత్యం అని ప్రతి పాదించిన వారు ______________
3. ద్వైత సిద్ధాంత ప్రతిపాదకుడు ______________

**II. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. అద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించినది ఎవరు?
2. రామానుజాచార్యుడు ప్రతిపాదించిన సిద్ధాంతం ఏది? ఆయన మతాన్ని ఏమని పిలుస్తారు?
3. రామానుజా చార్యుడు రచించిన గ్రంథాలు ఏవి?
4. మధ్వాచారులు ప్రతిపాదించిన తత్వాలేవి?
5. బసవేశ్వరుని 'కాయక' తత్వం గురించి వ్రాయండి.
6. అనుభవ మంటపాన్ని ఎవరు ప్రారంభించారు ? దీని ఉద్దేశ్యమేమి?
7. శ్రీ శంకరాచార్యులు రచ్చించిన గ్రంథాల పేర్లు రాయండి.

**III. కార్యాచరణాలు.**

1. వచనలను సంగ్రహించి ఒక గ్రూపులో రాసి వ్యాఖ్యానించండి.
2. బసవన్న లాటి ఇతర వచనకారుల చిత్రాలను సంగ్రహించండి.
3. వచనల గాయన పోటిని ఏర్పరచండి.

**IV. కార్యయోజనాలు.**

1. ఉపాధ్యాయుని సహాయంతో ద్వైత మరియు సిద్ధాంతం తత్వాల గురించి వ్యాసాన్ని రాయండి.
2. స్థానికంగానున్న వచనకారులను పాఠశాలకు ఆహ్వానించి వివిధ వచనలను వాచనం చేయించండి.

©KTBS
Not to be republished

# అధ్యాయం-4

# విజయనగర మరియు బహమని సామ్రాజ్యం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *విజయనగర మరియు బహమని సామ్రాజ్యం స్థాపన*
- *విజయనగర మరియు బహమని సామ్రాజ్యాలను పరిపాలించిన రాజవంశాలు*
- *శ్రీకృష్ణ దేవరాయల సాధనలు మరియు సేవలు*
- *విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు*
- *బహమని సామ్రాజ్య సాంస్కృతిక సాధనలు*

భారతదేశ చరిత్రలో విజయనగర సామ్రాజ్య స్థాపన ఒక మహత్తరమైన సంఘటన. దక్షిణ భారతదేశంలో దేవగిరి యాదవులు, వరంగల్ కాకతీయులు, మధుర పాండ్యులు, ద్వార సముద్ర హోయ్సళులు మరియు తంజాపురి చోళురు మొదలగు రాజకుటుంబాలన్ని అల్లా ఉద్దీన్ ఖిల్జీ దాడులకు నశించాయి. దీని పరిణామంగా అన్ని చోట్ల రాజకీయ అస్థిరత, అరాచకత్వం మత కలహాలు, భయందోళనలు కనబడ్డాయి. ఇలాంటి సన్నివేశాలు (సందర్భాలు) విజయనగర సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాయి.

హరిహర-బుక్క రాయలు అనే అన్నదమ్ములు సా.శ. 1336 లో తుంగభద్రా నది దక్షిణ తీరాన విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. హంపి విజయనగర సమ్రాజ్యానికి రాజధాని.

**విజయనగర సామ్రాజ్యంను పరిపాలించిన నాలుగు రాజవంశాలు**

సంగమ | సాళువ | తుళువ | అరవీడు

సంగమ వంశంలో (సా.శ. 1336-1486) ఒకటవ హరిహర, బుక్కరాయ, రెండవ హరిహర మరియు ప్రౌడదేవరాయలు ప్రసిద్ధి చెందిన రాజులు మొదటి హరిహర రాయలు కొండల మధ్య కొత్త రాజధానిని అభివృద్ధి చేసాడు.

©KTBS Not to be republished

## బుక్కరాయలు

మదురై సుల్తానును పదవీచ్యుత్తిన్ని చేసి బుక్కరాయ పుత్రుడు కంపణ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. ఈ దిగ్విజయాన్ని గూర్చి గంగాదేవి రచించిన " మధురవిజయం", అనే సంస్కృత గ్రంథంలో చాలా విషయాలు వివరించ బడ్డాయి. కొండవేటి రెడ్డి రాజులను ఓడించి పెనుకొండ ప్రాంతాన్ని బుక్కరాయలు విజయనగర చేర్చాడు. బుక్కరాయలు జైనుల, శ్రీవైష్ణవుల మధ్య ఏర్పడిన మత కలహాల్ని పరిష్కరించి సర్వమత సమాత్వసత్వ ధర్మాన్ని పాటించాడని శ్రావణ బెళగొళ శాసనము తెలుపుతుంది. రాజధానిలో కోటను కట్టించి, దేవాలయాలను నిర్మించి వ్యవసాయపనులకు ఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చాడు. చైనా దేశ మింగ్ వంశ ఆస్థానానికి బుక్కరాయలు రాయబారిని పంపించాడు.

## రెండవ హరిహరరాయలు

బుక్కరాయల కుమారుడు రెండవ హరిహర రాయలు 27 సంవత్సరాల పరిపాలనకాలంలో విశాల విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించాడు. కర్నూల్, నెల్లూరు కోటలను వశపరుచుకొన్నాడు. బహమని సుల్తాన్ మజాహిద్ చనిపోయిన తరువాత ఇతడు రాజ్యాంను గోవానుండి కొంకణ తీరం ఉత్తరానికి విస్తరించాడు. కృష్ణానది ఉత్తరానవున్న పాంగళ కోటను 1398లో వశపరుచుకొన్నాడు.

**మీకిది తెలుసుండనీ**

వేదాలభాష్యా లేఖనం హరిహర కాలంలో పూర్తి అయింది అందుకే "వైదిక మార్గ స్థాపనాచార్య" అని హరిహరరాయలకు బిరుదు. తన సామ్రాజ్యంలోని 26 ప్రముఖ నగరాలలో సంతలను ఏర్పాటుచేశాడు.

**మీకిది తెలుసా?**

నికోలకొంతి అనే ఇటలి యాత్రికుడు విజయనగరానికి వచ్చి విజయనగరం గురించి వర్ణించాడు. రాజధాని చుట్టూ 60 కిలో మీటర్ల వరకు విస్తరించివుందని తెలిపాడు.

## రెండవ దేవరాయలు (ప్రౌఢదేవరాయలు)

సంగమవంశంలో మిక్కిలి ఖ్యాతిచెందినరాజు, ఇతనుని 'గజ బేటకార' అనే బిరుదు ధరించాడు, రెండవ దేవరాయలు ఒరిస్సాలోని గజపతి కపిలేంద్రను ఓడించి కొండవీడును స్వాధీనం చేసుకొన్నాడు. గెలుసుకొన్నాడు. సరిహద్దు ప్రదేశాలలో వున్న నాయకులను ఓడించి ఈశాన్య సరిహద్దును కృష్ణానది వరకు విస్తరించాడు తరువాత కేరళను వశపరచుకొని కేరళ శ్రీలంకలనుంచి కప్ప కానుకలను వసూలు చేశాడు. దీనితో "దక్షిణాపథ చక్రవర్తి", అని పించుకొన్నాడు, ఈ విజయాలవల్ల విజయనగర సామ్రాజ్యం సింహళ సరిహద్దు నుంచి కలబురగి వరకు మరియు తెలంగాణ, మలబార్ తీరానికి విస్తరించుకొన్నాడు.

సంప్రదాయక శత్రువులైన బహమని అహమద్ షాను, విజయాపురం వరకు తరుముకొని పోయి ముదగళ్ మరియు బంకాపురంను తన అధీనంలోకి తెచ్చుకొన్నాడు.

**మీకిది తెలుసుండనీ**

వర్షియా దేశరాయబారి అబ్దుల్ రజాక్ సా.శ. 1443 ఏప్రిల్ చివరిలో విజయనగర రాజధానిలోవుండి దీని వైభవంతో ప్రభావతం చెంది అతబయ "విజయనగరంలాంటి నగరమును కన్నుతో చూడలేదు చెవితోవినలేదు" ఎందుకంటే దీనికి సరితూగే పట్టణంను ప్రపంచంలోనే కనపడలేదని చెప్పాడు.

©KTBS Not to be republished

రెండవ దేవరాయల దళపతియైన లక్కణ్ణదండే శుడు నౌకాయానం చేపట్టడంలో విజయవంతుడైనాడు.

ఇతను పరమత సహనం కలవాడు. రాజధానిలో మసీదును నిర్మించాడు. జైన మరియు వైష్ణవ దేవాలయాలను నిర్మించాడు. స్వయంగా కవి అయిన ఈయన ఆస్థానంలో సంస్కృతకవి డిండిమభట్టు మరియు కన్నడ కవి లక్కణ దండేశుడు వుండేవారు దేవరాయల కాలంలో వీరశైవ సంప్రదాయం మరియు సాహిత్య పునరుజ్జీవనం చెందెను. సా.శ. 1446 లో రెండవ దేవరాయల మరణాంతర వచ్చిన రాజులు బలహీనులు దీనివల్ల సంగమవంశ పరిపాలన అంతమైంది.



రాజముద్ర

## శ్రీకృష్ణదేవరాయలు (సా.శ. 1509-1529)

తుళువ వంశంలో నరసనాయకుడు మరియు రెండవ భార్య నాగలాంచికల కుమారుడైన శ్రీ కృష్ణదేవరాయలు మిక్కిచి శ్రేష్టమైన వాడు. ఇతడు విజయనగర చక్రవర్తులలో మికిలి ఖ్యాతి గడించాడు. ఇతని పరిపాలన కాలంలో విజయనగర సామ్రాజ్యం పరాకాష్టకు చేరుకుంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అశోకుడు, సముద్రగుప్తుడు, హర్షవర్ధనుడు, మొదలైన వారి సరసన నిలువదగ్గిన శ్రీకృష్ణదేవరాయలు ఇతను 20. సం. రాలు పరిపాలన గావించాడు. శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలనకు వచ్చాక రాజ్యలోపల బయట అనేక సమస్యలను ఎదుర్కోన్నాడు. క్రొత్త జలమార్గాల ద్వార వచ్చిన యురోపియనులు స్థాపరాలను స్థాపించడం ప్రారంభించారు. ఉత్తర భారతదేశంలోవున్న మొఘలలు, బహమని రాజ్యంలోవున్న ఐదు షాహి రాజ్యాల సుల్తానులు శ్రీకృష్ణదేవరాయలకు విరుద్ధంగా తిరుగుబాటు చేశారు. దీనితోపాటు ఉమ్మత్తూరు మరియు ఒరిస్సా రాజులు విజయనగరం మీద పగ సాధిస్తూవుండేవారు.



శ్రీ కృష్ణదేవరాయలు

## శ్రీకృష్ణదేవరాయల సైనిక సాధనలు

చరిత్ర కారుడు రాబర్ట్ స్యుయెల్ వెల్ చెప్పినట్లుగా శ్రీకృష్ణదేవరాయలు ఎనలేని పరాక్రమశాలి, చతురంగ బలాలను నడిపించే మహాదండనాయకుడు, రాజకీయ నిపుణుడు అన్నియుద్ధాలలో గెలిచి దక్షిణంలో విజయనగర సామ్రాజ్యంను విస్తరించాడు. శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిశక్తుడయ్యేనాటికి ఆంతరిక కలహాల వలన విజయనగర చట్టాలు-సువ్యవస్థ క్షీణించింది. సా.శ. 1510 నుండి 1521 వరకుగల పరిపాలన ధీర్ఘకాలపు ముట్టడి, యుద్ధాలు మరియు విజయాలతో నిండింది. సుమారు

©KTBS Not to be republished

14 ముఖ్య యుద్ధాలు చేపట్టినాడు. అవి బహమని, బిజాపుర ఆదిల్ షాహీలు, అహ్మద్ నగర నిజాం షాహి, గోల్కొండ కుతుబ్ షాహి, ఒరిస్సాకు చెందిన గజపతి మరియు పాళెగార్లతో జరిగింది. 1509 లో యూసుఫ్ ఆదిల్ షాహి ఇతర శాషి వంశాలతో ఒకటిగా విజయనగరం మీద యుద్ధం ప్రకటించాడు. యుద్ధంలో బీజాపూర్ ఆదిల్ షాహి మరణించాడు. ఆ సమయంలో శ్రీ కృష్ణదేవరాయలు రాయచూరు దో అబ్ ను వశపరచుకున్నారు. దానికితోడు శ్రీకృష్ణదేవరాయలు బంధనంలో ఉన్న మహమ్మద్ శాహీని విడుదల చేసి బహమని రాజును చేశాడు. అందువలన 'యవన రాజ్య ప్రతిష్ఠాపనాచార్యుడు' అను బిరుదు పొందాడు. ఆ యుద్ధాలు ఇదివరకే పతన దిశలోనున్న బహమనీయుల శక్తిని సంపూర్ణంగా నాశనం చేశాయి. తరువాత సామంతుడు గంగరాయలకు వ్యతిరేకంగా ఆక్రమణ చేపట్టాడు. ఈ భాగాన్ని శ్రీరంగ పట్టణం ప్రాంతంలో చేర్చబడింది.

శ్రీకృష్ణ దేవరాయలు చేపట్టిన దండయాత్రలలో ఒరిస్సాకు చెందిన గణపతితో చేసిన యుద్ధ ముఖ్యమైనది. ఈ యుద్ధం 1512 నుండి 1518 వరకు సుదీర్ఘకాలం జరిగింది. కొండవీడు, విజయవాడ మరియు కొండపల్లిలను వశపరచుకున్నాడు. అవి ఒరిస్సాలోని గణపతి ప్రతాపరుద్రుని దక్షిణ భాగాలు. ఒడిశాకు చెందిన గణపతి శరణాగతుడై తన కూతురిని శ్రీకృష్ణ దేవరాయలకు ఇచ్చి వివాహం చేశాడు. బీజాపూర్‌కు చెందిన ఇస్మాయిల్ ఆదిల్ షా క్రీ.శ 1520లో రాయచూరును వశపరచుకున్నాడు. రాయచూరు కొరకు విజయనగరం బీజాపూర్ సుల్తానుల మధ్య ఘోర యుద్ధం జరిగింది. పోర్చుగీసువారు విజయనగరానికి సహాయం చేశారు. గతంలో పోర్చుగీసువారు గోవాను వశపరచుకోవడానికి శ్రీకృష్ణదేవరాయుల సహకారం ఇచ్చాడు. యుద్ధంలో రాయచూరు శ్రీకృష్ణదేవరాయుల వశం అయింది. అతని పాలనలో విజయనగరం ఉత్తరంలో గోదావరి మరియు కృష్ణా నదులు, తూర్పున బంగాళా ఖాతం, పశ్చిమంలో అరేబియా సముద్రం మరియు దక్షిణంలో హిందూ మహా సముద్రం వరకు వ్యాపించింది.




Not to be republished ©KTBS

శ్రీకృష్ణదేవరాయలు యుద్ధ నైపుణ్యంతో పాటు మంచి పరిపాలన దక్షుడు. రాజ్య పరిపాలన విషయంలో ఇతనికి వున్న వ్యవహారిక జ్ఞానమును గురించి రచించిన ''అముక్త మాల్యద'' అనే తెలుగు గ్రంథం తెలుపుతుంది. వ్యవసాయాన్ని విస్తరించడానికి నీటి సౌకర్యంను కల్పించాడు. పోర్చుగీసుల స్నేహంతో విదేశీ వ్యాపారాన్ని పెంచుకొన్నాడు. వివాహాల మీద వున్న పన్నును రద్దు చేశాడు. కళసాహిత్యం మరియు ధార్మిక శ్రేష్ఠ పోషకుడైవుండేవాడు. ఇతని ఆస్థానంలో అష్టదిగ్గజాలు అనే తెలుగుభాష కవులుండేవారు. స్వయముగా కవియైన కృష్ణదేవరాయలు ''జాంబవతి కళ్యాణం'', అనే నాటకంను సంస్కృత భాషలో రచించాడు. అల్లసానిపెద్దన, నందితిమ్మన, దూర్జటి, తెనాలిరామకృష్ణుడు మొదలైన తెలుగు కవులుండేవారు.

> **కార్యాచరణం**
>
> తెనాలిరామకృష్ణుని బుద్ధికి తెలివికి సంబంధించిన కథలు చదవండి.

శ్రీకృష్ణదేవరాయలు హంపిలో కృష్ణదేవాలయంను కట్టించాడు. ఇతను తనకాలంలో అనేక దేవాలయాలతో పాటు హంపి విరూపాక్షదేవాలయం, మహారంగ మంటపాన్ని నిర్మించాడు. అన్ని మతాలవారు ఇతని కాలంలో ధార్మిక స్వాతంత్ర్యం పొందివుండేవారని పోర్చుగీసు రాయబారి పాయెస్ మరియు బర్బోస తెలిపారు. ఇతని ఘనత మరియు సామర్థ్యంను కీర్తించారు.

## విజయనగర సామ్రాజ్యం పతనం

శ్రీకృష్ణదేవరాయల తరువాత అచ్యుతరాయలు మరియు సదాశివరాయలు పరిపాలించారు. కృష్ణదేరాయల అల్లుడు అరవీడు వంశ రఅమరాయలు పరిపాలనను నియంత్రించారు. రామరాయలు తన 23 సంవత్సరాల పరిపాలనలో చేసిన యుద్ధాలు సామ్రాజ్య గౌరవమును పెంచినప్పటికి ఇది విజయనగరానికి అనేక శత్రువులను సృష్టించడానికి కారణమయింది.

> **మీకిది తెలుసుండని**
>
> విజయనగర సామ్రాజ్యంలో పెనుకొండ, చంద్రగిరి, తిరువాడి (తిరువాంకూరు) ముళువాయి (ముళుబాగిలు) సొంతళిగె (శివమొగ్గ ప్రదేశ) మరియు మంగళూరు ప్రముఖ ప్రాంతాలు.

దక్కన్ సుల్తాను రాజ్యాలు అప్పుడప్పుడు చేసే దాడులకు ప్రతీకారంగా రామరాయలు విజయాపురం (బీజాపూర్) మరియు గోల్కొండ, ప్రదేశాలను వశపరుచుకోవటం యుద్ధానికి దారి తీసింది. విజయనగర సామ్రాజ్యాభివృద్ధి సమృద్ధితో కూడిన సంపదలపై పగ, ద్వేషాలు పెంచుకొన్న దక్కన్ సుల్తానులు మతం పేరుతో (ద్వేషాలు, కలహాలు, మరచి) తమ రాజకీయ భిన్నాభిప్రాయాలను మరచి ఏకమయ్యారు.

సా.శ. 1565లో నాల్గు రాజ్యాలు ఏకమై విజయనగరం మీద దాడిచేశాయి. ఈ యుద్ధంలో రామరాయల సైన్యం ఓడిపోయి పతనం చెందింది. విజయం సాధించిన దక్కన్ సుల్తానుల సైన్యాలు విజయోత్సాహంతో సిరిసంపదలతో కూడిన విజయనగర సంపదను కొల్లగొట్టారు. దీంతో సామ్రాజ్య రాజధాని హంపి నాశనమై వైభవాన్ని కోల్పోయింది. తరువాత పెనుకొండ, చంద్రగిరి చివరికి నఅల్లూరులో అరవీడు పరిపాలన సా.శ. 1646 వరకు కొనసాగింది. కర్నాటకలో మైసూరు, కెళది, చిత్రదుర్గ మొదలైన విజయనగర సామంతులైన మాండలికులు స్వతంత్రులైనారు.

©KTBS Not to be republished

## విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు

**పరిపాలన** : విజయనగర సామ్రాజ్య పరిపాలన వంశ పార్యంపరంగా కొనసాగింది రాజులు తన పెద్దకుమారున్నే మండలాధికారిగా నియమించేవారు. వికేంద్రీకృత అధికారము ప్రభలమైన కేంద్ర పరిపాలనను పొంది వుండేవారు. మంత్రిమండలి, సైన్యప్రభుత్వ. మండలాధికారి లేదా రాజు ఒక నాయకుడు లేదా పాలేగాళ్ళకు సైనిక సహాయ పద్ధతి ప్రకారం ఒక షరత్తులో భూమిని ఇచ్చేవారు. నాయకులు రాజ్య మండల గ్రామ పరిపాలనను ఇదే మాదిరిగా విభజించేవారు. తిమ్మ మహాప్రధాన మంత్రిగా వుండేవారు. సామ్రాజ్యం రాజ్య, నాడు మరియు గ్రామ పరిపాలన ప్రాంతాలుగా వుండేది.

రాజు న్యాయ విచారంలో పూర్తి అధికారంను పొందివుండేవాడు. ప్రాంతాలలో ప్రాంతీయ అధికారి న్యాయ తీర్మానం చేసేవాడు. శిక్షలు కఠినంగావుండేవి. గ్రామ పరిపాలన చివరిగా వుండి గ్రామల్లో గ్రామసభలే గ్రామపరిపాలన నిర్వహించుచుండేవి. కరణం మనసబు, తలారిగ్రామపరిపాలనలో సహాయ పడేవారు. నాడుకు నాడగౌడ పట్టణానికి పట్టణస్వామి పరిపాలన నడిపేవారు.

విజయనగరం సమర్థవంతమైనసైన్యమును పొందివుండేది. అందులో వివిధ భాగాలు కలిగివుండి రిజర్వుడు సైన్యం, సామంతుల సైన్యం, చక్రవర్తుల అంగరక్షకుల గుంపు మొదలైనవివుండేవి. సైన్యం మూడుభాగాలుగా విభజించివుండేది. పదాతి దళం, అశ్వదళం, గజదళం మరియు పిరగులు సైన్యంలో ప్రముఖ భాగాలు. క్రీ.శ 1368 నుంచి యుద్ధంలో ఫిరంగుల ఉపయోగం ఆరంభమయింది. బృహత్ ఆకార (పెద్ద) ఏనుగులు వుండేవి. అరబ్ దేశాల గుర్రాలు విజయనగర సైన్యంలో మిక్కిలి ఆకర్షణీయంగా వుండేవి. సైన్యంలో నౌకాదళం వుండేది. అన్ని రకాల జాతులవారు సైన్యంలో చేరి గౌరవస్థానం పొందేవారు కాపు నాయకులు అనే జాతులవారు పాలేగాండ్రుగా వుండేవారు. విజయనగర కాలంలో యుద్ధంలో ప్రముఖపాత్ర వహించేవి.

**మీకిది తెలిసుండనీ**

**విదేశి పర్యాటకులు**

విజయనగర సామ్రాజ్య కాలం గురించి తెలుసుకోవడానికి విదేశి పర్యాటకుల కథనాలు ముఖ్యావై ఎనాయి. ఆ కాలంలో అసంఖ్యాకమైన పర్యాటకులు విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించారు. ఆ పర్యాటకుల కథనాలు సంస్కృతి సమకాలీన ఇతర రాజవంశాల గురించి వివరాలిస్తాయి. విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన ప్రముఖ పర్యాటకులు-ఒకటవ హరిహర రాయలు ఐబన్ బతూత (మొరాకొ), ప్రౌఢదేవరాయలు-నికొలో-డి- కొంతి (వెనిషియా), అబ్దుల్ రజాక్ (పర్షియా) , నికిటన్ (రష్యా), 2వ నరసింహుడు -లోడెవికొ డి వర్బిమా (ఇటలి), శ్రీకృష్ణదేవరాయలు- బార్బోసా (పోర్చుగీస్), డొమింగో పయాజ్ (పోర్చుగీస్) శ్రీ అచ్యుత దేవరాయలు- న్యూనిచ్ (పోర్చుగీస్), రక్కస తంగడి యుద్ధానంతరం సీజర్ ఫ్రెడ్రిక్ (వెనిస్) , ఒకటవ రాజా వెంకట మరణానంతరం బ్యారడన్ (ఇంగ్లాండు) మొదలగువారు. వారిలో ఐరోపావారే ఎక్కువగా ఉండటానికి కారణం యూరప్ నుండి వ్యాపారం కొరకు తూర్పు దేశాలకు జలమార్గాలు కనుగొనబడింది. దానితోపాటు క్రమేణ అరబ్బుల ఆధీనంలోని విదేశి వ్యాపారం పోర్చుగీసు వారి వశమవుతూ సాగింది.

©KTBS Not to be republished

**సామాజిక వ్యవస్థ :** సమాజం చతుర్విధ వర్ణాలతో కూడి వుండేది. చాలాజాతులు వారి వృత్తులునుయ ఆధారంగా చేసుకొని ప్రసిద్ధచెంది వుండేవారు. కమ్మ, కంసాలి, కంచరనాడు, వండ్రంగి, తాహీపనివాడు, సాలేవాడు, తోళ్ళను పదును చేయువారు మొదలైన అసంఖ్యాకులుగా వుండేవారు. బాల్యవివాహాలు, సతిసహగమనం, దేవాదాసీ పద్ధతులుండేవి. సామాన్యంగా ఒకే భార్యతో కూడిన (ఏకపత్నిత్వం) పద్ధతి వాడుకో వున్నను రాజులు, ధనికులు పెక్కు బార్యలు పొందివుండేవారు. స్త్రీలు గౌరవ స్థానాన్ని పొందివుండేవారు. విజయనగరంలో స్త్రీ జట్టీలు (కుస్తీ), రాజభవనానికి అంగరక్షకులుగా స్త్రీలను నియమించేవారు. స్త్రీలు వ్యాపార వ్యవహారల్లోను ఎక్కువ సంఖ్యలో పాల్గొనేవారు. దసరా పండగ సమయంలో రాజాశ్రయంలో మిక్కిలి వైభవంగాజరిపేవారు. సంగీత కచేరీలు, దృత్యములు జన ప్రియానందాన్ని కల్గించేవి.

**కార్యాచరణం**

ఇప్పుడు మైసూరు దసరా మరియు అప్పటి విజయనగర సామ్రాజ్య కాలంలోని దసరా పండుగను పోల్చి చూడండి.

**ఆర్థిక వ్యవస్థ :** విజయనగరం ఆర్థికంగా చాలా సుభిక్షంగా వుండేది. భూమిపై పన్ను రాజ్యం ప్రముఖ ఆదాయము, వ్యవసాయ దారులు తమ ఉత్పత్తిలో నాల్గువవంతు (¼) రూపంలో చెల్లించేవారు, వృత్తి పన్ను, ఇంటిపన్ను, రోడ్డుపన్ను, సంత పన్ను వాణిజ్యపన్ను, ఎగుమతి మరియు దిగుమతి పన్ను సామంతులు నుంచి వచ్చే కప్పకానుకలు రాజ్యానికి వచ్చే ఇతర ఆదాయ మార్గాలు, వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిది. సంవత్సరంలో రెండు పంటలు పండించేవారు. జొన్న, రాగి, సజ్జలు, గోధుమలు, అనస, పెసులు, ఉద్దులు, కంది, నువ్వులు, వేరుశెనగ, పత్తి, చెరకు ముఖ్యపంటలు విజయనగర రాజులు, బావులు చెరువులు నిర్మించి వ్యవసాయం, నీటిపారుదలకు ప్రోత్సహాన్నిచ్చారు. వీరికాలంలో, గేణి, గుత్తిగే, సిద్దఅయ, వర మరియు గడి అనే ఐదు రకాల వ్యవసాయ పద్ధతులు వుండేవి.

**మీకిది తెలిసుండనీ**

- *హొన్నమ్మ అనే ఆమె 2వ దేవరాయలు ఆస్థానంలో వరదిగారరుగా వుండేవారు.*
- *విజయనగర కాలంలో అత్యంత జనప్రియక్రీడ, కుస్తి, హరియక్క అనేవారు. ఆ కాలంలో ప్రఖ్యాత మహిళ కుస్తీయోధురాలు.*

విజయనగర సామ్రాజ్యంలో పరిశ్రమలు మరియు వాణిజ్య క్షేత్రాలలో అత్యంత ప్రగతిని సాధించి వుండేవి. మిరియాలు, లవంగాల, ఏలక్కి మొదలైన మసాల పదార్థాలు, పెట్లుప్పు, ఇనుము, వజ్రాలు , కండచెక్కెర, కస్తూరి, శ్రీగంధం, సుగంధ ద్రవ్యాలు మైలైన వస్తువులను ఎగుమతి చేసేవారు. బట్టనేసే పరిశ్రమ ఉండేది. బంగారు నగర, వెండి బిళ్ళ రాగి నాణెం పైసలు మరియు కాసులు చలామణిలోవుండేవి.

**కార్యాచరణం**

వెనుకటి కాలంనాటి డబ్బు, కానుకలు, నాణెములు లేదా వాటి చిత్రాలు సేకరించండి.

**మీకిది తెలుసుండనీ**

అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని వజ్రకరూర్ వజ్రకరూర్ వజ్రాల కేంద్రంగా వుండేది. క్యాలికట్‌లో సముద్రపు ముత్యాలు దొరికేవి. భట్కళ ప్రదేశం ఇనుముకు ప్రసిద్ధి. పుకాట్‌లో గులాబిపూల సుగందద్రవ్యం తయారు చేసేవారు. విజయనగరరాజధానిలో రోజు ఇఁక సంతనడిచేదని పోర్చుగీసు యాత్రికుడు పేస్ చెప్పాడు, విరూపాక్ష కృష్ణ పాన్ సుపారి, వరదరాజమ్మ, అచ్యుత, విఠల మరియు మల్యవంత అని ఏడు ప్రసిద్ధ చెందిన వ్యాపార కేంద్రాలు.



©KTBS Not to be republished

**మీకిది తెలిసుండనీ**

బంకాపురం, భట్కళ, గోవా, శివనసముద్రం, రాయచూరు, కంచి, చిదంబరం, మధుర, రామేశ్వరాలు ఆ కాలపు ముఖ్య వ్యాపార కేంద్రాలు. విదేశి వ్యాపారం ఉత్తమంగా ఉండేది. జావా, సుమాత్రా, బోర్నియా, చైనా, అరేబియా, పర్షియా, తూర్పు ఆఫ్రికా, అబినేనియా, పోర్చుగల్, దేశాలతో మఖ్యంగా వ్యాపార లేవాదేవాలు జరుగుచుండేవి. గోవా, చౌల. హొన్నావర, బారకూరు, మంగళూరు, నీతేశ్వరం, భట్కళ, కల్లికోట, మచలీపట్టణం, విశాఖపట్టణం వారి ప్రధాన బడరేవులు. విదేశాలకు దుస్తులు, బియ్యం, ఇనుము, రాతిఉప్పు, చక్కెర మరియు మసాలా పదార్థాలు ఎగుమతి అయ్యేవి. గుర్రాలు, ఏనుగులు, ముత్యాలు, రాగి పగడాలు, పాదరసం, సింధూరం, చైనాసిల్క్ మరియు వెల్వెట్ దుస్తులు మఖ్యంగా దిగుమతి చేసుకునేవారు.

భట్కళ, హొన్నావర, మంగళూరు, విజయనగర ప్రముఖ ఓడరేవులు, అరబ్, చైనా, పోర్చుగల్ మొదలైన విదేశీవ్యాపారులు సామ్రాజ్యంతో సంబంధం పొంది వుండేవారు.

**మతసమన్వయం**: విజయనగరం అన్నిమతాలకు ప్రోతాహమిచ్చి కీర్తిని పొందింది. శ్రీవైష్ణవ మరియు జైన మతాచారులు తమ తమ మతాభిప్రాయాలను మరిచి, పరస్పరం గౌరవించుకొనే వాతావరణం వుండేది. విజయనగర సామ్రాజ్య అరంభరాజులు శైవ మరియు వీరశైవ పోషకులుగా వుండేవారు. తరువాత వైష్ణవ మత పోషకులుగా మారారు.

**మీకిది తెలుసుండనీ**

క్రైస్త యాదులు మహమ్మదీయులు, హిందువులు, ఎవరైన నిరంతరంగా ఈ రాజ్యంలో నివశించవచ్చు బర్బోసా, విదేశయాత్రికుడు.

విజయనగరంలో ముస్లింలకు మసీదులను, విజయనగరరాజలు నిర్మించడం జరిగింది, పోర్చిగీసులతో వ్యాపార సంబంధాన్ని అభివృద్ధి చేసుకొన్న క్రైస్తవ మతానికి ప్రోత్సాహమిచ్చి చర్చులు కట్టడానికి అనుమతి నిచ్చారు.

**సాహిత్యం** : సామ్రాజ్యంలోవున్న శాంతి సువ్యవస్థ, ఆర్థిక ప్రగతి పరిణామం చెందడంతో సాహిత్యం వేగంగా అభివృద్ధి చెందింది. కన్నడ, సంస్కృతం, తెలుగు మరియు తమిళ భాషా సాహిత్య రచనలు చేశారు.

రత్నాకరవర్ణి అనే జైనకవి రచించిన "భరతేశ వైభవ", చామరసుడు రచించిన "ప్రభులింగలీల", కుమారవ్యాసుని "గదుగిన భారతం" కన్నడలో మహాకావ్యం గావుండేవి. భీమకని, పాల్కురిసోమనాధుని తెలుగురచన "బసవ పురాణం"ను కన్నడంలో రచించాడు. వీరశైవ వచనముల సంకలనం "శూన్య సంపాదన" రచించబడింది. లక్కణ దండేశుని "శివతత్వచింతామణి" ఇవే కాక కన్నడంలో మానవ వైద్యశాస్త్ర పశువైద్యం, కావ్యశాస్త్రం, జోతిష్య, పాకశాస్త్రం రచించారు. పురందరదాస, కనకదాస, శ్రీపాదరాయలు, వ్యాసరాయలు దాస సాహిత్యమును శ్రీమంతం చేశారు. కనకదాసుని రచనలలో "మోహన తరంగిణి", "నళచరిత్ర", "హరిభక్తసార" మరియు "రామదాస చరిత్ర" ముఖ్యమైనవి.

సంస్కృతంలో విద్యారణ్యుడు "శంకర విజయం " మరియు "సర్వ దర్శన సంగ్రహం" రచించాడు. ఇతని సోదరుడైన నారాయణ చార్యుడు "వేదార్ధప్రకాశ", అవే వేదభాష్య ఆయుర్వేద సూధానిది, పురుషార్ధ సుధానిధి మొదలైన రచనలు చేశాడు. కొపన రాయన గురించి గంగా దేవి

©KTBS Not to be republished

“మధుర విజయం”, అనే గ్రంథాన్ని రచించింది. ఇది కంపన దండయాత్రను అక్కడవున్న పవిత్ర స్థలాల వర్ణణను తెలియచేస్తుంది.

రెండవ దేవరాయల ఆస్థాన కవియైన శ్రీనాథుడు కవి చక్రవర్తి అనే బిరుదును పొందాడు. శ్రీ కృష్ణదేవరాయల కాలంలో అష్టదిగ్గజాలు అనే ప్రసిద్ధ కవులుండేవారు అల్లసాని పెద్దన “మనుచరిత్ర” తున్నభ “పారిజాతాపహరణం”, తెనాలి రామకృష్ణుడు, “ఉభటారాధ్యచరిత్రం”, ప్రముఖ గ్రంథాలు.

తమిళ కవులైన పరంజ్యోతియార్, వీరరాఘువర్, మమడల పురుష, జ్ఞాన ప్రకాశ హరిహర మైదలైన వారు కృష్ణదేవరాయల ఆస్థానంలో వుండేవారు. పరంజ్యోతియర్ కవి “తిరువళయాడల్ పురాణం” గ్రంథాన్ని రచించాడు. విజయనగర కాలంలో సంస్కృత కన్నడ తెలుగు, తమిళం భాషలకు ప్రోత్సాహమిచ్చారు.

## కళలు మరియు వాస్తుశిల్పం

విజయనగరరాజులు కళా మరియు వాస్తుశిల్ప క్షేత్రంలో చేసిన సాధన చిరస్మరణీయమైనది. అందుకే ఈ చక్రవర్తులను వాసతు కళామహాన్ పోషకులు అని పిలుస్తారు. వీరికాలంలో దేవాలయ రాజభవనం కోట గోపురాలు, మహామంటపాలు, సార్వజనిక కట్టడాలు, చెరువు కట్టలు, కాలువలు ఆనకట్టలు మొదలైన కట్టడాలు.

**కార్యాచరణం**

హంపియాత్ర చేపట్టి అక్కడవున్న దేవాలయాలు మరియు కట్టడాల గురించి వివరాలు సేకరించండి.

**విజయనగర కళా వైశిష్ట్యములు :** విజయనగర రాజులు చాలుక్య చోళ మరియు హొయ్సళ వాస్తుశైలిని అనుసరించారు. వీరిశైలి ప్రధాన లక్షణమేమంటే అనేక స్తంభాల గల వరసలతో కూడిన విశాల సభా మంటపాలు. లేదా కళ్యాణ మంటపాలు, దేవాలయాలపై ఎత్తైనగోపురాలు (రాయగోపురాలు) కల్గివుంటాయి. పత్రాకృతిక మాసులు మరియు మంటపాది వుండేవి. ఈ కళలో అలంకారము కన్నా భవ్యత, రుద్రము, గంభీర భావనలకు ఎక్కువ ప్రముఖ్యతనిచ్చారు. వీరు కట్టడాలకు గట్టి కణ శిల రాతిని ఉపయోగించారు.

## ప్రముఖ దేవాలయాలు

వీరికాలంలో నిర్మించిన దేవాలయాలను, హంపి, శృంగేరి, తిరుపతి, కంచి, లేపాక్షి, కార్కళ మూడబిద్వరె, బట్కళ, చిదంబరం, కాళహస్తి, నంది, శ్రీశైల్యం, కోలార్ మొదలైన ప్రదేశాలలో చూడవచ్చు.

శృంగేరిలోవున్న విద్యాశంకర దేవాలయము, విజయనగర కాల ఆరంభ దేవాలయాలలో ప్రముఖవైనవి. ఈ దేవాలయాల విన్యాసము భారతదేశంలోనే అపూర్వ ఆదర్శ దేవాలయం, విజయనగర కాలంలో అత్యంత ప్రచీన హంపిలోని విరూపాక్ష దేవాలయం. విశాలమైన ప్రాంగణమును కలిగి, సొగసుగా చెక్కబడిన స్తంభాలు ఎంతో అపురూపంగావున్నాయి.

©KTBS Not to be republished



విజయవిఠల దేవాలయం



హంపి విరూపాక్ష దేవాలయం

హంపిలో వుండే విజయవిఠల దేవాలయం శృంగారమయంగ కళాత్మకతకు పేరుపొందింది. సప్తస్వరాలు వినిపించే స్తంభాలు, విశాలమైన కళ్యాణమంటపాలు, రాతితో చేసిన రథం ఈ దేవాలయ సౌందర్యాన్ని పెంచుతాయి.



రాతిరథం

శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన మహానవమి దిబ్బలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతూ వుండేవి. రాజాధానికి దూరంలో వుండే ప్రాంతాలరాజులు మండలా దీనులు, చక్రవర్తి అజ్ఞ మేరకు వచ్చి దేరేవారని, పర్షియా రాయభారి అబ్దుల్ రజాక్ చాలా వివరించాడు కమల్ మహాల్, గజశాల, రాణి స్నానగృహం ఇండో-ముస్లిం శైలిలో వుండే ఉత్తమ కట్టడాలు వున్నాయి. లక్ష్మినరసింహ, కడలేకాళు గణేశ, సాసువే కాళు గణేశ, ఉద్దాన వీరభద్రుని శిల్పాలు ఆకర్షణీయంగా వున్నాయి. విజయనగర హంపికోట భద్రమైన 7 వరుసలతో కూడివుండేది. ప్రస్తుతం 4 వరుసలు వున్నాయి.

**సంగీతం నృత్యం :** విజయనగర రాజులు లలిత కళలైన సంగీతం, నృత్యం, నాటకం, యక్షగాన కళలను పోషించారు. కళాకారులకు రాజభవనం మరియు దేవాలయాలలో గౌరవం వుండేది. పురందరదాసు, కనకదాసు తమ కీర్తనల ద్వారా, కర్ణాటక సంగీతానికి సేవచేసారు. నర్తకీయులు సర్వాలంకారంతో భూషితమై దేవాలయ మరియు రాజభవనాల్లో నృత్యం ప్రదర్శనలు ఇచ్చేవారు.

**మీకిది తెలుసుండనీ**

వీరు కట్టించిన దేవాలయాలు కట్టడాలు, నిర్మించిన ప్రతిమలును చూసిన ప్రఖ్యాత చరిత్రకారుడు పర్సీబ్రౌన్ విజయనగర వాస్తుశిల్పం శైలిని "ద్రావిడ శైలి శేష్ట రూపం అని వర్ణించాడు."

©KTBS Not to be republished

### విజయనగర సామ్రాజ్యం అంతం

విజయనగర సామ్రాజ్య చరిత్రలో సా.శ. 1565 లో జరిగిన రక్కస-తంగడి యుద్ధం అత్యంత నిర్ణాయక యుద్ధాలలో ఒకటి. అది విస్తారమైన సామ్రాజ్యాన్ని మూల గుంపు చేసి, దక్షిణ భారతదేశ రాజకీయ చిత్రణాన్ని మార్చేసింది. శ్రీకృష్ణదేవరాయల మరణానంతరం అధికారం కొరకు ఆంతరిక ఘర్షణలు జరిగాయి. తరువాత చక్రవర్తి అచ్చుత దేవరాయల మరణం మరొకసారి అధికారం కొరకు ఆంతరిక యుద్ధానికి దారి కల్పించింది. సదా శివరాయలు పట్టాభిషేకానికి వచ్చిననూ పరిపాలన అతని అల్లుడు శ్రీరామరాయల చేతిలో ఉండేది. శ్రీరామరాయలు తన పాలనలో చేపట్టిన యుదాలు సామ్రాజ్య విస్తరణ పెరిగినప్పుటికీ చాలామంది శత్రువులను యుద్ధాలు సామ్రాజ్య విస్తరణ పెరిగనప్పటికీ చాలామంది శత్రువులను సృష్టించింది. శ్రీరామరాయల నియమాలు దఖ్ఖన్ సుల్తానులను ఐక్యపరచింది.

## బహమని రాజ్యం

సా.శ. 14వ శతాబ్దంలో కనిపించిన మరొక మార్పే రాజ్యం బహమని రాజ్యం. బహమని సామ్రాజ్యంను సా.శ. 1347 లో అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమన్‌షా స్థాపించాడు. సా.శ. 1347 నుండి 1686 వరకు బహమని మరియు శాహి వంశాలు పరిపాలన చేశాయి ఈ వంశాల్లో ఒకటవ ఇబ్రాహిం అదిల్‌షా, రెండవ మహమ్మద్‌షా, పిరోజ్‌షా, యూసఫ్ అదిల్ ఖాన్. 2వ ఇబ్రహిం అదిల్‌షా, ప్రముఖులు, అల్లావుద్దీన్ హసన్ గంగు బహమన్‌షా పుత్రుడు. మహమ్మద్ షా కలబురగి (గుల్బర్గా) లో ప్రఖ్యాత చెందిన విశాలమైన జామియ మసీదును సా.శ. 1367లో కట్టించాడు. ఇతని తరువాత పిరోజ్‌షా ఫిరోజాబాద్ అనే కొత్త రాజధానిని కట్టించాడు. నక్షత్ర వీక్షణాలయని రచించాడు. ఇతడు మంచి విద్వాంసుడు.

**మహమ్మద్ గవాన్ (సా.శ. 1411-1481)** : సా.శ. 1347 నుంచి సా.శ. 1426 వరకు కలబురగి బహమనిల రాజధానిగా వుండేది. గవాన్ బహమని రాజ్యానికి నిష్టావంతుడైవుండి, నిస్వార్థంతో సేవచేశాడు. బహమని రాజ్యానికి మహమ్మద్ గవాన్ ప్రధానిగా వుండి రాజ్యమును ఉన్నత శిఖరానికి తీసుకొని పోయాడు. కైరోనగరంలో ఇస్లాం ధర్మశాస్త్రం, నాయయశాస్త్రం చదివి, అరబ్బీ, పారశీక భాషలలో పాండిత్యాన్ని సంపాదించాడు. బహమని సుల్తానులు అయిన హుమాయూన్, నిజాంషా మరియు మూడో మహమ్మద్‌షా కాలంలో మంత్రిగా ప్రధానమంత్రిగా సేవచేశాడు. ఇతను తన ద్విగ్విజయాలను మరియు కట్టుదిట్టమైన పరిపాలనతో బహమని రాజ్య కీర్తిని పెంచాడు. గవాన్ కొంకణ గోవా మరియు బెళగావిలను వశపరచుకొన్నాడు. తరువాత ఒరిస్సాపై దాడిచేసి అక్కడ వున్న కొండవీడు ప్రాంతాన్ని అక్రమించుకొన్నాడు. సా.శ. 1481 లో కంచిపైదాడిచేసి అపారమైన సంపదను దోచుకొన్నాడు. బహమని రాజ్య సర్వతో ముఖాభివృద్ధికి కారణమైన మహమ్మద్ గవాన్‌పై శత్రువులు కుతంత్రం చేసి రాజ ద్రోహనిందను మోపి శిరచ్ఛేదనానికి కారణమైనారు. ఇతని తరువాత రాజ్యం బలహీనమై ఐదు బాగాలుగా విడిపోయింది.

**మీకిది తెలుసుండనీ** :గవాన్‌ను చక్రవర్తి మూడవ మహమ్మద్ ఇచ్చిన బిరుదులు- ఖ్వాజా-ఇ-జహాన్ మరియు మల్లిక్ ఉల్తజర్

©KTBS Not to be republished




బహమని ఐదు రాజ్యాలుగా విభజించబడింది

↓

| అహమద్ నగర | బీజాపురం | బిరార్ | బీదర్ | గోల్కొండ |
|---|---|---|---|---|
| ↓ | ↓ | ↓ | ↓ | ↓ |
| (నిజామ్‌షాహి) | (అదిల్ షాహి) | (ఇమాద్‌షాహి) | (బరీద్‌షాహి) | (కుతుబ్ షాహి) |

©KTBS Not to be republished

## రెండవ ఇబ్రాహిం అదిల్‌షా (సా.శ. 1580-1627)

అదిల్ షాహిలలో శ్రేష్టరాజు రెండవ ఇబ్రహిం 9 సంవత్సరాల వయస్సులో సింహాసనాన్ని అదిష్టించాడు. ఇతని పరిపాలన కాలం 47 సంవత్సరాలు. రాజకీయంగా విజయాపురంను వైభవంగా అత్యంత శిఖరానికి చేర్చాడు. దక్షపరిపాలన చేసి, కళ, సాహిత్య, శిక్షణ క్షేత్రాలలో గణనీయమైన ప్రగతిని సాధించాడు.

" కితాబ్-ఏ-నవరస", అనే గ్రంథంలో ఇతడు సరస్వతి, గణేశ మరియు నరసింహ స్తుతిలో ఆరంభించాడని. ఇతని వైశిష్ఉతను తెలియచేయును. దీంతో పాటు మహమ్మద్ పైగంబర్ స్తుతులు వున్నాయి. ఈ గ్రంథంలో ఇబ్రహిం యొక్క విధ్వత్తు ఘనత మరియు ఉదారతకు సాక్షి అయింది.

## బహమని సుల్తానుల సాంస్కృతిక సేవలు

**మీకిది తెలుసుండనీ :**

రెండవ ఇబ్రహిం అదిల్‌షా మహిపతి దాసర భాగవత ప్రవసనంతో ఆకర్షితుడై అతనిని ఆస్థానంలో ఖజాంచదార్ అధికారిగా నియమించుకొన్నాడు. మహిపతి దాసరభాగవత భక్తిరసం దివానబాదశహన రాజభవనంలో పల వినిపిస్తువుండేది.

బహమని మరియు షాహి సుల్తానులు సుమారు రెండు శతాబ్దాల కాలం కర్ణాటకలో పరిపాలన చేశారు. కర్ణాటకతో పాటు తమిళనాడులోని తంజావూరి వరకు రాజ్యాన్ని విస్తరించారు. పరిపాలన ఇస్లాంమత శాస్త్ర ఆధారంగా వ్యవస్థీతం చేశాడు.

**పరిపాలన** : పరిపాలనలో కేంద్ర, ప్రాంతీయ మరియు గ్రమా పరిపాలన అనే మూడు విభాగాలు వుండేవి. వీటిలో పన్ను, న్యాయ మరియు సైన్య పరిపాలన కూడా వుంవేది. కేంద్ర ప్రభుత్వంలో సుల్తాన్ ముఖ్య నాయకుడిగా వుండేవాడు. మంత్రి మండలాన్ని "మజ్లీస్-ఇ-ఇల్విత్", అని పిలిచేవారు. ఉన్నత అధికారాలు, దండనాయకులు. ఉలేమార్, అమిరులుగా సుల్తాను సహాయకులు మరియు బంధువులై వుండేవారు.

గవాన్ రాజ్యంలో ముందువున్న నాలుగు తరప్ (ప్రాంతాలు) అను ఎనిమిది ప్రాంతాలుగా విభజించాడు ప్రాంతాలను 15 సర్కారులుగా విభజించాడు, సుబేదారు అనే అధికారి ప్రభుత్వంలో ముఖ్య పరిపాలన అధికారి, సర్కారులను పరగణాలుగా విభజించాడు. కొత్వాల్, దేశముఖ్ మరియు దేశాయి అనే అధికారులు పరగణల అధికారులై వుండేవారు. పరిపాలన చివరి భాగం గ్రామాలలో పటేల, కులకర్ణి మరియు కాపల దారులు అనే అధికారులు వుండేవారు. గ్రామ పరిపాలన భాగాలు స్వతంత్ర సంస్థలై వుండేవి.

**పన్నులు, సైన్య మరియు న్యాయ పరిపాలన** : అమిర్ - ఏ- జుమ్లారు పన్ను ముఖ్య అధికారి. భూమిపై పన్ను రాజ్యానికి ముఖ్య ఆధాయం, ఉత్పత్తిలో నుంచి భాగము నుండి భాగము పన్నుల రూపంలో వసూలు చేసేవారు. ఇల్లు, గనులు, వ్యాపార వృత్తి మొదలగు 50 రకాల పన్నులు విధించేవారు. పన్నుల రూపేణ వచ్చు ఆదాయంలో రాజభవనం, యుద్ధం, అంగరక్షకుల కోట మొదలైన కట్టడాల నిర్మాణానికి ఉపయోగించేవారు.

బహమని రాజ్యం సైనిక బలం మీద నడిచేది. సైన్యానికి ఎక్కువ ఖర్చు పెట్టేవారు. వీరి

©KTBS Not to be republished

రాజ్యంలో నాలుగురకాల సైనిక వర్గాలుండేవి. రిజర్వుడు సైన్యం, యుద్ధ కోసం వినియోగించే సైన్యం, సుల్తాన్ మరియు కోటను రక్షించే సైనికులు, ధర్మయుద్ధానికి చేరుకొనే సైన్యం పదాతిదళం అశ్వదళం, గజదళం మరియు పిరంగి సైన్యం ముఖ్యమైన విభాగాలుగా వుండేవి. అదిల్ శాహి రాజ్యంలోవున్న అనేక కోటలలో బీజాపుర కోట చాలాసుభద్రంగా వుండేది.

సుల్తాన్ రాజ్యానికి సర్వోచ్చ న్యాయాధీసుడిగా వుండేవాడు. సంప్రదాయ మరియు ఇస్లాం మతాను సారంగా న్యాయపరిపాలనచేసేవాడు. ఖాజీలు, పెద్ద అధికారులు న్యాయపరిపాలనలో సహకరించేవారు. వీరి దక్ష పరిపాలనతో రాజ్యము ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక క్షేత్రాలలో ప్రగతిని సాధించింది.

**ఆర్థిక, సామాజిక మరియు ధార్మిక వ్యవస్థలు :** వ్యవసాయం గ్రామాలలో ముఖ్య జీవనాధారము. నేసేవారు గాణిగ, చక్కెర, బెల్లం తయారి నూలువుడికే నేయుట చర్మ పరిశ్రమ, కుమ్మరులు, పేదరికం, సుగంధి, కంసలి శిల్పకారులు మొదలైన ఉద్యోగులు అస్థిత్వంలో వుండేవారు.

> **మీకిది తెలుసుండనీ**
>
> యునస్ అదిల్‌షా భార్యలు బీబిజి భానుం, దిల్‌షా అఘా, చాంద్‌బీబి, శహరభాను బేగం ఈ వంశంలో ప్రఖ్యాత చెందిన మహిళలు.

ధాబోల్, రాజాపుర, చౌల మరియు గోవా ఒడరేవులు వుండేవి. పట్టు, మద్యం, బంగారం, రాగి వెండి, సీసం, గాజు మరియు గుర్రాలు ప్రముఖంగా దిగుమతి చేసుకోనేవారు. వ్యాపారం మరియు వృత్తి సంఘాలు అస్థిత్వంలో వుండేవి. హొన్ను అనే బంగారు నాణ్యం "లారి", టంక అనే వెండినాణ్యాలు చలామణిలో వుండేవి.

సమాజంలో అవిభక్త పితృప్రధాన కుటుంబాలు వుండేవి. జాతి పద్ధతి మరియు బహు పత్నిత్వ వివాహాలు కొనసాగేవి. భక్తిపంథ హరిదాసులు మరియు ముస్లిం సూఫీలు రెండు సమాజాల్లో ప్రీతి విశ్వాసం పెంచడానికి ప్రయత్నించేవారు. ముస్లిం సమాజంలో సున్ని, షియా, సయ్యద్, శేక్, పఠాన్ అనే వర్గాలుండేవి. ముస్లిం స్త్రీలలో పరదా పద్ధతి అమలులోవుండేది.

విద్య, కళలు - వాస్తుశిల్ప : వీరి విద్య నీతి ఇస్లాం సంస్కృతిని అభివృద్ధి చేయు. ఉద్దేశ్యంగా ఉండేది. మదరస అనే కళాశాలలు వుండేవి. ఇవి మసీదుల నియంత్రణలోవుండేవి. మదరాసాలలో అక్షర జ్ఞానం మత, న్యాయ, కావ్య, అలంకార శాస్త్రాలను బోధించేవారు. మదరసాలు ఉన్నత శిక్షణ కేంద్రాలుగావుండేవి. స్వయంగా విద్వాంసుడైన మహమద్ గవాన్, బీదర్‌లో ఇస్లాంమత మరియు న్యాయ విద్య ప్రోత్సహించడానికి మదరస (మహావిద్యాలయం)లను స్థాపించాడు. ఇది 242 అడుగులు పొడవు 222 అడుగులు వెడల్పు మరియు 56 అడుగు ఎత్తు వుండే మూడు అంతస్తుల భవనం. దఖ్ఖన్ శైలిలో నిర్మించబడినది. ఇక్కడ సుమారు 3000 హస్త మూలప్రతులు గ్రంథాలయంలో వుండేది. ఇది విద్యార్థులకు అధ్యాపకులకు మరియు సంప్రదాయక వ్యక్తులకు సంపన్మూల కేంద్రంగా వుండేది. ఇక్కడ ఖగోళశాస్త్రం, వ్యాకరణం, గణితం, తత్వశాస్త్రం, చరిత్ర, రాజనీతి, శాస్త్రాలను అధ్యయనం చేసేవారు.

సుల్తానులు ఇండో సార్సనిక్‌శైలిలో వాసతు శిల్పమును అభివృద్ధి చేశారు. ఒకటవ అలి అదిల్‌షా నిర్మించిన జామియా మసీదు ఈ కాలంలో ముఖ్యమైన స్మారకం. ఇబ్రహింరోజు, గోల్‌గుంబజ్, గగన్ మహల్, అసార్ మహలులు వీరి ప్రముఖ స్మారకాలు. అదిల్ షాహిలు ప్రపంచ ఖ్యాతి చెందారు. ప్రపంచ ప్రసిద్ధ కట్టడాలలో విజయాపురంలోవున్న గోలగుంబజ్ ఒకటి, ఇది 1800 చదరపుగల

© KTBS Not to be republished

విస్తీర్ణంలో వుంది. నాలుగు మూలలలో ఏడు అంతస్తులలో ఒక్కొక్క మినార్‌లు వున్నాయి. మధ్యలో బృహత్‌కార గుమ్మటం వుంది.

**గోల్ గుంబజ్:** *మన రాష్ట్రంలోని విజయాపురంలో ఈ స్మారకంవుంది. దీనిని మహమ్మద్ అదిల్ షా నిర్మించాడని ప్రతీతి. దీని కట్టడ నిర్మాణము సుమారు 1626లో ప్రారంభించి 1656లో ముగిసింది. ఇది సుమారు 51 మీ ఎత్తు విశాలమైన గుమ్మటం, గమ్మటంలో నాల్గు కంబాలు వీటిలో నుంచి పైకి ఎక్కడానికి మెట్లు నిర్మించబడింది. గమ్మటం గోళాకా గోడలో ఒక ప్రక్క నిల్చుకొని చిన్నగ మాట్లాడిన ఇంకొక ప్రక్క చెవి పెట్టి వినవచ్చు ఇదే దీని విశేషము. ఇది భారతదేశంలో అతి పెద్ద గుమ్మటం.*



**గోల్ గుంబజ్**

**మీకిది తెలుసుండనీ- పారి భాషిక పదాలు**

అమాత్యుడు- రాజుకు వివిధ కార్యాలలో సహాయపడు మంత్రి

రాయసం- మంత్రిమండళి కార్యదర్శి

రాయస స్వామి - ప్రధాన కార్యదర్శి

కరణిక - లెక్కపత్రాల అధికారి

గృహప్రధాని - రాజభవనం పర్యవేక్షకుడు

కార్యకర్త - రాజుగారి పనులు నెరవేర్చువాడు.

అమరనాయకులు / నాయకుల పద్ధతి - విజయ నగర సామ్రాజ్య రాజులకు ఆధీనులైన చాలామంది నాయకులు రాజుకు యుద్ధాలలో సహాయపడేవారు. వారి సేవను పరిగణించి రాజు భూమిని బహుమానంగా ఇచ్చేవారు. ఇందులో వారి పరిపాలనను నడిపేవారు. ఆ ప్రదేశాలను అమర అని పిలిచేవారు.

ఆయగార పద్ధతి - అనగా ప్రతి వ్యవసాయ సాగుబడిదారుడు తమ వార్షిక ఉత్పత్తిలోని ఒక భాగాన్ని గౌడ, శానుభోగ, బడగి, అగస, తళవార, జోయిస, చర్మాకారుడు, కంసలి, వడ్రంగి, నీరుగంటి, కుమ్మరి మరియు నాయింద అను 12 గుంపులవారికి ఇవ్వవలసి ఉండేది. గ్రామానికి సంబంధించి పరిపాలనలో వారందరి పాత్ర ప్రధానంగా ఉండేది.

అఫాకీలు - ఇరాన్, ట్రాన్సాక్సోనియా మరియు ఇరాక్ నుండి వలస వచ్చినవారు.

వకీల్ -ఇ-జుమ్లా- ఆర్థిక మంత్రి, రెవెన్యూ నిర్వాహకుడు.

ముస్తాఫ్- ఉల్ -ముల్క్- ఆర్థిక సహాయ మంత్రి

నాజిర్ -ఇ- అశ్రఫ్ - విదేశాంగమంత్రి

© KTBS Not to be republished

ముఫ్తి-చట్ట వ్యాఖ్యానకారులు

దబీర్ - కార్యదర్శి

కొత్వాల - సర్వజన రక్షకుడు

తరఫ్ - ప్రాంతాలు, దాని ప్రధానాధికారి తరఫ్ దారుడు

అమీర్ -ఉల్-ఉమార-ప్రధాన సైన్యాధికారి

ఖాసా - ఇ- సుల్తాని - సుల్తానుల అధీనంలోని కార్యాలయం

దేశ్ ముఖ్ మరియు దేశాయ్ - పరగణాళ రెవెన్యూ నిర్వాహకుడు.



జామియా మసీదు



బీదర్ కోట

©KTBS Not to be Republished

## అభ్యాసాలు

**I. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. విజయనగర సామ్రాజ్యమును స్థాపించిన సంస్థ ______________ .
2. మధుర విజయ గ్రంథ కర్త ______________ .
3. ప్రౌఢదేవరాయల మంత్రి ______________ .
4. ఆముక్తమాల్యద గ్రంథమును తెలుగులో రచించిన చక్రవర్తి ______________ .
5. బీదర్‌లో మదర్‌సాను కట్టించనవాడు ______________ .
6. కితాబ్ ఏ నవరస గ్రంథమును రచించిన కవి ______________ .

## II. కింది ప్రశ్నలకు, గుంపులలో చర్చించి సమాధానాలు రాయండి.

1. విజయనగర సామ్రాజ్యమును పాలించిన నాలుగు రాజవంశాల పేర్లను రాయండి.
2. రెండవ దేవరాయల సాధనలు తెల్పండి.
3. శ్రీకృష్ణదేవరాయలు అధికారానికి వచ్చిన తరువాత ఎదుర్కొన్న సమస్యలను రాయండి
4. ఆర్థిక వ్యవస్థ మరియు సమాజానికి విజయనగర రాజులసేవలేవి?
5. విజయనగర కాలంలో కళలు- వాస్తుశిల్పం గురించి రాయండి.
6. ఏవిధంగా మహమ్మద్ గవాన్ బహమని రాజ్యంలో ఉత్తమ ప్రధానమంత్రో తెల్పండి.
7. బహమని సుల్తానుల పరిపాలన, పన్ను వ్యవస్థను వివరించిండి.
8. బహమని సుల్తానుల శిక్షణ, కళ మరియు వాస్తుశిల్పంను రాయండి.

## III. కార్యకలాపాలు.

1. హంపిలోని వివిధ స్మారక చిత్రాలను సేకరించండి.
2. హంపిలోవున్న మహానవమి దిబ్బలో ఆచరించే విజయదశమి పండుగ గురించి వివరాలు సేకరించండి.
3. తెనాలిరామకృష్ణ కథలను చదివి టిప్పణీలు తయారు చేయండి.

## IV. కార్యయోజనం.

1. హంపిని సందర్శించి అక్కడ వుండే స్మారకాల గురించి వ్యాసం రాయండి.
2. హంపిలోని విజయనగర కాలం నాటి మార్కెట్ వ్యవస్థ గురించి వ్యాసం రాయండి.

★★★★

©KTBS Not to be republished

# రాజనీతిశాస్త్రం

## అధ్యాయం-1

## మన రాజ్యాంగం

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *రాజ్యాంగ నిర్మాణం*
- *రాజ్యాంగ రచనా సమితి.*
- *రాజ్యాంగ పీఠిక (ప్రవేశిక).*
- *రాజ్యాంగ లక్షణాలు.*
- *ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశ సూత్రాలు.*

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ సమయంలో పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన నిరాశ్రయులకు పునర్వసతి కల్పించడం సంస్థానాల విలీనీకరణం, చట్టాన్ని సువ్యవస్థీకరించడం మొదలగు సవాళ్ళుండేవి. సంస్థానాల విలీనీకరణాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ విజయవంతంగా సాధించారు. దేశ వ్యవస్థిత పరిపాలనా నిర్వహణకు చట్టాల అవసరం, రాజ్యాంగ నిర్మాణం లాంటి సవాళ్ళను కూడా సమర్థవంతంగా నిర్వాహించడమైంది. ఇలాంటి రాజ్యాంగ రచన, వాటి లక్షణాలు, వాటిలో ప్రస్తావించిన ప్రాథమిక హక్కులు, విధుల గురించి తెలుసుకుందాం.

> **మీరు తెలుసుకోండి:**
>
> క్యాబినెట్ నియోగం: లార్డ్‌పెథిక్ లారెన్స్- భారత దేశ వ్యవహారాల కార్యదర్శి, సర్. స్టాఫోర్డ్ క్రిప్స్ – వాణిజ్య మండలి అధ్యక్షులు, ఎ. వి అలెగ్జాండర్ నౌకాదళం అధ్యక్షులు.

**భారత రాజ్యాంగ నిర్మాణ సభ** దేశం మొత్తాన్ని ఒక చౌకట్టులో ఎలా నియంత్రించాలో తెలుసుకొను వ్యవస్థను రాజ్యంగం అంటారు. ఇలాంటి ఒక సభ రచన (నిర్మాణం) కు సంబంధించి మోతీలాల్ నెహ్రూ సమితి శిఫారస్సు, జాతీయ కాంగ్రెస్ కరాచి సమావేశాల నిర్ణయాలు నొక్కి చెప్పాయి. నూతన రాజ్యాంగ మొదటి నిర్మాణ సభ **1946**, డిశంబర్ **9** న జరిగింది **1946** డిశంబర్ **11** న డా. రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సభలో జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డా. బి. ఆర్ అంబేడ్కర్, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, సి. రాజగోపాలాచారి, కె.ఎం. మున్షి, టి. టి. కృష్ణమాచారి, శ్రీమతి సరోజిని నాయడు, శ్రీమతి సుచేత కృపలాని, కర్నాటకకు చెందిన ఎస్. నిజలింగప్ప, కె.సి. రెడ్డి, కెంగల్ హనుమంతయ్య, టేకూరు సుబ్రహ్మణ్యం మొదలైనవారు పాల్గొన్నారు.


డా. బి. ఆర్. అంబేద్కర్


డా. రాజేంద్ర ప్రసాద్

©KTBS Not to be republished

## ముసాయిదా కమిటి

రాజ్యాంగ నిర్మాణ సభ దేశానికి సంబంధించిన విషయాలను వివరంగా పరిశీలించుటకు అనేక సమితులను రచించింది. వీటిలో డా. బి. ఆర్ అంబేద్కర్ అతిముఖ్యమైన సమితికి అధ్యక్షతను వహించారు. అదే ముసాయిదా సమితిలో గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె. యం. మున్షి, వి.టి కృష్ణమాచారి మొదలైన ప్రముఖులు సభ్యులుగా ఉండిరి.

## రాజ్యాంగ నిర్మాణం

రాజ్యాంగ రచనా సభ కార్యాలను ముగించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు తీసుకొంది. ఈ సభలో ఉన్న సమితులు నిరంతరం పనిచేసి చాలామంది సభ్యులు నివేదించిన సవరణల మీద చర్చ జరిపి ముసాయిదా రాజ్యాంగాన్ని రచించారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన **1909, 1919** మరియు **1935**వ చట్టం, బ్రిటీష్ పార్లమెంట్ వ్యవస్థ అమెరికా బిల్లు ఆఫ్ రైట్స్, ఐర్లండ్ సామాజిక ఆదేశ సూత్రాలు వంటివాటిని చేర్చడానికి నిర్ణయించడమైంది. చివరిగా నవంబరు **26, 1949**లో భారత రాజ్యాంగం అంగీకారం పొంది, జనవరి **26. 1950**లో అమలులోనికి వచ్చింది ఈ దిన్నానే మనం గణతంత్ర దినోత్సవంగా ఆచరిస్తున్నాం.

> **మీకు తెలిసుండని**
>
> *1930 జనవరి 26న లాహోర్ సమావేశంలో భారతదేశ సంపూర్ణ స్వరాజ్యం అను ప్రకటన అంగీకరించబడింది. దాని తియ్యటి జ్ఞాపకం కొరకు నూతన రాజ్యాంగాన్ని జనవరి 26, 1950న అమల్లోకి తేవడమైంది.*

## రాజ్యాంగ పీఠిక (ప్రవేశిక):

భారత రాజ్యాంగం తనదైన పీఠికను కలిగివుంది. ప్రపంచలోని చాలా రాజ్యాంగంలోని ఉత్తమ అంశాలను ఎన్నుకొని రచించడమైనది. ఈ పీఠిక రాజ్యాంగ మూల లక్ష్యాలు, యోగ్యత, సిద్ధాంతాలు కలిగి ఉంది. రాజ్యాంగం రూపు, రేఖలు, విలువలు సిద్ధాంతం, ఉద్దేశాల సారాంశమే 'రాజ్యాంగ పీఠిక' అవుతుంది. ఇది ప్రజల ధ్యేయాలను నిర్ణయించి ప్రకటించిన ఆదర్శాల తత్వం అవుతుంది.

ఈ పీఠిక డిసెంబరు **13.1946**లో నెహ్రూ ప్రకటించిన 'ధ్యేయాల నిర్ణయాన్ని (Objective Resolutioin) రాజ్యాంగ రచనా సభ జనవరి **22. 1947**లో అంగీకరించింది. అప్పటికి ఇంకా దేశం విభజింపబడలేదు. **1947** ఆగస్టులో విభజన, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ఉద్దేశ్యాల నిర్ణయాల్లో కొన్ని సామాజిక, ఆర్థిక్, రాజకీయ న్యాయం కల్పించునట్లు తెలియ జేశారు.

మన రాజ్యాంగ పూర్వ పీఠిక చాలా అర్థగర్భితంగా ఉండి, దేశ రాజకీయ పద్ధతి చిత్రాన్నీ చిత్రీకరిస్తుంది. రాజ్యాంగ చేతిద్వపం అయింది. దీనిని కొందరు రాజ్యాంగ ఆభరణం (Jewel) అని భావిస్తే, కె.ఎం. మున్షి రాజకీయ జాతికం అని పిలిచారు.

©KTBS Not to be republished



మన

## భారత రాజ్యాంగ పీఠిక

భారత దేశ ప్రజలమైన మేము, భారత దేశాన్ని సర్వసత్తాక

(సామ్యవాద లౌకిక, సర్వమత సమానత్వ పదాలను 1976 నాటి 42వ సవరణను చేర్చడమైనది.)

ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ నమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తు. భ్రాతృత్వాన్ని పెంపొందిడానికి ఈ 1949 సంవత్సరం నవంబరు 26 వ తీదనమన రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసుకొని శాసనముగా రూపొందించుకున్న. ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకుంటున్నాం.



©KTBS Not to be republished

భారతీయులమైన మనం: భారత రాజ్యాంగం భారతీయుల చేతనే రచింపబడింది. అందువలన వారు చాలా కష్టపడి భారతీయుల ఆశయాలను ప్రతిబింబించేటట్లు శాసనాలను రచించారు.

సార్వభౌమాధికార (పరమాధికార సంపన్న) దేశం : భారతదేశం సర్వసత్తాధికారం కలిగిఉంది. ఏదేశ అధికారానికి లోబడిలేదు ఏ ఒక్క కూటమిలోను భాగస్వామికాదు. అది ఏ ఒత్తిడికి లొంగక స్వతంత్రమైన విదేశీవిధానాన్ని విధానం అలీన విధానం, ప్రణాళికా పద్ధతులను అనుసరించి ఆంతరిక మరియు బాహ్య పమమాధి కారం పొందింది.

సామ్యవాదం : మన రాజ్యాంగం ముఖ్య లక్షణం సామాజిక సమానత్వ దేశంగా చేయడం అయింది. సామ్యవాద దేశ నిర్మాణ పునాదిమైన రాజ్య నిర్దేశక సూత్రాలను రాజ్యాంగ **42** వ సవరణ ద్వారా అలవరచారు.

లౌకిక రాజ్యం: 'మనం' అనుపదాన్ని **1976**లో జరిపిన **42**వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగలో చేర్చడమైంది ఏ మతానికి దేశమతంగా ప్రత్యేక స్థానం కల్పించబడిలేదు. దేశ పౌరులు వారి ఇష్టానికి అనుగుణంగా ఏ మతాన్నైనా అనుసరింపవచ్చు. అందువలననే మన దేశంలో మత సామరస్యాన్ని చూడగలుగుతున్నాం.

ప్రజాస్వామ్య రాజ్యం: ప్రజాప్రభుత్వం ప్రజలందరి సంక్షేమాన్ని సంతోషాన్ని కల్పించడమే ప్రజాస్వామ్యంలోని ప్రభుత్వ లక్ష్యం, సమస్యలను ఒకసారి సార్వజనిక వయోజన ఓటుహక్కు ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయి. ఎందుకంటే రాష్ట్రపతి కార్య నిర్వహణాధికారి, ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోబడతారు అందువలన భారతదేశం గణతంత్ర రాజ్యం అయ్యింది.

భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాలు:

లిఖిత అతిపెద్ద రాజ్యాంగం : మన రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ప్రభుత్వ రంగాలైన కార్యవ్యాప్తి లిఖిత ఆధారమయ్యాయి శాసనాధికారాలు. కార్య నిర్వహణాధికారాలు, న్యాయాంగాల నిర్మాణం, అధికారాలు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు ఆదేశ సూత్రాలు, లిఖిత రూపంలో ఉన్నాయి. మన రాజ్యాంగంలో **22** భాగాలు, **8** ప్రకరణలు **395** విధులు కిలగి ఉంది. అనంతరం చాలా సవరణల వల్ల ప్రస్తుతం **24** భాగాలు, **12** ప్రకరణలు, **450** విధులతో కూడిన బృహత్ రాజ్యాంగమైంది.

సరళ, కఠిణ రాజ్యాంగం: ఏ ప్రదేశ రాజ్యాంగాన్ని సులభంగా సవరణ చేయవచ్చో, దానిని దృఢ లేదా సరళ రాజ్యాంగం అని పిలుస్తారు. ఏ రాజ్యాంగ సవరణ విశేష విధానానికితో బడి ఉంటుందో దానిని అదృఢ లేదా కఠిణ రాజ్యాంగం అని పిలుస్తారు. భారత రాజ్యాంగం చాలా సులభం కాకుండా చాలా కఠినం కూడా కాకుండా సరళ మరియు కఠినాలతో కూడిఉండి.

పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ: భారత రాజ్యాంగం పార్లమెంటరీ విధానాన్ని నెలకొల్పింది. సర్వసత్తాక అధికారం ప్రజల చే ఎన్నుకోబడిన పార్లమెంటుకు. సర్వ సత్తాధికారం కలిగి ఉంది. కేంద్ర రాష్ట్రాలలో



©KTBS Not to be republished

కార్య నిర్వహణశాఖ, శాసనశాఖ అధికారానికి లోబడి ఉంటుంది. శాసనశాఖ అధికారంలో ఉన్నత కాలం నిర్వహణ శాఖ అధికారంలో ఉంటుంది. శాసన శాఖ విశ్వాసాన్ని కోల్పోయిన మరుక్షణమే కార్య నిర్వహణ శాఖ రాజీనామా చేయవలసి ఉంటుంది.

గణతంత్ర్య రాజ్యం: రాజ్యాంగం భరతదేశాన్ని గణతంత్ర్య రాజ్యంగా పేర్కొంది. ఈ వ్యవస్థలో వంశపారపంర్యంగా అధికారంలోని రావడానికి వీలులేదు. అయితే ఈ పద్ధతి ఇంగ్లాండ్‌లో అమలులో ఉంది. అందువలన అది ప్రజాస్వామ్య దేశమైన్న గణతంత్ర రాజ్యం కాదు. కారణం దేశాన్ని పరిపాలించే బాధ్యత వంశ పారంపర్యంగా రావడమే భారతదేశంలో దేశాధినేత రాజ్యాంగానికి అధిపతి అయితే ఇతను ఎన్నుకోబడతారు. అందు వలన ఇది గణ తంత్ర్య రాజ్యం.

సంయుక్త (సమాఖ్య) పద్ధతి : భారతదేశం, వివిధ భాషలు, కులాలు, ప్రజలు మరియు విశాల భూప్రదేశం కలిగి ఉండటం వల్ల రాజ్యాంగం సంయుక్త పద్ధతికి అవకాశం కల్పించింది. కేంద్ర- రాష్ట్రలలో అధికారం పంపకమైంది. (కేంద్రపట్టి 100 విషయాలు, రాష్ట్రపట్టీతో 61విషయాలు, సమవర్తి (భాగస్వామ్య) పట్టిలో 52 విషయాలతో కూడిన అధికారం విభజించబడింది) ఈ రెండు ప్రభుత్వాల మద్య ఎర్పడు వివాదాలను పరిష్కరించనికి సుప్రీంకోర్టు అధికారం పొందింది.

ప్రాథమిక హక్కులు : భారత పౌరులకు నేరుగా రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రాథమిక హక్కులు అంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేక స్వతంత్ర సంస్థలు కాని చేసే చట్టాలు ఈ హక్కులను అణచివేసే విధంగా వుండ కూడదు. ప్రాథమిక హక్కులను అణచివేయడం, భంగంకల్గడం కాని జరిగితే భారతదేశంలో హైకోర్టులో గాని, సుప్రీంకోర్టుకాలోని విన్న వించుకోవచ్చును. ఈ హక్కులను రాజ్యాంగం లోని 3వ భాగంలో పేక్కొన్నారు. ప్రస్తుతం భారత పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నాయి. స్వతంత్ర హక్కు. సమానత్వం ప్రహక్కు శోషణను నిరోధించే హంక్కు., మత స్వాతంత్ర్య విద్యా సాంస్కృతిక హక్కు రాజ్యాంగ పరిహారపు హక్కు. అందువలన సు ప్రీంకోర్టును ''ప్రాథమిక హక్కుల రక్షక ''అని పేర్కొన్నారు.

ప్రాథమిక విధులు: దేశానికి మనం ఏమి చేయాలి అనునదే మన విధులు. వీటిని మన రాజ్యాం గంలోని 4 ఏ భాగంలో 51 ఎ అధికరణంలో 11 ప్రాథమిక విధులను తెలిపారు. 20 లో 86వ రాజ్యాం గ సవరణ చటం ద్వారా 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు తల్లి దండ్రులు నిర్భంధ విద్య అందించే అవకాశాన్ని కల్పించారు ఇది మన రాజ్యాంగంలో 11వ ప్రాథమిక విధిగా చేర్చడమైంది.

ఆదేశ సూత్రలు: మన రాజ్యాంగం 4వ భాగంలో ఆదేశ సూత్రాలను కల్పించడమైంది. వీటిని ఐరీష రాజ్యాంగంనుంచి తీసుకోబడింది. ఇవి సామాజిక ఆర్థిక ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడానికి పునాది అయ్యాలు ప్రభుత్వం వీటిని అమలు పరచకపోతే న్యాయాలయంలో ప్రశ్నించే హక్కులేదు. అయితే ఇది దేశ పరిపాలనకు మూల నియమాలు, శాసనాలను చేసిన తరువాత దీనిని అమలు పరచేటప్పుడు ప్రభుత్వం ఈ సూత్రాలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి.

©KTBS Not to be republished

స్వతంత్ర ఏకీకృత న్యాయవ్యవస్థ : మన రాజ్యాంగం స్వతంత్ర్యమైంది, ఏకీకృతమైంది న్యాయాలయాలు మానవ హక్కులను రక్షించేందుకు ధైర్యంగా న్యాయ నిర్ణయాలను తెలిపే అధికారం కలదు శాసన శాఖకాని కార్యనిర్వహణ శాఖగాని న్యాయాలయం కార్యకలాపాలలో జోక్యం చేసుకొనే హక్కులేదు. సుప్రీంకోర్టు అత్యున్నతమైన న్యాయాలయం. అన్ని హైకోర్టులు సబార్డినేట్ కోర్టులు సుప్రీంకోర్టు పరిధిలో పనిచేస్తాయి.

ఏక పౌరసత్వం: మన రాజ్యాంగందేశ పౌరులకు ఏక పౌరసత్వాన్ని కల్పించింది. దేశ సమైక్యతను సమానమైన సమగ్రతను పరిరక్షించేందుకు కల్పించారు. ఈ దేశ పౌరులు ఏ ప్రాంతాల్లో జన్మించిననూ వేరే దేశంలోను నివసించవచ్చు. అందరికి ఒకే పౌరసత్వం వుండి దానికి సంబంధించిన శాసనాన్ని చేయడానికి పార్ల మెంటుకు ఇవ్వబడింది.

సార్వ జనీన వయోజన ఓటు హక్కు: మన రాజ్యాంగం పౌరులందరికి సార్వ జనీన ఓటు హక్కును అవకాశాన్ని కల్పించింది. **18** సంవత్సరాలు నిండే ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగిం చుకొవచ్చు. ఇది ప్రజల సర్వాధికారాన్ని సూచిస్తుంది.

ద్విసభా పద్ధతి : భారతదేశ శాసనాంగాన్నీ పార్లమెంటు అని పిలుస్తారు. ఈ పార్లమెంటు ద్విసభా పద్ధతిని కల్గిఉంది. దిగువ సభ (లోకసభ) ఎగువ సభ (రాజ్యసభ) కల్గి ఉంటుంది.

పార్టీల పద్ధతి: రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభాలు, భారతదేశంలో బహు పక్ష పార్టీపద్ధతి అమలులో కలవు, సార్వజనిక ఎన్ని కలలో మెజారిటి సాధించిన పక్షం అధికార పార్టీగాను మిగతా పార్టీలు ప్రతి పక్షంగాను అవుతుంది.

ప్రాథమిక హక్కులు మరియు విధులు

వ్యక్తి, వ్యక్తిత్వ వికాసనానికి అవసరమైన సామాజిక, రాజకీయ వాతావరణాన్నీ ప్రాథమిక హక్కులు అని పిలుస్తారు. సమాజంలో మానవుడు పౌర జీవనాన్ని నడపడానికి ప్రాథమిక హక్కులు అత్యవసరం. ఈ హక్కులు ప్రజాస్వామ్యం జయప్రదం కావడానికి అవసరం. మన రాజ్యాంగంలోని **3**వ భాగంలో **7** ప్రాథమిక హక్కులను కల్పించారు రాజ్యాంగ **44**వ సవరణ చట్టం ద్వారా ఆస్తి హక్కును రద్దు పరచారు. ప్రస్తుతం **6** ప్రాథమిక హక్కులు కలవు.

సమానత్వ హక్కు: ప్రజాస్వామ్యం విజయపంతం కావాలంటే ఈ హక్కు ముఖ్యమైనది. శాసనాత్మకం గా, సామాజికంగా, ఆర్థికంగా సమానతను కల్పించింది. చట్టం ముందు అందరూ సమానులే చట్టం కన్న ఎవ్వరూ గొప్పవారు కాదు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలకు బద్ధులుగా వుండాలి. పౌరుల మధ్య జాతి, ధర్మ, లింగ, పుట్టిన స్థలం సంబంధమైన వివక్షతను అనుసరించరాదు. సార్వజనిక ప్రదేశాలు, దేవాలయాలు మొదలైన స్థలాలో ఎవ్వరికి కాని ప్రవేశాన్ని నిషేధించరాదు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిఒక్కరికి సమాన అవకాశాలను కల్పించారు. అస్పృశ్యతను పాటించరాదు.

©KTBS Not to be republished




**మీరు తెలుసుకోండి**

**1895లో జాతీయ కాంగ్రెసు ప్రజలకు హక్కులను కల్పించాలని తెలియజేసింది.**

**1895లో బాల గంగాధర తిలక్ తన 'స్వరాజ్య బిల్'లో ప్రజల హక్కులను గురించి తెలియజేశారు.**

**1925లో శ్రీమతి అనిబిసెంట్ 'కామన్ వెల్తే ఆఫ్ ఇండియా' బిల్‌లో వ్యక్తి స్వాతంత్ర్యం. ఆత్మసాక్షి స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, శాసనాల ముందే సమానం అని ప్రతిపాదించారు.**

**1945వ వరది 1946 క్యాబినెట్ మిషన్ ప్రాథమిక హక్కులను సమర్థించింది.**

**స్వాతంత్ర్య హక్కు:** ప్రాథమిక హక్కులలో స్వాతంత్ర్యవు హక్కు మహత్వ స్థానాన్ని పొందింది. ఈ హక్కులో వాక్, భావప్రకటన, శాంతియుతంగా నిరాయుధులుగా సమావేశాలను ఏర్పరచడం, సంఘం సంస్థలను స్థాపించుట, భారతదేశంలో సంచరించడానికి, ఏదైన వృత్తిని చేపట్టడానికి స్వతంత్ర్యాన్ని పౌరులకు ఇదే రక్షణాత్మక హక్కుకూడ సరియైన కారణం లేకుండా కల్పించారు. ఏ వ్యక్తిని బంధించడానికి వీలులేదు. అలాగే ప్రభుత్వం ఏ శాసనాన్ని కూడ ఈ హక్కును అణచి వేసే విధంగా వేయకూడదు.

**శోషణకు వ్యతిరేక హక్కు :** శోషణ ఒక సామాజిక సమస్యగా వుంది. ఈ సమస్యను నివారించడానికి శోషణను నిరోధించే హక్కును రాజ్యాంగంలో కల్పించారు. దేశంకాని లేదా ఏదైన వ్యక్తిగాని బలహీనులను, మహిళలను పిల్లలను పేదవారిని దోపిడీకి గురిచేయడానికి వీలులేదు, భిక్షాటన, దేవదాసి పద్ధతి సతీసహగమనం, అనైతిక పద్ధతులు, వెట్టి చాకిరి వంటి అమానుష చర్యలను నిషేధించారు. **14** సంవత్సరాల కంటే లోపు పిల్లల కర్మాగారాలలోను గనులవంటి ప్రమాదకరమైన ఆరోగ్యానికి హాని కలిగించే పనులలో నియమించకూడదు.

**మత స్వాతంత్ర్య హక్కు:** భారతదేశం లౌకిక దేశం. ఏ ఒక్క మతాన్ని కూడ జాతీయ మతంగా స్థానాన్ని కల్పించలేదు. వారు తమ ఆత్మ సాక్షికి అనుగుణంగా ఏ మతాన్నైనా స్వీకరించు పాటించు, ప్రచారం చేయు స్వాతంత్ర్యాన్ని పొంది వున్నారు. ధార్మిక సంస్థల నిర్వహణకోసం ఏ విధమైన పన్ను విధించడం గాని, వసూలు చేయడంగాని చేయరాదు. ధార్మిక సంస్థలను రాజకీయ ఉద్దేశాల కోసం వినియోగించడానికి వీలులేదు.

**విద్య, సాంస్కృతిక హక్కు:** దేశంలో నివసించు పౌరులు తమదే అయిన భాష, లిపి, సంస్కృతిని పొందివున్నారు. వీటి రక్షణ ప్రభుత్వ భాద్యత అవుతుంది. ధార్మిక, అల్ప సంఖ్యాకుల పరీక్షించే ఉద్దేశ్యాలతో ఈ హక్కును రాజ్యాంగంలో పేర్కొన్నారు. అల్ప సంఖ్యాత సంస్థలు, ప్రభుత్వ ధన సహాయం పొందే విద్యా సంస్థలు విద్యార్థుల ప్రవేశాన్ని ఎవరు కాని నిరాకరించకూడదు.

©KTBS Not to be republished

**మీరు తెలుసుకోండి**

**రాజ్యాంగాన్ని 86 వ సవరణ ద్వారా 21 ‘ఎ’ విధినియమం ప్రకారం 2002లో శిక్షణ పన్ను ఒక హక్కుగా పరిగణించారు. దీని ప్రకారం 6 నుంచి 14సం. లు వయస్సుగల పిల్లలందరికి ప్రభుత్వమే ఉచిత మరియు నిర్భంద విద్యను ఇవ్వాలి కర్ణాటక రాష్ట్రం రాష్ట్ర విద్యా హక్కు చట్టాన్ని (ఆర్. టి. ఇ 2009)ను అమలు పరచింది.**

**రాజ్యాంగ పరిహార హక్కు:** మన రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించడానికి కాకుండా వీటిని రక్షించే భాధ్యతను **32** వ విధ ద్వారా అవకాశం కల్పించింది. ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వంగాని నిర్లక్షంచేస్తే రక్షణకోసం నేరుగా సుప్రీంకోర్టుకు, అప్పీలు చేసుకొనవచ్చు. అందువలన సుప్రీంకోర్టును ప్రాథమిక హక్కుల రక్షక అని పిలువబడింది ఈ న్యాయాలయం హక్కుల రక్షణకోసం ఈ కింద ఇచ్చిన రిట్ ధరఖాస్తులను స్వీకరించవచ్చును.

**కార్యాచరణం**

రాష్ట్రంలోగల మానవ హక్కుల కమిషన్ హక్కుల ఉల్లంఘనం అయినప్పుడు కమిషన్ తీసుకొన్న విధానాల గురించి వార్తా పత్రికలలోని వివరాలు తెలుసుకోం

**a)** హెవియస్ కార్పస్ : ఒక వ్యక్తి ఏ కారణం లేకుండా బంధింపబడితే అతను లేదా ఎవరైన అతని తరపున విడుదల కోసం ఒక రిట్ దరఖాస్తును వేయవచ్చును. బంధించిన వ్యక్తి **24** గంటల లోపల న్యాయాలయం ముందు హాజరు పరచవలెను క్రిమినల్ అపరాధానికి ఈ రిట్ ధరఖాస్తు అన్వయించదు).

**b)** మాండమస్ : ఎవరైనా ఒక అధికారి తన అధికారాన్ని చలాయించడాన్ని నిరాకరిస్తే లేదా సార్వజనిన బాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే లేదా ఏదైనా సబార్డినేట్ న్యాయాలయం లేక భాధ్యతలను నిర్వహించడానికి నిరాకరిస్తే హైకోర్టుసుప్రీంకోర్టు సంబంధించిన వారికి వారి కర్తవ్యాలను నిర్వహించడానికి ఆదేశం ఇవ్వడమే పరమాదేశం.

**c)** **ప్రతిబంధకాజ్ఞ(ప్రోహిబిషన్):** ఇది కూడ సహా న్యాయానికి సంబంధించిన సబార్డినేట్ న్యాయాలయాలు తమ అధికార వ్యాప్తిని ప్రతిబంధకాజ్ఞ విచారణను చేయాలి లేదా తీర్పు ఇవ్వకూడదని సుప్రింకోర్టు ప్రకటించిన రాతపూర్వక నిషేధాజ్ఞ (ప్రోహిబీట్).

**d)** **ఉత్ప్రేక్షణా లేఖ (సర్సియోదరి):** ఈ రిట్ ధరఖాస్తు ప్రకారం కింది న్యాయాలయాలు తమ అధికారాన్ని మరి తీర్పు ఇచ్చారని దానిని రద్దుసరచి, దానికి సంబంధిచిన పైన్యాయాలయానికి బదలాయించవచ్చునని సుప్రీం కోర్టు కింది న్యాయాలయానికి ఇచ్చు ఆజ్ఞా పత్రమే సర్షియారలి.

**e)** అధికార లేఖ **(కోవారంట్):** అర్హత లేని వ్యకికో శాసనానికి వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందివుంటే అలాంటి వ్యక్తులకు విరుద్ధంగా న్యాయాలయంలో ప్రశ్నించడాన్ని కో-వారెంట్ అంటారు.

©KTBS Not to be republished

సామాజికంగా నష్టపోయిన హక్కుల రక్షణ కొరకు లేదా సార్వజనిక హితాసక్తి రక్షిచడానికి సార్వజనిక హితాసక్తిదావాలను (Publicintrestlitigatin) వేయబడుతాయి. శాసనపరమైనహక్కులు, జీవనాశ్వతాలను పొందు హక్కు, పరిసర మాలిన్యంతో జీవరక్షణ హక్కు, గౌరవాన్విత జీవించే హక్కు మొదలగు వాటికి సంబింధించి ఈ దావాలను వేయాల్సి ఉంటుంది. సంఘ సంస్థలు, వ్యక్తులు సాధారణంగా న్యాయాలయం లో దావా వేయాల్సి ఉంటుంది. ఇటీవల సమాచారం (మాధ్య మూల ద్వారా) ఆధారంగా న్యాయాలియాతే స్వయం ప్రేరితంగా సార్వజనిక హితాసక్తి దావాలను (వ్యాజ్యాలను) నమోదు చేయడాన్ని గమనించవచ్చు.

**ప్రాథమిక విధులు:**

హక్కులు, విధులు ఒకే నాణ్యానికి రెండు ముఖాలు. ప్రాథమిక విధులు నిర్వహించని వారికి హక్కులు ప్రాముఖ్యతగాని విలువలుగాని వుండవు. **42**వ రాజ్యాంగ సవరణ ప్రకార **4 'ఎ'** భాగంలో **5 'ఎ'** అనే అధికారంలో **10** ప్రాథమిక విధులను చేర్చడమైంది. **2002**లో **86**వ రాజ్యాంగ సవరణ ప్రకారం **11**వ అంశాన్ని ప్రాథమిక విధులలో చేర్పడమైంది. వాటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1) మన రాజ్యాంగం, జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని గౌరవించడం.

2) స్వతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిదాయకమైన విషయాలను ఆదర్శాలను పాటించడం.

3) భారతదేశ సార్వ భౌమత్వాన్ని, సమగ్రతను కాపాడడం, రక్షించడం.

4) అవసరమైనప్పుడు దేశాన్ని రక్షించి, దేశసేవను చేయాలి.

5) భారతీయులలో సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంచి మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను విడనాడాలి.

6) మన సంఘ సంస్కృతిని, పారంపర్యాన్ని గౌరవించి రక్షించాలి.

7) అరణ్యాలు, సరోవరాలు, నదులు మరియు వన్య ప్రాణిలతో కూడిన ప్రకృతి పరిసరాన్ని రక్షించి అభివృద్ధి చెందించాలి. మరియు వన్యజీవులకు దయను చూపించాలి.

8) వైజ్ఞానిక మరియు మానవీయ గుణాల విచారణా మరియు భావనలలో మార్పులను పెంచుకోవాలి.

9) వ్యక్తిగత మరియు గుంపు కార్యాచరణాలలో ప్రాముఖ్యత ప్రదర్శించి, దేశ అభివృద్ధికి శ్రమించాలి.

10) స్వార్వజనిక ఆస్తిని రక్షించాలి మరియు హింసామార్గాన్ని విడనాడాలి.

11) తండ్రి మరియు పోషకులు 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు తమ పిల్లలు విద్యకు అవకాశాన్ని కల్పించాలి.

ప్రాథమిక హక్కులను వున్న న్యాయాలయ రక్షణ ప్రాథమిక విధులకు లేవు విధులను ఉల్లంఘిస్తే సామాన్య చట్టం ప్రకారం శిక్షను విధిస్తారు.

**చర్చించండి:**

ప్రాథమిక హక్కులను అనుభవించడానికి ఇష్టపడుతారో వాటికంటే ఎక్కువగా ప్రాథమిక విధులను నిర్వహించవలసి ఉంటుంది.

©KTBS
Not to be republished

ఆదేశ సూత్రాలు: సంక్షేమ రాష్ట్ర ఏర్పాటుకై ఆదేశ (నిర్దేశక) సూత్రాలను రాజ్యాంగంలో కల్పించారు. ఈ సూత్రాలు రాష్ట్రం నిర్వర్తించవలసిన కార్యక్రమాల మార్గదర్శనం మన రాజ్యాంగం రచయితలు ఐరిష్ రాజ్యాంగం వలన ప్రభావితులై (సామాజిక నిర్దేశన సూత్రాలు) ప్రభుత్వంలో వీటిని సూచించారు. ఆదేశ (నిర్దేశక) సూత్రాలు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన మార్గదర్శకత సూత్రాలు ఆదేశ సూత్రాలు ప్రజలందిరికీ సాంఘిక ఆర్థిక, రాజకీయ పరమైన న్యాయాన్ని అందించే ఉద్దేశాన్ని కలిగి వుంది అయితే ఇది నైతిక బాధ్యతలను సూచిస్తుంది కాని ప్రభుత్వాలు సక్రమంగా అమలు పరచకపోతే వాటిని అమలు పరచవలసినదిగా కోరుతూ న్యాయస్థానంలో కేసును వేసే అధికారం ఎవ్వరికి లేదు. ఈ సూత్రాలు సామ్యవాద, ఉదారవాద గాంధీజీ ఆదర్శాలను ఆధరించి రూపొందాయి. ఏ పక్షంగాని, వ్యక్తిగాని అధికారానికి వస్తే ఈ సూత్రాలను దృష్టిలో వుంచుకొని పరిపాలన కొనసాగించాలి అందువలన వీటిని మార్గదర్మక సూత్రాలని పిలుస్తారు.

1) పౌరులందరికి తమ జీవనోపాధికి కావలసిన సౌకర్యాలను కల్పించడం.
2) జాతీయ సంపద మరియు ఉత్పాదనా సాధనాలు కొందరి ప్రజల ఆధీనంలో వుండడాన్ని నివారించడం.
3) స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వడం కార్మికుల యోగ క్షేమాన్ని పరిక్షించడం.
4) వృద్ధులు, రోగులు, బలహీనులు మరియు అసమర్థులకు ధన సహాయాన్ని అందించడం.
5. దేశం మొత్తానికి ఒకే విధంగా పౌరచట్టాలను అమలుపరచడం.
6) 6 సం. పిల్లలందరికి శిశు సంక్షేమ విద్యను సమకూర్చడానికి రాష్ట్రం ప్రయత్నించాలి.
7) చారిత్రాత్మక కట్టడాలు స్మారకాలను రక్షించడం.
8) న్యాయశాఖను, కార్య నిర్వాహక శాఖ నుంచి వేరుచేయడం.
9) అంతర్జాతీయ శాంతి, విదేశీయ నీతిని పాటించడం, భద్రతను కాపాడి అంతర్జాతీయ శాసనాన్ని గౌరవించడం.
10) గ్రామ పంచాయతీలను స్థాపించడం.
11) గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం.
12) మధ్యపాన నిషేధాన్ని అమలు పరచడం.
13) వ్యవసాయం మరియు పశుసంపదను వైజ్ఞానికంగా అభివృద్ధి పరచడం.
14) వైజ్ఞానిక వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం.

ఆదేశ సూత్రాలు అత్యంత ముఖ్యమైనవి. అందరి సంక్షేమాన్ని సాధించడమే లక్ష్యంగా కలదు. ప్రాథమిక హక్కులు వ్యక్తికి సంబంధించినవి. అయితే ఆదేశ సూత్రాలు సామాజిక జీవనానికి సంబంధించినవి. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ సూత్రాలు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తాయి. ఈ సూత్రాలు భారత సర్వాంగీణ అభివృద్ధికి దిక్సూచి అయ్యాయి.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.**

1. దేశాన్ని పరిపాలించే మూల శాసనమే ______________
2. నూతన రాజ్యాంగ రచనసభ ______________లో జరిగింది.
3. రాజ్యాంగ ముసాయిదా చట్టం సమితికి అధ్యక్షతను వహించిన వారు ______________
4. మన రాజ్యాంగం ప్రజలకు ______________ పౌరసత్వావనికి అవకాశం కల్పించింది.
5. ప్రజలకు సంపూర్ణ అధికారాన్ని ఇచ్చు రాజ్యాన్ని ______________అని పిలుస్తారు.
6. మన రాజ్యాంగం ప్రజలకు ______________ పౌ రసత్వానికి అవకాశం కల్పించింది.
7. రాజ్యాంగ పరిహార హక్కును ______________ అధికరణంలో కల్పించారు.
8. ఆదేశ సూత్రాలను ______________ రాజ్యాంగం నుండి గ్రహించారు.

**II. క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి , సమాధానాలు రాయండి.**

1. కొత్త రాజ్యాంగ రచన సభ అధ్యక్షులు ఎవరు?
2. మన రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
3. భారత రాజ్యాంగ పీఠికలో ఏ ఏ అంశాలు కలవు?
4. లౌకిక రాజ్యం అనగానేమి?
5. మన రాజ్యాంగం ముఖ్య లక్షణాలను వివరించండి?
6. రాజ్యాంగంలో అలవరచిన ప్రాథమిక హక్కులేవి?
7. ప్రాథమిక విధులను తెల్పండి?
8. ఆదేశ సూత్రాలను తెల్పండి?

**III. కార్యకలాపాలు.**

1. రాజ్యాంగ సభలో పాల్గొన్న ప్రముఖ వ్యక్తుల చిత్రాలను, విషయాలను సంగ్రహించండి.
2. నీవు అనుభవించుతున్న ప్రాథమిక హక్కులను పట్టీ చేయండి.
3. మీ ప్రాథమిక విధులను పట్టీ చేయండి.
4. దేశ మంతటా ఏకరూప శాసనాన్ని అమలు పరచడానికి వున్న ఆటంకాలను గురించి, చర్చించండి.

**IV. ప్రణాళికా కార్యం:**

తరగతి ఉపాధ్యాయుల సహాయంతో ప్రాథమిక హక్కులు, విధులను గురించి వ్యాసాన్ని రచించి, చర్చించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-2

# కేంద్ర ప్రభుత్వం

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- కేంద్ర శాసన సభలో రాజ్యసభ, లోకసభ, నిర్మాణం సభ్యత్వం, అర్హత మరియు కార్యాలు.
- కేంద్ర కార్య నిర్వహణాంగం – రాష్ట్రపతి ఎన్నిక, అర్హతలు మరియు అధికారాలు.
- ప్రధానమంత్రి వారి అధికారాలు మరియు కార్యాలు.

వెనుకటి అధ్యాయంలో ఇదివరకే భారత దేశం సర్వసత్తాక, స్వాతంత్ర్య, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య దేశమని తెలుసుకున్నాం. ఇంగ్లాండు, ఫ్రాన్సులు ఏకరూప ప్రభుత్వాన్ని కలిగివున్నాయి. భారతదేశం అమెరికాలో లాగా సంయుక్త ప్రభుత్వ వ్యవస్థను కలిగివుంది. అంటే కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వం కలదు భారతదేశం రాష్ట్రాలతో కూడివుండి. కేంద్ర. రాష్ట్రాల మధ్య రాజ్యాంగ పరంగా అధికార విభజన జరిగింది జాతీయ సమైక్యతను సంరక్షించు భాద్యత ఉన్నందువలన కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ బాధ్యతలను ఇచ్చారు, వీటిని శాసన నిర్మాణాంగం, కార్య నిర్వహణాంగం నాయాంగాల ద్వారా నిర్వహిస్తుంది.

### కేంద్రశాసనాంగం:

భారతదేశం పార్లమెంటు మాదిరి ప్రభుత్వాన్ని కలిగి వున్ననూ కేంద్ర శాసనాంగాన్ని 'పార్లమెంటు' అని పిలువబడింది మన రాజ్యాంగం 79వ అధికరణం పార్లమెంటు రచనకు అవకాశాన్ని కల్పించింది. పార్లమెంటు ద్విసభాపద్ధతిని కలిగివుండి ఎగువ సభను రాజ్యసభని దిగువసభను లోకసభ ను అని పిలుస్తారు.

**రాజ్యసభ:**

రాజ్యసభ గరిష్ట సభ్యుల సంఖ్య **250** ఇందులో **238** మంది సభ్యులను రాష్ట్ర , కేంద్ర పరిపాలలలో వున్న ప్రదేశాల విధాన సభ్యులచే డన్నుకోబడితీ మిగిలిన **12** మంది సభ్యులను సాహిత్యం, కళ, విజ్ఞానం, సమాజ సేవలలో విశిష్ట సేవలను అందించిన వ్యక్తులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు. దీనిని 'ఎగువసభ' అని అంటారు.

**అధికారావధి :** రాజ్యసభ శాశ్వత సభ లోకసభలాగా రద్దు కాదు అయితే సభ్యుల అధికారావధి **6** సంవత్సరాలు రెండేళ్ళకొకసారి మూడింట ఒక వంతు సభ్యులు పదవీ పరమణ చేస్తారు. సభ్యులు తమ స్థానంలో కొనసాగడానికి ఇష్టం లేకపోతే స్పీకరుకు రాజీనామాను ఇవ్వవచ్చును.

**సభ్యుల అర్హతలు:**

**1)** భారతదేశ ప్రజలెవ్వుండాలి

**2)** **30** సంవత్సరాల వయస్సు కలిగివుండాలి.

Not to be republished ©KTBS

3) న్యాయాలయాలలో ఏ శిక్షను పొంది వుండకూడదు.

4) మతి స్థిమితంగా లేని వారిగా ఉండకూడదు.

5) పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగివుండాలి.

ఉపరాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షతను వహిస్తారు. సభ్యులలో ఒక్కరికి డిప్యూటీ చెర్మైన్ స్థానానికి ఎన్నిక చేస్తారు సభ సమావేశాలు జరపాలంటే 10% వంతు సభ్యులు (కనీసం 25 సభ్యులు) సభకు హాజరుకావాలి సంవత్సరంలో రెండుసార్లు సమావేశాన్ని ఏర్పరచాలి. సభ్యుల కోరిక ప్రకారం విశేష సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

**లోకసభ:**

లోక సభ సభ్యులు ప్రజలచే నేరుగా ఎన్ను కోబడుటవలన దానిని ప్రజలసభ అని పిలుస్తారు ప్రస్తుతం సభ్యుల సంఖ్య 545. అందులో 543 సభ్యులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడుతారు మిగిలిన ఇద్దరిని ఆంగ్లో ఇండియన్‌లను రాష్ట్రపతి సభ్యులుగా నామినేట్ చేస్తారు షెడ్యూల్డు కులాల వారికి 79 స్థలాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 41 స్థానాలు కేటాయించడమైనది.

**అధికారావధి:** లోకసభ అధికారావధి 5 సంవత్సరాలు ప్రధానమంత్రి ఆధ్వర్యంలోని కేంద్ర మంత్రి మండలి లిఖితపూర్వక సూచనతో రాష్ట్రపతి లోకసభను గడువు పూర్తికాకముందే రద్దు చేయవచ్చును. దేశ అత్యవసర పరిస్థితులలో లోకసభలో అధికారావధిని ఒక సంవత్సరానికి మించకుండా పొడగించవచ్చును.

**సభ్యుల అర్హతలు:**

1) భారతదేశ ప్రజలైవుండాలి.

2) 25 సంవత్సరాల వయస్సు నిండి వుండాలి.

3) ఏ ప్రభుత్వోద్యోగాలలోను ఉండరాదు.

4) మతిస్థిమితం లేనివారిగా వుండకూడదు.

5) న్యాయాలయాలనుంచి ఏవిధమైన శిక్షను పొంది వుండకూడదు.

6) పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి వుండాలి.

**లోకసభస్పీకరు:** లోకసభ సభ్యులలో ఒకరికి స్పీకరుగా, మరియొకరిని డిప్యూటి స్పీకరుగా, ఎన్నుకొనే అవకాశం కలదు. స్పీకరుగా ఎన్నికైన తరువాత పార్లమెంట్ అన్ని పార్టీలకు అతీతంగా పని చేయవలసి ఉంటుంది. సభాకార్యకలాపాలకు అధ్యక్షతను వహించి శాంతి, క్రమ శిక్షణను కాపాడు తారు. సభలో చర్చలు ఎన్నికలు, నిర్ణయాలను స్పష్టంగా తెలియ జేసే అధికారం కూడ వీరికి వుంటుంది. పార్లమెం టలో ప్రతి సభ్యుడు (ప్రధానమంత్రి సహా) స్పీకరును గౌరవించడం సంప్రదాయం, ఏదైన బిల్లు ఓటింగ్ విషయంలో సమానమైన ఓట్లు పడితే (ప్రతిష్టంబన) ఏర్పడితే నిర్ణయాత్మక ఓటును (కాస్టింగ్ ఓటును) వేసే హక్కు ఇతనికి కలదు, స్పీకరు సభకు అనివార్య కారణాలపాలన హాజరు కాలేకపోతే డిప్యూటీ స్పీకరు సభా కార్య కలాపాలను నిర్వహిస్తారు.

©KTBS Not to be republished

**ప్రతిపక్ష నాయకుడి పాత్ర-విధులు:**

- అధికార యంత్రాంగానికి తప్పులను తెలియజేయడం.
- ప్రభుత్వ నీతి నియమాలను చర్చించడం.
- ప్రభుత్వం, మంత్రిమండలి, అధికారులను హెచ్చరించడం.
- ప్రతిపక్ష నాయకునికి గౌరవ పదమైన స్థానం కలదు.

> **కార్యాచరణం**
>
> పాఠశాలలో యువ పార్లమెంటు పోటీని ఏర్పరిచి ఇందులో ప్రధానమత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకునిగా పాల్గొని అనుభవాలను పొందండి.

**పార్లమెంటు అధికారాలు-విధులు:**

**శాసన సంబంధమైనవి:** పార్లమెంటు ప్రాథమికంగా శాసనాన్ని చేయు అంగం. కేంద్ర జాబితాల్లోని అంశాలకు సంబంధించిన బిల్లులను పరిశీలించి, ఆమోదించు అధికారం పార్లమెంటుకు కలదు. ఆర్థిక అంశాలకు సంబంధించిన బల్లును లోకసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి. మిగతా బిల్లులను ఏ సభలోనైనను ప్రవేశపెట్టవచ్చు అయితే బిల్లు అమలు పరచలంటే చర్చల ద్వారా ఉభయ సభలలోనూ ఆమెదం పొందాలి. బిల్లు అనుకూలంగాను ప్రతికూలంగానూ సమానంగా ఓట్లు వస్తే స్పీకర్ తను కాస్టింగ్ ఓటును వినియోగించు కొన వచ్చును. బిల్లును గురించి సభలో భిన్నాభిప్రాయన్ని రాష్ట్రపతి ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పరచి పరిష్కరించవచ్చు. ఉభయసభల ఆమోదం లభించిన తరువాత ఈ బిల్లును రాష్ట్రపతి పరిశీలన, ఆమోదాలకు పంపించడం జరుగుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత బిల్లు చట్టంగా అమలు పరచబడుతుంది.

**పరిపాలనాధికారాలు:** భారత దేశం పార్లమెంటు ప్రభుత్వం అయినందువలన ప్రధానమంత్రి, మంత్రిమండల కార్యనిర్వహణాంగం కేంద్ర మంత్రిమండలి పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది. పార్లమెంటు మంత్రి మండలిని ప్రశ్నిచడం వంటి సభ్యుల ద్వారా కార్యాంగంపై సంపూర్ణ నియంత్రణను కలిగి వుటుంది. పార్లమెంటు విశ్వాసం ఉన్నంతవరకూ మంత్రిమండలి అధికారంలో కొనసాగుతుంది విశ్వాసం, కోల్పోతే మంత్రిమండలి రాజీనామా చేయవలసి వుంటుంది. కార్యాంగం మీద అందులోనూ ప్రధానమంత్రి, మంత్రిమండలిపై లోకసభ కూడా తన అధీనంలో ఉంచుకుటుంది. ప్రభుత్వం పనితీరు, నిర్ణయాల గురించి లోక సభలోని మెజారిటీ సభ్యుల విశ్వాసాన్ని కోల్పోతే ప్రభుత్వం ప్రధానమంత్రి మంత్రిమండలి రాజీనామా చేయవలసి ఉంటుంది.

> **కార్యాచరణం**
>
> పార్లమెంటు వ్యవహారాలను దూరదర్శన్‌లో నేరు ప్రసారాలను వీక్షించి, కింది వాటి గురించి టిప్పణి రాయండి.
>
> 1) సభాధ్యాక్షుని పాత్ర
>
> 2) ప్రతిపక్ష నాయకుని పాత్ర
>
> 3 ) పాలనా పక్ష నాయకుని పాత్ర

**ఆర్థికాధికారాలు:** లోకసభ దేశ ఆర్థిక సంపదపై సంపూర్ణంగా నియంత్రణను కలిగే లోకసభ అనుమతి లేనిదే ప్రభుత్వం కొత్త పన్నులను విధించేందుకు పన్నులను సవరించేందుకు లేదా రద్దు చేసే అధికారం



©KTBS Not to be republished

లేదు ఆర్థిక బిల్లును (ఆదాయం, వ్యయం) మొదటి లోకసభలో ప్రవేశ పెట్టవలసిన నియమం కలదు. ఆర్థిక బిల్లు లోకసభలో ఆమోదం పొందిన తరువాత రాజ్యసభకు పంపిస్తారు. రాజ్యసభ బిల్లును గురించి కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వచ్చు మరియు **14** రోజులవరకు ఆపవచ్చును **14** రోజులలో వెనక్కు పం పించకపోతే బిల్లు అనుమతిని పొందినదని పరిగణించి, దానిని రాష్ట్రపతి అనుమతికి పంపించబడుతుంది.

**న్యాయాధికారాలు:** రాష్ట్రపతిని పదవీచ్యుతిని చేయు పద్ధతిలోనే సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తులను పదవీచ్యుతిని చేసే అధికారం పార్లమెంటు రెండు సభలకు కలదు న్యాయాలయానికి సంబంధించిన కొన్ని దర్యాప్తు నివేదికలను చర్చించు అధికారం రెండు సభలకు కలదు.

**రాజ్యాంగాన్ని సవరించే అధికారం:** రాజ్యాంగంలో సవరణలు చేయు విషయంలో లోక సభ మరియు రాజ్యసభలకు సమాన అధికారాలు ఉంటాయి సవరణలకు సంబంధించిన బిల్లును ఏసభలోనైనా ప్రవేశపెట్టవచ్చు అయితే బిల్లుకు రెండు సభల అంగీకారతప్పనిసరిగా వుం డాలి. ఒక సభలో అంగీకరించిన బిల్లును ఇంకొక సభ తిరస్కరిస్తే రాజ్యాంగాన్ని సవరించడానికి వీలులేదు. కొన్ని సందర్భాలలో రాజ్యాంగ సవరణ రాష్ట్రాల విధాన సభల ఒప్పందం కూడ అవసరం.



పార్లమెంటు భవనం

**ఇతర అధికారాలు:**

1) సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయాలయాల అధికారం, పరిధిని గురించిన శాసనాలను రూపొంచించడం.

2) రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు ఒకే హైకోర్టును స్థాపించు అధికారం.

3) కొత్త రాష్ట్రాల ఏర్పాటు, పేరులో మార్పు రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించడం.

4) పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రణాళిక సమితి, ఎన్నికల సంఘం, వెనుకబడినవారి వర్గాల సమితి మొదలైన సమితుల నివేదికలను గురించి చర్చించడం.

5) దేశ అత్యవసర పరిస్థితి రాష్ట్రాల అత్యవసర పరిస్థితి ఆర్థిక అత్యవసర పరిస్థితులను ప్రకటిం చడం.

## కేంద్ర కార్యాంగం

కేంద్ర శాసన సభ తయారు చేసిన శాసనాలను అమలులోనికి తెచ్చుననే కార్య నిర్వహణాంగం ఇది కేం ద్ర ప్రభుత్వం కార్య క్రమాలను విధినిర్ణయాలను అమలు పరచవలెను ఈ కార్యవర్గం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి,

©KTBS Not to be republished

ప్రధానమంత్రి మంత్రిమండలి చేరవుంటుంది. రాష్ట్రపతి నామమాత్రం ప్రధాన కార్యనిర్వహణాధికారి అయితే ప్రధానమంత్రితో సహా మంత్రి మండలి నిజమైన కార్యనిర్వాహక వర్గం అవుతుంది.

## రాష్ట్రపతి

మన రాజ్యాంగం 52వ అధికరణ రాష్ట్రపతి స్థానానికి అవకాశాన్ని కల్పించింది. భారతదేశ రాష్ట్రపతి రాజ్యాంగ ముఖ్యస్థుడు. దేశ ప్రథమ పౌరుడు కార్యాంగ ముఖ్యస్థుడు సైనిక దళాల (వాయుసేన, భూసేన, నౌకాసేన) సర్వోన్నతాధికారి అవుతాడు. దేశ సమస్త అధికారాలు వీరికి ఉంటాయి. సర్వోన్నత స్థానాన్ని పొందారు. వీరి అధికారాన్ని ఏ న్యాయాలయంలోనూ ప్రశ్నించడానికి వీలులేదు. ఇంతటి స్థానాన్ని అలం కరించు వారు భారతదేశ సత్ప్రవర్తన కలగి వుండాలి.

**రాష్ట్రపతి ఎన్నిక విధానం:** రాజ్యాంగం 54, 55 అధికరణంలో రాష్ట్రపతిని ఎన్నుకొనే విధానాన్ని సూచించారు రాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ (రెండు) సభలకు ఎన్నికయిన సభ్యులు అన్ని రాష్ట్రాలు, ఢీల్లి పాండిచ్చేరి సభలలోని ఎన్నికైన సభ్యులు ఓటర్లుగా ఉంటారు. సూప్రీంకోర్టు జడ్జి వీరిని ప్రమాణవచనం చేయుస్తారు. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు. తిరిగి ఎన్నిక చేసేందుకు కావడానికి వీరు అర్హులు రాజ్యాంగాన్ని అతి క్రమిస్తే మహాభియోగం ప్రక్రియద్వారా రాష్ట్రపతిని పదవినుంచి తొలగించు అధికారం పార్లమెంటుకు కలదు.

> **మీరు తెలుసుకోండి**
>
> **మహాభియోగం:** రాష్ట్రపతి పార్లమెంటు అవిభాజ్య అంగంగావున్నారు. అంతే కాకుండా వీరు రాజ్యాంగ రక్షకులు అందువలన ఎవ్వరూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా చూసుకోవాలి. ఒక దేశ రాష్ట్రపతియే రాజ్యాంగం నియామాలను వీరి ప్రదర్శిస్తే రాజ్యాంగం 61వ అధికరణ ప్రకారం వారి విరుద్ధగా నిందను వేయవచ్చును. దీనిని పార్లమెంటులోని ఏ సభలోనైనా ప్రవేశ పెట్టఉలువచ్చు. తరువాత 14 రోజుల ముందుగానే నోటీసు. 1/4 భాగమంత సభ్యుల మధ్యతుఉండాలి దాని సభలలో చర్చించి. ఇచ్చి చర్చకు తేదీని నిర్ణయించాలి. దానికి సభలోని సభ్యుల సంఖ్య 2/3 వంతు సభ్యులు ఆమోదిస్తే, రాష్ట్రపతిని పదవినుంచి తొలగించవచ్చు. అయితే ఇంతవరకు ఇటువంటి సంఘటనలు భారతదేశంలో జరగలేదు.

**అర్హతలు:**

1) భారతదేశ ప్రజలై వుండాలి.
2) 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సును కలిగివుండాలి.
3) పార్లమెంటు సభ్యులు కావడానికి కావలిసిన అర్హతలను పొందివుండాలి.
4) ప్రభుత్వోద్యోగంలో వుండరాదు.



**రాష్ట్రపతి అధికారాలు:**

**కార్యనిర్వహణాధికారం:** దేశ పరిపాలనంతా రాష్ట్రపతి పేరు లోనే జరుగుతుంది. ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు. తరువాత ప్రధానమంత్రి సలహాపై మిగతా మంత్రులను నియమిస్తారు. భారతదేశంలో ఉన్నతమైన పదవులయిన అట్నారి జనరల్, కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సుప్రీం కోర్టు న్యాయాధిపతులు, హైకోర్టు న్యాయాధిపతులు, గవర్నర్‌లు, ప్రణాళిక సమితి ఉపాధ్యక్షులు మరియు



©KTBS Not to be republished

సభ్యులు, కేంద్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ చెర్మెన్ , సభ్యులు ఎన్నికల కమిషనర్. రక్షణాసేనల అధిపతులు మరియు వివిధ దేశాల రాయబారులను నియమించు అధికారం రాష్ట్రపతికి కలదు అదేవిధంగా పైన తెలిపిన అధికారులను రాజ్యాంగ పరంగా పదివీచ్యుతుని చేయు అధికారం కూడ రాష్ట్రపతిదే.

శాసనాధికారాలు: రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాన్ని ఏర్పరచడం, రెండు సభలను ఉద్దేశించి ప్రసంగం చేయడం మరియు లోకసభదాను విసర్జించు అధికారాన్ని పొందివున్నారు. పార్లమెంటు రెండు సభలలోను ఆమోదం పొందిన శాసనాలకు, ఒప్పందాలకు పున్ పరిశీలించడు వెనునకు ఆధారంగా లేక అడ్డుపడే అధికారాన్నిపొందివున్నారు 12 మంది సభ్యులను నామినేట్ చేయు అధికారం కలదు. ఈ అన్ని అధికారాలను ప్రధాని మరియు మంత్రి మండలి సలహా మేరకు నిర్వహిస్తారు.

న్యాయాధికారం: న్యాయాలయాలు అపరాదులను ఇచ్చిన శిక్షను తగ్గించడం, మరణశిక్ష వంటి కఠిన శిక్షను రద్దుపరచడం వంటి అధికారం రాష్ట్రపతికి కలదు. చట్టపరమైన, రాజ్యాంగ పరమైన ధౌత్య సంబంధాల అంశాలపై రాష్ట్రపతి సుప్రింకోర్టును సలహా కోరవచ్చు.

ఆర్థికాధికారాలు: రాష్ట్రపతి సమస్త లేనిదే ఆర్థిక బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టరాదు, ప్రణాళిక సమితి నివేదిక ఆధారంగా మహాలెక్కాధికారులు మరియు పరిశోధకలు ఇచ్చిన నివేదిక పార్లమెంటులో చర్చించవలసినదిగా రాష్ట్రపతి శిఫారస్సు చేస్తారు. సంచిత నిధి వీరి పేరుపై ఉండి సర్వోన్నత న్యాయాలయా న్యాయమూర్తులు, లోకసేవా కమిషన్ అధ్యక్షులు, సభ్యులకు ఈ నిధి నుండి వేతనం ముంజూరు చేయబడుతుంది. మొత్తం మీద ఆర్థిక చట్టం కావాలంటే వారి అనుమతి అవసరం.

మిలటరీ అధికారాలు: రాష్ట్రపతి సమస్త సేనాధిపతులకు అధికారి భూసేన, వాయు సేన నౌకాసేన అధికారులను మంత్రిమండలి సలహామేరకు నియమిస్తారు పార్లమెంటు ఒప్పందంపైన యుద్ధం మరియు శాంతిని ప్రకటించు అధికారం వారికి కలదు.

> **చర్చించండి :**
> కర్నాటక్‌లో రాష్ట్ర అత్యవసర పరిస్థితి అమల్లోకి వచ్చిన సందర్భాల గురించి మీ ఉపాధ్యాయులతో చర్చించండి.

అత్యవసర అధికారాలు: మంత్రి మండలి లిఖిత పూర్వక్ సిఫారస్సు మేరక్క రాష్ట్రపతి 3 సందర్భాలలో అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. (11)352వ అధికరణ ప్రకారం అత్యవసర పరిస్థితిని 2. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (350 అధకరణ) 3, ఆర్థిక అత్యవసర పరిస్థితి (360 వ అధికరణ) ఈ పరిస్థతులలో అత్యవసర పరిస్థితిని ప్రకటిచినప్పుడూ దీనికి ఒక నెల రోజుల లోపల పార్లమెంటు అనుమతిని పొందాలి మనరాజ్యాంగ 18వ భాగంలో 3 రకాల అత్యవసర పరిస్థితికి అవకాశాన్ని కల్పిస్తుంది.

1. జాతీయ అత్యవసర పరిస్థితి (352 వ విధి)
2. రాష్ట్ర అత్యవసర పరిస్థితి (356వ విధి)
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి (360వ విధి)

విచక్షణాధికారాలు: రాష్ట్రపతి మంత్రిమండలి సలహాతో అవసరం లేకుండా కొన్ని విచక్షణాధికారలు ఉంటాయి అని ఏమిటంటే.

1. లోకసభ సార్వత్రిక ఎన్నికలలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేకపోతే, ఏ పార్టీకి. చెందిన నాయకులనైనా ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆజ్ఞాపించు అధికారం గలదు.

©KTBS Not to be republished

2. పార్లమెంటు ఒప్పుకొన్ని శాసనాన్ని రాష్ట్రపతి ఆమోదానికి పంపినప్పుడు దానిని మరొక సారి పరిశీలించుటకు వెనుకకు పంపించవచ్చును.

3. ప్రధానమంత్రి సలహామేరకు లోకసభలకు రద్దుచేయ అధికారం.

## మన రాష్ట్రపతులు



డా. రాజేంద్ర ప్రసాద్
**1950 – 1962**



డా. ఎస్. రాధాకృష్ణన్
**1962 – 1967**



డా. జాకిర్ హుసేన్
**1967 – 1969**



డా. వి.వి. గిరి
**1969 – 1974**



డా. ఫక్రుద్దీన్ అలి అహ్మద్
**1974 – 1977**



శ్రీ నీలం సంజీవ రెడ్డి
**1977 – 1982**



శ్రీ గ్యాని జెల్ సింగ్
**1982 – 1987**



శ్రీ ఆర్. వెంకటరామన్
**1987 – 1992**



డా. శంకర్ దయాళ్ శర్మ
**1992 – 1997**



డా. కె.ఆర్. నారాయన్
**1997 – 2002**



డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం
**2002 – 2007**



ప్రతిభా పాటిల్
**2007 – 2012**

©KTBS Not to be republished



ప్రణబ్ ముఖర్జి
**2012**

> **మీరు తెలుసుకోండి**
>
> **1)** **జాతీయ అత్యవసర పరిస్థితి: (352వ విధి)** దేశం మొత్తానికి లేదా దేశం ఏదైన ఒక ప్రదేశం లోని భద్రతకూ యుద్ధం లేదా పొరుగు దేశాలనుంచి ఆక్రమణ వలన భంగం వాటిల్లితే లేదా ఆంతరిక గలాటాల వలన భంగం వాటిల్లితే, ఈ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. ఉదా: 1961 ''1975 సం. వత్సరంలలో.
>
> **2)** **రాజ్యాంగ అత్యవసర పరిస్థితి: (356వ విధి)** రాష్ట్రంలో గవర్నరు నివేదిక ఆధారం గా లేదా ఇతర కారణాల వలన రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ నియామాను సాంగా రాష్ట్రప్రభుత్వం కొరనదే వీలుతేని పరిస్థితి ఏర్పడి, దానికి సంబంధించిన నివేదిక అందుకున్న తరువాత 356వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. (ఉదా: కర్ణాటకలో 20.1.2008 నుంచి 29.05.2009 వరకు) దేశం మరియు రాష్ట్రలలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన 6 నెలలోపుతే ఎన్నికలు నిర్వహించాలి.
>
> **3)** **ఆర్థిక అత్యవసర పరిస్థితి: (360 వ విధి)** దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది అనిపిస్తే 360 వఅధినియమం ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. అయితే దానిని ఇంతవరకూ ప్రకటించలేదు.

## ప్రధానమంత్రి

రాజ్యాంగంలో సూచించిన విధంగా రాష్ట్రపతికి కేంద్ర ప్రభుత్వ అధికార విధుల విధంగా నిర్వహణలో సహాయకుడిగాను. సలహాదారుడిగా ప్రధానమంత్రితో కూడిన మంత్రిమండలికి అవకాశాన్ని కల్పించారు. అయితే ప్రధానమంత్రి రాజకీయకార్యపాలక కేంద్ర బిందువు అయినందు వలన దేశ సమగ్ర పరిపాలనకు నిర్వహించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్రపతి అధ్యక్షులు అయితే ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత అవుతారు లోకసభలో విశ్వాసం వున్నంత వరకూ వీరు అధికారంలో కొనసాగుతారు.

**ప్రధానమంత్రి అధికారాలు:**

©KTBS Not to be republished

మంత్రులను నియమించుట, శాఖల కేటాయింపు, మంత్రులను అధికారం నుంచి తొలగించు అధికారం: మంత్రి మండలి వ్యక్తి అయిన ప్రధానమంత్రి మంత్రులకు వివిధ శాఖలను కేటాయించడానికి రాష్ట్రపతికి శిఫారస్సుచేస్తారు. పదవులను కేటాయించు పూర్తి అధికారం ప్రధాన మంత్రికి కలదు నిందకులోనయినవారు. వివాదాలను సృష్టించు మంత్రులను మంత్రి మండలినుంచి తొలగించు అధికారం కలదు.

ప్రభుత్వాధినేత: ప్రభుత్వ ఏదుర్కొను అనేక సమస్యలకు వీరే బాధ్యులుగావుండి, వివిధ శాఖల మంత్రిల మధ్య సమన్వయం సాధించి కార్యం నిర్వహిస్తారు. ప్రణాళిక, రక్షణ విదేశాంగ నీతిని రూపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

## మన ప్రధాన మంత్రులు



పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1947-1964



శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 1964-1966



శ్రీమతి ఇందిరాగాంధి 1966-77-1980-84



మొరార్జి దేశాయ్ 1977-1979



శ్రీ చరణ్ సింగ్ 1979-1980



శ్రీ రాజీవ్ గాంధి 1984-89



శ్రీ వి.పి. సింగ్ 1989-1990



శ్రీ చంద్రశేఖర్ 1990 - 1991









©KTBS Not to be republished

శ్రీ పి.వి. నరసింహా రావ్
**1991-1996**

శ్రీ హెచ్.డి. దేవేగౌడ
**1996 జూన్ 1997 ఏప్రిల్**

శ్రీ ఐ.కె. గుజ్రాల్
**1997 ఏప్రిల్1998 మార్చి**

శ్రీ అటల్ బిహారి వాజ్‌పెయి
**మే 18, 1996 31 మే 1996, 19 మార్చి 1998మే 2004**



డా. మన్‌మోహన్ సింగ్
**2004-2014**



శ్రీ నరేంద్రమోది
**2014**

కేంద్ర క్యాబినెట్ నాయకులు: ప్రధానమంత్రి అధ్యక్షతలోని మంత్రిమండలి సభ జరుగుతుంది మంత్రిమండలి కార్యకాలాపాలు, దేశ అంతర్జాతీయ విషయంలలో చర్చ, నిర్ణయం వీరి అధ్యక్షతలోనే జరుగుతుంది. వీరు రాష్ట్రపతికి మరియు మంత్రి మండలి మధ్య సంధాన కర్తగా వ్యవహరిస్తారు.

కేంద్ర మంత్రిమండలి:

మంత్రిమండలి కేంద్ర కార్యనిర్వహణాధికారిగావుండి, 2 విధాల స్థానాలను పొందివుంది. మొదటది క్యాబినెట్ మంత్రులు రెండవది సహాయ మంత్రులు (రాజ్య సచివరు) మంత్రి మండలితోని గరిష్ఠ సంఖ్య పార్లమెంటులోని మొత్తం సభ్యులలో 15% వరకు వుండాలి. ఈ మంత్రిమండలి రెండు విధాల బాధ్యతను కలిగివుంది. ప్రతి కార్యాలను మంత్రి తమ శాఖ తప్పుత ఒలను, సాధనలు, విఫలతలకు వ్యక్తిగత బాధ్యతను కలిగివుంటారు మరియు మంత్రి మండలి తన పరిపాలన నిర్వహణకు వెయక్తిక బాద్యతను కలిగివుంటారు మరియు మంత్రి మండలి తన పరిపాలన నిర్వహణకు నీతి నిర్ణయాలకు, కార్య క్రమాలకు సంబంధించి పార్లమెంటుకు సమిష్టి బాధ్యతను కలిగి వుంటుంది. అందువలన మంత్రి మండలి పార్లమెంటు విశ్వాసం ఉన్నంత వరకూ అధికారంలో కొనసాగుతుంది విశ్వాసాన్ని కోల్పోతే, అవిశ్వాసం తీర్మానం ద్వారా అధికారం నుంచి తొలగించ వలసి వస్తుంది.

©KTBS Not to be republished

మీరు తెలుసుకోండి

**అవిశ్వాసం తీర్మానం:** అధికారాన్ని (చలాయిస్తున్న) ప్రధాన మంత్రి మండలిపై లోకసభలోని అనేక మంది విశ్వాసాన్ని కోల్పో తమమద్దతును ఉపసంహరిస్తే ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి రాజీనామా చేయవలసి వుంటుంది. దీనిని అవిశ్వాసం తీర్మానం అంటారు ప్రతి పక్ష మరియు ప్రభుత్వం పట్ల వారికి సమ్మతి విశ్వానం లేదని కారణాన్ని చూపి ప్రభుత్వం అధికారం త్యాగం చేయాలని కేంద్రంలో లోకసభసభ్యులు రాష్ట్రంలో విధానసభా సభ్యుల ప్రవేశ పెట్టు తీర్మానమే అవిశ్వాస తీర్మానం అందువలన కేంద్రమరియు రాష్ట్ర ప్రభుత్వం అధికార అవధి క్రమంగా లోకసభ మరియు విధాన సభ విశ్వాసాన్ని అనుసరింస్తుంది. విధాన పరిషత్ సభ్యులకు అవకాశన్ని కల్పించలేదు. భారతదేశ చరిత్రలో ఇంతవరకు సుమారు 84 అవిశ్వాస తీర్మాన నిర్ణయాలను ప్రవేశపెట్టారు.

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూర్తీ చేయండి:**

1. భారతదేశం ______________ ల కూటమి
2. కేంద్ర శాసన శాఖను ______________ అన్ని పిలుస్తారు.
3. రాజ్యసభ స్పీకరుగా ______________ ఉంటారు.
4. లోక సభ సభ్యులు కావడానికి ______________ సంవత్సరాల వయస్సుకు కలిగిఉండాలి.
5. మూడు సైన్యాధిపతుల సైన్యాధికారి ______________
6. రాజ్యాంగం ______________ మరియు ______________ న అధికరణంలో రాష్ట్రపతిని ఎన్నుకొనే విధానాన్ని ఏర్పరచారు.
7. కేంద్ర లోక సేవా సమితి అధ్యక్షులను ______________ నియమిస్తారు.

**II. ఈ క్రింది ప్రశ్నలుకు సహ విదార్థులతో చర్చించి, సమాధాన మివ్వండి.**

1. పార్లమెంటులోని రెండు సభలను తెలుపుము.
2. రాజ్యసభ నిర్మాణాన్ని వివరించండి.
3. లోకసభ సభ్యులు కావడానికి కావలసిన అర్హతలు ఏవి?
4. రాష్ట్రపతి ఎన్నిక పద్ధతిని వివరించండి.
5. ప్రధానమంత్రి అధికారాలను పట్టీ చేయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-3
# రాష్ట్ర ప్రభుత్వం

**ఈ అధ్యాయంలో కింది అంశాలను తెలుసుకుంటారు.**

- *రాష్ట్ర శాసన శాఖలో విధానసభ, విధానపరిషత్తు స్వరూపం, సభ్యత్వం, నిర్వహణ*
- *రాష్ట్ర కార్య నిర్వహణా శాఖలో గవర్నరు, వారి అర్హతులు, మరియు కార్యాలు*
- *ముఖ్యమంత్రి నియామకం, అధికారాలు మరియు కార్యాలు*

భారతదేశం **29** రాష్ట్రాలు, **6** కేంద్రపాలిత ప్రదేశాలను కూడిన దేశం. కేంద్ర ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వంకూడ తమదే అయిన శాసనాంగం, కార్యాంగాలను కలిగి వుంది రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జాబితాలోవున్న విషయాలకు శాసనాలను చేసి, వాటిని అమలులో తీసుకొని వచ్చే అధికారాన్ని కలిగివుంది. పార్లమెంటులాగా రాష్ట్రాలలో రెండు సభలు వుండి కొన్ని రాష్ట్రాలలో సభ దిగువసభను (విధానసభ) మాత్రమే కలిగివుంది. ఎగువ సభ (విధానపరిషత్) లేదు.

**మీకు తెలిసుండనీ**

రాజ్యాంగంలోని 171 విధి ప్రకారం ద్విసభ శాసనాంగం కల్గియున్న రాష్ట్రాలు కర్నాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, జమ్ము - కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ (జ్ఞాపకముంచుకోవడానికి సులభ విధానం KUMBJAT)

**రాష్ట్ర శాసన శాఖ**

రాష్ట్ర శాసనాంగంలో గవర్నరు కూడ కలడు విటిలో రెండు సభలు లేకుండా ఒకటే సభ వుండవచ్చు. ఎగువ సభను విధాన పరిషత్ అని, దిగువసభను విధానసభ అని పిలుస్తారు. విధానసభకు రాష్ట్ర ప్రజల ప్రతినిధులతో తూడి ఉండగా విధానపరిషత్ వివిధ క్షేత్రాలను ప్రతినిధులలో కూడి వుంటుంది.

**విధానసభ:**

విధానసభ సభ్యుల సంఖ్య ఆరాష్ట్ర జనసంఖ్య ఆధారంగా వుంటుంది. అదే విధంగా విధాన పరిషత్ సభ్యుల సంఖ్య ఆరాష్ట్ర విధానసభ సభ్యులలో వంతు వుంటుంది. రాష్ట్ర విధానసభ సభ్యుల సంఖ్య **500** కంటే ఎక్కువ కారాదు. **60** కంటే తక్కువ ఉండరాదు. అయినా చిన్న రాష్ట్రాలలో సభ్యుల సంఖ్య తక్కువగా ఉంది. ఉదా: మీజోరాం, గోవా రాష్ట్రాలలో **40** సభ్యులున్నారు, కర్ణాటక విధానసభకూడ **225** సభ్యులను కలిగివుంది. **224** సభ్యులు ఎన్నికల ద్వారా ఎన్నుకోబడితే, మిగిలిన ఒక్కరిని ఆంగ్లో-ఇండియన్ లను గవర్నరు నియామకం చేస్తారు.

శాసన సభ సభ్యుల అర్హతలు : **(1)** భారతదేశప్రజలెప్పుండాలి **(2) 25** సంవత్సరాల వయస్సు కలిగి వుండాలి **(3)** ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండరాదు. **(4)** ఏ న్యాయాలయంలో శిక్షకు గురి అయి ఉండకూడదు. **(5)** మత స్థిమితం లేనివారిగా ఉండకూడదు. **(6)** దివాలాకోరు అటు ఉండరాదు. **(7)** పార్లమెంటు నిర్ణయించు ఇతర అర్హతలు కలిగి వుండాలి.

©KTBS Not to be republished

**అధికారావధి :** విధానసభ అధికారావధి 5 సంవత్సరాలు. వ్యవధికి ముందుగా మంత్రిమండలి సలహాపై రద్దు చేయవచ్చు. ఈ సందర్భంలో రాష్ట్ర, గవర్నరు పరిపాలనకు లోబడి వుంటుంది సభ్యులు తమస్థానంలో కొనసాగడం ఇష్టం లేకపోతే స్పీకరుకు రాజీనామా ఇవ్వాలి.

ఎన్నికలలో ఎన్నికయిన సభ్యులలో ఒకరిని స్పీకరుగాను, మరొకరిని డిప్యూటి స్పీకరుగానూ ఎన్నిక చేయవచ్చును. సమావేశాలు వీరి అధ్యక్షతలో జరుగుతాయి. సభ్యులలో శాంతి, క్రమశిక్షణను కాపాడడం, గౌరవాన్ని కల్పించడం, సమావేశాన్ని ఏర్పాటు చేయడం, వాయిదా వేయడం, సభ్యుల హక్కు బాధ్యతలనురక్షించడం, సభలో సమానంగా ఓట్లు వచ్చినప్పుడు మూజువాణి ఓటు వేయడం వంటి కార్యాలను నిర్వహిస్తారు.

**అధికారాలు**

**శాసనాధికారాలు :** ఇప్పటికి తెలిసినవిధంగా రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితాలో వచ్చే విషయాలపై శాసనాన్ని చేయు అధికారం విధానసభకు కలదు, శాసనం అమలుకు అవసరమైతే రెండుసభల ఒప్పందాన్ని తీసుకొని గవర్నర్ సంతకాన్ని తీసుకోవాలి గవర్నరు కొన్ని చట్టాలను రాష్ట్రపతి సమ్మతికి పంపించవచ్చు.

**ఆర్థిక అధికారాలు :** ఆర్థిక విషయాలలో విధానసభకు ఎక్కువ అధికారాలు కలవు ఆర్థిక బిల్లులను మొదట విధాన సభలోనే ప్రవేశపట్టాలి విధానసభ అంగీకరించిన బిల్లును విధానపరిషత్తుకు పంపిస్తారు విధాన పరిషత్తు ఈ బిల్లును తిరస్కరించడానికి అధికారం లేకపోయిననూ 14 రోజుల వరకూ నిలిపి వేయవచ్చును.



**విధానసౌధ**

**కార్యకలాపం**
మీ నియోజక వర్గ శాసన సభ సభ్యున్ని సందర్శించి, వారి విధుల గురించి చర్చ జరపండి

**కార్యకలాపం**
శాసన సభ సమావేశ సమయంలో సందర్శించి కార్యకలాపాలను వీక్షించండి. అక్కడ జరిగే చర్చల గురించి లఘు టిప్పణి తయారు చేయండి

**కార్య నిర్వహణ పైనియంత్రణ :** రాష్ట్ర కార్యాంగం విధానసభకు బాధ్యత వహిస్తుంది. విధానసభ విశ్వాసం ఉన్నంత వరకు మంత్రిమండలి అధికారంలోవుంటుంది. విశ్వాసాన్ని కోల్పోతే రాజీనామా

©KTBS Not to be republished

ఇవ్వవలసి వస్తుంది. మంత్రిమండలిలోని ప్రతి ఒక్కమంత్రి వ్యక్తి గతంగాను మరియు మంత్రిమండలి సామూహికంగా విధానసభకు బాధ్యత వహిస్తుంది.

**ఎన్నిక అధికారం :** రాష్ట్రపతి రాజ్యసభ సభ్యులు, విధానపరిషత్ సభ్యులు, విధానసభ స్పీకరు, డిప్యూటీ స్పీకరులను ఎన్నికల మూలకంగా ఎన్నిక చేసే అధికారం విధానసభకు కలదు.

**ఇతర అధికారాలు :** కొన్ని విషయాలకు సంబంధినంతవరకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన శాసనాలను గురించి విధానసభలో చర్చించవలసి వచ్చినప్పుడు తన అధికారాన్ని ఉపయోగించుకొంటుంది. రాష్ట్రంలో పబ్లిక్ వర్వీస్ కమీషన్ నివేదిక మరియు ఇతర నివేదికలను సభలో చర్చించుకు అధికారం కలదు.

**విధాన పరిషత్తు :**

రాష్ట్రం శాసనాంగ ఎగువ సభను విధాన పరిషత్తు అని పిలుస్తారు దీనిలోని సభ్యులసంఖ్య ఆరాష్ట్ర విధాన సభ సభ్యుల సంఖ్యలో మూడవవంతు ఉంటుంది అయితే **60** కన్నా తక్కువ ఉండరాదు. ఈ కారణంవలన కొన్ని రాష్ట్రాలలో విధానపరిషత్తు సభ్యుల సంఖ్య **75.** ఈ సభ్యులు **5** రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తారు విధాన సభ సభ్యుల నుంచి స్థానిక సంస్థలనుంచి పదవీధర క్షేత్రంనుంచి ఉపాధ్యాయ క్షేత్రంనుంచి కొందరు ఎన్నుకోబడితే, కళలు, సాహిత్యం, విద్య, సమాజ సేవ, విజ్ఞానం మొదలగు క్షేత్రాల సేవలను పరగణించి, గవర్నర్ నామినేట్ చేస్తారు. విధాన పరిషత్తు శాశ్వత సభ అయినందు వలన ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి అవధిని పూర్తిచేసుకొన్న సభ్యులు పదవీ విరమణ పొందుతారు.

**సభ్యుల అర్హతలు :** **1)** భారతదేశ ప్రజలెవ్వుండాలి. **2) 30** సంవత్సరాల వయస్సు నిండివుండాలి. **3)** విధానసభ సభ్యుల కావడానికి ఉండవలసిన అర్హతలు. అన్నివుండాలి ఎన్నికయిన అభ్యర్థి పదవీకాలం **6** సంత్సరాలు. ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యులలో వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు. విరిలో ఒకరికి స్పీకరుగాను మరాకరిని డిప్యూటి స్పీకరుగాను ఎన్నుకొంటారు. స్పీకరు సభకు అధ్యక్షతను వహించి కార్యకలాపాలను వజయవంతంగా నిర్వహించు అధికారాన్ని కలిగివున్నారు.

**అధికారాలు :**

**శాసనాధికారాలు :** శాసనాన్ని చేయడంలో విధాన పరిషత్ కుకూడ అధికారంవుంది. సాధారణ శాసనాన్ని రెండు సభలలోనూ ప్రవేశపెట్టవచ్చు. ఒక సభ ఒప్పుకొన్న శాసనాన్ని మరొకసభకు పంపించవచ్చు. విధానపరిషత్ శాసనాన్ని మూడు నెలల వరకు నిలిపి వేయవచ్చు. రెండవసారి మరలా పంపించినప్పుడు ఒక నెలలోపల తప్పక పంపాలి లేకపోతే దీనిని రెండు సభల ఆయోదంగా భావించి, గవర్నరు ఒప్పందానికి పంపించబడుతుంది.

**శాసన రచనా ప్రక్రియ :** మొదట పఠనం సభలో శాసనాన్ని ప్రవేశ పెట్టినప్పుడు శాసనాన్ని గట్టిగా చదువుతారు. రెండవసారి చదివినపుడు శాసనం పట్ల చర్చను ఏర్పాటు చేయవచ్చు లేదాశాసనానికి సంబంధించిన సమితికి పంపించనచ్చు సమితి దీర్ఘంగా చర్చించి, ఎన్నికద్వారా అంగీకరించవచ్చు లేదా తిరస్కరించవచ్చు మూడవసారి చదువువప్పుడు శాసనాన్ని నోటితో చెప్పడం లేదా మౌఖికంగా చర్చించడం

©KTBS Not to be republished

చేయవచ్చు. తరువాత శాసనాన్ని ఆమోదిం చడంకోసం ఇంకొక సభకు పంపిస్తారు ఈ సభలోనూ అన్ని ప్రక్రియలు జరిగిన తరువాత గవర్నరు సంతకానికి. పంపించ బడుతుంది. గవర్నరు దానిని ఒప్పుకోవచ్చు లేదా రాష్ట్రపతి సంతకానికి నిలిపివేయవచ్చు.

**ఆర్థిక అధికారాలు :** ఆర్థిక విషయాలను గురించి విధానసభ ఎక్కువ అధికారాలను పొందివుంది. విధాన పరిషత్తు కేవలం **14** రోజుల వరకు నిలిపి వేయు అధికారం కలదు. **14** రోజుల కన్నా ఎక్కువకాలం నిలిపు వేస్తే రెండు సభలు ఒప్పుకున్నారని భావించి, గవర్నరు వంతకానికి పంపించ బండుతుంది.

**కార్య కలాపం**

మీ గ్రామ / వార్డు సభ్యున్ని కలిసి మీ నియోజక వర్గ లోకసభ సభ్యునివరకు వివిధ ప్రజాప్రతినిధుల పేర్లు పట్టీ చేయండి.

**పరిపాలనాధికారాలు:** ఇది ప్రభుత్వం మీద తక్కువ నియంత్రణ కలిగివుంది. సభ్యులు మంత్రులను ప్రశ్నలను అడగడం ద్వారా విషయాలను తెలుసుకోవచ్చు. సమాధానాలు సంతృప్తికరంగా తేనిచో మంత్రి రాజీనామాకు బలవంతం చేయవచ్చును కాని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి వీలులేదు.

**చర్చా అధికారం:** ప్రభుత్వ కార్యకలాపాలు, నీతి నిర్ణయాలు, శాసనాలను గురించి చర్చిస్తారు ఇది పెద్దల సభ అయినందువలన చర్చలు చాలా గంభీరంగా వుంటాయి.

## రాష్ట్ర కార్య నిర్వాహక శాఖ

రాష్ట్ర కార్యాంగం గవర్నరు, ముఖ్య మంత్రి, మంత్రిమండలితోకూడి ఉంటుంది. గవర్నరు రాజ్యాంగ పరంగా కార్య నిర్వహణాధిపతిగాను. ముఖ్యమంత్రితో కూడిన మంత్రిమండలి వాస్తవ కార్య నిర్వహణాధిపతిగా వ్యవహరిస్తారు గవర్నరు లేని సమయంలో స్వయంగా లేదా తన ఆధీనంలోని అధికారుల ద్వారా అధికారాన్ని నిర్వహిస్తారు.

**గవర్నరు :**

కేంద్రంలోని ప్రధానమంత్రి, మంత్రిమండలి సిఫార్సుస్సులపైన గవర్నరును రాష్ట్రపతి నియమిస్తారు ప్రతిరాష్ట్రానికి ఒక గవర్నరు ఉండాలన్న నియమకలదు, అయితే రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలకు ఒక్కరినే గవర్నరుగా నియమించవచ్చు.

**అర్హత, అధికారావధి, జీతభత్యాలు :** **(1)** భారతదేశ ప్రజలైవుండాలి. **(2)** **35** సంవత్సరాల వయస్సు కంటే ఎక్కువ వయస్సు కలిగివుండాలి. **(3)** ఏ ప్రభుత్వ ఉద్యోగంలో వుండకూడదు **(4)** పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనాంగం సభ్యులుగా వుండకూడదు. సభ్యత్వంకలిగివుంటే గవర్నరుగా నియమిం పబడిన తరువాత సభ్యత్వానికి రాజీనామా చేయాలి. గవర్నరు పరిపాలనాధికారం 5 సంవత్సరాలు, అయితే నూతన గవర్నరు నియమించేంతవరకు అధికారంలో కొనసాగుతారు. కేంద్ర మంత్రిమండలి సలహాపై రాష్ట్రపతి గవర్నరును అవధికి మునుపే వెనుకకూ పిలిపించుకొనవచ్చును వారికి పార్లమెంటు నిర్ణయించు జీతం, భత్యం నివసించేందుకు అధికారాగృహా (రాజభవన్) న్ని ఇస్తారు వీరి అధికారాలను ప్రశ్నించడానికి వీలులేదు మరియు క్రిమినల్ సంబంమధమైన వివాదాలను గురించి విచారించకూడదు.

©KTBS Not to be republished

అధికారాలు :

గవర్నరు రాష్ట్ర కార్య నిర్వహణాశాఖకు రాజ్యాంగబద్ధమైన అధిపతి అయితే వాస్తవంగా ముఖ్యమంత్రితో కూడిన మంత్రిమండలి కార్య నిర్వహణాధికారాలను కలిగివుంటారు. అయినా గవర్నరు అధికారాలు ఈ క్రిందివిధంగా కలవు.

కార్య నిర్వహణాధికారాలు : వీరు కార్య నిర్వహణాధికారి. రాష్ట్రంలో ముఖ్య మంత్రి అతని సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషనరునూ నియమిస్తారు. అన్ని విశ్వ విద్యాలయ కులపతిగా వుంటారు విశ్వవిద్యాలయాల ఉపకులపతులను మిగతా అధికారులను నియమించు అధికారం కలదు.

శాసన నిర్మాణాధికారాలు: సమావేశాలను ఏర్పాటు చేయడం వాయిదా, వేయడం, ముఖ్యమంత్రి సిఫారస్సులపైన విధానసభను రద్దు చేయు అధికారం కలదు. విధానసభను ఒకరిని విధానపరిషత్తుకు ఆరోవంతు సభ్యులను నియమించు అధికారాన్ని పొందారు. శాసనాంగం అంగీకరించి శాసనానికి సంతక చేయుట, నిలిపి వేయు అధికారం కలదు. అవసరమైతే రాష్ట్రపతి సంతకానికి పంపించడం చేయవచ్చు.

> **చర్చించండి**
> రాష్ట్ర ఆదేశాలను గవర్నర్ ఆజ్ఞానుసారం అని, దేశ ఆదేశాలను రాష్ట్రపతి ఆజ్ఞానుసారం అని విడుదల చేస్తారు. ఎందుకు? మీ ఉపాధ్యాయులతో చర్చించండి

ఆర్థికాధికారాలు : గవర్నరు సంతకం లేకుండా ఆర్థిక బిల్లులను విధానసభలో ప్రవేశపట్టడానికి వీలులేదు. రాష్ట్ర ఆర్థిక కమీషనరును, ప్రణాళిక సంఘాన్ని నియమించు అధికారాన్ని పొందివున్నారు. రాష్ట్ర అత్యవసర నిధి వీరి అధీనంలోవుంది. కరువు భూకంపంవంటి ఆకస్మిక సంఘటనలను భరించడానికి ఈ నిధినుంచి డబ్బును విడుదల చేయు అవకాశం కలదు.

న్యాయాధికారాలు : అపరాధం చేసి శిక్ష విధింప బడిన వారికి క్షమాభిక్షనుపెట్టడు శిక్షను తగ్గించడం, వాయిదా వేయడం లేదా శిక్షను వేసిన మార్చడం వంటి అధికారాలు కలవు రాష్ట్ర అడ్వకేట్ జనరల్ జిల్లా న్యాయాజలను నియమించు అధికారం కలదు.

విచక్షణాధికారం : రాష్ట్రముఖ్యమంత్రిని నియమించునప్పుడు విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు శాసన సభ అంగీకరించిన శాసనాన్ని గవర్నరు సంతకానికి పంపినప్పుడు రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు లేదా వైఫల్యల ఏర్పడితే రాష్ట్రపతికి నివేడికను పంపించి రాష్ట్రపతిపాలనను విధించమని కోరవచ్చు, ముఖ్యమంత్రి మంత్రిమండలిని రద్దుపరచవచ్చు విధాన సభను రద్దు చేయవచ్చును.

రాష్ట్ర మంత్రిమండలి :

మన రాజ్యాంగం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో మంత్రిమండలిని ఏర్పాటు చేసే అవకాశాన్ని కల్పించారు. మంత్రిమండలి గవర్నరు కార్య నిర్వహణలో సహాయం చేసూ విధానసభకు బాధ్యత వహిస్తారు. ఈ మంత్రిమండలి అనేక కార్యాలను నిర్వహిస్తుంది. అవి ఏమిటంటే (1) ప్రభుత్వ విధానాలను

©KTBS Not to be republished

నిర్ణయిస్తుంది (2) రాష్ట్ర ఆదాయ వ్యయాలను తయారుచేసి శాసన సభలో ప్రవేశ పెట్టునట్లు చేస్తుంది. (3) రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషనరు, సభ్యులు, లోకాయుక్త అధ్యక్షులు మొదలగు అధికారులను నియమించునప్పుడు గవర్నరుకు సిఫారస్సు చేస్తుంది. (4) ప్రతి ఒక్క మంత్రిని తమశాఖకు సంబంధించిన పనులను పరిశీలన చేసి, వాటి మధ్య సమన్వయాన్ని కల్పించడం ఇదే విధంగా మంత్రిమండలి రాష్ట్ర వాస్తవిక కార్యాంగంగా కార్యాలను నిర్వహిస్తుంది.

**కార్యాచరణం**
ఇప్పటివరకు గల మన రాష్ట్ర ముఖ్యమంత్రుల పేర్లు మరియు వారి కాలావధిని తెలుపు పట్టిక తయారు చేయండి

ముఖ్యమంత్రి : ముఖ్యమంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వాధి నేత. రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి లేదా పతనం వారి వ్యక్తిగత ప్రవర్తనపై ఆధారపడివుంటుంది రాష్ట్రానికి సంబంధించిన అన్ని అధికారాలు వీరికి వుండి, రాష్ట్ర మంత్రిమండలి నిర్దేశకుడిగానూ ఆసంఖ్యలో మెజారిటీ పార్టీ నాయకుడుగానూ, రాష్ట్ర శాసనాంగంలోని ఏదైనా ఒక సభ సభ్యత్వాన్ని కలిగి వుండాలి. సభలో సభ్యత్వం లేని వ్యక్తి కూడ ముఖ్యమంత్రి పదవిని అదింష్టించడానికి అవకాశం వుంటుంది. అయితే వ్యక్తి బాధ్యతలను స్వీకరించిన నాటినుంచి ఆరునెలల లోపుగా ఒక సభలోనైనా సభ్యుడిగా ఎన్నిక కావలసిసి వుంటుంది.

ముఖ్యమంత్రి అధికారాలు :

1. మంత్రుల పట్టీ తయారు చేసి, గవర్నరుకు సిపారస్సు చేస్తారు.
2. మంత్రులకు శాఖలను కేటాయిచడం, పునర్వ్యవస్థీకరణకు సలహానివ్వడం.
3. ప్రభుత్వానికి నిష్టావంతుడుగా లేనివారిని, మంత్రిమండలికి విరుద్ధంగా ప్రవర్తించువారిని, క్రిమినల్ నేరం చేసినవారిని, మంత్రిమండలి నుంచి తొలగించవలసినదిగా గవర్నరుకు సిఫారస్సు చేస్తారు.
4. ప్రభుత్వాధి నేత అయి నీతి నియమాలు రచించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారు.
5. మంత్రిమండలి సమావేశాలకు అధ్యక్షత వహించి సభను ఏర్పరచడం, వాయిదా వేయు అధికారాన్ని కలిగివుంటారు.
6. వివిధ శాఖల కార్యదక్షతను పరిశీలించి, వాటిమధ్య సమన్వయాన్ని సాధిస్తారు.
7. కాలమితికి ముందుగానే విధాన సభను రద్దు చేయవలసినదిగా గవర్నరును కోరవచ్చు.
8. గవర్నరు – మంత్రి మండలి మధ్య ప్రధానమైన వారధిగా ఉంటారు.
9. గవర్నరుకు సలహాదారుడిగానూవుండి వివిధ అధిపతుల నియమకానికి తమ సలహాను ఇస్తారు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I. ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. భారతదేశం ________________రాష్ట్రాలను మరియు ________________ కేంద్ర పాలితప్రాం

తాలను కలిగివుంది.

2. రాష్ట్ర విధానసభకు ఒక ఆంగ్లో ఇండియన్‌ను ________________ నియమిస్తారు.

3. కర్నాటక రాష్ట్రవిధాన పరిషత్ ________________ సభ్యులను కలిగివుంది.

4. రాష్ట్ర మంత్రిమండలం ________________ మరియు ________________ ను కూడివున్న నెజ్జ కార్య నిర్వాహక శాఖగా వుంది.

5. గవర్నరును ________________ నియమిస్తారు.

6. రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ________________నియమిస్తారు.

**II. ఈ క్రింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి, సమాధానమివ్వండి.**

1. రాష్ట్ర విధానసభ నిర్మాణం తెల్పండి.

2. రాష్ట్ర విధాన పరిషత్ సభ్యులు ఏ రంగాల ప్రతినిధుల కలిగివుంటుంది.

3. గవర్నర్ అర్హత, అధికార అవధిని తెల్పండి.

4. ముఖ్యమంత్రిని గురించి, ఒక టిప్పణి రాయండి.

**III. కార్యకలాపాలు :**

1. కర్నాటక విధాన సభ మరియు విధాన పరిషత్‌కు వెళ్ళి అక్కడ జరుగు కార్యకలాపాలను పరిశీలించండి.

2. రాష్ట్రశాసనసభ మాదరి మీ పాఠశాలలో పాఠశాల శాసన సభను ఏర్పాటు చేయండి.

**IV. కార్య ప్రణాళిక**

1. మీ నియోజక వర్గ శాసన సభ్యులతో సభాకార్యకలాపాలను గురించి చర్చించండి.

2. ఇప్పటి వరకు ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రుల భావచిత్రాలను సేకరించి, ఆల్బం తయారు చేయండి.

© KTBS Not to be republished

# సమాజ శాస్త్రం
# అధ్యాయం-1
# కుటుంబం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కుటుంబపు అర్థం.*
- *కుటుంబ లక్షణాలు.*
- *కుటుంబ రకాలు..*
- *ఉమ్మడి కుటుంబ లక్షణాలు.*

## కుటుంబం

మానవులు తన చాలా ప్రాథమిక అవసరాలను నెరవేర్చుకొను ఉద్దేశ్యం వలన చాలా సామాజిక సంస్థలను తయారుచేసుకున్నారు. అలాంటి సంస్థలలో కుటుంబం చాలా ముఖ్యమైనది. కుటుంబం చాలా చిన్న సామాజిక సంస్థ అయినప్పటికీ, అది సమాజంలోని మూలసంస్థ. సమాజంలోని కార్యాచరణాలన్నియు సమాజంలోని కార్యాచరణాలన్నియు కుటుంబం ఆధారంగానే జరుగుతాయి. అనగా, కుటుంబ సభ్యులే, సామాజిక సభ్యులు అవుతారు. కుటుంబ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా కుటుంబ వివరణలు మనం తెలుసుకోవచ్చు.

కుటుంబాన్ని ఇంగ్లీష్‌లో 'ఫ్యామిలి' అని పిలుస్తారు. ఫ్యామిలి అను శబ్దం 'ఫ్యాములస్' (Famulus) అను ల్యాటిన్ శబ్దంనుండి వచ్చింది. ఫ్యాములస్ అనగా పాలించు అని అర్థం. ప్రాచీన కాలంలోని కుటుంబాలలో భార్యా భర్తలు మరియు పిల్లలు మాత్రమేగాక ఇతర సభ్యులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఇతర పిల్లలు లేని తల్లిదండ్రులు మాత్రమేగల కుటుంబాలు మరియు దత్తుపిల్లలు కల్గియున్న కుటుంబాలు కూడా ఉన్నాయి.

కుటుంబంలోని సభ్యుల లోపలి సంబంధం ఒకే రక్త సంబంధం మీద నిర్ణయించబడుతుంది. వివాహం, రక్తసంబంధం లేదా దత్తు స్వీకారం కలిపియుంటుంది. ఈ సమూహంలోని సభ్యులు ఒకే ఇంటిలో నివసిస్తారు. భార్యా భర్తలు, తల్లిదండ్రులు, కుమారులు, కూతుళ్ళు, సోదర-సోదరీమణులు సంబంధం పొంది, తమ స్థానానికి పూరకంగా పాత్రలు నిర్వహించి సాధారణ సంస్కృతిని రూపించుకోవడంలో నిమగ్నమైయుంటారు. కుటుంబం అనగా "సాధారణంగా చాలాకాలం సంతతి సహిత సంతతి రహిత భార్యా భర్తల సంఘ జీవనం అని చెప్పవచ్చు." దాని ముఖ్య ఆధారం అనగా రక్త సంబంధం మరియు భావనలు, కుటుంబం కేవలం ప్రత్యుత్పత్తి మరియు పాలన -పోషణలను మాత్రమే చేయకుండా, సామాజీకరణ ప్రక్రియ ద్వారా తన సభ్యులను విస్తృత సమాజంలోని సభ్యులుగా చేయు ప్రక్రియలో పాల్గొనియుంటుంది. అనగా, సామాజిక నడవడిక, వేష-భూషణలు, ఆచార-విచారాలు మొదలగు విషయాలను అధికారయుతంగా కుటుంబం నిర్వహిస్తుంది.

## కుటుంబ లక్షణాలు

కుటుంబ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా కుటుంబ ప్రాముఖ్యతను మనం తెలుసుకోవచ్చు.

1. **కుటుంబం సార్వత్రిక సర్వవ్యాపకమైనది:** ప్రపంచంలోని సమాజాలన్నింటిలో ఆయా సమయం - ఆయా ప్రదేశానికి తగినట్లుగా కొంత స్థాయిలో వ్యత్యాసాలున్నప్పటికీ, మనం

©KTBS Not to be republished

సమాజాలన్నింటిలో కుటుంబాలను చూడవచ్చు. వివాహం, పాలన, పోషణ, బంధుత్వం, ఆస్తుల విషయాలలో ఒక గుర్తించుకున్న నియమాలను కుటుంబాలు అనుసరించబడియుంటాయి. సాధారణంగా ఆయా కుటుంబానికి చెందిన సభ్యులందరూ ఒకే స్థళంలో లేదా ఊరిలో నివసిస్తుంటారు.

**2. సమాజంలోని కార్యాచరణాలన్నింటి ప్రాథమిక అంశం:** ఏదైనా సమాజంలోని సామాజిక సంస్థల కార్యాచరణాలు కుటుంబంనుండే ప్రారంభమవుతాయి. సమాజంలోని రాజకీయ, ఆర్థిక, విద్య మొదలగు కార్యాచరణాలు కుటుంబంనుండే మొలుస్తాయి. గతంలో సామాజిక ప్రముఖ పనులకు కుటుంబం తన సభ్యులను పంపేది. ఇప్పటి సంకీర్ణ సమాజంలో తన కొన్ని కార్యాలను సమాజంలోని ఇతర సంస్థలకు వదిలిపెట్టింది.

**3. నిరంతర బాధ్యత మరియు సామాజిక బాధ్యత :** సమాజంలోని ఇతర సంస్థలతోపాటు వివిధ సందర్భాలలో ఏవిధంగా నడుచుకోవాలి మరియు ఏ బాధ్యతలు నిర్వహించాలి అని కుటుంబం తన సభ్యులకు చెప్పిస్తుంది. పిల్లలకు ఇరుగుపొరుగువారితో పొందుకొని ఎలా జీవించాలో చెప్పిస్తుంది. అంత మాత్రమేగాదు, కొన్ని సామాజిక బాధ్యతలను చెప్పిస్తుంది. ఉదాహరణకు : సర్వజన త్రాగు నీటి వ్యవస్థ కలుషితమయ్యేకొద్దీ చూసుకోవడానికి జాగ్రత్త వహించాల్సిన ప్రాథమిక బాధ్యతలను తెలుపుతుంది.

**4. పాలన మరియు పోషణ :** కుటుంబం ప్రాథమిక దశలో పిల్లలకు సంబంధించిన హక్కులు - బాధ్యతలను సృష్టిస్తుంది. అంతేగాక వాటి రక్షణకు చర్యచేపడుతుంది. పిల్లల ఆలన-పాలన మరియు అక్షరాలవైపు దారిని సృష్టిస్తుంది. వృద్ధాప్యంలో కుటుంబంలోని పెద్దల (అవ్వ, తాతలు, తల్లిదండ్రులు) ఆలన -పోషణ, ప్రసూతి మరియు వారిని రక్షణచేయడం ఆయా కుటుంబాల కర్తవ్యం.

**5. సామాజిక నడవడికలను చెప్పిస్తుంది:** సామాజిక అభివృద్ధి దశలలో బాల్యం - యవ్వనం ముఖ్యం. శిశువు కుటుంబంలోపల మాట్లాడు మాతృభాషను ముందుగా తెలుసుకుంటుంది. దాని సహాయంతో ప్రాథమిక సామాజిక విషయాలను తెలుసుకుంటుంది. కుటుంబపు చుట్టుప్రక్కలగల సామాజిక పరిసరంలోని పరిస్థితిలో పెరుగు పిల్లలు దానికనుగుణమైన లక్షణాలను పెంచుకుంటారు. సమాన వయస్సుగల పిల్లలు, పెద్దలు గుంపులతో వివిధ సందర్భాలలో ఎలా రాయాలో కుటుంబం చెప్పుతుంటుంది. అనగా సామాజిక నడవడికలు - అవసరాలు - నియంత్రణలు పిల్లల మీద పరోక్ష ప్రభావాలు చూపుతుంటాయి. బాల్యం - యవ్వనం, మధ్యవయస్సు మరియు వృద్ధాప్యంలో స్నేహం, స్వాతంత్ర్యం, భద్రత మరియు ఇతర నడవడికలను కుటుంబం చెప్పిస్తుంది.

**తరాల పరంపరను తెలుపుతుంది :** కుటుంబం చాలా తరాల మీద నిలబడింది. తరతరాల రక్తసంబంధాలను పరిచయం చేస్తుంది. అవ్వ-తాత, అమ్మ-నాన్న, పిల్లల సంబంధాలను వివరిస్తుంది. అవ్వా-తాతలు ఉన్నత పోషకులు (Grand Parents) ఒకే తరానికి చెందినవారు. తల్లిదండ్రులు, సంరక్షకులు (Parents) రెండవ తరానికి చెందినవారు. పిల్లలు మూడవ తరానికి చెందినవారు అనిచెప్పిస్తుంది. ఈ విధంగా తరతరాల సంబంధాలు మరియు పరంపరను ప్రాథమికంగా చెప్పిస్తుంది.

i. తల్లిదండ్రులు మరియు పిల్లలు నివసించు కుటుంబాన్ని రెండు తరాల కుటుంబంగా పిలుస్తారు.

ii. అవ్వ-తాతలు, తల్లిదండ్రులు మరియు పిల్లల**నుండి** కూడిన సంబంధాలను మూడు తరాలతో కూడిన కుటుంబం అంటారు.

iii. అవ్వ-తాతలు, తల్లిదండ్రులు మరియు పిల్లల**నుండి** - మనుమళ్ళు/మనుమరాళ్ళతో కూడిన కుటుంబాన్ని నాల్గవ తరపు విస్తృత (ఉమ్మడి) కుటుంబం అంటారు.

©KTBS Not to be republished

**కుటుంబ రకాలు** : కుటుంబంలో ఆయా సముదాయం మరియు ప్రదేశాల పద్ధతులు పుట్టుకొన్నాయి. సమాజ శాస్త్రజ్ఞులు మరియు మానవ శాస్రజ్ఞులు కుటుంబ నిర్మాణం ఆధారంగా కుటుంబ రకాలను నిరూపించారు. ఇదివరకే తెలుసుకున్నట్లుగా తరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడమైనది. భార్యాభర్తలు ఒకటిగా నివసిస్తున్న కుటుంబంలో పుట్టిన పిల్లలకు అది కేంద్ర కుటుంబం అవుతుంది. ఎక్కువ తరాల రక్త సంబంధీకులు నివసిస్తున్నచో దానిని ఉమ్మడి కుటుంబం అని పిలుస్తారు.

వివాహ పద్ధతి ఆధారంగా కుటుంబ పద్ధతులను నిర్ణయించవచ్చు. వాటి ఆధారంగా ఏకపత్నిత్వ కుటుంబం, బహు పత్నిత్వ కుటుంబం మరియు బహు పతిత్వ కుటుంబాలు అను 3 రకాలున్నాయి.

1) రక్త సంబంధ ఆధార కుటుంబం, 2) సంతానాల నివాస స్థలాలను ఆధారంగా పెట్టుకొని మాతృ స్థలం కుటుంబం మరియు పితృస్థల కుటుంబం, 3) అధికార కేంద్రత ఆధారంగా మాతృ ప్రధానం మరియు పితృప్రధాన కుటుంబం ఈ విధంగా వర్గీకరించబడినది. అదేవిధంగా వంశం ఆధారంగా మాతృ వంశ మరియు పితృవంశ కుటుంబం అను రెండు రకాలున్నాయి.

**మాతృ ప్రధాన కుటుంబం** : మాతృ ప్రధాన కుటుంబంలో ఆస్తి మీద హక్కు మరియు ఉత్తరాధికారాలు మహిళలకు ఉంటాయి. ఆస్తి తల్లినుండి కూతురికి పోతుంది. సాధారణంగా తల్లే ఇక్కడ కుటుంబ యజమాని, ఆమె పేరుమీదనే ఆస్తి లావాదేవి జరుగుతుంది. కర్నాటకలోని కరావళి (తీర) ప్రదేశంలోని ఒక సముదాయంలో మాతృ ప్రధాన వ్యవస్థ ఇప్పుడు కూడా చూస్తుంటాం. అదే విధంగా కేరళ రాష్ట్రంలోని మలబార్‌కు చెందిన నాయర్ మరియు ఈశాన్య భారతదేశంలోని కొన్ని ఆదివాసి సముదాయాలలో మాతృ ప్రధాన కుటుంబ వ్యవస్థ అనగా, మహిళ యాజమాన్య లావాదేవి మరియు మహిళను అనుసరించు వంశపారంపర్య అధికారం మరియు హక్కులు తల్లినుండి పిల్లలకు లభించడం.

**పితృ ప్రధాన కుటుంబం** : పితృప్రధాన కుటుంబంలో తండ్రే కుటుంబ ప్రముఖుడు. ఆస్తి హక్కు మరియు ఇతర హక్కులు పురుష కేంద్రంగా ఉంటాయి. పితృప్రధాన కుటుంబంలో వివాహిత స్త్రీలు భర్త ఇంటిలో నివసిస్తారు. ఈ కుటుంబ వ్యవస్థలో కుటుంబంలోని పెద్ద కుమారునికి ధార్మిక ఆచరణలో ప్రముఖ స్థానం ఉంది. పితృ ప్రధాన కుటుంబ వ్యవస్థ గ్రీక్, రోమ్, భారతదేశం మరియు పొరుగున గల చైనా దేశాలలో చాలా ప్రాచీన కాలం నుండి కూడా ఆచరణలో ఉండి, ఇప్పుడు కూడా కొనసాగుతోంది.

**ఆధునిక చిన్న (కేంద్ర) కుటుంబం** : కుటుంబ నిర్మాణం మరియు అందులో నివసించు తరాల సంఖ్య ఆధారంగా కుటుంబాలను చిన్న కుటుంబం, ఉమ్మడి కుటుంబం లేదా విస్తృత కుటుంబంగా వర్గీకరిస్తాం. తల్లిదండ్రులు మరియు వారి అవివాహిత పిల్లలు మాత్రమే సభ్యులుగా గల కుటుంబాన్ని చిన్న కుటుంబం అని అంటారు. చిన్న కుటుంబాలు ఆధునికి సమాజంలో అధికమయ్యాయి. వ్యక్తిగతం, వ్యక్తిగత సంతోషం, సుఖం, ఆస్తి హక్కు, మారిన సామాజిక విలువలు విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానంలో జరిగిన ప్రగతి, నగరీకరణం, ప్రజాసత్తాత్మక మరియు సమానత్వ తత్వాలు మొదలగు అనేక అంశాలు చిన్న కుటుంబాల పెరుగుదలకు కారణమయ్యాయి. చిన్న కుటుంబంలో కనబడు ప్రముఖ లక్షణాలు కింది విధంగా ఉంటాయి.

©KTBS Not to be republished

1. పరిమాణంలో చిన్నది.
2. సరళ సామాజిక నియంత్రణ
3. ఆధునికత ఆసక్తి
4. సభ్యులకు ఎక్కువ స్వాతంత్ర్యం
5. సంకీర్ణత

**ఉమ్మడి కుటుంబం :** ఉమ్మడి కుటుంబంలో అవ్వ-తాతలు వారి పిల్లలు, మనుమళ్ళు / మనుమరాళ్ళు, చిన్న పిల్లలు కొన్ని సందర్భాలలో ఇంకా విస్తృతంగా రెండు తరాలకంటే ఎక్కువ మంది ఉంటారు. వారందరూ ఒకే వంట గదిలో చేయు ఆహారం సేవిస్తారు. మొత్తం కుటుంబం ఒకే రకమైన ధార్మిక ఆచరణలు కల్గియుంటాయి. ఉమ్మడి కుటుంబం సాధారణంగా రక్త సంబంధీకులతో కూడిన గుంపు అవుతుంది.



**ఉమ్మడి కుటుంబం**

**ఉమ్మడి కుటుంబ లక్షణాలు :**

**పరిమాణంలో పెద్దది :** రెండు తరాలకంటే ఎక్కువ మంది ఒకే ఇంటిలో నివసించడం వలన ఈ కుటుంబ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉంటాయి. అందువలన కుటుంబ పరిమాణం పెద్దగా ఉంటుంది.

> ***కార్యాచరణం : మీరే చేయండి***
>
> *మీ ముత్తాత కాలంనుండి ఇప్పటివరకు గల వంశావళిని కుటుంబ పెద్దలతో చర్చించి, వంశవృక్షం గీయండి.*

**సహకార భాగస్వామ్యం :** ఉమ్మడి కుటుంబంలో సభ్యుల పరస్పర సహకారం వలన నిత్య కార్యాచరణాలతో కలిపి అన్ని కార్యాలు జరుగుతుంటాయి. కుటుంబ యజమాని ముఖ్యస్థుడై, పని చేసినప్పటికీ వారు కుటుంబ సభ్యులతో ఒకటిగా చర్చించి, కొన్ని నిర్ణయాలు తీసుకుంటుంటారు. కుటుంబంలోని అన్ని కార్యాచరణాలు మరియు ఆచరణలలో కుటుంబ సభ్యులందరు పాల్గొనడాన్ని మనం చూడవచ్చు. వయస్సు, లింగం మరియు శ్రమ ఆధారంగా పని-కార్యాల విభజనను మనం చూడవచ్చు.

**నివాస స్థళం మరియు వంటగది :** ఉమ్మడి కుటుంబంలోని సభ్యులందరూ ఒకే గొడుగుక్రింద (ఇల్లు) నివసిస్తారు. వేర్వేరు కారణాల వలన (వృత్తి, సంపాదన, విద్య) ప్రత్యేక స్థళాలలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నప్పటికీ కూడా ధార్మిక ఆచరణల సందర్భాలు, పండుగలలో అందరూ మూల కుటుంబంతో సంబంధాన్ని కొనసాగించుకొని, వెళ్ళడం మనం చూస్తుంటాం. అంతేగాక ఉమ్మడి కుటుంబ సభ్యులందరూ ఒకే వంటగదిలో ఆహారం తయారు చేసుకొని భోజనం తింటారు.

**మతం :** ఉమ్మడి కుటుంబ సభ్యులందరూ ఒకే మతాన్ని నమ్ముతారు మరియు ఆచరిస్తారు. వారి పూజా ఆచరణలు మరియు నమ్మకాలు ఒకే విధంగా ఉంటాయి.

**స్వయం పూర్ణ కేంద్రం:** ఉమ్మడి కుటుంబాలు స్వయం పూర్ణ కేంద్రాలుగా కనబడుతుంటాయి. తమ కుటుంబ సభ్యులకు కావలసిన చాలా అవసరాలు తీరుస్తుంటాయి.

©KTBS Not to be republished

**అధికార నిర్మాణం :** ఉమ్మడి కుటుంబంలోని పెద్దలు నిర్మాణ అధికారం మరియు బాధ్యత కల్గియుంటారు. వారికి కుటుంబ విషయంలో ముఖ్య నిర్ణయాలు తీసుకొను అధికారం ఉంటుంది. అధికార హస్తాంతరం కూడా సంప్రదాయకంగా ఇంటి పెద్దరికం ఆధారంగా హస్తాంతరం చెందుతుంది.

*కార్యాచరణం :*

*మీ తాత కాలంలో ఉన్న మీ ఉమ్మ కుటుంబంలోని సభ్యుల సంఖ్య [స్త్రీ-పురుషులు] మరియు వారు నిర్వహిస్తున్న కార్యాల బాధ్యతల గురించి, మీ నాన్నగారితో చర్చించి, వివరాలు పొందండి.*

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. కుటుంబం అను పదం ల్యాటిన్ భాషలోని ______________ పదం నుండి పుట్టింది.
2. సమాజంలోని జీవకణం ______________
3. తండ్రే కుటుంబ యజమాని అయినచో, ఆ కుటుంబాన్ని __________ అంటారు.
4. కేరళలోని మలబార్‌కు చెందిన నాయర్‌లలో ______________ కుటుంబం కనబడుతుంది.

**II కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

1. కుటుంబం సమాజపు కేంద్రం ఎలా?
2. కుటుంబ విధాలు తెల్పండి.
3. ఉమ్మడి *కుటుంబం అనగానేమి?*
4. చిన్న కుటుంబం అనగానేమి?
5. కుటుంబ లక్షణాలు ఏవి?
6. వ్యక్తియొక్క సామాజిక అభివృద్ధి దశలలో కుటుంబ పాత్రను తెల్పండి.
7. ఉమ్మడి కుటుంబ లక్షణాలను వివరించండి.
8. ఆధునిక చిన్న కుటుంబాలు రోజు-రోజుకూ పెరగడానికి కారణాలేవి?

**III కార్యాచరణాలు**

1. చిన్న - ఉమ్మడి కుటుంబాల ప్రయోజనాలు నిష్ప్రయోజనాల గురించి చర్చ జరపండి.
2. ఆదివాసి కుటుంబ వ్యవస్థను తెలుసుకోవడానికి ఆదివాసి స్థళాలను సందర్శించండి.

**IV కార్యయోజనం**

1. మాతృ ప్రధాన - పితృ ప్రధాన కుటుంబ పద్ధతి గురించి, ఎక్కువ వివరాలు సేకరించండి.
2. మీ ముత్తాత కాలం నుండి ఇప్పటివరకు గల వంశావళిని కుటుంబ పెద్దలతో చర్చించి, వంశ-వృక్షం గీయండి.

✦✦✦✦✦

Not to be republished ©KTBS

# అధ్యాయం-2

# సమాజీకరణం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *సమాజీకరణ అర్థం.*
- *సమాజీకరణ కార్యాలు.*
- *సమాజీకరణ సాధనలు*
- *లింగం మరియు సమాజీకరణం*

## సమాజీకరణ అర్థం

సమాజం వ్యక్తుల సామూహిక జీవనం వలన ఉనికిలో ఉంది. మానవుడు సమాజ/సంఘజీవి, మానవులు, శిశువుగా పుట్టినప్పుడు కేవలం ఒక జీవంగా, ప్రాణిగా ఉంటారు. తరువాత సమాజ జీవులుగా రూపుగొంటారు. శిశువులు పిల్లలుగా పెరగడం ప్రారంభమైన క్షణంనుండే సమాజంలోని నడవడికలను నేర్చుకోవడం ప్రారంభమవుతుంది. సామాజిక నడవడికల అభ్యసనా - ప్రక్రియ అనగా సామాజిక వ్యక్తిగా రూపుగొను క్రియను 'సమాజీకరణం' అని అంటారు. పిల్లలు మాట్లాడు శక్తి మరియు ఆలోచించు శక్తిని పొందిన క్షణంలోనే సమాజంలోగల ఇతర వ్యక్తుల సహచర సంపర్కాలను పెంచుకొని వస్తారు. ఇతరులతో సంవాదం చేయడానికి అంగీకారంగా ప్రయత్నిస్తారు. ఆట్లాడటం ద్వారా తన దగ్గరివారిని అనుకరించడం ప్రారంభిస్తారు. ఆ విధంగా వారు దశ-దశలుగా సామాజిక పరిసరాల ప్రభావాలకు లోనవుతారు. ఈ ప్రక్రియలో వ్యక్తి మరియు సామాజిక ఆధారం కనబడుతుంది.

'సమాజీకరణం' అనగా సమాజంలోని జీవులలో పరస్పరం ఆధారపడటం ఏర్పడి వారందరూ వారి వారి కర్తవ్యాలు మరియు బాధ్యతలు తెలుసుకుని జీవించు క్రమబద్ధ ప్రక్రియ.

సమాజీకరణ ప్రక్రియ పుట్టినప్పటి నుండి మరణించేవరకు జరుగు నిరంతర సామాజిక క్రియ. మానవులకు పుట్టుకతో వచ్చెడి సహజ ప్రవృత్తులు సామాజిక నడవడికల ప్రభావానికి లోనై సామాజిక పరసరం మరియు పరిస్థితులకు తగినట్లుగా రూపుగొంటాయి. అంత మాత్రమేగాక, సామాజిక నడవడికలను అలవరచుకొని సంఘ జీవిగా మానవులు రూపాంతరం చెందుతారు. దీనినే సమాజీకరణం అని అంటారు.

## సమాజీకరణ కార్యాలు

1. మానవ జీవిని సంఘ జీవిగా ఉంచుతుంది.
2. వివిధ నైపుణ్యాల అభ్యసనం, అనుకరణ మరియు అలవరచుకోవడానికి అవకాశం ఒదిగిస్తుంది.
3. సామాజిక సంబంధాలను పెంచుతుంది మరియు సామాజిక వ్యవస్థకు బద్ధత మరియు మద్ధతు ఇస్తుంది.
4. వ్యక్తిత్వ అభివృద్ధికి సహాయపడుతుంది.
5. పరంపర కొనసాగింపుకు సహాయపడుతుంది.

Not to be republished ©KTBS

## సమాజీకరణ సాధనలు

సమాజీకరణం మీద ప్రభావం చూపు అంశాలలో ముఖ్యంగా రెండు రకాలు గుర్తించవచ్చు. మొదటిది వయస్సు, అనుభవం మరియు పెద్దలు చూపు ప్రభావం. రెండవది సమాన వయస్సువారు కల్గించు ప్రభావం. మొదటి విభాగంలో తల్లిదండ్రులు, గురువులు-పెద్దలు మరియు ఇతరులను చేర్చవచ్చు. రెండవ విభాగంలో స్నేహితులు మరియు సమాన వయస్సువారిని చేర్చవచ్చు. వాటి ఆధారంగా క్రింది అంశాలను సమాజీకరణ సాధనలుగా గుర్తించవచ్చు.

> ***కార్యాచరణం***
>
> *మీ కుటుంబాన్ని ఆధారంగా పెట్టుకొని మీ అవ్వ, తండ్రి, తల్లి సోదరి / సోదరుడు, వదిన, అత్తలు నిర్వహిస్తున్న కార్యాచరణాలు పట్టీ చేయండి.*

**1. కుటుంబం :** పిల్లల సమాజీకరణంలో కుటుంబ పాత్ర చాలా ముఖ్యమైనది. తల్లిదండ్రులు పిల్లలకు నేరుగా రక్త సంబంధీకులు అవుతారు. తల్లియే పిల్లల మొదటి గురువు అను సామెత అక్షరశః నిజం. తల్లిదండ్రుల నడవడిక - నుండి, ఆచార-విచారాలు, కార్యాచరనాలు, వ్యవహరించడం మొదలగు అంశాలు పిల్లల భావనాత్మక అభివృద్ధివలన చాలా ప్రభావం చూపుతాయి. ప్రేమ, వాత్సల్యం, విశ్వాసం, సహనం, సహృదయం, సహకారం మొదలగు జీవన విలువల మొదటి పాఠశాలను పిల్లలు ఇంట్లోనే నేర్చుకుంటారు. కుటుంబ పొగడ్తలు ఆమె/ అతడి కార్యాచరణాలకు ఉత్తేజనకారి అవుతాయి. తల్లిదండ్రులు వయస్సు, అనుభవం, అధికారంలోపెద్దలైనందున పిల్లలు విధేయతతో నడుచుకుంటారు. తల్లిదండ్రుల కదలికల పరిసరాలవలన ప్రభావితులవుతారు. ఈ విధంగా పిల్లల మనస్సు సమాజీకరణం వలన వికసిస్తుంది మరియు విస్తరిస్తుంది. దీనికి కుటుంబమే పునాది.

**2. సమాన వయస్సువారి గుంపు :** సమాన వయస్సువారి గుంపు సమాజీకరణం యొక్క ముఖ్య సాధన సహపాఠులు, సహచర ఆటగాళ్ళు మరియు స్నేహితులు ఈ గుంపులో ఉంటారు. ఈ సంబంధం సహకారం మరియు పరస్పర పొందికను ఆధారపడుతుంది. వారు సామాన్యంగా ఒకే వయస్సువారైవుండి, తమ సంరక్షకులు మరియు ఉపాధ్యాయులనుండి తెలుసుకోలేని సామాజిక నడవడికల విషయాలను స్నేహితులనుండి పిల్లలు తెలుసుకుంటారు. ఈ అవగాహనం సామాజిక సంబంధాలు మరియు నడవడికల దృష్టిలో చాలా అవసరం మరియు మహత్త్వమైనది.

**3. మతం :** సమాజీకరణ ప్రక్రియలో మతం పాత్ర కూడా ఉంది. మానవులు నమ్మిన మతం సామాజిక జీవనానికి ఆదర్శపునాది వేస్తుంది. నీతివంతమైన జీవనం నడపడానికి బోధిస్తుంది. తల్లిదండ్రులు, పెద్దలు, బంధువులు ధార్మిక స్థళాలు సందర్శించడమేగాక నమ్మకం, పూజ, పండుగ, జాతర, ఉత్సవం మొదలగు సామాజిక కార్యాచరణాలు మరియు ఆచరణలో పాల్గొనడం ద్వారా ధార్మిక కార్యాచరణాలను పిల్లల మనస్సులో నాటుకొనేటట్లు చేస్తారు. వాటిని అన్ని మతాలు వేర్వేరు విధానాలలో చేస్తాయి.

**4. పాఠశాల :** పిల్లల సమాజీకరణంలో పాఠశాల పాత్ర మహత్తరమైనది. పాఠశాలలో విద్యా ప్రభావంతోపాటు సహ విద్యార్థులు మరియు స్నేహితుల వ్యక్తిత్వ ప్రభావాలకు లోబడుతారు. విద్యవలన పిల్లల సామాజిక వర్తన, జ్ఞానం మరియు అనుభవాలు రూపుగొంటాయి. పిల్లల సుప్తశక్తి

©KTBS Not to be republished



సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి. అతడు / ఆమె జీవనాన్ని విశాలంచేసి, సామాజిక జీవనాన్ని పొందుపరుస్తాయి. పిల్లల సమాజీకరణంలో ఉపాధ్యాయుల పాత్ర మహత్తరమైనది. మంచి నడవడిక, సద్భావన, సమానత్వం మొదలగు లక్షణాలు ఉపాధ్యాయుల కదలికలలో అభివ్యక్తిపరంగా పిల్లలకు ప్రేమ, విశ్వాసం, సహనం, సహజీవనం, కలిసిజీవించడం, సహృదయం మొదలగు జీవన విలువలను మనస్సులో నాటుకొనేటట్లు చేస్తాయి. వాటికితోడు పిల్లలు పాఠ్యేతర కార్యాచరణాలు, నిర్మాణాత్మక కార్యక్రమాలలో పాల్గొనునట్లు ప్రేరేపించవలసి ఉంటుంది.

**5. సమూహ మాధ్యమం** : ఆధునిక సమాజంలో సమూహ మాధ్యమాలు సమాజీకరణపు ప్రముఖ సాధనలుగా పనిచేస్తాయి. రేడియో, దూరదర్శన్, చలనచిత్రం, వార్తాపత్రికలు, మేగజైన్లు, నాటకాలు మొదలగు సమూహ మాధ్యమాలు సాహిత్యాన్ని విపులంగా ఉపయోగిస్తాయి. ప్రకటనలు, రేడియో కార్యక్రమాలు, కథలు, కవితలు, నవలలు, నాటకాలు, నృత్యరూపకం, సంగీతం, కరపత్రాలు, గొప్ప వ్యక్తుల విశేష వ్యాఖ్యానాలు అనుభవ నుడిలవలన మనం లోతుగా ప్రభావితులవుతాం. వార్తలు, క్విజ్ కార్యక్రమాలు, పరిచయం, సంవాదం, విచార సంకీర్ణాలు, వివిధ స్థళాల వీక్షణ, అన్వేషణ మొదలగువాటి వలన సమూహ మాధ్యమాల సదుపయోగమవుతుంది. అదేవిధంగా ఉత్తమ వ్యక్తిత్వం రూపించుకోవడానికి సహాయపడు, విద్యామహత్వం గల కార్యక్రమాలు మహత్తరమైన పరిణామాలను సామాజిక వర్తనలో చూపుతాయి.

***మీరే ఆలోచించండి***

*సమాజీకరణ నేపథ్యంలో బాల-బాలికలై పాఠశాలలో మీరు నిర్వహించు పాత్రల కార్యక్రమాలను ఆలోంచించండి.*

**6. ఇరుగుపొరుగు (Neighbourhood)**: ఇరుగుపొరుగు అనగా చుట్టుప్రక్కలవారు అని అర్థం. అది సామాజిక లక్షణాలు కల్గియున్న చిన్న సమూహం. ఇరుగు పొరుగు పరిమాణంలో చిన్నదిగా ఉంటుంది. అక్కడి ప్రజలు పరస్పర సంబంధం పొందియుంటారు. స్థానికంగా నివసించు ప్రజలకు చాలా రకాలుగా అవసరమైన సహకారమిస్తారు. ఇరుగుపొరుగువారి పాత్ర గ్రామం మరియు నగర ప్రదేశాలు రెండింటిలోనూ కనబడుతుంది. ఇరుగుపొరుగు ప్రజలు కష్టం-సుఖాలు, సంతోషం, వేడుకలు మొదలగు వాటిని పరస్పరం పంచుకొని ఒకే కుటుంబం వారిగా జీవిస్తారు. ఆసక్తి, అభిరుచి, పండుగలు, జాతరలు, వివాహాలు, ధార్మిక వేడుకలు మొదలగు సందర్భాలలో ఒకరికొకరు స్పందిస్తారు. గ్రామీణ పరిసరంలో ఎలాంటి సందర్భంలోనూ ఇరుగు పొరుగువారు ఉన్నారను భావనతో జీవించువారు అధిక సంఖ్యలో ఉన్నారు. అయితే, నగర పరిసరంలో ఇలాంటి భావనలకు, కష్ట -సుఖాలకు ఇరుగు పొరుగువారు

***కార్యాచరణం***

*మీ ప్రక్కింటి వారితో మీ ఇంటి సంబంధాన్ని విశ్లేషించండి.*

©KTBS Not to be republished

ఉన్నారనే భావన తక్కువ. సాధారణంగా నగరాలలో ఇరుగు పొరుగువారిని మనవారిగా గుర్తించుకోవడం కంటే ఎక్కువగా వ్యక్తిగతంగా గుర్తిస్తారు.

## లింగం మరియు సమాజీకరణం

ఇదివరకే తెలుసుకున్నట్లుగా సమాజీకరణం ప్రతిమానవ జీవికి చాలా అవసరం. సమాజీకరణ ప్రక్రియ కుటుంబాలన్నింటిలో ఒకే విధంగా జరగదు. వారి వారి ఆచార-సంప్రదాయాలు, విద్యాస్థాయి, ఆశ-ఆకాంక్షలు, అభిరుచి, ప్రాధాన్యత మొదలగునవి సమాజీకరణ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి. దీనివలన సమాజీకరణ ప్రక్రియలో తెలిసో లేదా తెలియకో విలువలను ఆచార సంప్రదాయాలు విభిన్న రీతిలో తమ పిల్లలకు తెలుపుతుంటారు. ఉదాహరణకు పిల్లవాడు ఆట్లాడి ఇంటికి ఆలస్యంగా వచ్చినచో భయపెట్టే విధానానికి, అమ్మాయి ఆలస్యంగా ఇంటికి వస్తే భయపెట్టే విధానానికి వ్యత్యాసం చూడవచ్చు. సాధారణంగా కుమారున్ని వచ్చావా కొడకా అంటే కూతురిని ఇంత ఆలస్యమెందుకు చేశావ్ చీకటి పడేలోపే ఇంటికి చేరుకోవాలి అంటుంటారు. ప్రత్యేకంగా భారతదేశంలో వంటకు మరియు కుటుంబ సేవలకు కూతురు సహాయం చేయడానికి అపేక్షిస్తారు. అయితే, కుమారుని నుండి వీటిని నిరీక్షించరు. అదే విధంగా ఆడపిల్లలకు ఆట్లాడటానికి బొమ్మలు, మగ బిడ్డలకు క్రికెట్ బ్యాట్ ఇస్తారు. ఈ విధంగా భిన్నంగా లింగాధారిత సమాజీకరణ ప్రక్రియ సామాన్యంగా జరుగుతుంటుంది. దీనిని వ్యత్యాసం చూపు సమాజీకరణం అంటారు.

> ***కార్యాచరణం***
> *విశేష సాధనలు చేసిన మహిళల గురించి వివరాలు సేకరించండి*

ప్రస్తుతఆధునికసంకీర్ణసమాజంలోమహిళలహోదాలు గణనీయంగా మార్పు చెందుతాయి. అవి కాలకాలానికి దేశం నుండి దేశానికి మార్పుచెందాయి. భారతదేశంలో జాతీయ మరియు ప్రజాస్వామ్య ప్రజ్ఞ, నూతన ఆర్థిక వ్యవస్థ, ఆధునిక విద్య స్త్రీలను పరాధీనత నుండి విడుదల చేసి నూతన రూపాన్నిచ్చింది. మొదట పురుషులకు మాత్రమే పొందుచున్న కొన్ని హక్కులను ఇప్పుడు స్త్రీలు కూడా పొందడం ప్రారంభించారు. గనులపని, ఉక్కు కర్మాగారాలలో పని, సొరంగంతోడు పని, సముద్ర అడుగుభాగాలనుండి వనరులను తీయు పని మొదలగు రంగాలలో స్త్రీలు ఇటీవల అవకాశాలు పొందుతున్నారు. వైద్య వృత్తి, వకీలు వృత్తి, విశ్వవిద్యాలయ స్థాయి పరిశోధన, కర్మాగారాల కార్యం, సైనికలు, పరిశ్రమలు, యుద్ధోపకరణాల ఉత్పాదనా కార్యాలలో మహిళలు పాల్గొంటున్నారు. ఈ దిశలో ఇదివరకే సమాజీకరణ ప్రక్రియ సమానత్వం మరియు సమాన అవకాశాల దృష్టివలన సమాజీకరణ ప్రక్రియ ప్రముఖంగా జరుగుతున్నది. అందులోనూ స్వాతంత్ర్యా నంతరం భారతదేశంలో కనబడ్డ సమానత్వ తత్వపు అమలు, ఆడపిల్లల విద్యకొరకు ప్రభుత్వం చేపట్టిన విశేష కార్యక్రమాలు ఆర్థిక ప్రగతి మరియు నగర ప్రదేశాల అభివృద్ధి, మారిన సామాజిక ధోరణులు, సమాజీకరణంలో లింగ సమానత్వాన్ని తేవడంలో ప్రముఖ పాత్ర వహించాయి.

©KTBS Not to be republished

# అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. మానవుడు సామాజిక వ్యక్తి అయ్యే ప్రక్రియను ______________ అంటారు.
2. తల్లియే పిల్లల మొదటి ______________ .
3. సమాజీకరణయొక్క ప్రముఖ సాధన __________ .
4. రేడియో సమాజీకరణం యొక్క __________ . సాధన

**II కింది ప్రశ్నలకు చర్చించి, జవాబులివ్వండి.**

1. సమాజీకరణంలో పాఠశాల పాత్రను వివరించండి
2. కుటుంబ సభ్యుల జతలో పిల్లలు నేర్చుకొను విలువలు ఏవి?
3. సమాజీకరణం ప్రక్రియ మహత్వాన్ని వివరించండి.
4. సమాజీకరణం ప్రక్రియలో సమూహ మాధ్యమాల పాత్రను వివరించండి.
5. సమాజీకరణం ప్రక్రియలో ఇరుగుపొరుగువారి పాత్రను వివరించండి.
6. సమాజీకరణం అనగానేమి?

**III కార్యాచరణాలు**

1. సమాజీకరణం పాత్ర గురించి వ్యాసం మరియు చర్చాపోటి ఏర్పరచండి.
2. మాధ్యమాలలో సమాజీకరణం గురించి వచ్చెడి లేఖనా సాక్ష్య చిత్రాలను సేకరించి, వివరించండి.

**IV కార్యయోజనం**

1. కుటుంబం, పాఠశాల, సమూహ మాధ్యమాల సమాజీకరణ ప్రక్రియ యొక్క చిత్రాలు గీయమని తెలపాలి.

✦✦✦✦✦

©KTBS Not to be republished

# భూగోళ శాస్త్రం

## అధ్యాయం-1

## మన రాష్ట్రం - కర్నాటక

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *పీఠిక మన ప్రాంతవు ప్రాముఖ్యత తరతరాల సంస్కృతి, సంప్రదాయాలు*
- *కర్నాటక అన్న పేరుకు నేపథ్యం మరియు రాష్ట్ర అవతరణ*
- *కర్నాటక యొక్క భౌగోళిక ఉనికి, వైశాల్యం, భూమి, నీటి సరిహద్దులు, పొరుగు రాష్ట్రాలు.*

**పీఠిక:** క్రింది తరగతిలో సహజ భౌగోళిక అంశాల గురించి అధ్యయనం చేశారు. ఇప్పుడు మన భూమి, నాడు, కన్నడనాడు, కర్నాటక గురించి అద్యాయనం చేయబోతున్నారు. ఇది తనదే అయిన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను కల్గిఉండి, భారతదేశవు రాష్ట్రలలో ఒకటిగా ఉన్నది. ఈ ప్రాంతం అద్భుతమయిన ప్రదేశంలో ఏర్పడటమేకాక, విభిన్న భౌగోళిక లక్షణాల,జంతు, వృక్ష సంపద, వైవిద్యవైఎన మట్టిరకాలు, జలాశయలు, ఖనిజ, మానవ వనరులలో అలరారుచున్నది. సాహిత్యం, కళలు, తనదే అయిన ప్రత్యేక రీతిలో సంస్కృతిని కల్గి ఉండటమే కాక పవిత్రమైన ఆధ్యాత్మిక, చారిత్రిక ఖ్యాతి గడించిన పుణ్యక్షేత్రాలు ఎన్నో మన రాష్ట్రంలో ఉన్నవి. ప్రకృతి సౌందర్యం మరియు అడవి మృగాల సంపదలో ప్రపంచ కీర్తిని గడించిన ఘనత మన రాష్టనికి ఉన్నది.

**పేరు, నేపథ్యం :** మన రాష్ట్రం పేరు వెనుక విజ్ఞాన వేత్తలలో ఏకీభావం లేదు. కర్నాటక అన్న పేరు ప్రాచీన కాలంనుండి వాడుకలో ఉన్నది. ఈ భూమిని కరునాడు(కర్+ నాడు = నల్లరేగడి భూమి) అని పిలిచేవారు. తమిళ భాషలో వ్రాసిన ప్రాచీన గ్రంధం శిలవృదికారంలో కరునాట్ అన్న పదం కర్నాటక బదులుగా ఉపయెగించినారు. కరునాట్ అనగా ఎత్తైన ప్రదేశం అని అర్థం. ఇది పూర్వజఒ కావేరి నదినుండి. గోదావరి నదివరకూ వ్యాపించి ఉండేది అని నృపతుంగ అస్థానకవి శ్రీవిజయుడు రచించిన వ్యాకరణ గ్రంధం కవిరాజమార్గములో పేర్కొనబడినది. స్వాతంత్ర్యానంతరం, భారతదేశం ఎన్నో రాష్ట్రాలుగా విభజింపడినది. 1947 సం.లో 9 దక్షిణ ప్రాంతవు మైసూరు రాష్ట్రాన్ని రూపొందించారు. తరువాత భాషా ప్రాతికపై రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు మరియు కొడగు ప్రాంతాలలో చేరి పోయిన కన్నడ భాషను మాట్లాడే ప్రజలు ఉండే ప్రదేశాలను ఒకటిగా చేయటం వలన 1956 నవంబర్ 1న 'విశాలమైసూరు రాష్ట్రం' రూపకల్పన జరిగినది. ఈ మరపురాని సంఘటన చిహ్నంగా ప్రతిసంవత్సరం నవంబర్ నెలలో రాజ్యోత్సవం ఆచరించెదరు. కన్నడిగుల ఇష్టప్రకారం మన రాష్ట్రాన్ని 'కర్నాటక' అని 1973 నవంబరు మాసంలో మరలా నామకరణం చేశారు. (ఆసమయంలో కర్నాటక ముఖ్యమంత్రిగా శ్రీదేవరాజ అరసు ఉన్నారు.)

### భౌగోళిక ఉనికి

భారత దేశంలోని 29 రాష్ట్రలలో కర్నాటక కూడా ఒకటి. ఇది భారతదేశవు దక్షిణాన ఉండి ద్వీపకల్పం పడమటి మధ్యభాగంలో వెలసినది. ఇది $11^0$ -$31^0$ మరియు $18^0$-$45^0$ ఉత్తర అక్షాంశాలు, అదే విధంగా $74^0$-$12^0$ మరియు $78^0$-$40^0$ తూర్పు రేఖాంశాల మధ్యన విస్తరించినది. ఉత్తరాన ఉన్న



©KTBS Not to be republished

చిట్టచివరి బిదురు జిల్లా ఔరాదు తాలుకా నుండి, దక్షిణవు చివరిలో ఉన్న చామరాజనగరం జిల్లావరకు మొత్తం 750 కి.మీ పొడవు ఉన్నది. పడమట నుండి తూర్పుకు 400 కి.మి. వెడల్పుగా ఉన్నది. ఉత్తర కన్నడజిల్లా కారవార, పూర్తిగా పడమటగా ఉండగా, కోలారు జిల్లాలోని ముళబాగిలు తాలూకా తూర్పున చివరగా ఉన్నది. కర్నాటక రాష్ట్రానికి భూమి మరియు నీరు రెండూ సరిహద్దులుగా ఉన్నవి.

పడమట అరేబియా సముద్రము, ఉత్తరాన మహారాష్ట్ర, తూర్పున ఆంధ్రప్రదేశ్ దక్షిణాన మరియు ఆగ్నేయంలో తమిళునాడు, నైరుతి వైపు కేరళ, వాయవ్యాన గోవా సరిహద్దులగా ఏర్పడినవి. ఆకారంలో కర్నాటక జీడిపప్పు పోలి ఉండును.




©KTBS
Not to be republished

### వైశాల్యం

కర్నాటక రాష్ట్రం 1,91,791 చదరవు కి.మీ. విస్తరించి ఉన్నది. వైశాల్యంలో భారతదేశవు ఎనిమిదవ పెద్ద రాష్ట్రముగా పరిగణించబడుచున్నది. అంతేకాక 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం 6,11,30,704 జనాభాను కల్గి, జనాభా విషయంలో తొమ్మిదవ స్థానాన్ని పొందినది. భారతదేశవు మొత్తం భౌగోళిక వైశ్యాలంలో కర్నాటక వైశ్యాలం 5.83 శాతము ఉన్నది.




©KTBS Not to be republished

> **మీరు తెలుసుకోండి**
> కేంద్ర ప్రభుత్వంచే ప్రత్యేక హోదాను పొందిన హైద్రాబాదు జిల్లాలు బీదర్, రాయచూరు, కలబురగి, కొప్పళ, యాదగిరి, బళ్ళారి.

2011 లో ఉన్నట్లుగా మన రాష్ట్రంలో 30 జిల్లాలు ఉన్నవి. ఈ జిల్లాలలో 176 తాలూకాలు, 769 హోబళ్ళు 347 పట్టణాలు, 29,340 గ్రామాలు ఉన్నవి. బెళగావి జిల్లా వైశాల్యంలో చాలా పెద్దది, మరియు బెంగళూరు నగరం చాలా చిన్న జిల్లా. బెంగళూరు కర్నాటకకు రాజధాని. పరిపాలనా సౌలభ్యం కొరకు కర్నాటకను నాలుగు విభాగాలుగా విభజించినారు. అవిఏవనగా - బెంగళూరు, మైసూరు, బెళగావి మరియు కలబురగి.

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. కన్నడ రాజ్యోత్సవాన్ని ప్రతిసంవత్సరం ______________ తారీఖున ఆచరించెదము
2. కర్నాటక అని పునర్నా మకరణము చేసిన సంవత్సరం ______________
3. కర్నాటక తూర్పుభాగములో ______________ మరియు ______________ రాష్ట్రాలున్నాయి.
4. కర్నాటకలోని ______________ జిల్లా వైశాల్యంలో పెద్దది.
5. కర్నాటక భారతదేశ ______________ భాగంలో ఉంది.

**II ఈ కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి సమాధానలు రాయండి.**

1. కర్నాటక రాష్ట్రం అక్షాంశ మరియు రేఖాంశాల విస్తరణ గురించి రాయండి.
2. మన సరిహద్దు రాష్ట్రాల పేర్లు రాయండి.
3. కర్నాటక రాష్ట్రం నాలులు పరిపాలనా విభాగాలు ఏవి?
4. భారతదేశంలో కర్నాటక రాష్ట్రభౌగోళిక ఉనికిని తెల్పండి.

**III కార్యకలాపాలు**

1. కర్నాటకరేఖా పటాన్ని గీచి, జిల్లాలను గుర్తించి, పేర్లను రాయండి మరియు కర్నాటక అక్షాంశ, రేఖాంశ స్థానాలను తెలుపండి.

**IV ప్రణాళిక కార్యకలాపం**

1. మీజిల్లా / నగరం రేఖా పటాన్ని గీయండి, మీ ఉపాధ్యాయుల సహాయంతో దాని అక్షాంశాలు రేఖాంశాల స్థానాలను మరియు పొరుగు జిల్లాలను గుర్తించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-2
# కర్నాటక భౌగోళిక విభాగాలు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటక యొక్క భౌతిక లక్షణాలు*
- *కర్నాటక యొక్క భౌతిక విభాగాలు*
- *కర్నాటక ఉన్న కొండలు, ఉన్నత శిఖరాలు*

**పీఠిక:** కర్నాటక రాష్ట్రం భారత ద్వీపకల్పంలో ఒక భాగముగా ఉంటూ విభిన్న భౌతిక లక్షణాలను కల్గి ఉన్నది. దీని దక్షిణ భాగం ఎన్నో హెచ్చుతగ్గులు కల్గి అసమానత్వాన్ని కల్గిఉండగా, ఉత్తర భాగం విశాలమైన పీఠభూమిని కల్గిఉన్నది. తీర ప్రాంతాలు, పర్వత ప్రాంతాలమధ్య విశిష్టమైన రీతిలో భేదాలు కల్గిఉన్నది. భూమి ఈశాన్యం వైపున కొంత ఏటవాలుగా ఉండగా, పశ్చిమాన ఎక్కువ ఏటవాలుగా ఉన్నది. ఎన్నో పర్వత శ్రేణులను, లోతైన లోయలను, ఇరుకుగా ఉన్న కాలిబాటలను ఇక్కడ చూడవచ్చును. ఈ రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాలు సముద్ర మట్టానికి 450 నుండి 900 మీటర్ల ఎత్తులో ఉన్నవి.

భూమి ఉపరితలపు లక్షణాలు, భూమి ఏర్పడిన విధానం ఆధారంగా కర్నాటక మూడు సహజ విభాగాలుగా విభజింపబడినది. 1) తీరమైదానాలు 2) పర్వత ప్రదేశాలు 3) మైదాన ప్రదేశాలు.

## 1. తీర మైదానాలు

భాషా ప్రాతికపై రాష్ట్రాల విభజన జరిగిన తరువాత కర్నాటకకు తీరరేఖ మరియు తీర మైదానం సరిహద్దులయినాయి. ఈ ప్రకృతి విభాగము అరేబియా సముద్రము మరియు మలెనాడు మద్య విస్తరించినది. మరియు దీనివైశాల్యం 12. కి.మి. నుండి 64 కి.మీ వరకు విస్తరించినది. దక్షిణ ప్రాంతాన విశాలంగా ఉండి ఉత్తరం వైపునకు పోయే కొద్దీ వెడల్పు తగ్గి, చాలా చోట్లలో ఏటవాలుగా ఉన్నది. దీని ఎత్తు సముద్ర మట్టానికికి 200 మీటర్ల పైన ఉన్నది. ప్రవహిస్తూ సముద్ర ప్రాంతం క్రమంగా హరించి పోతున్నది. అంతేకాక అవి ఉప్పునీటి సరస్సులను సృష్టిస్తున్నాయి. కానీ నదీ ముఖద్వారాలు విశాలమైన సారవంత మైన భూమిని సృష్టించలేక పోతున్నవి.

సముద్ర తీరం పొడవునా ఎన్నో ఓడరేవులు ఉన్నవి. వాటిలో 'నవ మంగళూరు' కర్నాటక రాష్ట్రపు అతి పెద్ద ఓడరేవుగా పిలుబడుచున్నది. భట్కళ, మల్పే, కారావార, కుమట, బేలెకెరె మరియు హొన్నావర చేపల రేవులను కల్గి ఉన్నవి. ఇక్కడ ఎన్నో సుందరమైన సముద్రతీరాలు పర్యాటకులను ఆకర్షిస్తూ ఉన్నవి. అవి ఏమనగా:- మంగళూరు సమీపాన ఉన్న సోమేశ్వర, ఉళ్ళాల, పణంబూరు, ఉడిపి సమీపానగల మల్పె, కారవార, హొన్నావర సమీపాన ఉన్న ముర్డేశ్వర మరవంతె మరియు గోకర్ణ సమీపానగల ఓం బీట్ మొదలగునవి సముద్ర తీరాన ఎన్నో చిన్న చిన్న ద్వీపాలున్నవి. వాటిలో సెయింట్ మేరీ ద్వీపం, కారవార సమీపాన ఉన్న అంజద్వీపం, దేవగడ,కాంజిగుడ్డ ద్వీపం

©KTBS Not to be republished

ముఖ్యమయినవి. తీర ప్రాంతాన నివశించే ప్రజల ముఖ్యవృత్తి - చేపలు పట్టుట. వ్యవసాయం చేయడం కూడా మరొక ముఖ్యమైన వృత్తి. ఇక్కడ జీడిపప్పు, కొబ్బరి, వక్క, ఏలక్కి మరియు వరి పంటలను పండించెదరు. దక్షిణ కెనడ, ఉత్తర కెనడ, ఉడిపి కర్నాటకలోని తీర ప్రాంతపు జిల్లాలు.

## 2. పర్వత (మలెనాడు) ప్రదేశం

మన రాష్ట్రపు పశ్చిమ కనుమలనే మలెనాడు అంటారు. దీనినే సహ్యాద్రి పర్వతాలు అని కూడా అంటారు. మలెనాడువరకూ సముద్ర తీర రేఖకు సమానాంతరంగా విస్తరించి ఉన్నది. పశ్చిమాన లోతైన ఏటవాలు ప్రదేశాలు ఉండగా, తూర్పు వైపుకు పోతూ క్రమంగా, నిధానంగా అంచెలంచెలుగా ఏటవాలుగా అయినవి వీటినే కనుమలు(Ghats) అని అందురు. ఇవి 650. కి.మీ. పొడవును, 50-76 కి.మీ. వెడల్పును కల్గిఉన్నవి. వీటి సరాసరి ఎత్తు సముద్ర మట్టానికి సుమారుగా 900 నుండి. 1500 మీటర్ల వరకూ ఉన్నది. ఈ పర్వతాలు అరేబియా సముద్రం మీదుగా వార్షాన్ని మోసుకుని వచ్చే మేఘాలను అడ్డగించి, 200సెంమీ. ఎక్కువ వర్షపాతం కల్గడానికి ఇవి తోడ్పడతాయి.

**మీరు తెలుసుకోండి**

- కర్నాటక ముఖద్వారం - నవమంగళూరు ఓడరేవు
- సేంట్‌మేరిస్ ద్వీపం స్థానికంగా తోన్సేపార్ అని అంటారు.
- మురుడేశ్వర సమీపంలో నేత్రాణి ద్వీపముంది. పావురాలు అధికంగా ఉంటాయి. కావున దీన్ని పిజన్ ఐల్యాండ్ అని అంటారు.

ఇక్కడఉన్న ఎత్తైనశిఖరాలు ఏవనగా ముళ్ళయ్యనగిరి, కుదురె ముఖ కల్వట్టగిరి, రుద్రగిరి, దేవీరమ్మన గుడ్డ మొదలగునవి. ఇవి చిక్కమంగళూరు జిల్లాలో ఉన్నవి. ఇవి కాక, బల్లాళయన దుర్గ, మెర్తిగుడ్డ, పుష్పగిరి, కొడచాద్రి మొదలగు పడమటి కనుమలలోని ఎత్తైన శిఖారలు. వీటి అన్నిటిలోనూ ముళ్ళయ్యనగిరి (1913 మీ) శిఖరం రాష్ట్రంలోనే ఎత్తైనది. ఇది బాబా బుడానగిరి పర్వతాలలో ఉన్నది.




కర్నాటకలో తూర్పు మైదానాల నుండి పడమటి కనుమలను దాటి తీర మైదానాలకు వెళ్లే దారులను పర్వత మార్గాలు అంటారు ముఖ్యమైన కొండల వరుసల మద్యగల దారులు(Ghat sections) ఏవనగా

1. **చార్మాడి ఘాట్:** మంగళూరు, చిక్క మంగళూర్లను కలుపుతుంది

2. **శిరాడి ఘాట్** : ఇది హాసన, సకలేశపుర, మంగళూరులను కలుపుతుంది.

3. **ఆగుంబె ఘాట్** : ఈ ఘాట్ రోడ్డు శివమొగ్గ, కుందాపుర్‌లను కలుపుతుంది.

©KTBS Not to be republished

**4. హులికల్ ఘాట్** : ఈ ఘాట్ రోడ్డు శివమొగ్గ, కుందాపూర్‌లను కలుపుతుంది.

మలనాడులో వర్షపాతము ఎక్కువగా ఉండటము వలన ఈ ప్రదేశం అందమైన దట్టమైన సతత హరితారణ్యలను కల్గి ఉన్నది. ఇది ఎన్నో నదులకు జన్మస్థానమయినందన. అవి లోతైన ఏటవాలు ప్రదేశలకు ప్రవహించినపుడు అత్యంత సుందరమైన జలపాతలు ఏర్పడును. వాటిలో-భారత దేశంలోనే ఎత్తైన జోగ్ జలపాతం(శరావతి నది) కూడా ఉన్నది. ఉంచళ్ళి, మాగోడు, గోకాక్, శివనసముద్రం, అబ్బె జలపాతం కూడా ముఖ్యమైన జలపాతలు. ఈనదులు లోయలను, కనుమలను(Passes) కూడా ఏర్పరచినవి. ఇక్కడ కాఫీ, టీ, రబ్బరు, మరియు సుగంధ ద్రవ్యాలు సమృద్ధిగా పండును. ఎక్కువగా కాఫీ, టీ, రబ్బరు, మరియు సుగంధ ద్రవ్యాలు అని అందురు. కొడగు జిల్లాలో చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండుటవలన దానిని 'కర్నాటక కాశ్మీరు' అని అంటారు. నారింజ పండ్లు కొడగు జిల్లాలో సమృద్ధిగా పండుటవలన ఈ జిల్లాను నారింజ భూమి అని అందురు. మలెనాడు ప్రదేశాన్ని జీవ వైవిద్య కేంద్రంగా గుర్తించి రక్షణను కల్పించినారు. హాసన్, కొడగు, శివమొగ్గ, చిక్కమంగళూరు మలనాడు జిల్లాలు.

**మీరు తెలుసుకోండి:**
బాబాబుడన్ పర్వతానికి మరో పేరు చంద్రద్రోణ పర్వతం

## 3. మైదాన ప్రదేశం

తూర్పు మలనాడులో విశాలమైన సముద్రమట్టానికి 450 నుండి 760 మీటర్ల ఎత్తున విస్తరించి ఉన్నవి. ఈ ప్రాంతం కృష్ణ, తుంగభద్ర, కావేరి నదులు నీటి ప్రవాహాలతో అలరారుచున్నది. మరియు ఎన్నో పర్వత శ్రేణులను కూడ ఇక్కడ చూడవచ్చును. తూర్పువైపున భూమి ఏటవాలుగా ఉండి, ఉత్తరం నుండి దక్షిణం దాకా ఎత్తు క్రమేణ పెరుగుతూ పోతుంది. మైదానాలను రెండు భాగాలుగా విభజింపవచ్చును. 1) ఉత్తర పీఠభూమి 2) దక్షిణ పీఠభూమి

**కార్యకలాపం :**
మీ జిల్లా ఏ ప్రాకృతిక విభాగలంలో ఉంది. సరిహద్దు జిల్లాలను పేర్కొని ప్రత్యేక లక్షణాలను పట్టి చేయండి.

**i) ఉత్తర మైదానాలు:** ఇది విశాలంగా ఉండి నల్లరేగడి మట్టితో విస్తరించి ఉన్నది. ఈ భూమి సముద్ర మట్టానికి 365 నుండి 610 మీటర్ల ఎత్తులో ఉన్నది. కొండలు, గుట్టలతో ఈ ప్రాంతం నిండి ఉన్నది. వాటిలో నరగుంద, పరసగడ గుట్ట, ఇళకల్ గుట్ట ముఖ్యమైనవి. తూర్పున ఉన్న సవదర్వత్తి మరియు బాదామి ప్రాంతాలలో సున్నపురాయి నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నవి. 62 మీటర్ల ఎత్తునుండి ప్రవహిస్తూన్న నది ఘటప్రభ వలన గోకాక్ జలపాతాన్ని సృష్టిస్తూ పర్యాటకులను ఆకర్షించుచున్నది. ఇవేకాక ఛాయ భాగవతి, మరియు సూగల జలపాతాలు కూడా ఈ ఉత్తర పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి. బిదరు, విజయపురం, కలబురగి, యాదగిరి, గదగ్, కొప్పళ రాయచూరు, బళ్ళారి, బాగలకోట, జిల్లాలు మరియు ధారవాడ, బెళగాం జిల్లాలోని కొన్ని భాగాలు ఈ ఉత్తర పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి. వేసవి కాలంలో ఎక్కువ వేడిగా ఉండుటవలన ఈ ప్రాంతం అధిఖ ఉష్ణోగ్రత గల ప్రాంతం అని పెరుపొందినది. ఈ ప్రాంతంలో పొడివాతావరణంలో పెరిగే జొన్న, సజ్జ, వేరుశనగ, ప్రత్తి, చిక్కుడు పప్పుదాన్యాలు మొదలగునవి పండును.

©KTBS Not to be republished

**2. దక్షిణ మైదానాలు :** ఇది దక్షిణాన తుంగభద్రనది ప్రాంతం నుండి దక్షిణాన చామరాజనగర జిల్లావరకు విస్తరించినది. ఈ పీఠభూమి విస్తారంగా ఎర్రమట్టిని కల్గి ఉన్నది. ఇది ఎన్నో ఎత్తు పల్లాలను, కల్గి, సముద్రమట్టానికి 900 నుండి 975 మీటర్ల ఎత్తులో ఉన్నది. ఇది ఉత్తరవు పీఠభూమి కంటే ఎత్తున ఉండి, తూర్పువైపున ఏటవాలుగా ఉన్నది.



మధుగిర ఏకశిలా కొండ



ముళ్ళయ్యన గిరి

బిళిగిరిరంగన కొండ, నారాయణ దుర్గ, నందికొండ, శివగంగ, సావనదుర్గ మొదలైనవి ముఖ్యమైన కొండలు ఈ పీఠభూమిలో ఉన్నవి. మధుగిరి కొండ ఆసియా ఖండంలోనే ఒక అతి పెద్ద ఏకశిలా కొండ చిక్కబళ్ళాపురంలోని నందికొండ, చెన్నకేశవ కొండ, కవలె దుర్గ మరియు స్కందగిరి (హరిహరేశ్వర కొండ) మండ్య జిల్లాలోని ఆదిచుంచునగిరి, చామరాజనగర జిల్లాలోని బిళిగిరి రంగన కొండ, మలెమహదేశ్వర కొండ, గోపాలస్వామి కొండ, మైసూరు జిల్లాలోని చాముండికొండ ముఖ్యమైనవి. అంతేకాక ఈ ప్రాంతం వర్షచ్ఛాయా ప్రాంతంగా(rain-shadow) ఉన్నది. కావేరి, పాలర్, పెన్నార్ ఇక్కడ ప్రవహిస్తున్న ముఖ్యనదులు. రాగి, వరి, చెఱకు, వేరుశెనగ, మల్బరీ చెట్లు కూరగాయలు, రకరకాల ఫలాలు, పుష్పాలు మొదలగు ముఖ్యమైన పంటలు పండును. దావణగెరె, చిత్రదుర్గ, తుమకూరు, కోలారు, మండ్య, మైసూరు మరియు చామరాజనగర మొదలగు జిల్లాలు దక్షిణ పీఠభూమి ప్రాంతంలో ఉన్నవి.

> **కార్యాచరణం**
> మీ జిల్లా భౌగోళిక వైవిధ్యత గురించి టిప్పణి రాయండి.

### అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. మాల్పే సమీపాన ______________ ద్వీపం ఉన్నది.
2. సహ్యాద్రి అని ______________ ను అంటారు
3. ఆగుంబె కనుమలు ______________ మరియు ______________ ప్రదేశాలను కలుపుతున్నవి.
4. కర్నాటక కాశ్మీరు అని ______________ జిల్లాకు పేరు.

©KTBS Not to be republished

**II క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి సమాధానలు రాయండి**

1. కర్నాటక యొక్క ముఖ్యమైన భౌతిక విభాగాలు పేర్కొనండి
2. మలెనాడు ప్రదేశ లక్షణాలను రాయండి
3. కర్నాటక రాష్ట్రపు తీర మైదానాల గురించి వ్రాయండి
4. దక్షిణ కర్నాటకలోని ముఖ్యమైన కొండల పేర్లు వ్రాయండి
5. పడమటి కనుమల్లోని ప్రముఖ పర్వత ఘాట్లు ఏవి ?

**III క్రింది వాటిని జత పరచండి**

| అ | ఆ |
|---|---|
| 1. జోగ్ జలపాతం | ఎ) మంగళూరు |
| 2. ఓం బిట్ | బి) ఉత్తర మైదానం |
| 3. నంది గిరిధామం | సి) శరావతినది |
| 4. ఏకశిలా కొండ | డి) గోకర్ణ |
| 5. వేడి ప్రదేశం | ఎఫ్) మధుగిరి కొండ |

**IV కార్యకలాపము**

1. మలెనాడు మరియు కోస్తా జిల్లాలను కర్నాటక భూపటంలో గుర్తించి, పేర్లు వ్రాసి, ప్రఖ్యాతిగాంచిన జలపాతల చిత్రాలను సంగ్రహించండి.

**V** కార్య యోజనం :

1. కర్నాటక రాష్ట్రంలోనిగల ప్రసిద్ధ కొండలు మరియు గిరిధామాల గురించి వివరాలు పొంది టిప్పణి రాయండి.
2. కర్నాటకలోని జలపాతాలను పట్టీచేసి. వాటి ఛాయా చిత్రాలను సేకరించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-3

# కర్నాటక - శీతోష్ణస్థితి, మృత్తికలు, సహజ వృక్షజాలం మరియు జంతు జాలం

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటక శీతోష్ణస్థితి, ముఖ్య లక్షణాలు*
- *కర్నాటకలో ఋతువుల ననుసరించి శీతోష్ణస్థితిలో వచ్చే మార్పులు.*
- *కర్నాటకలో ఋతువుల ననుసరించి జరిగే వర్షపాత విస్తరణ - పరిణామాలు*
- *కర్నాటకలోని మట్టి రకాలు, వాటి విస్తరణ*
- *కర్నాటకలోని వివిధ రకాలైన వృక్ష వర్గ సముహం విస్తరణ మరియు జంతు సంపద.*

## కర్నాటక శీతోష్ణస్థితి

కర్నాటకలో ఉష్ణమండల మాన్సూన్ శీతోష్ణస్థితి ఉన్నది. వేసవికాలంలో ఎక్కువ వేడిగా ఉండి ఆర్ధ్రతను కల్గిఉండును. మరియు చలికాలంలో చల్లగా ఉండి, పొడిగా ఉండటము ఈ శీతోష్ణస్థితి ముఖ్యలక్షణం. ఈ శీతోష్ణస్థితి అప్పుడప్పుడూ మారుతూ ఉంటుంది. ఈ విధంగా ఉండటానికి, భౌగోళిక స్థానం, సముద్ర తీరం, భౌతిక నైసర్గిక లక్షణాలు, వృక్షవర్గ సమూహాలు మరియు రుతు పవనాలు మొదలగునవి ముఖ్య కారణాలు. కనుక సంవత్సరపు శీతోష్ణస్థితి, వర్షపాత విస్తరణ రాష్ట్రమంతటా ఒకే రకంగా ఉండదు.

**ఋతువులు** : భారత దేశం లాగానే కర్ణాటక వార్షిక శీతోష్ణస్థితిని నాల్గు భాగాలుగా విభజింప వచ్చును. అవి ఏవనగా-

1. వేసవి కాలం(మార్చ్ నుండి మే వరకు)
2. వర్షాకాలం(జూన్ నుండి సెప్టంబరు వరకు)
3. తిరోగమన రుతుపవన కాలం(అక్టోబరు నుండి నవంబరు వరకు)
4. చలి కాలం (డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు)

**1. వేసవి కాలం** : ఈ కాలంలో ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. మార్చి తరువాత ఉష్ణోగ్రత రాష్ట్రమంతా ఒకే విధంగా పెరుగుతూ ఏప్రిల్, మే నెలల్లో, గరిష్టస్థాయికి చేరుకుంటుంది. రాయచూరులో సాధారణంగా ప్రతి సం. $45.6^0$సె. ఉష్ణోగ్రత నమోదు అవుతుంది కనుక అది మన రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యే ప్రాంతంగా ఉన్నది. ఉత్తర పీఠభూమి ఇతర జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రత పెరుగుతుంది. మొత్తానికి ఈ సమయాన మొత్తం కర్నాటకలో వాతావరణం వేడెక్కుతుంది. ఉత్తర పీఠభూమిలో ఆర్ధ్రత ప్రమాణం దక్షిణ పీఠభూమి

©KTBS Not to be republished

కంటే తక్కువగా ఉంటుంది. వేసవి కాలంలో అధిక ద్రవీభవనం వలన వర్షవు మేఘాలు ఏర్పడి, ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురుస్తుంది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్లు కూడాపడును. ఇవి సాధారణంగా మిట్టమధ్యహ్నాం కొంతసేవు మాత్రమే కురుస్తాయి. ఈ జల్లులు కాఫీ మొక్కలు పువ్వులు వికసించటానికి సహకరిస్తాయి కనుక ఈరకవు వర్షాన్ని 'కాఫీ పువ్వుల వర్షం' (Cherry Blossom Rain) అని, అంతేకాక ఈ జల్లులు మామిడి కాయలు పండ్లు అవటానికి తోడ్పడును కనుక 'మామిడి జల్లులు' అని కూడా అంటారు. ఈకాలంలో రాష్ట్ర సరాసరి వర్షపాతంలో ఈ తొలకరి వర్షాలు 7% ఉంటాయి.

**2. వర్షాకాలం:** దీనిని నైరుతి పవనాల కాలం అని కూడా అంటారు, అరేబియా సముద్రం మీదనుండి వీచే ఈ గాలులు తేమ అంశాన్ని కలిగి ఉండి, పడమటి కనుమలను ఢీకోని అత్యధిక వర్షాన్ని కురిపిస్తాయి. ఈ పవనాలు తూర్పువైపుకు వెళ్లేకొద్దీ వర్షం తగ్గుతుంది. పడమటి కనుమల తూర్పు భాగంలో తక్కువ వర్షం కురుస్తుంది. దీని ఫలితంగా తూర్పు పీఠభూమి 'వర్షచ్ఛాయా' ప్రదేశంగా మార్పుచెందుతుంది. ఆగుంబెలో అధిక వర్షపాతం కురుస్తుంది కనుక ఈ ప్రాంతాన్ని 'దక్షిణ చిరపుంజి' అని అంటారు. భాగమండల మరియు హులికల్‌లలో కూడా అధిక వర్షం కురుస్తుంది. చిత్రదుర్గలోని చళ్ళకెరె సమీపాన ఉన్న ' నాయకనహట్టి' లో అతి తక్కువ వర్షపాతం నమోదు అయినది. ఈకాలంలో రాష్ట్రమంతటా అధిక ఉష్ణోగ్రతతో పాటు అధిక అర్ద్రతను (humidity) కలిగి ఉండును. రాష్ట్రమంతటా మేఘాలతో కూడిన వాతావరణం ఉండును. ఈ కాలంలో రాష్ట్రవు సరాసరి వర్షపాతంలో 80 % వర్షాలు కురుస్తాయి.

**3. తిరోగమన ఋతు పవన కాలం :** నైరుతి ఋతు పవనాలు అక్టోబరు ప్రారంభం నుండి వెనుతిరగడం ప్రారంభిస్తాయి. దీనిని నైరుతి ఋతు పవనాల నిర్గమన కాలం లేదా ఋతు పవన తిరోగమన కాలం అంటారు. ఈ సమయంలో ఉష్ణోగ్రత తక్కువై పీడనంపెరుగుతూ పోవటంతో నైరుతి ఋతుపవనాలు ఈశాన్యం నుండి నైరుతి వైపునకు వీస్తూ తిరోగమిస్తాయి. ఈ పవనాలు భూమిపైనుండి వీచుట వలన వర్షాన్ని తీనికునిరావు. అయితే బంగాళా ఖాతం పైనుండి వీచేటపుడు దక్షిణ పీఠభూమి జిల్లాల్లో తక్కువ వర్షం కురుస్తుంది. బంగాళాఖాతం పైనుండి ప్రచం డ పవనాల వలన నవంబర్, డిసెంబరు నెలలో వర్షం కురుస్తుంది. ఈఋతువులో రాష్ట్రంలో 12% వర్షం కురుస్తుంది. ఈ సమయాన రాష్ట్రవు వాతావరణం అనిశ్చితంగా ఉండును.




Not to be republished ©KTBS

**4. చలికాలం:** ఈ కాలంలో తక్కువ ఉష్ణోగ్రత, తక్కువ ఆర్ద్రత, తక్కువ వర్షపాతం ఉంటాయి. మనం స్వచ్ఛమైన నీలి ఆకాశాన్ని చూడవచ్చును. సరాసరి ఉష్ణోగ్రత $25^0$ నుండి $27^0$సెల్సియస్ల వరకూ ఉంటుంది. జనవరి నెలలో అతి తక్కువ ఉష్ణోగ్రత సమెదు అవుతుంది. దీనిని కర్నాటక 'విహార యాత్ర నెల' అని అంటారు. ఈ సమయాన బెళగావిలో కనీన ఉష్ణోగ్రత $6.7^0$సెల్సియస్ నమోదు చేయబడినది. ఉత్తర ప్రాంతవు జిల్లాల్లో తక్కువ ఉష్ణోగ్రత ఉండి, మడికేరి బళ్ళారి సరాసరి ఉష్ణోగ్రత $10^0$సెల్సియస్ ఉంటుంది. విజయాపురం, కలబురగి మరియు బీదరులలో చలికాలంలో వర్షపాత విస్తరణ తక్కువగా ఉంటుంది. అనగా రాష్ట్రపు సరాసరి వర్షపాతంలో నగరం వర్షపాతం మాత్రం కురుస్తుంది. కొన్నిసార్లు తెల్లవారు జామున దట్టమైన పొగ మంచు కన్పించును.

**వర్షపాతం:** మలెనాడు క్రొంత ప్రాంతం, తీరప్రాంత తాయి అధిక వర్షల మరియు ప్రదేశాలు, తూర్పు భాగవు మైదానాలు తక్కువ వర్షం కురియు ప్రదేశాలు అకాల మరియు అసమాన వర్ష పాతంలో రాష్ట్రంలో అప్పడప్పుడు కరువు, వరదలు సంభవిస్తుంటాయి.

## కర్నాటకలోని మృత్తికలు.

భూమిపై ఉన్న పలుచని పొరనే మృత్తిక లేక మట్టి అని అంటారు. వ్యవసాయాభివృద్ధికి సారవంతమైన మట్టి అవసరము. కర్నాటకలో వివిధ రకాలయిన మట్టి వనరులు లభించును. ఈ మృత్తికలు లవణాలను, శిలాజాలను కలిగి సారవంతమై ఉండును. ఈ మృత్తికలు నాల్గురకాలుగా విభజింపవచ్చును. 1) ఎర్రమట్టి 2) నల్లరేగడి మట్టి 3) ల్యాటరైట్ మట్టి 4) తీర ప్రాంతవు ఒండ్రుమట్టి.




**1) ఎర్రమట్టి:** ఈ మట్టిలోని ఇనుప అంశం ఇనుప ఆక్సైడ్ పరివర్తన చెందటం వలన ఇది ఎరుపు రంగును పొందింది. ఈ మట్టిలో జైవికాంశం, ఫాస్పరస్, సున్నం ఉండటము వలన పలుచని పొరలుగా ఉండి, ఎక్కువ తేలికగా ఉండటము వలన ఈ మట్టిలో సారం తక్కువ. నీటిని నిలవ ఉంచుకునే శక్తి తక్కువగా ఉంటుంది. ఈ మట్టి కర్నాటకలో ఎక్కువగా విస్తరించి ఉన్నది. దక్షిణ కర్నాటకలో ఈ రకం మట్టి ఎక్కువ రాగి, వరి, సజ్జ జొన్న, ద్విదళ ధాన్యాలు, పొగాకు, పేరుశనగ మొదలగు వర్షాధార పంటలు ఈ మట్టిలో పండును. తుమకూరు, బెంగళూరు, రామనగరం, చిక్కబళ్ళాపురం,కోలారు, చామరాజనగర, మండ్య, మైసూరు మొదలగునవి ప్రాంతాలలో ఈ మట్టి కనబడుతుంది.

**2) నల్లరేగడి మట్టి:** ఈ మట్టి అగ్నిశిలల శిథిలీకరణం ద్వారా ఏర్పడినది. దీనిలో అల్యూమినియం, మెగ్నీషియం, ఇనుప ఆక్సైడ్ లున్నవి. దీని

©KTBS Not to be republished

వలన ఇది నలుపు రంగులో ఉండును. దీనిని నల్లపత్తి మన్ను అని కూడా అంటారు. ఈ మట్టి సారవంతమై ఉండి తేమను నిలువ ఉంచుకునే శక్తి కల్గి ఉంటుంది. కనుక ఈ మట్టిలో వివిధ రకాలయిన పంటలను పండించవచ్చును. ఈ మట్టిలో పొడిపంటలయిన పత్తి, జొన్న, సూర్యకాంతి పువ్వులు (ప్రొద్దు తిరుగుడు) మిరప, వరి మరియు ఉల్లి మొదలగునవి పండించ వచ్చును. ఈ రకమైన నల్లరేగడి మట్టి సాధారణంగా ఉత్తర కర్నాటక జిల్లాలైన ధార్వాడ, గదగ్, బళ్ళారి, కొప్పళ, కలబురగి, యాదగిరి, బాగలకోట, బెళగావి చిత్రదుర్గ మరియు చామరాజనగర జిల్లాలలో విస్తరించినది.

**3) ల్యాటరైట్ మట్టి :** ఈ రకమైన మట్టి అత్యధిక ఉష్ణోగ్రత అధిక వర్షపాతం గల ప్రదేశాలలో కనబడుతుంది. నీటిలో కరిగే స్వభావంగల సున్నం మరియు సిలికేట్‌లు వర్షపు నీటిలో కరిగి, క్రింది పొరలలో చేరి స్థిరపడతాయి. కరగని గుణం గల ఇనుము, మరియు అల్యూమినియం పై పొరలలో మిగిలిపోతాయి. ఇది వర్షాకాలంలో మెత్తబడి, వేసవి కాలంలో ఎండి గట్టిపడి ల్యాటరైట్ శిల అవుతుంది. ఈ రాతిని కట్టడాల నిర్మాణాలలో ఉపయోగించెదరు. ఈ మట్టిలో, రబ్బరు, కొబ్బరి మొదలగు పంటలను పండించెదరు. ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ, కొడగు, చిక్కమగళూరు, శివమొగ్గ, బెళగావి మొదలగు మలెనాడు జిల్లాలలో ఈ రకం మట్టి ఎక్కువగా విస్తరించినది.

**4) తీర ప్రాంతపు ఒండ్రుమట్టి:** నదులు, సముద్రాల ప్రవాహాల ద్వారా కొట్టుకుని వచ్చి నిక్షేపించిన మట్టిని ఒండ్రు మట్టి(Alluvial Soil) అని అంటారు. రాష్ట్రపు తీర ప్రాంత జిల్లాలయిన ఉడుపి, దక్షిణ కన్నడ మరియు ఉత్తర కన్నడలలో ఈ మట్టి ఎక్కువగా విస్తరించినది. ఈ మట్టిలో, ఇసుక మరియు బంకమట్టి కలిసిఉన్నాయి. ఈ మట్టిలో జీవపదార్థ పోషకాలు ఎక్కువగా ఉన్నవి. వరి, (జీడిపప్పు), కొబ్బరి, వక్క, అరటి మొదలగు పంటలు ఈరకమైన మట్టిలో సమృద్ధిగా పెరుగును.

## సహజ వృక్ష జాలం

సహజంగా పెరిగే వివిధ రకాలయిన మొక్కలు, వృక్షాలను సహజ వృక్షజాలం అని అంటారు. కర్నాటకలో వివిధ వృక్ష వర్గ సమూహం పుష్కలంగా ఉన్నది. వృక్షజాతులు జీవరాసుల సమతౌల్యస్థితిని (ecological balance) కాపాడుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నవి. ఈ చెట్లవలన కలప, వంటచెరకు, పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు, మందుల తయారీలో ఉపయోగపడే వనమూలికలు, పుట్టతేనె, వెదురు, బెత్తం మొ. నవి లభించును. ఈ అరణ్య ప్రాంతాలు జంతువులకు ఆవాసం అయినది ఏనుగు, పులి, సింహం, చిరుతపులి, అడవి ఎద్దు, జింక నెమళ్ళ మొదలగునవి కర్నాటక అటవీ ప్రాంతంలో చూడవచ్చును. ఈ అడవులు మానసిక ఉల్లాసాన్ని కల్గించే పర్యాటక కేంద్రాలు కూడా అయినవి. ఇవి వాతావరణ కాలుష్యాన్ని అదువులో ఉంచును. శ్రీగంధం చెట్లు కర్నాటక అడవుల ప్రత్యేక. సెంట్లు, నైపుణ్యంతో చెక్కి చేసే వస్తువులు, సబ్బులు, మందులు మొదగునవి శ్రీగంధం వృక్షం ఉపయోగించి తయారు చేస్తారు. ఇవి ప్రపంచమంతా పేరుపొందినవి. కనుక దేశ వ్యాప్తంగానే కాకుండా విదేశాలకు కూడా ఈ గంధపు వస్తువులను ఎగుమతి చేస్తున్నారు. దీనివలన కర్నాటకను 'శ్రీగంధపు భూమి' (The Land of sandalwood) అంటారు.

### వృక్షాల రకాలు

కర్నాటక వృక్ష జాతులను, వర్షపు ప్రమాణం. భూమి మరియు మట్టిరకం ఆధారంగా చేసుకుని వర్గీకరణ చేయబడినది. అవి ఏవనగా:- 1) నిత్య హరిద్వర్ణ అరణ్యాలు 2) ఆకురాల్పు అడవులు 3) మిశ్రమ అడువులు 4) పొదలు గడ్డిభూములు

©KTBS Not to be republished

**1) నిత్య హరిద్వర్ణ అరణ్యాలు** : ఈరకం అడవులు ముఖ్యంగా 250 సెం.మీ. కన్నా అధిక వర్షపాతం. న $25^0$సె. నుండి $27^0$ సె. ఉష్ణోగ్రతగల ప్రాంతాల్లో ఏటవాలు ప్రాంతాలు. ఇవి ఎల్లప్పుడూ ఆకుపచ్చగా ఉండటం వల్ల వీటిని సతత హరితారణ్యాలని అంటారు. ఇక్కడి అధిక వర్షం ఉష్ణోగ్రత, గాలిలో తేమ - ఆ అంశాలు అడవులు దట్టంగా పెరగటానికి కారణం అయ్యాయి. ఇక్కడి వృక్షాలు సుమారు 6 మీ. ఎత్తువరకూ పెరుగతాయి. ఎత్తైన ఈ చెట్ల చివర కొమ్మలు రెమ్మలు పందిరిలా ఒకదానికొకటి పెనవేసుకోవటం వలన సూర్యరశ్మి నేలను తాకదు. ఇక్కడ ముఖ్యంగా ఎబొని, మహాగని, నల్లతుమ్మ ఎర్రచేప, వెదురుపొదలు మరియు రబ్బరు వృక్షాలు అధికంగా పెరుగును. ఈ వృక్షాల మొదళ్లలో దట్టమైన పొదలు పెరుగుతాయి. వివిధ రకాలయిన ఔషధి మొక్కలు, దాల్చిన చెక్క, ఏలక్కాయ. లవంగాలు, ఔషది మూలికలు విస్తారంగా పెరుగును. ఈరకమైన అరణ్యాలను ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, శివముగ్గ, హాసన్, చిక్కమగళూరు చామరాజనగర, మరియు కొడగు జిల్లాలలో చూడవచ్చును.




**2) ఆకురాల్చు అడవులు** : చలికాలం తరువాత నీటితేమ కొరత వలన వృక్షాల ఆకులు రాల్చును. తిరిగి వసంత కాలంలో చిగురించును. కనుక వీటిని ఆకురాల్చు ఆడవులు అంటారు. సంవత్సరానికి సగటున 60-120 సెం. మీ. వర్షం పడే ప్రాంతంలో ఇవి కనపడతాయి. ఉదహరణ:- చిక్కమంగళూరు, మైసూరు, చామరాజనగర, హాసన జిల్లాల తూర్పు భాగం, తుమకూరు చిక్క బళ్ళాపుర కోలారు దక్షిణ భాగాలు, మండ్య, రామనగర మరియు బెంగళూరులోని గ్రామీణ జిల్లాలు మొదలగు ప్రాంతాలు. టేకు, (Teak), మహాగని, వేప, మామిడి, పనస, హొన్నె, మర్రి, సాల్, శ్రీగంధం, అరటి మొదలగు చెట్లు ఈ అడవులలో ఎక్కువగా పెరుగును. ఈ వృక్షాల కింద వెదురు బొంగులు, ఫేము తీగలు ఎక్కువగా పెరుగుతాయి. ఇవి వేసవిలో ఆకురాల్చును. ఈ వృక్షాలు దట్టంగా పెరుగవు. పలుచగాను. తక్కువ ఎత్తులోను ఉంటాయి.

**3. మిశ్రమ అడవులు** : సతత హరిత మరియు ఆకురాల్చు వృక్షాలు కలిసి పెరిగే వృక్షసమూహమే మిశ్రమ అడవులు ఈ ప్రాంతాల్లో సంవత్సరానికి సగటున 120 నుండి 150 సెం.మీ. వరకూ వర్షం పడుతుంది. ఈరకమైన అడవులు ఉడుపి, దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడలోన్ని కొన్ని ప్రాంతాలు, కొడగుజిల్లా తూర్పు ప్రాంతాలు మరియు చిక్కమగళూరు, హాసన, మైసూరు మొదలగు జిల్లాలలో కనబడును. టేకు, మహాగని, మర్రి, శ్రీగంధం, పనస, వెదురు మొదలగునవి ఇక్కడ విస్తారంగా పెరుగును. ఈ వృక్షాల వాణిజ్య పరంగా ఎంతో విలువైనవి.

©KTBS Not to be republished

**4. పొదలు/గడ్డి భూములు :** సంవత్సరానికి దాదాపు 60 సెం మీ. వర్షం కురిసే ప్రాంతాల్లో ఈరకమైన వృక్ష జాతిని చూడగలము. వర్షాభావము, పొడిగా ఉండే వాతావరణం ఈ రకమైన ముళ్లపొదలు, కురచగా ఉండే వృక్షజాలం పెరగటానికి కారణం. ఉదాహరణ : తుమ్మ, కసావి చెట్లు, ఖర్జూరం, తాటి. కికార్ చెట్లు, ఇతర గడ్డిజాతులు ఇక్కడ పెరుగును. అక్కడక్కడ మద్ది, మర్రి, వేప మొదలగు వృక్షాలు కూడ పెరుగును. ఈరకమైన వృక్షజాలం బిదురు, గుల్బర్గ, యాదగిరి, రాయచూరు కొప్పళ, విజయాపురం, బళ్ళారి, చిత్రదుర్గ మొదలగు జిల్లాలలో విస్తరించినవి.

సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న నదీ ముఖద్వార భూములు, నదులు నీటికయ్యలు, తీరప్రాంతాల్లోని సరస్సులు మొదలగు ప్రాంతాలలో ఈ వృక్షాలు పెరుగుతాయి. ఊడలు దిగటం ఈ వృక్షజాతి లక్షణం. వీటిని మాంగ్రోవ్ అడవులు అంటారు. ఇవి నీటి ఆటు పోటుల వలన, అలల తాకిడి వలన ఏర్పడిన అడవులు. ఈ వృక్షాలు ఉప్పు నీటిలో పెరిగే ప్రత్యేక లక్షణాన్ని కల్గి ఉన్నాయి. ఈరకమైన అడవుల విస్తరణ తక్కువగా ఉన్నది.

**మీరు తెలుసుకోండి**

- బెంగళూరు సమీపంనందు రామోహళ్ళిలో అతిపెద్ద మర్రిచెట్టు ఉంది.
- శిడ్లఘట్టం దగ్గర టి. వెంటకాపురంలో అతిపెద్ద వేపచెట్టు ఉంది.
- సవణూరు దగ్గర పెద్ద చింతమాను ఉంది.

సముద్రమట్టానికి 1400 మీ. కంటే ఎత్తుగా ఉన్న ప్రాంతాలు చల్లటి వాతావరణం కల్గి ఉంటాయి. ఉదహరణ: కుదురే ముఖ, బాబాబుడన గిరి, బిళిగిరి రంగన గుట్ట, కొడగుజిల్లాలోని బ్రహ్మగిరి మొదలగు గుట్టలపై పచ్చిక బయళ్లతో కూడిన ఏటవాలు ప్రాంతాలు ఉన్నాయి. లోతైన ఈ లోయలలో ఎన్నో అందమైన నీటి సరస్సులు, చిన్న చిన్న జలపాతలు చూడవచ్చును. ఈ ప్రాంతాలలో ప్రత్యేకమైన 'శోలా అడవులు' పెరుగుచున్నవి.

### అడవుల విస్తరణ

అన్ని రకాల అడవులను కలిపితే కర్నాటకలో నమోదు అయిన అటవీ ప్రాంతం 43.4 లక్షల చ.కి. మీటర్లు. ఇది రాష్ట్రపు భూగోళ ప్రాంతాంలో 22.6% భాగమున్నది, భారత దేశంలో ఎక్కువగా అడవులున్న రాష్ట్రాలలో కర్నాటక ఏడవ స్థానంలో ఉన్నది. ఉత్తర కన్నడ అధిక అరణ్యప్రాంతము ఉన్న జిల్లా తరువాత శివమొగ్గ, మరియు చామరాజనగర జిల్లాలు వరుసగా రెండవ మరియు మూడవ స్థానల్లో ఉన్నవి. అతి తక్కువ అరణ్య ప్రాంతం కల్గిన జిల్లా విజయాపురం.

## కర్నాటకలోని జంతు సంపద

కర్నాటకలో మొక్కలు, వృక్షసంపద వలననే వన్య మృగసంపద కూడా ఉన్నది. విస్తారమైన అటవీ ప్రాంతమే దీనికి కారణము. పడమటి కనుమలు ప్రపంచంలోని 'జీవ వైవిధ్య ఉల్లాస ప్రదేశాలలో (Hotspots) ఒకటిగా గుర్తించిబడినది. ఇది 'ప్రపంచ వారసత్వ ప్రాంతంగా'(World Heritage Area) ప్రకటించబడినది. భారతదేశంలో ఉన్న మొత్తం జంతువులలో, 25% పులులలో 10% మన

©KTBS Not to be republished

కర్ణాటకలోనే ఉన్నవి. ఇవి కాకుండా చిరుత, అడవి పంది, అడవి ఎద్దులు, జింకలు కణితి(Stag), ఎలుగుబంట్లు, ముళ్లపంది మరియు పాములు రంగురంగుల పక్షులు కూడా ఈ అడవుల్లో చూడవచ్చును.

> **మీరు తెలుసుకోండి**
>
> - కర్ణాటకలో ఐదు ప్రధాన పులుల పరిరక్షణా కేంద్రాలున్నాయి.
>
>   బండిపుర, నాగరహొళె, భద్రా, దాండేలి, అన్సి మరియు బిళిగిరిరంగనాథ దేవాలయాలు.
> - కర్ణాటకలోని ప్రసిద్ధ పక్షిధానం-రంగనతిట్టు.

పడమటి కనుమల మధ్యప్రాంతమైన కర్ణాటకలోని మలెనాడు ప్రాంతం మాత్రం తన సహజ జీవవైవిద్య సంప్రదాయాలను నిలబెట్టుకున్నది. దీనివలన ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సమూహాలను చూవచ్చును. వన్యప్రాణుల గృహాలయన కర్ణాటక రాష్ట్రవు అడవులను ఆరు ప్రాంతాలుగ వర్గీకరించినారు. అవి ఏవనగా 1) తీర ప్రాంతాలయిన ఉత్తర కన్నడ, మరియు బెళగావి 2) సహ్యాద్రి పర్వత శ్రేణులు ఉదాహరణ:- బాబా బుడన్ గిరి శ్రేణులు, బిళిగిరి రంగన కొండలు, మలై మహదేశ్వర గుట్ట, గోపాల స్వామి కొండలు, ఇవి దక్షిణ పీఠభూమిలో ఉన్నవి. రాణిబెన్నూరు ఉత్తర పీఠభూమిలో ఉన్న ముఖ్య మృగాలయం. కర్ణాటకలో 5 జాతీయ ఉద్యానావనాలు. 4 పక్షిధామాలు, 17 వన్యమృగ సంరక్షణ కేంద్రాలు ఉన్నవి.




ప్రముఖ ఉద్యాన వనాలు-వన్యజీవి సంరక్షణా కేంద్రాలు

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. వేసవి కాలం ______________ నెలలో ______________ వస్తుంది
2. అధిక వర్షం కురిసే ఋతువు ______________
3. ఉత్తర కర్నాటకలో ______________ మృత్తిక అధికంగా కనబడును.
4. సతత హరితారణ్యాలు ప్రాంతంలో ______________ ఉన్నవి.
5. అత్యధిక అటవి ప్రాంతం ______________ జిల్లాలో ఉన్నది.

**II క్రింది ప్రశ్నలకు గుంపుల్లో చర్చించి, సమాధానాలు రాయండి.**

1. కర్నాటక నాల్గు ఋతువులను పేర్కొనండి.
2. కర్నాటకలోని వర్ష రుతువు గురించి వ్రాయండి.
3. కర్నాటకలోని వివిధ రకాల మట్టి గురించి తెలుపుము
4. కర్నాటకలోని సహజ వృక్ష వర్గ సమూహం అనగా నేమి ?
5. కర్నాటకను శ్రీగంధపు భూమి అని ఎందుకు అంటారు?
6. మన అటవి ప్రాంతాలలో గల ముఖ్యమైన వన్య మృగాలు ఏవి?

**III క్రింది వాటిని జత పరచండి.**

| | |
|---|---|
| 1. ఆదిచుంచన గిరి | ఎ) పక్షిధామం |
| 2. మందగద్దె | బి) జాతీయ ఉద్యానవనం |
| 3. నాగరహోళె | సి) ఆకు రాల్పు అడవి |
| 4. శ్రీగంధం చెట్టు | డి) నెమలి ఆశ్రయకేంద్రం |
| | ఇ) ఎర్రమట్టి |

**IV కార్యకలాపాలు**

1. కర్నాటకలోని వన్య మృగాల చిత్రపటాలను సేకరించి ఒక ఆల్బం(Album) తయారు చేయండి, పక్షిధామ, వన్యమృగాలయాల గురించి ఒక పట్టికను తయారు చేయండి.

**V ప్రణాళికా కార్యం**

1. మీ జిల్లాలో కనబడు స్వాభావిక వృక్ష వర్గాలను గుంపులో చర్చించి వివరాలను రాయండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-4

# కర్నాటక - జలవనరులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలోగల ముఖ్యమైన నదులు*
- *కర్నాటకలోని వివిధ నీటిపారుదల సౌకర్యాలు.*
- *జల విద్యుచ్ఛక్తి ఉత్పాదనా కేంద్రాలు*
- *కర్నాటకలోని ప్రముఖ ఆనకట్టలు*
- *నదీ జలాలను పంచుకొనుటలో ఉత్పన్నమయ్యే వివాదాలు, నదులనీటి పరిరక్షణ ప్రాముఖ్యత తెలుసుకొనుట.*

## కర్నాటకలోని నదులు

నదులు ముఖ్యమైన నీటి వనరులు. కర్నాటకలో ఎన్నో నదులు కలవు. కర్నాటక నదులను ముఖ్యంగా తూర్పువైపుకు ప్రవహించే నదులు, మరియు పడమరవైవుగా ప్రవహించే నదులు అని రెండు విధాలుగ విభజింపవచ్చును.

**1. తూర్పువైపున ప్రవహించే నదులు:** కృష్ణా కావేరి పెన్నార్ మరియు పాలార్ ఇవి తూర్పువైపుకు ప్రవహించి బంగాళాఖాతంలో చేరు ముఖ్యనదులు.

కృష్ణానది, దక్షిణ భారత దేశపు నదులలో రెండవది మహాబలేశ్వర్‌లో పుట్టి, 1392 కి.మీ. దూరం తూర్పువైపుకు ప్రవహించి, బంగాళా ఖాతంలో కలిసిపోవును. అయితే ఇది కర్నాటకలో 480 కి.మీ దూరం ప్రవహించును. భీమ, తుంగభద్ర, ఘటప్రభ మరియు మలప్రభ కృష్ణానదికి ఉపనదులు. కృష్ణానది వ్యవస్థవలన ఉత్తర కర్నాటకలో నీటిపారుదల మరియు జలవిద్యుత్తు ఉత్పత్తికి లాభదాయకముగా ఉన్నది.

కావేరి కర్నాటకలో అతి ముఖ్యమైనది. ఇది 'దక్షిణ గంగ' అని ప్రసిద్ధిగాంచినది కొడగు జిల్లాలోని తలకావేరిలో జన్మించి, కర్నాటక మరియు తమిళనాడులలో తూర్పువైపున 804 కి.మీ. దూరం ప్రవహించి, బంగాళాఖాతంలో

**మీకు తెలుసా ?**

కావేనదీ పీవాహక ప్రాంతంలో మూడు జల పాతలు ఉన్నవి. చుంచునకట్టే వనసముద్రం మయు హోగనేకల్ జలపాతలు. ్రంగపట్టణం, వనసముద్రం మయు ్రంగ అనే ద్వీపాలు ఉన్నవి.

**మీకు తెలుసా ?**

- కూడల సంగమంనందు మలప్రభానది కృష్ణనదిని చేరుతుంది.
- కూడలి తుంగ, భద్రానదులు కలిసే ప్రదేశం
- కృష్ణరాజసాగర దగ్గర హేమావతినది కావేరి నదిలో చేరుతుంది.

©KTBS Not to be republished

కలుస్తుంది. కర్నాటకలో 380 కి.మీ. దూరం ప్రవహిస్తుంది. ఈ నదిలో అనేక ఉపనదులు వచ్చిచేరును. ఉదహారణ: హేహావతి, హారంగి, లోకపావని, అర్కావతి, శింషాన, లక్ష్మణ తీర్థ, కపిల సువర్ణావతి మరియు కృషి మొదలగునవి. విద్యుచ్ఛక్తి ఉత్పాదనక, త్రాగునీటి సరఫరాకు, వ్యవసాయనికి ఈనది ఉపయోగకరంగా ఉన్నది.

పెన్నార్ మరియు పాలార్ నదులు కోలారు, తుమకూరు మరియు బెంగళూరు జిల్లాల గుండా ప్రవహించి, తరువాత ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడుల్లో ప్రవేసించును. ఉత్తర పెన్నార్ మరియు దక్షిణ పెన్నార్ అను రెండు ప్రత్యేక నదులు ఉన్నవి.

> **మీకు తెలుసా ?**
>
> పెన్నార్ నదికి మరోపేరు పినాకిని. తమిళనాడు దక్షిణ పెన్నార్ నదిని (దక్షిణ పినాకిని) పోనైయార్ అని అంటారు.

**2. పడమటి వైపునకు ప్రవహించు నదులు :** చాలా నదులు మలెనాడు కొండలలో పుట్టి, పడమటి వైపునకు ప్రవహించును. ఉదాహరణ: శరావతి, కాళి, గంగావతీ, నేత్రావతి, వరాహి, అఘనాశిని మొదలగునవి. ఈ నదులు నిటారుగా ఉంటే ఏటవాలు శిఖరం మీదా ప్రవహిస్తుంది ఈ నది సృష్టించిన జోగ్ జలపాతం ప్రపంచ ఖ్యాతిని గాంచినది. భారత దేశంలో అన్నిటికంటే ఎత్తైన జలపాతము (253 కి.మీ) ఇతర ముఖ్యమైన జలపాతలు ఏవనగా గోకాక్(ఘటప్రభ) బండాజె (నేత్రావతి), ఉంచళ్ళి(అఘనాశిని), ఛాయ భగవతి(దూణినది), చుంచునకట్టె, శింషా, గగన చుక్కి భరచుక్కి(కావేరి) మాగోడు జలపాత (బెడ్తి) మొదలగునవి.




## కర్నాటక నీటి పారుదల

వర్షాభావం వల్ల వ్యవసాయం వీలుకాని భూములలో కృత్రిమంగా నీటిని పంపిణీ చేసే ప్రక్రియను నీటిపారుదల అంటారు. కర్నాటకలో పూర్వం కాలంనుండి వివిద నీటిపారుదల వసుతుల ద్వారా వ్యవసాయం చేయటం వాడుకలో ఉన్నది. ముఖ్యమైన నీటిపారుదల వసుతులు ఏవనగా - బావులు, కాలువలు, చెరువులు. ముందు కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటిపారుదలకై బావులు త్రవ్వేవారు. తరువాత నదులనుండి

©KTBS Not to be republished

నీటిని కాలువల ద్వారా వ్యవసాయ భూములకు మళ్ళించడము వాడుకలోనికి వచ్చినది. పెద్ద పెద్ద చెరువులు ఇప్పుడు కూడా ఉన్నవి. ఉదా:- దావణగెరె జిల్లాలోని శాంతి సాగర్. గుల్బర్గా జిల్లాలో 11వ శతాబ్దంలో త్రవ్వబడిన బావులు, విజయనగర రాజుల కాలంలో నిర్మించబడిన తుంగభద్ర కాలువలు, మైసూరు మహారాజుల కాలంలో కట్టబడిన వాణి విలాస్ సాగర్, కృష్ణరాజ సాగర్ ఆనకట్టలు కర్నాటక నీటి పారుదల వసతుల్లో చిరకాలం ఉండిపోదగినవి. ఇప్పుడు రాష్ట్రంలో నదుల నీరు మరియు, అంతర్జలం రెండూ కూడా నీటి పారుదలకై ఉపయోగించుచున్నాము. 2011 సం.లో రాష్ట్రంలో నీటిపారుదల వలన 32.3 లక్షల హెక్టార్ల భూమి సాగుచేయబడినది. అనగా 26.2% సాగుభూమికి నీటి పారుదల వసతి కల్పింపబడినది. కర్నాటక రాష్ట్రం నీటిపారుదల విషయంలో దేశంలో తొమ్మిదవ స్థానంలో ఉన్నది. ఇంకా నీటి పారుదల విషయంలో ఎంతో అభివృద్ధిని సాధించవలసి ఉన్నది.

రాష్ట్రంలో రాయచూరు జిల్లా అత్యధికంగా కాలువల ద్వారా నీటి పారుదలను కల్గి ఉండగా, శివమొగ్గ జిల్లాలోఎక్కువగా చెరువుల ద్వారా నీటి పారుదల జరుగుచున్నది. బెళగావి జిల్లాలో ఎక్కువగా బావుల ద్వారా నీటి పారుదల వసతులు కల్పింపబడుచున్నవి. ఈమద్యకాలంలో గొట్టపు బావులను నీటిపారుదలకు ఉపయోగించడం పెరుగుచున్నది. నీటిపారుదల వసతుల ద్వారా భూమి సాగుచేయబడుచున్న జిల్లాలలో బెళగావి జిల్ల ప్రథమ స్థానం పొందగా, కొడగు జిల్లా ఆఖరి స్థానంలో ఉన్నది.

**మీరు తెలుసుకోండి**

కర్నాటకలో మొట్టమొదటి పెద్ద జలాశయం వాణి విలాస్ సాగర్ హిరియూర్ దగ్గర 1907లో నిర్మించారు. దీన్ని మారి కణివెయొజనె అని కూడా అంటారు.




**తెలుసుకోండి**

**కర్నాటకలో ప్రధాన చెరువులు**

ముదుగ చెరువు (కడూరు) తాణ్ణూరు చెరువు (పాండవపుర) రామ సముద్ర చెరువు (చిక్క బళ్ళాపుర) బైరసాగర చెరువు(గుడిబండ)కళ్ళంబెళ్ళ చెరువు(శిర) బైరమంగల చెరువు (బిడది)

రాష్ట్రంలోని ముఖ్యమైన 'కాలువ నీటి పారుదల పథకాలు, ఏవనగా-కృష్ణరాజ సాగర ఆనకట్ట, తుంగభద్ర, హేమావతి, కబిని, హరంగి వాణి విలాస్ సాగర్, (మరి వ్యాలీ)' పైన ఉన్న కృష్ణా ఒడ్డు, ఆల్మట్టి, నారాయణపుర, మలప్రభ, కారంజో, బెణ్ణెతొరె ఆనకట్ట హిప్పరగి బ్యారేజ్, భద్రా పథకము మొదలగునవి.

**జల విద్యుచ్ఛక్తి :**

భారత దేశంలో మొదటిసారిగా జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసిన ఘనత కర్నాటక రాష్ట్రానికి దక్కినది. బొగ్గు, మరియుపెట్రోలియం లభించని మనరాష్ట్రంలో జలవిద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికి గొప్ప అవకాశం ఉన్నది మన రాష్ట్రానికి అవసరమైన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవటానికి కావలసిన నదులు, నదీలోయలు ఎన్నో ఉన్నవి. తూర్పువైపున ప్రవహించే నదులకంటే, పడమటి వైపుకు ప్రవహించే నదులు విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఎంతో, అనుకూలంగా ఉన్నవి.

కోలారు బంగారు గనులకు అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుటకై 1902లో శివసముద్రం దగ్గర విద్యుచ్ఛక్తి కేంద్రము స్థాపించబడినది. ఈ పథకము కావేరి నది దగ్గరలో ప్రారంభించబడినది. దీనికి దగ్గరలోనే 1940లో శింషానది సమీపాన రెండవ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని స్థాపించటం జరిగినది. అధిక విద్యుచ్ఛక్తి డిమాండును ఎదుర్కొనటకై శరావతి నదియొక్క జోగ్ జలపాతం సమీపాన మహాత్మాగాంధి జలవిద్యుత్ పథకాన్ని 1947లో స్థాపించినారు. దీని ఫలితంగా కర్నాటక రాష్ట్రం భారత దేశంలోని ఉత్పాదనలో ప్రథమ స్థానం పొందినది.

**కర్నాటకలోని ముఖ్యమైన జలవిద్యుచ్ఛక్తి పథకాలు :** శివసముద్రం, శింషా (కావేరి నది) శరావతి, లింగన మక్కి, గేరుసొప్ప, మరియు మహాత్మాగాంధీ జలవిద్యుత్ కేంద్రం(శరవాతి నది) సూప, నాగఝరి, కద్ర మరియు కొడసళ్ళి(కాళినది), వారాహి మరియు కణివె(నది) భద్ర, తుంగ భద్ర, ఘటప్రభ మరియు ఆల్మట్టి (కృష్ణా నది) పథకాలు.

## నదీ జల వివాదాలు

భారత దేశంలో ఎన్నో నదులు అనేక రాష్ట్రాలగుండా ప్రవహించుచున్నవి. దీనివలన రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన, సర్దుబాటు, ఆధారపడటం అవసరము. అయితే దురుదృష్టవశాత్తూ నదీ జలాల పంపిణిలో రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తినవి. కావేరి నదీ జలవివాదం, కృష్ణాజల వివాదం మన రాష్ట్రంలో తలెత్తినవి. కర్నాటక, తమిళనాడు, కేరళ మరియు పాండిచ్చేరి రాష్ట్రాలు కావేరి నదీ తీరంలో ఉన్నాయి. కర్నాటక మరియు తమిళునాడుల మధ్య తలెత్తిన కావేరి నదీజలాల వివాదం ఒక శతాబ్దం కాలం పాతది. అయినా ఈనాటికీ అది ఒక తీవ్రమైన సమస్య. కృష్ణానది కూడా అనేక రాష్ట్రాల గుండా ప్రవహించును. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కృష్ణానదీ తీరంలో ఉన్నవి. ఇది కూడా మరొక జలవివాదానికి దారితీయుచున్నది.



కర్నాటకం జలవిద్యుత్ కేంద్రాలు

## నది - జల సామర్థ్యం

భారతదేశంలో నదులు చాలా రాష్ట్రాలలో ప్రవహిస్తాయి ఉదా:- కావేరి నది, కర్నాటక, తమిళనాడు, కేరళ మరియు పాండిచ్చేరి రాష్ట్రాలలో ప్రవహిస్తుంది. కృష్ణా నది మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తుంది. ఈ రాష్ట్రాలు జలవివాదాలు ఉన్నప్పటికీ నది నీటిని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు మరియు త్రాగునీటి ఉద్దేశ్యాలకు వినియోగించుకుంటున్నారు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన అయిన పదాలతో పూరించండి.**

1. కావేరి నది కొడగు జిల్లాలోని________________ లో పుట్టినది.
2. ప్రఖ్యాతి గాంచిన జోగ్ జలపాతం________________ నదిచేత సృష్టింపబడినది.
3. కృష్ణరాజసాగర్ ఆనకట్ట ________________ జిల్లాలో ఉన్నది.
4. కర్నాటకలోని మొదటి విద్యుత్ చ్ఛక్తి ఉత్పాదనా కేంద్రం ________________
5. ఆల్మట్టి ఆనకట్ట ________________ నదిపైన నిర్మించబడినది.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. కర్నాటకలోని ముఖ్యమైన నదులను తెలుపండి.
2. కృష్ణానది గురించి టిప్పణి వ్రాయండి.
3. కావేరి నది ఉపనదుల గురించి జాబితాను తయారు చేయండి.
4. కర్నాటకలోని వివిధ రకాలైన నీటిపారుదుల గురించి తెలుపండి.
5. మనరాష్ట్రపు ప్రముఖ జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలను పేర్కొనండి.
6. నదుల రాజ్యాల మధ్య ఎలా సామరస్యం పెంచుతున్నాయి?

**III క్రింది వాటిని జత వరచండి**

| | అ | | ఆ |
|---|---|---|---|
| 1. | లింగనమక్కి ఆనకట్ట | ఎ. | జల విద్యుచ్ఛక్తి కేంద్రం |
| 2. | గగన చుక్కి, భరచుక్కి జలపాతలు | బి. | నది |
| 3. | వాణి విలాస్ సాగర్ | సి. | కాళీనది |
| 4. | నాగఝురి | డి. | కావేరి నది |
| 5. | పెన్నార్ | ఇ. | శరావతి నది |
| | | ఎఫ్. | మారికణివె |

**IV కార్య కలాపాలు**

1. కర్నాటకలో ఉన్న నదులు మరియు వాటి ఉపనదుల గురించి జాబితాను తయారు చేయండి.
2. కర్నాటకలోని ముఖ్యమైన విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రాల గురించి ఒక పట్టికను తయారు చేయండి.

**V ప్రణాళిక**

1. మన రాష్ట్రంలో ఉన్న ఆనకట్టలను కర్నాటక చిత్ర పటంలో గుర్తించి పేర్లు వ్రాయండి
2. మీ ఊరు సమిపంలో ఉన్న చెరువు, కాలువ, నది, సరస్సు మొదలగు వాటిని సందర్శించి అక్కడి ప్రకృతి రమణీయాన్ని గురించి చర్చించండి.

Not to be republished ©KTBS

# అధ్యాయం-5

# కర్నాటక - భూ సంపద

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *కర్నాటకలోని భూ వినియోగ పద్ధతలు*
- *వ్యవసాయం ప్రాముఖ్యత, రకాలు*
- *కర్నాటకలోని ముఖ్యమైన పంటల విస్తరణ మరియు ఉత్పాదన*

కర్నాటక రాష్ట్రం భౌగోళికంగా సమృద్ధిగా ఉన్నది. ఇది వివిధ రకాలయిన భౌతిక లక్షణాలు. మట్టినేలలు, వృక్ష జాలం, ఖనిజాలు, నదినీరు మరియు భూగర్భజల వనరులు కల్గి ఉన్నది. అన్ని వనరులలోనూ భూమి అతి ముఖ్యమైనది రాష్ట్రపు అర్థికాభివృద్ధి భూమి వినియోగము, అభివృద్ధి పై ఆధారపడి ఉన్నది. సక్రమమైన భూమివినియోగము రాష్ట్రాభివృద్ధిని గట్టిపరచును.

## భూమి వినియోగము

భూమి వివిధ ఉపయోగాలకు వినియోగించుటను భూవినియోగము అంటారు. దీనిలో సారవంతమైన భూమి, అటవీ ప్రదేశం, బీడుభూమి, నివాసగృహాలకు ఉపయోగించు భూమి, రోడ్లు, రైలు మార్గ నిర్మాణాలు, ఆనకట్టలు, కాలువలు. బంజరు భూమి, గడ్డి భూమి మొదలగునవి ఉన్నవి. భూమిని సక్రమముగా ఉపయోగించుట ద్వారా ఆర్థికాభివృద్ధికి పునాది చేయవచ్చును. కర్నాటక రాష్ట్రం మొత్తం 19.05 లక్షల హెక్టార్ల భౌగోళిక ప్రదేశం కల్గియుండి, అది ఈ కింది ప్రముఖ ఉద్దేశ్యాలకు వినియోగించబడుతుంది.

## కర్నాటక - భూవినియోగ రకాలు

**1. సాగుబడిలో ఉన్నభూమి** : రాష్ట్రమంతటా సాగుబడి భూమి ఒకే రకంగా లేదు. కలబురగి జిల్లాలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో సాగుబడి భూమి ఉన్నది తరువాత స్థానాలు వరుసగా బెళగావి, విజయాపురం, తుమకూరు, రాయచూరు, బాగల కోట, బళ్ళారి, చిత్రదుర్గ మరియు మైసూరు జిల్లాలు, బెంగళూరు జిల్లా అతి తక్కువ సాగుబడి భూమిని కలిగి ఉన్నది. ఎందుకనగా ఇక్కడ ఎక్కువగా పట్టణీకరణ జరుగుచున్నది. మరియు ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడుపి, కొడగు జిల్లాలలో అతి తక్కువ సాగుబడి భూమిని కలిగి ఉన్నవి.




వివిధ భూ ఉపయోగాల ప్రమాణ శాతం

©KTBS Not to be republished

**2. అటవీ ప్రాంతం:** రాష్ట్రంలో ఉత్తరకన్నడ జిల్లా ఎక్కువ అటవీ ప్రదేశాన్ని కలిగి ఉన్నది. తరువాత శివమొగ్గ, చామరాజనగర, చిక్కమగళూరు, కొడగు, బెళగావి దక్షిణ కన్నడ, ఉడుపి మరియు బళ్ళారి జిల్లాలలో కూడా ఎక్కువగా అటవీ ప్రాంతాన్ని చూడవచ్చును. విజయాపురం జిల్లా అత్యంత తక్కువ అటవీ ప్రాంతాన్ని కలిగి ఉన్నది. బెంగళూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలు, రాయచూరు, బీదరు, గదగ్ జిల్లాలలో కూడా తక్కువ అటవీ ప్రదేశాన్ని కలిగి ఉన్నది.

**3. వ్యవసాయానికి అందుబాటులో లేని భూమి :** ఇది బంజరు భూమి. ఇళ్లు, రోడ్లు రైలుమార్గాలు, పరిశ్రమల నిర్మాణానికి ఉపయోగించ బడిన ప్రదేశం, నదులు, కాలువలు సరోవరాల వంటి నీటిపారుదలతో ఆక్రమించబడిన ప్రదేశాలను కలిగి ఉంది. ఈ మధ్య కాలంలో అభివృద్ధికై ఈరకంగా భూమిని వినియెగించటం పెరుగుతున్నది. ఈవిధమైన భూమి ఉపయోగంలో బెంగళూరు పట్టణ జిల్లా ప్రథమ స్థానాన్ని పొందుత్తున్నది. ఈ విధమైన భూవినియోగం శివమొగ్గ, తుమకూరు, బెళగావి, బళ్ళారి, మైసూరు, దక్షిణ కన్నడ జిల్లాలలో కూడా ఎక్కువగా ఉన్నది. ఇదిబీదర్ జిల్లాలో అతి తక్కువగా ఉండి, ఇతర జిల్లాలలో మితంగా(moderate) ఉన్నది.

**4. వ్యవసాయం చేయని ఇతర భూములు :** ఇవి శాశ్వత పచ్చిక బయళ్ళు, చెట్ల తోపులు, డొంకలు(groves)మొదలగు వాటిని కలిగి ఉన్నాయి. శివమొగ్గ, తుమకూరు, కోలారు చిక్కమగళూరు మరియు చిత్రదుర్గ జిల్లాలలో ఈరకం భూములు ఎక్కువగా చూడవచ్చును. ఈరకమైన భూమిని వ్యవసాయ యోగ్యంగా చేసి, గదగ్ బాగలకోట, ధార్వాడ జిల్లాలలో ఉపయోగంలోనికి తీసుకుని రావచ్చును.

**5. బీడు భూమి:** ఈ భూమి నిస్సారమైన మట్టిని కలిగి ఉండును. లేదా నీటి కొరత వలన వ్యవసాయానికి అనుకూలంగా ఉండదు. ఇంతకు ముందు రెండు లేక మూడు సంవత్సరములు వ్యవసాయం చేస్తూ ఉండిన భూములు నేడు నీటి కొరత, భూసారం తగ్గటం వలన నిరుపయోగంగా ఉన్నాయి. అయితే ఈమధ్య కాలంలో ఇలాంటి బీడు భూములను ఎక్కువ కాలం నిరుపయోగంగా వదిలివేయటం బాగా తగ్గినది. ఇలాంటి భూములను కొన్ని జిల్లాలలో మాత్రం చూడగలము. గుల్బర్గా జిల్లాలో అధిక భాగం బీడు భూమిని చూడగలం. రాయచూరు, బెళగాం, బీజాపూరు, కొప్పళ, తుమకూరు తరువాతి స్థానంలో ఉన్నాయి. చిక్క మగళూరు కొడగు, మైసూరు, ఉత్తర కన్నడ మరియు ఉడుపి జిల్లాలలో తక్కువగా బీడు భూమి ఉన్నది, ఈరకమైన భూమిని సారవంతం చేసి, వ్యవసాయానికి ఉపయోగించుకొనవచ్చును.

## వ్యవసాయం

భూమిని దున్ని రకరకాలయిన విత్తనాలు వేసి మనిషి తను బ్రతకటానికి కావలసిన పంటలు, ముడిసరుకులు పండించే ప్రక్రియనే వ్యవసాయం అంటారు, పశుపోషణ కోళ్ల పెంపకం, తేనే టీగల పెంపకం, చేపల పరిశ్రమ, పట్టు పురుగుల పెంపకం, మొదలగునవి వ్యవసాయ రంగంలోని భాగాలు. కర్నాటకలో 61.4% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్నారు. వారందరూ జీవనో పాధికై వ్యవసాయం మీద ఆధారపడినారు.

©KTBS Not to be republished

**ప్రాముఖ్యత** : కర్నాటకలోని పురాతన ప్రాథమిక ఉత్పత్తులలో వ్యవసాయం కూడా ఒకటి. ఇది అనేక మందికి ముఖ్యమైన జీవనాధారంగా ఉన్నది. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక లాంటిది. ఆర్థికాభివృద్ధి వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఆహారంతో పాటుగా పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులను కూడా అందించును. ఇది రాష్ట్రంలో ఆదాయనికి మూలంగా ఉండి, విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించటానికి సహాయపడును. వ్యవసాయ ఉత్పత్తులయిన కాఫీ, పట్టు సుగంధ ద్రవ్యాలు, పొగాకు, ప్రత్తి మొదలగు వాటిని ఎగుమతి చేస్తున్నారు. వ్యవసాయం తృతీయ రంగపు వృత్తులయిన రవాణా, బ్యాంకింగ్, భీమా మొదలగు వాటి అభివృద్ధికై సహాయపడును. రాష్ట్రపు సాంఘిక, రాజకీయ వ్యవస్థలలో వ్యవసాయం ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నది.

**వ్యవసాయ విధానాలు:** కర్నాటకలో ఎక్కువగా సాంద్ర వ్యవసాయాన్ని అనుసరిస్తున్నారు. ఇక్కడ భూకమతాల పరిమాణం, భూసారం, వర్షఢాతవి పరిమాణం, శీతోష్ణస్థితి భూమి స్వరూపం మార్కెట్‌ల అందుబాటు మొ. వాటికి అనుగుణంగా వివిధ రకాల పంటలను పండించుచున్నారు. ఈ అంశాల ఆధారంగా వ్యవసాయాన్ని వివిధ రకాలుగా వర్గీకరించవచ్చును. జీవనాధార వ్యవసాయం, సాగునీటి వ్యవసాయం, మెట్ట వ్యవసాయం, మిశ్రమ వ్యవసాయం, వాణిజ్య వ్యవసాయం, తోటపంటల వ్యవసాయం, మార్పిడి వ్యవసాయం మొదలగునవి.

కాలువలు, చేరువులు, బావుల ద్వారా నీటి వసతిని కల్పించి మొదలగునవి. కాలువలు, చెరువులు, బావుల ద్వారా నీటి వసతిని కల్పించి పంటలు పండించితే దానిని 'నీటి పారుదల పంటలు అంటారు. వరి, చెరకు ముఖ్యమైన సాగునీటి సేద్యం పంటలు. వర్షం మీద ఆధారపడి పండిచే పంటలను 'మెట్టవ్యవసాయం అంటారు.

విస్తారమైన సారవంతమైన భూమిలో, ధనార్జనకై పండించే పంటలను తోట పంటలు అని అంటారు. తోట పంటల్లో ముఖ్యమైన ఒకే పంటను సంవత్సర కాలంలో పండిస్తారు. దీనిని తోట పంటల వ్యవసాయం అని అంటారు. ఉదా :- కాఫి, తేయాకు, రబ్బరు, కోకో(coco) మొదలగునవి. వ్యాపార ఉద్దేశంతో దేశీయ మార్కెట్ల కొరకే కాకుండా, విదేశీ మార్కెట్లను కూడా దృష్టిలో ఉంచుకొని పండించే పంటలను వాణిజ్య పంటలు అని అంటారు. ఉదా:- పొగకు, జనుపనార, ప్రత్తి మొదలగునవి రైతులు తమ నిత్యజీవనానికి పండించే పంటల వ్యవసాయాన్ని జీవనాధార వ్యవసాయం అంటారు. ఇది ఒక పురాతన వ్యవసాయ పద్ధతి.

ఈ మద్యకాలంలో మిశ్రమ వ్యవసాయ పద్ధతి ఎక్కువగా అనుసరించబడుచున్నది. వ్యవసాయ పంటలతోపాటు పశుపోషణ, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకంం పట్టుపురుగుల పెంపకం మొదలైనవి ఒకే వ్యవసాయ భూమిలో సాగించుటయే మిశ్రమ వ్యవసాయం.

**కర్నాటక - ముఖ్య పంటలు.**

ఇంతవరకూ వివరించిన విధంగా వ్యవసాయంలో వివిధ రకాలు ఉన్నట్లుగానే రకరకాల పంటలను కూడా కర్నాటకలో పండించుచున్నారు. దీనికి కారణములు - వివిధ రకాలయిన మట్టి నేలలు, శీతోష్ణస్థితి, భూగోళ లక్షణాలు, నీటిపారుదల వసతులు, రైతుల ఆచారాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండు మొదలగునవి.

©KTBS Not to be republished

కర్నాటకలో పండించే పంటలను క్రింది విధంగా వర్గీకరించినారు ఆహార పంటలు - వరి, రాగి, మొక్కజొన్న, తృణ ధాన్యాలు వాణిజ్యపంటలు - చెరకు, ప్రత్తి, పొగాకు, మల్బరీ, నూనెగింజలు, పేరుశెనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు పువ్వులు(sunflower) మొదలగునవి. తోటపంటల : కాఫీ, కొబ్బరి వక్క, రబ్బరు, అరటి మొదలగునవి. వీటితో పాటుగా రకరకాలయిన పూలు, పండ్లు, కూరగాయల తోటలు పెంచటం జరుగుతున్నది. ఇప్పుడు కర్నాటకలో పండించే కొన్ని ముఖ్యమైన పంటల గురించి తెలుసుకుందాము.

**పంటల విశిష్టత**

| | | |
|---|---|---|
| నంజనగూడు | - | అరటి, |
| బ్యాడగి | - | మిరపకాయ, |
| తిపటూరు | - | టెంకాయలు. |
| మైసూరు | - | తమలపాకు |
| బెంగళూరు | - | నీలి ద్రాక్ష |
| దేవనహళ్ళి | - | కూరాకు |
| ఈరనగెరె | - | వంకాయ |
| నిప్పాణి | - | పొగాకు |

### ఆహార పంటలు

1. వరి: కర్నాటకలో ఇది ముఖ్యమైన ఆహార పంట. కర్నాటక ప్రజల ముఖ్య ఆహారం వరి. మొత్తం వ్యవసాయ భూమిలో 28.2 శాతవు భూమిలో వరిని పండిస్తున్నారు. నీటిపారుదల సౌకర్యాలు, రాసాయనిక ఎరువులు, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతుల మొదలగు వాటివలన వరి ఉత్పాదనలో ప్రగతి సాధించబడినది.

**మీకు తెలియాలి**

వరి, 'పొయెనె' గడ్డివర్గానికి చెందింది. దీని వైజ్ఞానికి పేరు ఒరైనా సటైవా




వరి ఉష్ణ వలయవు పంట. వరిని సేద్యం చేయాలంటే అధిక వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత అవసరం. వర్షపాతం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో, నీటి పారుదల సౌకర్యాలు అవసరం వరి పంట కోసే వరకు నీరు నిల్వ ఉంటం అవసరం అందువల్ల చదునైన భూమి అవసరం. సారవంతమైన ఒండ్రుమట్టి నేలలు, బంకమట్టి నేలలు పరిపంటకు శ్రేష్ఠమైనవి. సేంద్రీయ ఎరవులు చెట్ల ఆకుల ఎరువులు మరియు ఎక్కువ సంఖ్యలో కూలీలు పరిపంట పండించటానికి అవసరం. 70 % వరినాట్లు జూన్ నెలనుండి ఆగస్టు నెలల వరకూ కొనసాగించెదరు నవంబరు, డిశంబరు నెలలో కోతలు పూర్తి చేస్తారు. దీనిని 'ఖరీఫ్ పంట

©KTBS
Not to be republished

అందురు. వేసవి కాలంలో కూడా నీటి వసతి ప్రాంతాల్లో వరి పండించబడును. (ఫిబ్రవరి - జూన్) దీనిని 'రబీ పంట అంటారు. వరిని మలెనాడులో వెదజల్లి పండించే విధానం మరియు పీఠభూముల్లో నాటు వేయటం ద్వారా పండించెదరు.

**వరిని పండించే ప్రదేశాలు :-** వరి కర్నాటకలోని అన్ని జిల్లాలలోనూ పండించెదరు. వరిని కర్నాటకలో కృష్ణ, తుంగభద్రా నదీలోయ ప్రాంతాలు, కావేరి నదీలోయ, కోస్తా జిల్లాలలోను పండించెదరు. వరి ఉత్పాదనలో రాయచూరు జిల్లా ప్రధమ స్థానంలో ఉన్నది. తరువాత బళ్ళారి, శివమొగ్గ, దావణగెరె, మైసూరు, మండ్య, కొప్పల్, ఉత్తర కన్నడ, ఉడుపి, దక్షిణ కన్నడ మరియు కలబురగి ముఖ్యమైన వరి పండు జిల్లాలు. తుముకూరు, హాసన, చిక్కమగళూరు, కొడగు మరియు బెళగావి జిల్లాలలో కూడా వరిపంటను పండించెదరు. నీటి పారుదల వసతులు ద్వారా వరిని ఎక్కువగా పండించుచున్నారు.

**2. జొన్న:** వరి తరువాత జొన్న కర్నాటక రాష్ట్రంలో ద్వితీయ స్థానపు పంటగా ఉన్నది. మొన్నటి వరకూ వరిపంట ఉండేవి. కానీ ఈ మద్యకాలంలో తగ్గినది. మొత్తం వ్యవసాయ భూమిలో 26% భాగం జొన్న పంటను పండించుచున్నారు. భారతదేశంలో జొన్న పంటను పండించటంలో కర్నాటక రాష్ట్రం ద్వితీయ స్థానంలో ఉన్నది.

**మీకు తెలిసుండని**
కలబురగి కందుల కణజం అని పిలుస్తారు.

జొన్న ఉత్తర కర్నాటక ప్రజల ముఖ్య ఆహారం. దీనిని ఎక్కువగా రొట్టె తయారు చేసుకోవటానికి ఉపయోగించెదరు. జొన్న దంటును (stalks) పశువులకు మేతగా ఉపయోగించెదరు. దక్షిణ కర్నాటకలో జొన్న పంటను పశువుల మేతకొరకే ముఖ్యంగా పండించెదరు.




ఈ పంట కూడా గడ్డిజాతికి చెందినది. దీని శాస్త్రీయ నామం 'సూర్గమ్ వల్గరె. ఇది ఉష్ణ వలయపు పంట. దీనికి సాధారణమైన వర్షం, తగినంత శీతోష్ణస్థితి అవసరం. నలువు కలిసిన ఎర్రమట్టి మరియు ఒండ్రుమట్టి ఉంటే ఈ పంటకు అనుకూలంగా ఉంటుంది. ఇది వర్షాధారపు పంట. మరియు దీనిని విత్తనాలు నాటటం ద్వారా పండిస్తారు. ఇది ముఖ్యంగా నైరుతి రుతు పవనం మీద ఆధారపడిన పంట.

**జొన్న పండే ప్రాంతాలు :** దక్షిణ కర్నాటకలోని కొన్ని జిల్లాలు, తప్ప, మిగిలిన అన్ని జిల్లాలలోనూ జొన్న పంటను పండించెదరు.

©KTBS Not to be republished

విజయాపురం, కలబురగి, బాగలకోట, రాయచూరు బెళగావి, బీదరు, బళ్ళారి, దావణగెరె, కొప్పల్ మరియు గదగ్ జిల్లాలలో జొన్న పంటను పండిచెదరు. విజయాపురం జిల్లా రాష్ట్రంలోనే జొన్న ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నది. చిత్రదుర్గ, శివమొగ్గ చామరాజనగర, హాసన, తుమకూరు మరియు మండ్య జిల్లాలలో కొంత వరకూ జొన్నలు పండించెదరు.

**3. రాగి:** ఇది అత్యధిక పోషక విలువలున్న ఆహారధాన్యము. దీని శాస్త్రీయ నామం - యెలియుసిన్ కోరాకాన. రాగితో రాగిముద్ద, రాగిగంజి, రొట్ట, మొలకెత్తిన ధాన్యంతో చేయు పిండి, మాల్ట్, దోశ మొదలగునవి రాగులతో తయారు చేస్తారు. వరి, జొన్నలతరువాత రాగి ముఖ్యమైన మూడవ ఆహార ధాన్యము. ఇది తక్కువ ధరకు లభించును దీని కాండము(stalk) పాడి పశువులకు మేతగా ఉపయోగించెదరు. రాగిని ఎక్కువ కాలం నిలవ ఉంచవచ్చును. ఇది ఉష్ణవలయపు పంట ఎక్కువ ఉష్ణోగ్రత, తగినంత వర్షం, ఎర్రమట్టి, ఒండ్రుమట్టి నేల, రాగి పంటకు అనుకూలంగా ఉంటాయి. ఇది వర్షాణభావ ప్రాంతాల్లో కూడా పెరుగును. కొన్ని ప్రాంతాల్లో నీటి పారుదల సౌకర్యాలను కల్పించి రాగిని పండిస్తారు. రాగి మొక్కలను నాటటానికి, కలుపు మొక్కలను ఏరి పారవేయుటకు, రాగిపంట కోతలకు(harvest), నిలవ చేయటానికి ఎక్కువ మంది కూలీలు అవసరం. ఇది కూడా ముఖ్యంగా నైరుతి రుతపవనాల మీద ఆధారపడి పెరిగే పంట. దీనిని వేసవి కాలంలో కూడా నీటి వసతిని కల్పించి పండించవచ్చును.




**రాగి పండే ప్రాంతాలు :** రాగిని పండించుటలో భారత దేశంలోనే కర్నాటక ప్రథమ స్థానంలో ఉన్నది కాని ఈ మద్యకాలంలో రాగిని ఉపయోగించటం తగ్గినది. మొత్తం వ్యవసాయపు భూమిలో 14% భాగంలో రాగి పంటను పండించుచున్నారు. దక్షిణ పీఠభూమి జిల్లాలలో రాగి పండించే ప్రాంతాలు కేంద్రికరించబడినవి. ఇది పాత మైసూరు ప్రాంతాంలో పండించే సాంప్రదాయపు పంట. ఉత్తర కర్నాటకలో జొన్న ముఖ్యమైన పంట అయితే, దక్షిణ కర్నాటకలో రాగి ప్రధానమైన పంట. కర్నాటకలో తుమకూరు జిల్లాలో అధికంగా రాగి పండును. తరువాత స్థానంలో రామనగర, హాసన, మండ్య, బెంగళూరు గ్రామీణ, కోలారు, చిక్కబళ్ళాపూరు, శివమొగ్గ, చిక్క మగళూరు, చామరాజనగర, మరియు దావణగెరె జిల్లాలు రాగి పంటను ప్రముఖంగా పండిస్తునాయి.

**వాణిజ్య పంటలు**

**1. చెరకు:** ఇది కర్నాటకలో పండే ముఖ్యమైన వాణిజ్య, మరియు పరిశ్రమలకు అవసరమైన పంట. భారతదేశంలో చేరకు పండించే రాష్టలలో కర్నాటకది నాలుగవ స్థానం. ఇది ఉష్ణవలయపు పంట. ఇది అధిక ఉష్ణోగ్రత, అధిక వర్షపాతం లేక నీటి పారుదల వసతులు ఉన్న ప్రాంతాల్లో పండుతుంది. ఒండ్రు మట్టినేల, నల్లరేగడి నేలల్లో చెరకు బాగా పండుతుంది. చెరకును కోతలు పూర్తి

©KTBS Not to be republished

అయిన వెంటనే ఫ్యాక్టరీలకు రవాణా చేస్తారు కనుక చెరకును పండించే ప్రాంతాలలో సరి అయిన రవాణా వసతులు ఉండవలెను.

చెరకు కూడా గడ్డిజాతి మొక్క. ఇది మూడు మీటర్ల ఎత్తువరకూ పెరుగును. దీని శాస్త్రీయనామం 'స ఖ్యారమే ఆఫిసి నేరరె. దీనిలో చక్కెర పదార్థం ఉన్నది. కనుక చెరకును ఉపయోగించి పంచదార, బెల్లం, కలకండ(stone sugar) లేక ఖండసారీ చక్కెరలను తయారు చేస్తారు. ఇది దీర్ఘకాలం పంట కనుక దీనికి నీటి పారుదల సౌకర్యాలు ఉండవలెను.

**చెరకు పండే ప్రదేశాలు:** చెరకు కర్నాటకలోని అనేక జిల్లాలలో పండిస్తారు. కృష్ణానదీ లోయ, కావేరి నదీ లోయ ప్రాంతాలలో ఉన్న జిల్లాలలో నీటి వసతి సమృద్ధిగా ఉన్నందువలన అక్కడ చెఱకు అత్యధికంగా పండును. తరువాత స్థానం బాగల్‌కోటకు దక్కినది. ఆల్మట్టి ఆనకట్టవలన ఇక్కడ నీటిపారుదల సౌకర్యం ఉండటమే దీనికి కారణం. మరికొన్ని ముఖ్య జిల్లాలు ఏవనగా - బిజాపూరు, బీదరు, బళ్ళారి మరియు ఉత్తర కర్నాటక జిల్లాలు. దక్షిణ కర్నాటకలో స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచీ కూడా మండ్య జిల్లా చెఱకును ఉత్పత్తి చెయుటలో ప్రథమ స్థానంలో ఉన్నది. దీని చక్కెర జిల్లా అని పిలుస్తారు. కృష్ణ రాజ సాగర ఆనకట్ట నిర్మాణమే దీనికి కారణం. అంతేకాక, మైసూరు, చామరాజనగర, శివమొగ్గ, దావణగెరె, హాసన్, కొప్పల్ మరియు హావేరి జిల్లాలలో కూడా చెఱకు పండును.

**2. ప్రత్తి:** ప్రత్తి నారపంట. ఇది వస్త్రపరిశ్రమలలో ముడి సరుకుగా ఉపయోగ పడును. అంతేకాక, ఇది తివాచీల తయారీలోనూ, పరుపులు, దిండ్ల తయారీ లోనూ, ఉపయోగపడును. ప్రత్తి గింజల నుండి పంటనూనెను కూడా తయారు చేస్తారు. ప్రత్తి గింజల పిండిని పశువులకు ఆహారంగా ఉపయోగిస్తారు. ప్రత్తి 'మల్వేసియె జాతికి చెందినది. దీని శాస్త్రీయ నామం 'గొస్సిప్పియమ్.

**కార్యకలాపం**
మీ జిల్లాలో పండించే ఆహార, వాణిజ్య పంటలను పట్టిక చేయండి.

ప్రత్తి ఉష్ణవలయవు మరియు ఉప ఉష్ణ వలయవు పంట. తగినంత వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత, నల్లరేగడి భూమి ప్రత్తి పంటకు అనుకూలముగా ఉండును. కర్నాటకలో ప్రత్తిని కాలం నుండి చాలా నిత్య జీవనంలో ఉపయోగిస్తున్నారు. పొడగు పింజ ప్రత్తి, మద్యమ పొట్టపింజ ప్రత్తి పండును. ప్రత్తి నైరుతి రుతుపవనాల మీద ఆధారపడి పండే పంట. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో ప్రత్తిగింజల నాట్లు(sown) జరుగును. ఇది వర్షాధార పంట. దీనిని నీటి పారుదల వసతిని కల్పించుటద్వారా కూడా పెంచవచ్చును.

**ప్రత్తి పండే ప్రాంతాలు:** ఉత్తర కర్నాటక ప్రాంతాల్లో నల్లరేగడి భూమి ఎక్కువగా ఉన్నందుకు, ఇక్కడ ప్రత్తి ఎక్కువగా పండించబడును. కర్నాటకలో ప్రత్తిని పండించే ముఖ్యమైన జిల్లాలు ఏవనగా - హావేరి, ధార్వాడ, గదగ్, మైసూరు, బళ్ళారి, రాయచూరు గుల్బర్గా, బెళగాం, దావణగెరె, చిత్రదుర్గ, కొప్పల్ మరియు బిజాపూరు మొ.నవి. ఈ జిల్లాలలో హావేరి జిల్లా ప్రత్తిని పండించటలో ప్రథమ స్థానంలో ఉన్నది ధార్వాడ జిల్లా ద్వితీయ స్థానంలో ఉన్నది.

రాసురాసుల ప్రత్తిని పండించే ప్రదేశాలు క్షీణించిపోత్తున్నవి. క్రిమికీటకాలు, రోగాలను

©KTBS Not to be republished

నిరోధించుట ప్రతిపంటకు ఒక సమస్యగా మారినది. కానీ, వ్యవసాయ పరిశోధనా సంస్థ (agricultural research institute) పరిశోధనల ఫలితంగా, రోగనిరోధకత కలిగిన, అధిక దిగుబడి నిచ్చే సంకరజాతి ప్రత్తి కనిపెట్టబడినది. దీనివలన ప్రత్తిని పండిచుటలో అభివృద్ధిని చూస్తూ ఉన్నాము.

**3. పొగాకు:** పొగాకు 'నికోషియానా' జాతికి చెందిన మొక్క. దీనిలో 'నికోటిన్' అను మత్తు పదార్థం ఉన్నది. పొగాకుతో బీడీలు, సిగరెట్లు, సిగార్, నశ్యం మొదలగు వాటి తయారీలో ఉపయోగించెదరు. ఈ పొగాకు మొక్కను 17 వ శతాబ్దంలో పోర్చుగీసువారు భారత దేశానికి తెచ్చారని తెలిసింది. తరువాత కర్నాటకలో కూడా పండించటం ప్రారంభించినారు. ప్రస్తుతం ఇది కర్నాటకలోని ముఖ్యమైన వాణిజ్య పంటలలో ఒకటి. దీనిని, తగిన వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత, ఒండ్రుమట్టి ఉన్న ప్రాంతాలలో పండించవచ్చును. ముఖ్యమైన పొగాకు రకాల్లో - వర్జీనియా పొగాకు నాణ్యమైనది. దీనిని కర్నాటకలో పండించుచున్నారు. దీనికి అంతర్జాతీయంగా డిమాండు ఉన్నది. కర్నాటకలో వర్జీనియా పొగాకును విస్తారంగా పండిస్తున్నారు. దీనివలన రాష్ట్రవు ఖజానకు ఎక్కువగా విదేశీ మారక ద్రవ్యం, పన్ను విధించుటద్వారా వచ్చే ఆదాయం ఎక్కువగా లభించుచున్నవి.

**పొగాకును పండించే ప్రాంతాలు:** పొగాకును పండించుటలో భారత దేశంలో కర్నాటక నాల్గవ స్థానాన్ని పొందినది. ప్రథమ స్థానం మైసూరు జిల్లాకు దక్కినది. అంతేకాక, హాసన్, శివమొగ్గ, కొడగు, బెళగావి, బళ్ళారి, చిత్రదుర్గ, రాయచూరు, దావణగెరె, తుమకూరు, గదగ్ జిల్లాలలో కూడా పండిస్తారు. బెళగావి జిల్లాలోని నిప్పాణి బీడి తయారీలో ప్రసిద్దిగాంచినది. కర్నాటకలో పండించే పొగాకు ప్రపంచస్థాయి నాణ్యతను కలిగి ఉండుటవలన అధిక భాగం ఎగుమతి చేయబడును.

**4. కాఫి (coffee) :** కాఫి కర్నాటక రాష్ట్ర పానీయపంట. కర్నాటక భారత దేశంలోనే కాఫీ ఉత్పాదనలో ప్రధమ స్థానంలో ఉన్నది. క్రీ. శ. 1670 లలో 'బాబాబుడన్' అన్న ముస్లిం ఫకీరు కాఫీ మొక్కలను నాటటం జరిగినది. అప్పటినుండి ఈ కొండలను 'బాబాబుడన్ గిరి కొండలు' అని పేర్కొంచినవి. అయితే సక్రమమైన కాఫీ సేద్యం బ్రిటిష్‌వారి హయాంలో 1826 సం. నుండి ప్రారంభించ బడింది. ప్రస్తుతం విస్తారమైన కాఫి పంట భూములను కర్నాటకలో చూడవచ్చును.

> **కార్యాకలాపం**
> పాఠశాలకు రైతులను ఆహ్వానించి వారు పండించే పంటల పద్ధతి అమ్మకం గురించి చర్చించండి.

కర్నాటకలో రెండు రకాలయిన కాఫి ఉత్పత్తులు చూడవచ్చును. అవి ఏవనగా 'అరేబిక మరియు రొబస్టా' అరెబిక నాణ్యతను కలిగి ఉండటమే కాక, అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండును కలిగి ఉన్నది. కాఫి ఉష్ణవలయపు పంట. ఇది ఎక్కువగా కొండల వాలులో పెరుగును. దీనికి అధిక వర్షపాతం, బంకమట్టి కావలెను. కాఫి మొక్కలకు సూర్యరశ్మి నేరుగా సోకకుండా నీడనిచ్చే చెట్లను వాటి దగ్గర పెంచవలెను. కాఫి పంటకు అవసరమైన అన్ని పరిస్థితులు మలెనాడులో ఉండుటవలన, ఇక్కడ ఈ పంట ముఖ్యమైన పంటగా పండించుచున్నారు.

**కాఫిపంటపండేప్రదేశాలు:** భారతదేశంలో 70% కాఫిపంట కర్నాటకలోనే పండును. కొడగు జిల్లాలో అత్యధికంగా పండును. తరువాత, చిక్కమగళూరు, హాసన్ జిల్లాలలో కాఫి ఎక్కువగా పండును. మరియు శివమొగ్గ, చామరాజనగర, దక్షిణ కన్నడ జిల్లాలలో కూడా స్వల్పంగా పండును.

> **కార్యాచరణం**
> సేంద్రీయ వ్యవసాయం గురించి ఎక్కువ వివరాలు సేకరించండి.

©KTBS Not to be republished

కర్నాటకలో పండించే కాఫీ నాణ్యతకు, స్వచ్ఛతకు రుచికి పేర్గాంచింది. దీనివలన దీనికి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో మంచి డిమాండు ఉన్నది. ఈ కారణంగా కర్నాటకకు 'కాఫీనాడు' అని పేరు వచ్చినది.

## అభ్యాసాలు

**I క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. భూమిని వివిద రకాలయిన ఉపయోగాలకు వినియోగించటాన్ని ______________ అంటారు.
2. అధిక నీటిపారుదల గల భూమి ______________ జిల్లాలో ఉన్నది.
3. 'సూర్గామే వల్గరె' అన్నది ______________ పంటశాస్త్రీయ నామము.
4. కర్నాటకలో అధికంగా చెఱకు పండే జిల్లా ______________
5. పొగాకులో ______________ అనే మత్తు పదార్థం ఉన్నది.

**II క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి జవాబులు రాయండి**

1. కర్నాటకలోని భూ వనరుల ఉపయోగంలోని రకాలను తెలుపండి.
2. కర్నాటకలోని వ్యవసాయపు ప్రాధాన్యతను గురించి వ్రాయండి.
3. నీటిపారుదల అనగానేమి? నీటిపారుదల పంటలను తెలుపండి.
4. 'మిశ్రమ వ్యవసాయం' అనగానేమి?
5. రాగి ఉపయోగాలను పేర్కొనుము.

**III క్రింది వాటిని జత పరచండి.**

| అ | | ఆ |
|---|---|---|
| 1. | కాఫి | ఎ) మిశ్రమ వ్యవసాయం |
| 2. | ప్రత్తి | బి) పానీయ పంటలు |
| 3. | చెరకు | సి) పొగాకు |
| 4. | నిప్పణి | డి) నారు పంట |
| 5. | గొర్రెల పెంపకం | ఇ) తోటపంట |
| | | ఎఫ్) వాణిజ్య పంట |

**IV కార్యకలాపాలు**

1. కర్నాటకలో పండే వివిధ రకాలయిన ఆహార ధాన్యాలు ద్విదళ(పప్పుదినుసులు) ధాన్యాల నమూనాలను సేకరించండి.
2. జొన్న, రాగి, ఇతర ఆహార ధాన్యాలు పండే ప్రాంతాలను కర్నాటక పటంలో గుర్తించండి.

**V ప్రణాళిక**

1. మీరు నివసిస్తున్న ప్రాంతంలో, చుట్టు ప్రక్కల పండించే పంటలను పేర్కొని వాటి గురించి సంక్షిప్తంగా వ్రాయండి. వాటికి సంబందించిన చిత్రపటాలను సేకరించండి.

©KTBS Not to be republished

# అర్థశాస్త్రం

## అధ్యాయం-1

# సహజ వనరులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *వనరుల అర్థం మరియు రకాలు.*
- *వనరుల కొరత.*
- *వనరుల సంరక్షణ.*
- *మన పరిసర అడుగు గుర్తును తక్కువ చేయు మార్గోపాయాలు.*

గతంలో మీ మన ఇష్టాలు అనంతంగా ఉండి, వాటిని నెరవేర్చుకోవడానికి ఉన్న వనరులు మితంగా ఉండి, అది కొరత సమస్యకు కారణమవుతుందని తెలుసుకున్నారు. వనరు అనునది ఒక విశాల అర్థంగల శబ్దమైయుండి, మానవులు తాము చేపట్టు అన్ని ఆర్థిక కార్యాచరణాలైన ఉత్పాదన, వినిమయం మరియు అనుభవించడంలో ఉపయోగించు అన్ని వస్తువులను సూచిస్తుంది. వివిధ వనరులలో సహజ వనరులు మానవుల వినియోగానికి లభ్యంగల అత్యంత ముఖ్యమైనవయ్యాయి. అవి ప్రకృతి కానుకలైవుండి, అవి లేకుండా మానవ జీవతం సాధ్యమే కాదు. సూర్యరశ్మి, నీరు, వాయువు, అడవులు, మట్టి, జీవవైవిధ్యత, ముడిపదార్థాలు మొదలగునవి మానవ జీవతానికి చాలా ముఖ్యమయ్యాయి. అయితే, ప్రపంచ జనాభా ఏడు శతకోట్లకంటే అధికంగా పెరిగినందు వలన చాలా మందికి కనీస అవసరాలు తీర్చడం కష్టమవుతోంది. ఈ అధ్యాయంలో వనరుల కొరత, పరిసరాల సంరక్షణ మరియు మన పరిసరాల అడుగు గుర్తుల ప్రమాణాన్ని తక్కువ చేయడం గురించి అధ్యయనం చేయబోతున్నాం.

### వనరుల అర్థం మరియు రకాలు

సహజంగా లభించి, తామున్న స్వరూపంలోనే విలువైనవిగా పరిగించబడిన వస్తువులను సహజ వనరులుగా పిలువవచ్చు. ఆహారం పండించడానికి ఉపయోగపడు మట్టి, మన చాలా కార్యాచరణాల మూలాధారంగావున్న నీరు, చాలా సేవలను ఒదిగించు వృక్షజాలం, జీవులు శ్వాసించు వాయువు, మన చాలా రకాల ఉత్పత్తులకు ముడిపదార్థాలైన ఖనిజాలు మొదలగువన్నియు మనం వనరులు అని పిలుస్తాం. అవి లేనట్లయితే, మన జీవనం ఇంత విశ్రాంతిదాయకంగా ఉండేది కాదు.

సహజ వనరులను సాధారణంగా "పునః సృష్టించబడు లేదా నవీకరణ చెందు మరియు ముగిసిపోవు లేదా నవీకరణ చెందని" అను రెండు రకాలుగా వర్గీకరించబడినది. వాటిని ఇప్పుడు అభ్యసిద్దాం.

© KTBS Not to be republished

**నవీకరణ చెందు లేదా పునః సృష్టించబడు వనరులు** : కొన్ని సహజ వనరులను మనం వినియోగించుకుంటూ వెళ్ళేకొద్దీ, అవి పునః తమ మూల స్వరూపం పొంది నిరంతరంగా మన ఉపయోగానికి లభిస్తాయి. ఇలాంటి వనరులను నవీకరణచెందు లేదా పునః సృష్టించబడు లేదా తరగని వనరులు అని పిలుస్తారు. వాటిని వినియోగించేకొద్దీ ప్రకృతి తన సహజ ప్రక్రియల ద్వారా వాటిని మళ్ళీ మళ్ళీ నింపి ఇస్తుంది. నీరు, భూమి, అడవి, గాలి, సూర్యుని ఉష్ణం మొదలగునవి ముగియని వనరులు.

**నవీకరణ చెందని లేదా పునః సృష్టించబడని వనరులు** : కొన్ని సహజ వనరులు మనం వినియోగించేకొద్దీ క్రమేణా తక్కువై, అంతిమంగా ఖాళీయగు లేదా ముగిసిపోవు లక్షణం కలిగియుంటాయి. వాటి సృష్టి మళ్ళీ సాధ్యంకాదు. ఇలాంటి వనరులను మిగిసిపోవు వనరులు అని అంటారు. ఇనుప ఖనిజం, రాగి, బంగారం, మ్యాంగనీస్, బాక్సైట్ మొదలగు ఖనిజాలు, నేలబొగ్గు, పెట్రోలియమ్, సహజ వాయువు, యురేనియమ్, థోరియమ్ మొదలగు ఇంధన మూలాలు ఉపయోగించేకొద్దీ ముగిసిపోతాయి. వాటిని ప్రకృతి తన ప్రక్రియ ద్వారా మళ్ళీ నింపిఇవ్వడానికి అవకాశం లేనందున వాటిని, నవీకరించలేని వనరులు అని అంటారు.

వనరులను జైవిక మరియు అజైవిక (జీవ మరియు నిర్జీవ) వనరులుగా వర్గీకరించబడుతుంది. జీవుల నుండి పొందిన వనరులను జైవిక వనరులుగా నిర్జీవ పదార్థాలనుండి పొందిన వనరులను అజైవిక వనరులుగా వర్గీకరించవచ్చు. సస్యాలు మరియు జంతువులు జైవిక వనరులు కాగా, నీరు, మట్టి, ఖనిజాలు మొదలగునవి అజైవిక వనరులు అవుతాయి.

**వనరుల కొరత** : మన అన్ని ప్రాథమిక అవసరాలైన ఆహారం, వసతి, బట్టలు మొదలగువాటిని వివిధ సహజవనరులైన గాలి, నీరు, మట్టి, ఖనిజాలు, నేలబొగ్గు, పెట్రోలియమ్, జంతువులు మరియు వృక్ష జాతులు మొదలగు వాటినుండి తీర్చుకుంటాం. అయితే, మరిన్ని రోజుల వరకు ఈ అమూల్యమైన వనరులు మన వినియోగానికి లభిస్తాయి? పెరుగుతున్న జనాభానేగాక, తీవ్రమవుచున్న పారిశ్రామికీకరణ మరియు నగరీకరణాలు వనరుల అవసరాన్ని అగాధంగా పెంచాయి. అందులోను సదా పెరుగుతున్న మానవుల ఇష్టాలతో పోల్చినచో వనరులు చాలా తక్కువ ప్రమాణంలో ఉన్నాయి. ముగిసిపోవు వనరులు నిర్దిష్ట ప్రమాణంలో వుండి, వినియోగం పెరిగేకొద్దీ వాటి ప్రమాణం తగ్గిపోతున్నచో, పునః సృష్టించబడు వనరులను వాటి పునరుజ్జీవన రేటుకంటే తీవ్రంగా వాటి వినియోగం అవుతోంది. కొరతను ఎక్కువ చేస్తున్న ప్రముఖ అంశాలు.

**1. మితిమీరిన జనాభా** : భారీ ప్రమాణంలో పెరుగుతున్న జనాభాకు ఆహారం మరియు వసతిసౌకర్యాలు సమకూర్చడానికి అధికంగా భూమి కావల్సి ఉంటుంది. దానికోసం అడవులను వ్యవసాయ భూమిగా, వ్యవసాయ భూమిని వసతి, వాణిజ్య మరియు పారిశ్రామిక భూమిగా పరివర్తన చేసి తీర్చుకోబడుతున్నది.

©KTBS Not to be republished

> ఆహారం మరియు వ్యవసాయ సంస్థల నివేదిక ప్రకారం, నగరాలను ఆవరించియున్న అన్ని రకాల అడవులు, వ్యవసాయ మరియు బీడు భూముల శాతం 50 కంటే ఎక్కువ భాగం పరివర్తన చెంది, గత ఒక దశాబ్ధంలోనే సుమారు 130 మిలియన్ల హెక్టార్ల అంత అడవులు నాశనమయ్యాయి. (ప్రపంచ అడవుల స్థితి, 2012, ఎఫ్.ఎ.ఓ)

**2. పెరుగుతున్న పారిశ్రామీకరణం :** పరిశ్రమలు పెరిగేకొద్దీ, ఖనిజాలు, ముడి తైలం మరియు నీటిని బయటకు తీయడం అధికమై చాలా రకాల గనులు, తైలబావులు మరియు జల మూలాలు తగ్గిపోయాయి.

**3. విస్తరిస్తున్న నగర ప్రదేశాలు:** ఒక నిర్ధిష్ట భౌగోళిక ప్రదేశంలో చాలా ఎక్కువ జనాభా నివసించడాన్ని మనం నగర ప్రదేశం అంటాం. అలాంటి ప్రదేశాలలో సహజంగా వనరుల వినియోగం మరియు నాణ్యత రెండింటినీ తక్కువ చేస్తున్నది వందలాది కిలోమీటర్ల దూరం నుండి నీరుపొంది, ఆ శుద్ధమైన నీటిని కుటుంబాలు మరియు పరిశ్రమలు దానిని మురికి నీరుగా పరివర్తనచేయు సంకష్టాన్ని ఊహించుకున్నచో, నగరీకరణ పరిణామాన్ని అర్థం చేసుకోవచ్చు.

**4. వాయు కాలుష్యం :** శిలాజ ఇంధనాలైన నేలబొగ్గు, డీజల్ మరియు పెట్రోల్‌లను దహించడం వలన హానికారక అంశాలైన కార్బన్ డై ఆక్సైడ్, హైడ్రోజన్ సల్ఫైడ్, మసి, ధూళి మొదలగునవి వాయు మండలంలో /వాతావరణం ప్రవేశించి దానిని కలుషితం చేస్తోంది. దీనివలన శుద్ధ వాయువు లభ్యత తక్కువ చేస్తుంది.

**5. జల కాలుష్యం మరియు భూ కాలుష్యం :** మానవుల ఆసుపత్రుల పరిశ్రమల మరియు ఇతర వ్యర్థపదార్థాలను మైదానాలలో వేయడం / కాల్చడం వలన అక్కడి భూమి మరియు నీటి ఉపయుక్తం తక్కువ అవుతోంది. వ్యవసాయం మరియు కుటుంబాల కార్యాచరణాల వలన కూడా జలకాలుష్యం ఏర్పడుతుంది. వాటి కారణం వలన భూసారవంతం నశించి ఉత్పాదన తగ్గుతుంది.

ఇలా పెరుగుతున్న జనాభా మరియు వారి కార్యాచరణాలు వనరుల కొరతను పెంచి, వాటి నాణ్యత తగ్గడానికి కారణమయ్యాయి.

అయితే ఈ కొరతను క్రింద సూచించిన విధానాలు పాటించడం వలన అరికట్టవచ్చు.

1. వనరులు నూతన మూలాల పరిశోధన మరియు ఆవిష్కరణ.
2. పర్యాయ మరియు బదలీ వస్తువుల ఆవిష్కరణ (ఉదాహరణకు నేలబొగ్గు ఆధారిత ఇంధనాలకు బదులుగా సౌర మరియు పవన శక్తి, డీజల్‌కు బదులుగా ఎథనాల్, కలప పీఠోపకరణాలకు బదులుగా ప్లాస్టిక్ పీఠోపకరణాలు మొదలగునవి).
3. వనరుల వినియోగ దక్షతను పెంచడం [ఉదాహరణకు 2 స్ట్రోక్ ఇంజన్‌లకు బదులుగా 4 స్ట్రోక్ ఇంజిన్‌లు తక్కువ తైలం / ఇంధనాలను వినియోగిస్తాయి].
4. వనరుల వృధా వినియోగాన్ని అరికట్టడానికి మరియు కాలుష్యం నియంత్రించడానికి ప్రభుత్వ నియమాలు.
5. నిత్య కార్యాచరణాలలో వనరులను సంరక్షించి మరియు కాలుష్యం తక్కువచేయు విధానాలు అలవరచుకోవడానికి ప్రజలను చైతన్యపరచడం.

©KTBS Not to be republished

**వనరుల సంరక్షణ :**

వనరుల వినియోగంలోని తీవ్ర పెరుగుదల వాటి కాలుష్యం మానవ జాతికి గంభీరమైన సమస్యలను తెచ్చిపెట్టుతుంది. మనకు త్రాగడానికి శుద్ధమైన నీరు దొరక్కపోవచ్చు. శ్వాసించడానికి శుద్ధమైన గాలి లేక పోవచ్చు, చాలా రకాల వనరులు తరిగిపోవచ్చు. జీవ వైవిద్యం తక్కువై మొత్తం ప్రపంచాన్నే వ్యర్థ పదార్థాలు గుంతగా మార్చు ప్రమాదం ఉంది. ఈ సమస్యలను ఎలా ఎదుర్కోవచ్చు? దీనిని వనరుల సంరక్షణ ద్వారా చేయవచ్చు.

వనరుల సంరక్షణ అనగా వాటి వృథావినియోగం తక్కువ చేసి, వాటి న్యాయోచిత వినియోగాన్ని ప్రోత్సాహించి పరిసరాలు మరియు వనరుల వినియోగాల మధ్య సమతోలనం కాపాడుకోవలసి ఉంది. మానవ జాతియొక్క ఇప్పటి తరాల ఆకాంక్షలను నెరవేర్చు మరియు రాబోవు తరాలవారి అభిష్టాను పూరించడానికి సాధ్యమగునట్లు ఈ జీవగోళాన్ని నిర్వహించు విధానాలు అని సంరక్షణను వ్యాఖ్యానించవచ్చు. సంరక్షణ సహజ నవరుల సరైన నిర్వహణకు సంబంధించినది. వాటిని అతిగా వినియోగించడం, వృథా వినియోగం మరియు పతనాలను అరికట్టు ఒక కార్యం అయింది. అది వనరులనుండి లభించదగు ప్రయోజనాలన్నింటిని పొందడంతోపాటు, వాటి ప్రమాణం మరియు నాణ్యతను కాపాడుకొని వెళ్ళడానికి ఉపయోగించదగు కార్యాచరణాల ఒక గుచ్ఛం అయింది.

వనరుల సంరక్షణ మనందరి బాధ్యత. దానిని ఎలా సాకారం చేయవచ్చు? దానిని నాలుగు R తంత్రాల ద్వారా పరిణామక్రమంగా చేయవచ్చు. అలాగయితే, ఆ నాలుగు R లు ఏవి? అవి Reduce [వనరుల వినియోగాన్ని తక్కువ చేయడం] Reuse [వనరులను పునరుపయోగించడం], Recharge [వనరులను పునః సృష్టించడం] లేదా Regenerate [వనరులను పునరుజ్జీవనం చేయడం] మరియు Research [పరిశోధన] ఇప్పుడు వాటిని గురించి సంక్షిప్తంగా తెలుసుకుందాం.

1. **వనరుల వినియోగాన్ని తక్కువ చేయడం [Reduce]** : వనరులను అయినంత తక్కువగా వినియోగించడమేగాక వాటిని వృథాకాకుండా తక్కువ చేయాలి. ఏదైనా పనికి కావలసిన సహజ వనరుల వినియోగాన్ని తక్కువ చేయు ప్రయత్నం చేసినచో కాలుష్యం కూడా తక్కువ అవుతుంది. ఉదాహరణకు ప్రతిసారి మోటార్ బైక్ వినియోగానికి బదులు సైకిల్ వినియోగించడం లేదా నడచివెళ్ళడం ప్రతియొక్కరు స్వంత వాహనంలో తిరక్కుండా సార్వజనిక రవాణా వ్యవస్థను వినియోగించడం వలన పెట్రోల్ మరియు డీజల్ వినియోగం తక్కువ కావడమేగాక వాయు కాలుష్యం కూడా తక్కువ అవుతుంది.

2. **వనరులను పునరుపయోగించడం (Reuse)** : ఇది వనరుల సంరక్షణకు ఒక సులభం. అయితే, చాలా పరిణామకార మార్గం అవుతుంది. ప్రతి వనరును వేర్వేరు పనులకేకాకుండా చాలాసార్లు ఉపయోగించవచ్చు. ఉదాహరణకు స్నానానికి ఉపయోగించిన నీటిని తోటకు ఉపయోగించవచ్చు. ఉపయోగించిన కాగితాన్ని పొట్లాలు తయారు చేయడానికి ఉపయోగించవచ్చు.



©KTBS Not to be republished

3. **వనరుల పునః సృష్టించడం (Richarge) లేదా పునరుజ్జీవనం చేయడం (Regenerate):** మన ప్రజ్ఞాపూర్వక ప్రయత్నాల వలన వనరులను అభివృద్ధిచేయు కార్యాలు ఈ విధాలలో వస్తాయి. భూగర్భజల పునః పూరించు అన్ని కార్యాలు అటవీకరణం వలన వృక్షజాలాల సంఖ్య అభివృద్ధి మరియు తద్వారా జీవ వైవిధ్యం విస్తరణలు ఇక్కడ ఇవ్వదగు ఉదాహరణలు.

4. **పరిశోధన (Research)** : తరిగిపోతున్న వనరులకు పర్యాయంగా వినియోగించదగు నవీకరించగల వస్తువుల పరిశోధన నిరంతరంగా జరగాలి. మనం ఇప్పుడు వినియోగిస్తున్న ఇంధనాలకు సౌరశక్తి మరియు పవన శక్తులు ఉత్తమ పర్యాయ వనరులు అవుతాయి.

**కార్యాచరణం**

మీ ఇల్లు మరియు పాఠశాలలో అలవరచుకోదగు 4 R లను పట్టీ చేయండి.

కింద సూచించిన అంశాలు మీరు వనరులను సంరక్షించడానికి ఏమి చేయవచ్చో తెలుపుతాయి.

- తక్కువ సరకులను కొనండి [ఇదివరకే ఉన్నవాటిని ఎంత ఎక్కువకాలమో అంత ఉపయోగించి, క్రొత్తవాటిని కొనేటప్పుడు అవి అవసరమా అని ప్రశ్నించుకోండి.]
- అనవసర ప్యాకింగ్‌లను విసర్జించండి [ఉదా: బాటిల్ నీరు కొనడానికి బదులుగా కుళాయి నీరు త్రాగండి].
- లోహ డబ్బాలు, పాత సెల్ ఫోన్‌లు మరియు ప్లాస్టిక్ బాటిళ్ళను పునరుపయోగించండి.
- పునరుత్పాదించిన సరుకులతో తయారు చేసిన వస్తువులను ఎక్కువగా కొనండి.
- వాతావరణాన్ని కలుషితం చేయకుండా నీరు మరియు గాలిని శుభ్రంగా ఉంచండి.
- మట్టి కోతను అరికట్టండి.
- ఒక చెట్టును తప్పనిసరి పరిస్థితిలో నరికినప్పుడు దానికి బదులుగా మరొక మొక్కను నాటండి.
- స్వంత వాహనాలను తక్కువగా ఉపయోగించి, సార్వజనిక రవాణాను ఉపయోగించండి. సైకిల్ ఉపయోగించండి లేదా నడిచివెళ్ళండి.
- ఇంటిలో ఇంధనాలను రక్షించండి. [ఉదా : దీపాలను అవసరం లేనప్పుడు ఆర్పేయండి].

ఇదే సంరక్షణా అంశాలను ప్రపంచంలోని చాలా దేశాలు, సుస్థిర అభివృద్ధి తత్వాలను అలవరచుకోవడం ద్వారా సాకారం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. సుస్థిర అభివృద్ధి అనగా ముందు రాబోవు) తరాలవారికి ఉత్తమ జీవన స్థాయి లభించునట్లు వనరుల న్యాయోచిత వినియోగం, సంరక్షణ మరియు వాటి నాణ్యతను కాపాడుకొని వెళ్ళేడి ఒక మార్గం అవుతుంది.

©KTBS Not to be republished

**మన జీవ పరిసర అడుగు గుర్తులను తక్కువ చేయడం :**

మానవ జాతి పృథ్వి పరిసరం మీద వేస్తున్న మొత్తం ఒత్తిడి ప్రమాణం ఎంత? దానిని కొలవడానికి ఏదైనా సాధనం ఉందా? వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (WWF) అను సంస్థ "జీవ పరిసర (పర్యావరణ) అడుగు గుర్తు" అను సాధనాన్ని తయారుచేసి, దాని ద్వారా ఒక దేశం లేదా ఏదైనా దేశంలోని ఒక వ్యక్తియొక్క వనరుల వినియోగం మరియు వ్యర్థ పదార్థాల ఉత్పత్తి ప్రమాణాల ద్వారా పర్యావరణం మీద పడు ఒత్తిడిని కొలుస్తుంది. ప్రస్తుత సాంకేతికతను ఉప్యోగించుకుంటూ ఒక వ్యక్తి పృథ్విలోని ఎంత భౌతిక ప్రదేశం ఒక వ్యక్తికి అవసరమైన ఆహారం, నీరు ఇంధనం, బట్టలు మరియు కట్టడ నిర్మాణ సామాగ్రిని ఉత్పత్తి చేయు జైవిక ప్రదేశమేకాకుండా, ఆ వ్యక్తి సృష్టించు వ్యర్థ పదార్థాలను అరిగించుకోవడానికి కావలసిన ప్రదేశం కూడా అవుతుంది. అనగా, ఒక వ్యక్తియొక్క పృథ్విలోని జైవిక సామర్థ్య అవసరాల ద్వారా పర్యావరణ అడుగు గుర్తును కొలవచ్చు.



WWF సంస్థ ఒక దేశ జీవ పర్యావరణ అడుగు గుర్తును "ఆ దేశం వినియోగించు ఆహారం, బట్టలు మరియు కట్టెలను ఉత్పత్తి చేయడానికి కావలసిన వ్యవసాయం, పశువులమేత, అడవులు మరియు మత్స్య పరిశ్రమకు అవసరమైన భూ ప్రమణమే కాకుండా, ఇంధనాలు ఉపయోగించినప్పుడు బయటకు విసర్జించు వ్యర్థ పదార్థాలను పీల్చుకోవడానికి కావలసిన భూమి మరియు ప్రాథమిక సౌకర్యాలను కల్పించడానికి కావలసిన మొత్తం భూ ప్రమాణం అని వ్యాఖ్యానించబడినది.

అదే సంస్థ తన 2014 నాటి Living Plant Report లో 2010 వ సంవత్సరంలో మొత్తం ప్రపంచ జీవ పర్యావరణ అడుగు గుర్తు ప్రమాణం 18.1 శతకోట్ల హెక్టార్లు లేదా ఒక్కొక్కరికి 2.6 హెక్టార్లంత అని అందాజు వేయబడింది. అయితే, పృథ్వియొక్క జైవిక సామార్థ్యాన్నీ 12 శతకోట్ల హెక్టార్లు లేదా ఒక్కొక్కరికి 1.7 హెక్టార్లు మాత్రమే ఉంది. దీని అర్థం, ప్రతియొక్కరూ ప్రస్తుత జీవనశైలిని కొనసాగించుకొని వెళ్ళడానికి 18 శతకోట్ల హెక్టార్లంత భూప్రదేశ అవసరం ఉండి, ఉన్నది కేవలం 12 శతకోట్ల హెక్టార్లు మాత్రమే అనగా 2010 లో మానవులు పృథ్వి ఇచ్చెడి వనరుల కంటే 50 శాతం ఎక్కువ ప్రమాణంలో నవరులను అనగా ఒకటిన్నర అంత పృథ్విని ఉప్యోగించేవారని అర్థం. మనం ఇదే విధంగా మన నవరుల వినియోగాన్ని కొనసాగించినచో, కొన్నిదశాబ్దాలలోనే పృథ్వియొక్క పునర్ సృష్టి, సామర్థ్యం మీరిపోవడమేగాక, మన జీవనం గడపడానికి ఇలాంటి ఐదు భూములు కావాలని అందాజు వేయబడింది. అందువలన ఏమి చేయాలి ? ఈ విషయం మన జీవన శైలిలో మార్పులేగాక తక్కువ వనరులను ఉప్యోగించడానికి స్పష్టమైన సందేశం ఇస్తున్నది.

మన ప్రతియొక్కరి జీవ పర్యావరణ అడుగు గుర్తు ఉంది. మొత్తానికి అడుగు గుర్తు పెరుగుదలకు సేవచేస్తున్నాం. అందువలన జీవపర్యావరణ అడుగు గుర్తులను తక్కువ చేయాలంటే మనమే ముందుగా అవగాహనం చేసుకొని, మన సమీపంలోఉన్న వారికి మనస్సులో నాటుకొనునట్లు చేసి, మొత్తానికి ప్రజలకు అవగాహనం పెంచవలసి వుంది. దీనిద్వారా మీ ప్రభావం అర్థవంతం అవుతుంది. మీరు వ్యర్థపదార్థాల పునరుపయోగాన్ని ప్రారంభించి, మీ కుటుంబ సభ్యులకు దాని

©KTBS Not to be republished

గురించి చైతన్య పరచినప్పుడు, వారు కూడా దానిని అలవరచుకోవడమే గాక, ఈ విషయం మీ చుట్టు ప్రక్కల వారికి వ్యాపింపజేయాలి. ఇది ఒక చిన్న ప్రయత్నం అయినప్పటికీ విశాలమైన పరిణామం చూపుతుంది.

**మీ పరిసరాల అడుగు గుర్తును తక్కువ చేయడానికి మీరు ఏమి చేయవచ్చు?**

**ఆహారం :**

- సేంద్రీయ లేదా స్థానికంగా పండిన ఆహారం కొనండి.
- ఒక పెరటితోటను పెంచండి [ తద్వారా మీరు ఆహారం సాగించేటప్పుడు కలిగే కలుషితం, రసాయనిక ఎరువుల వినియోగం, పొట్లాల అవసరం తక్కువ చేయడమేగాక, మీకు తాజా కూరగాయలు లభిస్తాయి].
- అంగళ్ళకు మీ స్వంత చేతి సంచులు తీసుకెళ్ళండి.
- అయినంత తక్కువ ప్రమాణంలో సంస్కరించిన ఆహారం ఉపయోగించండి.
- పండ్ల రసాల పొట్లాలు కొనడానికి బదులు పండ్లే కొనండి.
- మాంసం మరియు డెయిరి ఉత్పత్తుల వినియోగం తక్కువ చేయండి. మీకు వేరే మూలాలనుండి కూడా ప్రోటీన్‌లు లభిస్తాయి.
- బయటి నుండి ఆహారం తెచ్చుకోవడం కంటే ఇంట్లోనే తయారు చేసుకోవడం మంచిది.

**ఇంధనం / విద్యుచ్ఛక్తి**

- వినియోగం ముగిశాక విద్యుద్దీపాలన్నీ ఆర్పివేయండి .
- రాత్రిపూట ఎయిర్ కండీషనర్ మరియు హీటర్లు ఆర్పివేయండి.
- ఇంటినుండి బయటకు రండి, మీరు ఉల్లాసభరితంగా ఉండటమేగాక, తక్కువ ఇందనం ఉపయోగిస్తారు.
- ఇల్లు / కారును చల్లబరచేటప్పుడు లేదా వేడి చేయునప్పుడు, తలుపులు - కిటికీలు మూయండి.

**రవాణా**

- పాఠశాలకు నడుచుకొని రండి లేదా సైకిల్ మీద రండి.
- సార్వజనిక రవాణాను ఉపయోగించండి.
- బయటికి వెళ్ళునప్పుడు లేదా నడిచే దారి దూరంగా ఉన్నప్పుడు కార్‌పూల్ ఉపయోగించండి.

©KTBS Not to be republished

**వ్యర్థ పదార్థాలు తక్కువ ప్రమాణంలో సృష్టించడం:**

- అయినంత తక్కువ ప్యాకేజ్ గల వస్తువులను కొనడం.
- అవసరం లేనప్పుడు సంచులు అడగకుండుట.
- అయినంత పునరుపయోగించడం మరియు చేసిన వస్తువులను కొనడం.
- చెడిన వస్తువులను అమర్చి మరమ్మతు చేయడం
- మళ్ళీ మళ్ళీ వినియోగించదగు వస్తువులను కొనడం.

**నీరు :**

- పండ్లు తోమునప్పుడు కుళాయి బంద్ చేయడం.
- మురికి కాలువలలో విషకారక వస్తువులను కలపరాదు.
- పాత్రలు మరియు బట్టలు శుభ్రపరచు యంత్రాలను నింపి (ఫుల్ లోడ్) ఉపయోగించడం.
- మరుగుదొడ్ల (ఫ్లష్) ట్యాంకులో ఒక ఇటుక పెట్టడం వలన కావలసినంత నీరు పొదుపు చేయువచ్చు.
- భారతీయ విధాల మరుగుదొడ్లను ఎక్కువ ఉపయోగించండి.

**సముదాయం :**

- సముదాయం (సమాజం)లోని ప్రజలకు పరిసరంలోని అడుగు గుర్తు గురించి వివరాలిచ్చి వాటిని తక్కువ చేయడానికి ఏమి చేయవచ్చో తెల్పండి.
- స్థానిక జల మూలాలను రక్షించు / శుద్ధీకరించు ఏదైనా సంఘ సంస్థ ఉన్నచో దానిలో సభ్యులు కండి.
- పునరుపయోగ కార్యక్రమాలలో పాల్గొనండి.
- మీ పాఠశాలలోని ఇంధనపు ఆడిట్ చేయండి. ఏ విధానాల ద్వారా విద్యుత్ మరియు డబ్బు పొదుపు చేయవచ్చో గమనించండి.
- పాఠశాల అడుగు గుర్తును లెక్కించడానికి ప్రయత్నించండి. **[www.myfootprint.org** లో ఎక్కువ వివరాల కొరకు శోధించండి]

ఇదే విధంగా సరళ విధానాల నుండి వనరుల సంరక్షణలో అత్యంత మహత్తమైన పాత్ర వహించాలి. ఎందుకనగా మహాత్మా గాంధీ కూడా ''ఇతరులలో చూడదగు మార్పులను ముందుగా మీరే అయి చూపండి'' అన్నాడు.

''అందరి ఆశలను నెరవేర్చడానికి ఈ పృథ్విలో అంతా ఉంది. అయితే, దురాశలను కాదు.''

**-మహాత్మా గాంధీ**



©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. సహజ వనరులు ప్రకృతి యొక్క ______________ అయ్యాయి.
2. నిర్దిష్ట అవధిలో ______________ వనరులు పునరుత్పాదన చెందుతాయి.
3. ఇనుప ఖనిజం ______________ వనరు.
4. వనరుల అవసరం దాని లభ్యతకంటే అధికమైనప్పుడు ______________ ఏర్పడుతుంది.
5. రాబోయే తరాల వారి అవసరాలను పూరించడానికి సాధ్యమగు అభివృద్ధి తంత్రాన్ని ______________ అభివృద్ధి అని పిలుస్తారు.
6. 2010లో మానవులు తమ తమ ఇష్టాలను తీర్చుకోవడానికి ______________ పృథ్వీలంత ప్రదేశపు వినియోగం చేసేవారు.

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వండి.**

1. సహజ వనరులు అనగానేమి?
2. నవీకరణ చెందు రెండు వనరులకు ఉదాహరణలివ్వండి.
3. జైవిక వనరులకు రెండు ఉదాహరణలివ్వండి.
4. సంరక్షణ అనగానేమి?
5. జీవ పరిసర అడుగు గుర్తును నిర్వచించండి.
6. పునరుపయోగించడం అనగానేమి?

**III కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1. నవీకరణం చెందు మరియు నవీకరణం చెందని వనరుల మధ్య వ్యత్యాసాలు తెల్పండి.
2. వనరుల కొరత అధికం అగుచుండుటకు కారణాలివ్వండి.
3. 4R లు అనగానేమి? సంక్షిప్తంగా రాయండి.
4. మీ ఇల్లు మరియు పాఠశాలల్లో ఇంధన పొదుపుకు ఏ చర్యలు చేపట్టుతారు?
5. జీవ పరిసర అడుగు గుర్తును తక్కువ చేయడానికి ఏ చర్యలు చేపట్టుతారు?

**IV కార్యయోజనం**

1. మీరు నిత్యం ఉపయోగించు వస్తువులను పట్టీ చేసి వాటిని 4Rల ఆధారంగా వర్గీకరించండి.

**III కార్యాచరణం**

1. మీ పాఠశాల ఇంధనం ఆడిట్ చేసి, ఇంధనపు వినియోగాన్ని ఎలా మరియు ఎక్కువ పొదుపు చేయవచ్చో గమనించండి.

©KTBS Not to be republished

# అధ్యాయం-2

# భారతదేశ మానవ వనరులు

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *మానవ వనరుల అర్థం, ప్రాముఖ్యత*
- *భారతదేశ జనాభా లక్షణాలైన అక్షరాస్యతా రేటు, లింగనిష్పత్తి, నగర- గ్రామీణ మరియు వయోమానం ఆధారంగా పంపకం మరియు సాంద్రత.*
- *జనాభా పరివర్తన యొక్క పరికల్పన*
- *ప్రత్యుత్పత్తి, ఆరోగ్యం మరియు జనాభా నాణ్యత సంస్కరించడానికి సంబంధించిన అంశాలు.*

సహజ వనరుల లాగనే, జనాభా కూడా ఒక దేశ ఆస్తిగా పరిగణించబడుతుంది. ఒక దేశంలో నివసిస్తున్న ప్రజలు ఆ దేశ జనాభా అయివుండి, వారిలో పిల్లలు, యువకులు మరియు వయో వృద్ధులున్నారు. 14 సంవత్సరాల వయస్సు లోపలివారిని పిల్లలు అని, 15 సంవత్సరాలపైన 60 సంవత్సరాల లోపలివారిని యువకులు అని మరియు 60 సంవత్సరాలు పైబడిన వారిని వృద్ధులుగా గుర్తించబడింది. యువకులు సంపాదించడానికి సమర్థులు. వారిని పనిచేసే / సంపాదించే ప్రజలు అంటారు. ఆ సంపాదించే ప్రజలే దేశ సంపద. ప్రస్తుతం దేశంలోగల ఉత్పాదనా జ్ఞానం, నైపుణ్యం మరియు సామర్థ్యం కల్గిన పనిచేయు ప్రజలను మానవ వనరులుగా పిలువబడుతోంది. ప్రస్తుతం భారతదేశంలో యువకులే ఎక్కువగా ఉండటం వలన సంపాదించే (పనిచేసే) శక్తి ఎక్కువగా ఉంది.

మానవ వనరులకు ఉత్తమ విద్య, శిక్షణ మరియు ఆరోగ్య సురక్షతలను ఒదిగించినచో, వారు మానవ పెట్టుబడిగా మార్పు చెందుతారు. వారు దేశ ఆదాయం పెరుగుదలకు కారణమగు, సామాజిక పరివర్తన తెచ్చెడి సామర్థ్యం కలిగియున్నారు. పిల్లల విద్య మరియు ఆరోగ్యం మీద ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టడం వలన భవిష్యత్తులో వారు ఎక్కువ ఆదాయం తేగలరు. సమాజానికి ఉత్తమ సేవ చేయగలరు. అందువలనే ప్రభుత్వాలు తమ పౌరులకు ఉత్తమ విద్య మరియు ఆరోగ్యం ఒదిగించడానికి శ్రమిస్తున్నాయి.

**వనరులుగా ప్రజలు**

విద్య మరియు శిక్షణ పొందిన ఆరోగ్యవంత ప్రజలు సంపాదించు సామర్థ్యం ఎక్కువగా ఉండుట మన పరిసరంలో మనం గమనించవచ్చు. దీనివలన దేశ ఆదాయం పెరుగుతుంది. అందువలన విద్యావంత మరియు ఆరోగ్యవంత సంపాదించు ప్రజలే దేశ మానవ సంపద. సరుకులు - సేవల ఉత్పాదనలో ప్రకృతి సంపద మరియు భౌతిక పెట్టుబడికంటే మానవ సంపద ఎక్కువ మహత్వం పొందింది. మానవ సంపద ఉత్పాదనకు కావలసిన జ్ఞానం మరియు శ్రమ శక్తిని ఒదగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగాలలోని వివిధ ఉద్యోగాలలో పనిచేస్తున్న ప్రజలను శ్రమ శక్తి అంటారు. మానవ సంపద సంపాదనకు అవసరమైన శ్రమశక్తిని పూరిస్తుంది.

©KTBS Not to be republished

మానవ పెట్టుబడి ఎక్కువ పరిశోధనలు చేపట్టి, ప్రజా సముదాయానికి ఎక్కువ సౌకర్యాలు ఒదిగించి ఇస్తుంది. మనం పొందు విద్యుత్, టి.వి., కంప్యూటర్, మొబైల్, వాహనాలు మొదలగునవి మానవ పెట్టుబడి సేవలు.

చాలాకాలం వరకు భారతదేశంలోని ఎక్కువైన జనాభా దేశానికి భారంగా భావించబడింది. అయితే, చైనా ఆర్థిక ప్రగతి తరువాత జనాభాను వనరుగా చూడబడుతోంది. విద్య, శిక్షణ మరియు ఆరోగ్య సౌకర్యాలు ఒదిగించడం ద్వారా ప్రజలను దేశ ఉత్పాదనా ఆస్తిగా పరివర్తన చేయడానికి అవకాశం ఉంది. అయిననూ దేశంలో జనాభా మితిమీరి ఉండుట కనబడుతోంది.

**మీకివి తెలిసుండనీ**

- అక్షరాస్యుల సంఖ్య పెరిగేకొద్దీ పేదల సంఖ్య తక్కువ అవుతుంది.
- మహిళల విద్య పెరిగేకొద్దీ జనన ప్రమాణం తక్కువ అవుతుంది.
- కర్షకుల విద్య పెరిగేకొద్దీ వ్యవసాయ ఉత్పాదన పెరుగుతుంది.
- వ్యక్తియొక్క విద్యా స్థాయి పెరిగేకొద్దీ అతడు పొందు ఆదాయం పెరుగుతుంది.

## భారత దేశ జనాభా లక్షణాలు

జనాభా లక్షణాలనగా దాని పరిమాణం, నిర్మాణం, సాంద్రత, నాణ్యత మొదలగు వాటికి సంబంధించిన అంశాలు అవుతాయి. ఏదైనా దేశ జనాభా సంబంధ సమస్యలను అవగాహనం చేసుకోవడానికి దాని లక్షణాల సంపూర్ణ వివరాలు పొందివుండవలసిన అవసరం ఉంది. భారత దేశంలో జనాభా లెక్కలు (అనగా ప్రతి పౌరుడి గురించి విషయ సేకరణ) ప్రతి పది సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఇటీవలి జనాభాలెక్కలను 2011లో చేపట్టబడింది. 2011 జనాభా లెక్కలు చూపబడిన జనాభా లక్షణాలు కింది విధంగా ఉన్నాయి.

1. **అపారమైన ప్రమాణం మరియు తీవ్ర పెరుగుదల** : 2011లో 121.1 కోట్ల ప్రజలను కల్గియున్న భారతదేశం, చైనా దేశం తరువాత, ప్రపంచంలోనే రెండవ చాలా ఎక్కువ జనాభా గల దేశం. ప్రపంచంలోని ప్రతి ఆరవ వ్యక్తి భారతీయుడయ్యాడు. వార్షిక 1.8 శాతం రేటులో పెరుగుతున్న జనాభా వలన భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆస్ట్రేలియా ఉన్నంత మంది ప్రజలు చేరుకుంటున్నారంటే దాని అగాధాన్ని మీరు గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితిని 'జనాభా విస్ఫోటనం' అని పిలువబడుతోంది. 2022వ సంవత్సరం నాటికి మనం ప్రపంచంలోని చాలా ఎక్కువ జనాభా గల దేశం అవుతాం.
2. **జనాభా పరివర్తన రెండవ దశ** : భారతదేశం ప్రస్తుతం జనాభా పరివర్తనలో రెండవ దశలో ఉండి, మరణాల రేటు ( ప్రతి వెయ్యి మందికి మరణించిన ప్రజల ప్రమాణం ) తక్కువగా ఉండి, జనన రేటు (ప్రతి వెయ్యి మందికి జన్మించిన పిల్లల ప్రమాణం) ఇంకా అధికంగానే ఉంది. 2010వ సంవత్సరంలో జననరేటు 22.1 ఉండగా, మరణ రేటు 7.2 ఉండేది. అనగా ఆ సంవత్సరం ప్రతి వెయ్యిమందికి 15 కంటే ఎక్కువ మంది చేర్చబడేది. దీనిని చాలా అధికమని భావించబడుతుంది.
3. **తీవ్రంగాపెరుగుతున్న జనసాంద్రత** : ఒక చదరపు కిలో మీటర్ ప్రదేశంలో నివసిస్తున్న ప్రజల సరాసరి సంఖ్యను జనసాంద్రత అంటారు. ఒక దేశంలోగల మొత్తం జనాభాను అక్కడి

మొత్తం భూవైశ్యాల్యం నుండి భాగించడం ద్వారా జనసాంద్రతను లెక్కించబడుతుంది. 2011లో భారతదేశ జనసాంద్రత 382 ఉండేది. ఇతర దేశాలతో పోల్చినచో అది చాలా ఎక్కువ వుండుట కనబడుతుంది. భారతదేశం ప్రపంచంలోని 2.4 శాతం భూ ప్రదేశాన్ని కలిగియుండి, ప్రపంచంలోని 16.7 శాతం ప్రజలను కలిగియుంది.

4. **అనానుకూలకరమైన లింగ నిష్పత్తి** : ప్రతి వెయ్యి మంది పురుషులకు ఉన్న మహిళల సంఖ్యను లింగ నిష్పత్తిగా వ్యాఖ్యానించబడింది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో లింగనిష్పత్తి కేవలం 943 ఉండి, అది మహిళా సబలీకరణ మరియు ఆరోగ్యకర సామాజిక అభివృద్ధి నేపథ్యంలో అనానుకూలకరమైనది.

5. **క్రింది (తక్కువ) వయస్సువారు అధికంగానున్న వయస్సు నిర్మాణం** : భారతదేశ జనాభా నిర్మాణంలో క్రింది వయస్సు అనగా 0.14 వయస్సుగల పిల్లల ప్రమాణం అధికంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ వయస్సువారు జనాభాలో 30.7 శాతం ఉన్నారు. అది అధికంగా ఆధారపడ్డ జనాభా ప్రమాణాన్ని చూపుతుంది. దీనిని జనన రేటు నియంత్రించడం ద్వారా తక్కువ చేయవచ్చు.

6. **అధిక గ్రామీణ జనాభా ప్రమాణం** : ఒక దేశంలోగల నగర - గ్రామీణ జనాభా నిష్పత్తి ఆ దేశంలోని పారిశ్రామికీకరణ ప్రక్రియ తక్కువ మరియు నిధానగతి అయివుండుటను ప్రతిబింబిస్తుంది.

7. **జనాభాలో తక్కువ శ్రేణి నాణ్యత** : జనాభా నాణ్యతను వారి విద్య, నైపుణ్యాలు మరియు ఆరోగ్య స్థితులనుండి అనగా, నిర్దిష్టంగా అక్షరాస్యతారేటు, నైపుణ్యాలు పొందడం మరియు నిరీక్షించిన జీవితకాలాల ద్వారా కొలవవచ్చు.

a) **అక్షరాస్సతా రేటు** : భారతదేశం ఇంకనూ వందకు వందశాతం అక్షరాస్యత సాధించలేదు. అక్షరాస్యత అనగా చదవడం మరియు రాయడం తెలిసిన ప్రజ శాత ప్రమాణం 2011లో భారతదేశ 24 శాతం ప్రజలు మాత్రమే చదవడం రాసేవారైనారు. సుమారు 31 కోట్లమంది కంటే ఎక్కువ మంది ప్రజలు నిరక్షరాస్యులున్నారని అది చెప్పుతోంది. మహిళల అక్షరాస్యత ఇంకనూ తక్కువగా ఉండి, కేవలం 65% మహిళలు అక్షరాస్యులున్నారు.

b) **అల్ప ప్రమాణంలో విద్య మరియు శిక్షణ** : భారతదేశంలో 20-25 వయస్సుగల వారిలో ఉన్నత విద్యలో నమోదైన వ్యక్తుల ప్రమాణం కేవలం 20.4 శాతం ఉంది. అది చాలా తక్కువ ప్రమాణం అది అభివృద్ధి చెందిన దేశాలలో గల ప్రమాణంలో కేవలం కాలు భాగం మాత్రమే. అంతేకాకుండా, భారతదేశంలో ప్రతి వెయ్యి మందికి లభ్యంగల వైద్యుల ప్రమాణం కేవలం 0.7 ఉండగా, ఇంజనీర్ల ప్రమాణం 210 ఉంది. అది నైపుణ్యాలలోగల అసమతోలనం మరియు తక్కువ ప్రమాణాన్ని సూచిస్తుంది.

c) **తక్కువ జీవతకాలం** : ఒక జీవించదగు సరాసరి ఆయుష్యును జీవితకాలం అని అంటారు. భారతదేశంలో 2013లో సరాసరి జీవిత కాలం కేవలం 65.8 సంవత్సరాలు ఉంది. అది వేరే దేశాలతో పోల్చినచో చాలా తక్కువ.

Not to be republished ©KTBS

8. **పనుల్లో పాల్గొనడంలో తక్కువ రేటు** : పని చేయగల జనాభాను మొత్తం జనాభాయొక్క నిష్పత్తిగా లెక్కించినప్పుడు, ఆ జనాభాయొక్క పనిలో పాల్గొను రేటు లభిస్తుంది. భారతదేశంలో ఈ ప్రమాణం తక్కువగా ఉండి, 2011లో కేవలం 39.8 శాతం మంది పనులుచేసే వారున్నారు అనగా, పనిచేయకుండా ఉండి. పనిచేసేవారి మీద ఎక్కువగా ఆధారపడిన ప్రజల ప్రమాణాన్ని ఇది చూపుతుంది.

9. **అధిక జనాభా** : ఆహార ధాన్యాల ఉత్పాదన తగిన ప్రమాణంలో పెరిగినప్పటికీ కూడా దేశంలో తాండవం చేస్తున్న పేదరికం, ఆకలి, పౌష్టికాహార లోపం మాత్రమేగాక, నిరుద్యోగం, తక్కువ ఆదాయం, మురికివాడల ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజల ప్రమాణం మొదలగు వాటిని గమనించినప్పుడు, భారతదేశ జనాభా దాని ధారణా శక్తిని మించి పెరిగిందని చెప్పబడుతోంది. అవన్నియు అధికమైన జనాభా పరిణామాలు.

**జనాభా పరివర్తన**

ఆర్థికాభివృద్ధి మరియు జనాభా పెరుగుదల మధ్య ఖచ్చిత సంబంధం ఉంది. దేశం ఆర్థికాభివృద్ధి చెందేకొద్దీ, ఆ దేశ జనాభా తక్కువవుతా సాగుతుంది. దీనిని 'జనాభా పరివర్తనా సిద్ధాంతం' ద్వారా వివరించబడతుంది. దేశ ఆర్థికాభివృద్ధి మూడు దశలలో సాగిపోతుంది. అవి వెనుకబడిన దశ, అభివృద్ధి చెందుతున్న దశ మరియు అభివృద్ధి చెందిన దశ.

**1. వెనుక బడిన దశ** : ఒక దేశం ఆర్థికంగా వెనుకబడి ఉన్నప్పుడు అక్కడి పేదరికం, నిరుద్యోగం ఎక్కువగా ఉంటుంది. ప్రజలకు విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు ఉండవు. ప్రజలు మూఢనమ్మకాలుగలవారు, సంప్రదాయ శరణులు అయివుంటారు. దీనివలన జనన రేటు మరియు మరణ రేటు రెండు కూడా ఎక్కువగా వుండి, జనాభా పెరుగుదల రేటు చాలా తక్కువగా ఉంటుంది.

**2. అభివృద్ధి చెందుతున్న దశ** : వెనుకబడిన దేశం ఆర్థికాభివృద్ధి సాధించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టుతుంది. ప్రభుత్వం ముందుగా ప్రజలకు విద్య నివ్వడం, ఆరోగ్య సౌకర్యాలు ఒదిగించడానికి ముందుకొస్తుంది. అంటు వ్యాధులు నియంత్రించబడుతుంది. దానివలన మరణాల రేటు త్వరతా తక్కువ అవుతుంది. అయితే, జననాల రేటు ఎక్కువగా వుండి, అది నిధానంగా తక్కువ అవుతుంది. ఇలా ఈ దశలో జననాల రేటు పెరిగి, మరణాల రేటు తక్కువ కావడం వలన జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉంది. ప్రస్తుతానికి భారతదేశం ఈ దశలో ఉంది. అందువలన ఇక్కడ జనాభా పెరుగుదల ఎక్కువైంది.

**3. అభివృద్ధి చెందిన దశ** : అభివృద్ధి చెందుతున్న దేశం అభివృద్ధి కార్యాచరణాలను తీవ్రం చేయడం ద్వారా క్రమేణ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. అప్పుడు దేశంలోగల ప్రజలందరు విద్యావంతులు మరియు అవగాహనం కలిగిన వారు అయివుంటారు. అందరికీ ఆరోగ్యం మరియు శుభ్రత సౌకర్యాలు లభిస్తాయి. దీనివలన ఈ దశలో జననాల రేటు మరియు మరణాల రేటు రెండు కూడా చాలా తక్కువగా వుండి, జనాభా పెరుగుదల రేటు చాలా తక్కువ అవుతుంది. మొత్తానికి వెనుకబడిన దేశం ఆర్థికాభివృద్ధి సాధించి క్రమేణ అభివృద్ధి చెందిన దేశంగా మార్పుచెందుతూ సాగేకొద్దీ, అక్కడి జనాభా పెరుగుదలలో పరివర్తన అవుతుంది. ఏదైనా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా జనాభా పెరుగుదలను నియంత్రించవచ్చు.

©KTBS Not to be republished

**ಗುರ್ತುಂಚುಕೋಂಡಿ** — 

**గుర్తుంచుకోండి**

**వెనుకబడిన దేశం :** *జనన రేటు మరియు మరణ రేటు ఎక్కువ, జనాభా పెరుగుదల రేటు తక్కువ.*

**అభివృద్ధి చెందుతున్న దేశం :** *జనన రేటు మరియు మరణ రేటు తక్కువ, జనాభా పెరుగుదలరేటు ఎక్కువ.*

**అభివృద్ధి చెందిన దేశం :** *జనన రేటు మరియు మరణ రేటు తక్కువ. జనాభా పెరుగుదల రేటు కూడా తక్కువ.*

**ప్రత్యుత్పత్తి, ఆరోగ్యం మరియు జనాభా నాణ్యత :**

ఆరోగ్యం మానవుని చాలా ముఖ్య సామాజిక ప్రాథమిక సౌకర్యం. ఉత్తమ ఆరోగ్యం ప్రజల జీవణ నాణ్యత మరియు వారి పని నాణ్యతను పెంచుతుంది. అందువలన ఆర్థికాభివృద్ధిని తీవ్రం చేయాలంటే దేశ ప్రజల ఆరోగ్య స్థాయిని సంస్కరించవలసిన అవసరం ఉంది.

ప్రత్యుత్పత్తి జీవుల ప్రధాన లక్షణాలలో ఒకటి. జనాభా నాణ్యత జన్మించిన పిల్లల సంఖ్య మరియు వాటి ఆరోగ్యం మీద ఎక్కువగా ఆధారపడియుంటుంది. ఆరోగ్యవంత పిల్లలు ఆరోగ్యవంత వయస్సువారు (యువకులు) గా పెరిగి దేశాభివృద్ధికి ఎక్కువ సేవ చేయవచ్చు. తల్లి గర్భం ధరించినప్పటి నుండి శిశువుకు జన్మనిచ్చేవరకు ఆమె ఆరోగ్యం మరియు పౌష్టికాహారలోపానికి ఎక్కువ దృష్టి పెట్టవలసి వస్తుంది. ప్రసూతి తరువాత తల్లి మరియు శిశువుకు సరైన అవసరాలు ఒదిగించవలసి ఉంటుంది. మహిళలు ఆరోగ్యవంతులుగా రోగరహితులుగా ఉన్నచో, పిల్లలు కూడా ఆరోగ్యవంతులుగా జన్మించి పెరగడం కావాలి. అందువలన ఆరోగ్య సౌకర్యాలే కాకుండా, రోగాల నియంత్రణ కొరకు టీకాలు, పౌష్టికాంశాలివ్వడం మరియు నిపుణులైన సిబ్బంది పర్యవేక్షణలో ప్రసూతి చేయించడం. తల్లి మరియు శిశువు ఆరోగ్య దృష్టివలన చాలా మహత్వమయ్యాయి.

దానివలన అన్ని దేశాలలో ప్రభుత్వాలు ఈ సౌకర్యాలను అందరికి ఒదిగించు ప్రయత్నం చేస్తున్నాయి. ప్రత్యుత్పత్తి ఆరోగ్య సౌకర్యాలవలన పిల్లలు మరియు తల్లుల బ్రతుకు రక్షించుకోవడానికి ఎక్కువ అవకాశాలుండుటవలన పిల్లల జనన ప్రమాణం తక్కువ అవుతుంది. అది జనాభా నియంత్రణకు పూరకమవడమేగాక పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతల పౌష్టిక వర్ధనకు చాలా పద్ధతులు చేపట్టబడ్డాయి. వాటివలన పిల్లలు మరియు తల్లులు మరణ ప్రమాణాలు తక్కువ అయ్యాయి.

భారతదేశంలో 1997-98లో 398 ఉన్న తల్లుల మరణ ప్రమాణం [ ప్రతి 1000 సజీవ జననాలకు మరణించిన గర్భిణుల సంఖ్య ] పైన తెలిపిన అన్ని కారణాల వలన 2012లో 167 కు తగ్గడం సమాధానకరం. అదే విధంగా శిశువుల మరణ రేటు [ ప్రతి 1000 సజీవ జననాలకు మరణించిన ఒక సంవత్సరం లోపలి పిల్లల సఖ్య ] 1990లో 80 ఉండి, 2012లో 47కు తగ్గింది. అదే విధంగా పిల్లల మరణ ప్రమాణం [ప్రతి 1000 మంది పిల్లలకు మరణించిన ఐదు సంవత్సరాల లోపు పిల్ల సంఖ్య ] 1991లో 115 ఉండి, 2010లో 59 కు తగ్గింది.

©KTBS Not to be republished

అయితే, పౌష్టికతలో భారతదేశ పరిస్థితి కలవరపెడుతూ చాలా పెద్ద ప్రమాణంలో పిల్లలు పౌష్టికాహారలోపంతో మరణిస్తున్నారు. జనాభా అధ్యయనపు అంతర్జాతీయ సంస్థ సమీక్షల ప్రకారం 2008-09 లో 40 శాతం పిల్లలు తక్కువ బరువు కలిగినవారున్నారు. అదేవిధంగా సగభాగం గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు కూడా కనబడింది.

***మీకిది తెలిసుండనీ***

*యునిసెఫ్ నివేదిక ప్రకారం ఐదు సంవత్సరాల లోపలి పిల్లల మరణాలలో ఎక్కువ భాగం కల్గియుండి, వారిలో సగం మంది పిల్లలు అపౌష్టికత వలన మరణిస్తున్నారు. ప్రపంచంలోని సుమారు అర్ధం (సగం) ఐదు సంవత్సరాల లోపు పిల్లల మరణాలు కేవలం ఐదు దేశాలలో సంభవిస్తున్నాయి. భారతదేశం, నైజీరియా, కాంగో, పాకిస్తాన్ మరియు చైనా, భారతదేశం ప్రపంచంలోని ఈ మరణాలలో 22% పొందియుండగా, నైజీరియా 13% పొందియుంది.*

భారతీయ జాతీయ ఆరోగ్య పద్ధతి ప్రజల ఆరోగ్య సురక్షత, కుటుంబ సంక్షేమం మరియు పౌష్టికత సమకూర్చు సేవలను మెరుగుపరచు లక్ష్యం కల్గియుంది. అందులోనూ సౌకర్య వంచిత పేదలు మరియు కొండగుట్టల ప్రజల నాణ్యతను అభివృద్ధి పరచడానికి ప్రయత్నం చేయబడుతోంది. ప్రభుత్వం యొక్క ఈ విధానాల వలన ప్రజల నాణ్యత మెరుగుపడింది. నిరీక్షిత జీవిత కాలం పెరుగుతోంది. శిశువుల మరణాల రేటు తక్కువ అవుతోంది. నిరీక్షించిన జీవితకాలం రేటు పెరుగుదల ప్రజల జీవన నాణ్యతలో జరిగిన సంస్కరణలు స్పష్టమైన సూచిక అయింది. తల్లి పిల్లల రక్షణ మొదలగు విధానాల పరిణామం వలన శిశుమరణాల రేటు తక్కువ అవుతోంది.

ఇటీవల జాతీయ ఆరోగ్య అభియానం కింద భారత ప్రభుత్వం శిశువులు మరియు తల్లుల మరణాల రేట్లను తక్కువ చేయడానికి చాలా చర్యలు చేపట్టబడ్డాయి వాటిలో ముఖ్యమైనవి.

1. జనని సురక్షా యోజన కింద సంస్థాగత ప్రసూతిలను (కాన్పులు) ఉత్తేజపరచడం కర్నాటక ప్రభుత్వం కూడా 24×7 ఉచిత అంబులెన్స్ సేవ ద్వారా సంస్థాగత కాన్పులు పెంచడానికి ప్రయత్నిస్తోంది.
2. ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సముదాయ ఆరోగ్య కేంద్రాలు మరియు జిల్లా ఆసుపత్రులను బలవర్ధనం చేసి, వాటిలో కూడా సంపూర్ణ ప్రసూతి మరియు శిశు సంరక్షణా సౌకర్యాలు ఒదిగించబడింది.
3. ప్రజలు ఆరోగ్య సేవలను ఉపయోగించడానికి ఉత్తేజపరచడానికి ఆశా కార్యకర్తల నియామకం.
4. ఆరోగ్యం మరియు పోషణ గురించిన విద్య మరియు చైతన్యపరచి ఆహారంలో ఖనిజాంశాలు ఎక్కువగా ఉండునట్లు చేయు కార్యక్రమాలు.
5. సార్వత్రిక టీకాలీకరణం సాధించి, పిల్లలను బాధిస్తున్న మారణాంతక రోగాల నియంత్రణ.

©KTBS Not to be republished

6. గర్భిణీలు మరియు పిల్లలకు పూరక పౌష్టికాంశాలను సమకూర్చి అపౌష్టికతను తక్కువ చేయడం, సమగ్ర పిల్లల అభివృద్ధి యోజన కూడా దీనికి సేవ చేసింది.

ఈ పద్ధతులన్నియు మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం వృద్ధి చేయడమేగాక మరణాల రేటును ఇంకా తక్కువ చేయడంలో సహాయపడుతాయి.

***ఆరోగ్య సూచనలు***

**ఒక దేశ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడానికి కొన్ని సూచకాలను ఉపయోగిస్తారు. అవి :** నిరీక్షించిన జీవిత కాల రేటు, శిశు మరణాల రేటు పిల్లల మరణాల రేటు మరియు మాతృ మరణాల రేటు.

**నరీక్షించిన జీవిత కాల రేటు :** పుట్టిన ప్రతి బిడ్డ బ్రతుకును రక్షించదగు అందాజు సంవత్సరాలు

**శిశువుల మరణాల రేటు :** ప్రతి వెయ్యిమంది జననంలో ఒక సంవత్సరం లోపల మరణించు శిశువుల సరాసరి సంఖ్య.

**పిల్లల మరణ రేటు :** ప్రతి వెయ్యిమంది జననంలో ఒక సంవత్సరం లోపల మరణించు పిల్లల సరాసరి సంఖ్య.

**మాతృ మరణాల రేటు :** ప్రతి లక్షమంది జననంలో మరణించు తల్లుల సరాసరి సంఖ్య.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ప్రస్తుతం దేశంలోగల ఉత్పాదనా జ్ఞానం, నైపుణ్యం మరియు సామర్థ్యం పొందిన సంపాదించు ప్రజలను ______________ అని పిలుస్తారు.
2. 2011లో భారతదేశ లింగ నిష్పత్తి ______________.
3. భారతదేశంలో జనాభా లెక్కలు ప్రతి ______________ సంవత్సరాల కొకసారి చేయబడుతాయి.
4. ఒక దేశ జనాభా నాణ్యత ______________ మరియు______________ ను ఆధారపడింది.
5. ఒక ఏడాదిలో జన్మించిన ప్రతి వెయ్యిమంది పిల్లల్లో మరణించు శిశువుల సరాసరిని ______________ అంటారు.
6. భారతదేశంలో జననాల రేటు ఎక్కువగా వుండి, మరణాల రేటు______________ అవుతుండటం వలన జనాభా పెరుగుదల రేటు పెరిగింది.

## II కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానమివ్వండి.

1. సంపాదించు ప్రజలగా ఎవరిని గుర్తించబడింది.
2. మానవ వనరు అనగానేమి?
3. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా ఎంత?
4. జనన రేటు అనగానేమి?
5. 2011లో భారతీయ జననాల రేటు 22 మరియు మరణాల రేటు 6 ఉంది. అలాగయితే జనాభా పెరుగుదల రేటు కనుగొనండి.
6. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనసాంద్రత ఎంత?
7. అభివృద్ధి చెందిన దేశాలలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉంది. ఎందుకు?

## III కింది ప్రశ్నలకు ఐదారు వాక్యాలలో సమాధానమివ్వండి.

1. జన సాంద్రత అనగానేమి? ఒక దేశ జనసాంద్రతను ఎలా లెక్కించబడుతుంది?
2. ఉత్పాదనాంగాలలో మానవ పెట్టుబడి అత్యుత్తమమైనది అని ఎందుకు పరిగణించబడుతోంది?
3. మానవ పెట్టుబడిని రూపించడంలో ఆరోగ్యం మరియు విద్యల పాత్ర ఏమిటి?
4. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మాత్రమే జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. కారణాలేమిటి?
5. జనాభా నాణ్యతను పెంచడానికి మీరు ఏ విధానాలు సూచిస్తారు?

## IV కార్యయోజనం

1. ఏదైనా ఒక గ్రామం సందర్శించి, అక్కడి జనాభాను లెక్కించండి. వారిలో స్త్రీలు మరియు పురుషుల సంఖ్యను విభజించి లింగ నిష్పత్తి కనుగొనండి.

©KTBS Not to be republished

# వాణిజ్య అధ్యయనం

## అధ్యాయం-1

# వాణిజ్య నిర్వహణ
# (Management of Business)

**ఈ అధ్యాయంలో మీరు క్రింది అంశాలు తెలుసుకుంటారు.**

- *వ్యాపార నిర్వహణ అర్థం*
- *వ్యాపార నిర్వహణ సూత్రాలు*
- *నిర్ణయ నైపుణ్యం మరియు దాని ప్రక్రియ*
- *నిర్వహణ కార్య క్షేత్రాలు మరియు విస్తరణ.*

వాణిజ్య నిర్వహణ అన్ని సంస్థలకు కూడా అవసరం. అవి పెద్దవిగాని లేదా చిన్నవిగాని, లాభ సహితంగా ఉండని లేదా లాభ రహితంగా ఉండని, ఉత్పాదనా సంస్థలుగాని లేదా అనుత్పాదనా సంస్థలుగాని వాణిజ్య నిర్వహణ అన్వయిస్తుంది.

©KTBS Not to be republished

### నిర్వహణ అర్థం:

'నిర్వహణ' అన్న పదానికి వివిధ అర్థాలు కలవు. సాధారనంగా నిర్వహణ అన్న పదాన్ని ఒక సంస్థ నిర్వహించే వివిధ కార్యకలాపాలు ఒక పద్ధతి అను అర్థంతో ఉపయోగించెదము. నిర్వహణ అన్న పదాన్ని అధ్యయన రంగం లేక విజ్ఞాన శాఖ అన్న అర్థాన్నిచ్చే సందర్భంలో కూడా ఉపయోగించెదము.

జె.ఎల్. హేన్స్ అభిప్రాయం ప్రకారం నిర్వహణ అనగా ఇతరులతో సమర్థవంతంగా పనిచేయించగల నైపుణ్యాన్ని కలిగి ఉండుట. జార్జ్ ఆర్ టెర్రి ప్రకారం - నిర్వహణ అనగా "ప్రజలను మరియు వనరులను ఉపయోగించి సంస్థ లక్ష్యాలను గుర్తించి వాటి సఫలత కొరకై ప్రణాళిక, వ్యవస్థ, ప్రేరణ మరియు నియంత్రణలతో కూడిన ఒక ప్రత్యేకమైన కార్యాచరణ".

పైన పేర్కొనిన నిర్వచనాల ప్రకారం నిర్వహణ అనగా వ్యాపార లక్ష్యాలను సఫలం చేయటానికై ప్రజల ప్రయత్నాలకు సమన్వయ మరియు సహకారాల మూలకంగా ఇతరుల ద్వారా నిర్వహణ అనగా - ప్రణాళిక, వ్యవస్థీకరణ, సిబ్బబంది నియామకం, నిర్దేశనం, సమన్వయపరచుట, నియంత్రిచుట ముఖ్యమైన కార్యక్రమాలు మొత్తం రూపం.

### నిర్వహణ సూత్రాలు (Principles of Management) :

ఒక వ్యాపార సంస్థ ఏ సమస్యలూ లేకుకండా సమర్థవంతంగా వ్యాపారాన్ని నిర్వహించాలంటే కొన్ని నిర్ధిష్టమైన సూత్రాలు అనుసరించవలెను క్రింది సూత్రాలను **హెన్రిఫయోల్** సూచించటం జరిగినది.

1. **పని విభజన :** పనిని విభజించి ఉద్యోగులందరికి కార్యనిర్వహణను. అప్పగించవలెను. పని విభజన అన్నది ఉద్యోగులలో సామర్థ్యాన్ని పెంచటమేకాక, ప్రత్యేకీకరణకు దారితీస్తుంది. ఇది దుర్వినియోగాన్ని తగ్గించి, ఉత్పత్తిని, లాభాన్నిపెంచుతుంది. ఈ సూత్రాన్ని వ్యాపార సంస్థయొక్క అన్ని స్థాయిల్లోనూ ప్రవేశపెట్టాలి.

2. **అధికారము మరియు బాధ్యత :** ఈ సూత్రం అధికారం మరియు బాధ్యతల గురించి వివరించును. ఈ రెండు అంశాలు కార్యనిర్వాహకుడి అధికారాన్ని బాధ్యతను గుర్తుచేయును. ఈ అంశాలు కార్యనిర్వహకుడి తెలివితేటలు, పూర్వ, ప్రస్తుత అనుభవం, నైతిక బాధ్యత మొదలగు వాటో మిశ్రమంగా ఉండును.

3. **క్రమశిక్షణ :** ఈ సూత్రం అన్ని స్థాయిలోను అధికారులు మరియు క్రింది ఉద్యోగుల మధ్య ఉండవలసిన సక్రమమైన క్రమశిక్షణను సూచించును పై అధికారులలో స్పష్టమైన క్రమశిక్షణ నిస్పక్షపాతంగా ఉండవలెను. న్యాయబద్ధమైన దండనలు (penalities) కూడా అన్ని స్థాయిల్లోనూ అవసరాన్ని బట్టి విధించవలెను.

4. **ఏక రూప ఆజ్ఞ:** ఈ సూత్రం ప్రకారం కార్మికులు ఎవరైనా ఉన్నతాధికారి ఆజ్ఞ పాటించాలని సూచిస్తున్నది.

5. **సమైక్య నిర్దేశన :** ఈ సూత్రం ప్రకారం ఒకే రకమైన ధ్యేయాన్ని కల్గిన ప్రతి సముదాయపు కార్యకలాపాలు ఒకే వ్యక్తి అధ్వర్యంలో ఒకే ప్రణాళికను కల్గి ఉండవలెను.

6. **తక్కువ స్థితిలో ఉన్న ఏకైక ఆసక్తి, సామాన్య ఆసక్తి అధీనత :** ఈ సూత్రం ప్రకారం నిర్వాహకులు ఉద్యోగులలో ఉన్న భిన్న అభిప్రాయాలను తగ్గించి, సంస్థ సామాన్య లక్ష్యాల సాధనలో ఆటంకాలు రాకుండా చూసుకోవాలి.

7. **ఉద్యోగుల వేతనాలు :** వేతనం, వేతన చెల్లింపు పద్ధతులు స్పష్టంగా ఉండి ఉద్యోగులకు ఎక్కువ సంతృప్తిని కలిగించాలి.

8. **కేంద్రీకరణ:** ఈ సూత్రం ప్రకారం అధికారం కేంద్రీకరించబడితే, వ్యాపారసంస్థకు అధిక ప్రతిఫలం లభించును.

9. **తరతమ వర్గవ్యవస్థ వరస: (Scalarchain):** అ సూత్రం ప్రకారం ప్రతి సంస్థలోనూ అధికార వర్గంలో వివిధ స్థాయిలలో అనగా పై అధికారులకు వారి సబార్డినేట్లకు మధ్య మంచి అవగాహన ఉండవలెను. పైస్థాయి అధికారులకు వారి క్రిందిస్థాయి ఉద్యోగులపై ఉండే అధికార క్రమం, బాధ్యత ప్రతి స్థాయిలోనూ స్పష్టంగా ఉండవలెను.

10. **సమానత్వం:** ఈ సూత్రం ప్రకారం పై అధికారులు మరియు సిబ్బందికి మధ్యన పరస్పర సహకారం, అనుకూలత గుణాలు కల్గి ఉండవలెను.

11. **సిబ్బంది ఉద్యోగావధి సుస్థిరత:** నిర్వాహకులు వారి దగ్గర పనిచేసే సిబ్బందికి ఉద్యోగ సుస్థిరతను కల్పించవలెను. ఉద్యోగ అస్థిరత అన్నది కార్యనిర్వాహకుల అసమర్థత ఫలితం, సిబ్బంది పదే పదే మారుతూ ఉండటము అన్నది కార్యనిర్వాహకులు అసమర్థతకు దారితీయును.

Not to be republished ©KTBS

**12. చొరవ: (Initiative)** సంస్థ తీసుకునే చొరవ లేక ముందడుగు సంతృప్తికరంగా ఉండవలెను. కార్యనిర్వాహకులు ప్రాథమిక ప్రణాళికలను సరి అయిన మార్గంలో అమలు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండవలెను.

**13. సమైక్యతా బలం: (Espirate de-corps)** ఈ సూత్రం ప్రకారం ఒక సంస్థలో పనిచేయు అందరు ఉద్యోగులు సంఘటనాత్మక అవగాహనతో, పరస్పర సంప్రదింపులతో ఒక జట్టుగా ఏర్పడి నిర్వహణలో పాలుపంచుకొనవలెను.

**విధులకు సంబంధించిన నిర్వహణ (Functional areas of Management):**

నిర్వహణ అనగా ఇతరుల ప్రయత్నాల ద్వారా పనులు చేయించుకోగలగడం. ఇతరుల ద్వారా పనులు చేయించాలంటే నిర్వాహకులు కొన్ని కార్యాలను క్రమశిక్షణతో పాటించవలసి ఉంటుంది. ఈ క్రమశిక్షణతో కూడిన కార్యకలాపాలను నిర్వహణ విధులు అని అంటారు.

నిర్వహణ విధులను వివిధ శఅఖలుగా విభజింపవచ్చును. అవి ఏవనగా

1) ప్రణాళిక (planning)
2) వ్యవస్థీకరణ (organising)
3) సిబ్బంది నియామకం(staffing)
4) నిర్దేశనం (directing)
5) సమనవయం (co-ordinating)
6) నియంత్రణ (controlling)

**1. ప్రణాళిక :** నది కార్యనిర్వాహకుల ముఖ్యమైన విధి. ప్రణాళిక అనగా ఒక నిర్ణీత కాలావధిలో భవిష్యత్తుకు సంబందించిన కార్యక్రమాలను ముందుగానే నిర్ణయించుట. ప్రణాళిక ప్రక్రియలో నిర్ణయాత్మక వ్యవస్థీకరణ ఉద్దేశ్యాలు, ప్రనాళిక రచన, వ్యూహం, కార్యాచరణ విధానం, కార్యక్రమాలు, పద్దతులు మరియు నియమిత కాల వివరాల పట్టిక మొదలగునవి చేర్చవలెను.

**2. వ్యవస్థీకరణ:** ఈ ప్రక్రియలో మానవశక్తిని మరియు భౌతిక వనరులను ఒక్కచోట చర్చటం జరుగును. కొన్ని భౌతిక వనరులను, మరియు మానవ వనరుల/ఒకచోట చర్చచి పనిచేయించి ఆ సంస్థ ద్యేయాలను నెరవేర్చుటమే వ్యవస్థీకరణ ముఖ్య ఉద్దెస్యం. ఒక ప్రతయినిధిని నియమించి, ఆయా పదవులలో ఉన్న అదికారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి వేరు వేరు స్థాయిలలో సిబ్బందిని సమన్వయ పరచి కార్యక్రమాన్ని నిర్వర్తించుటకు అవకాశం కల్పించుట కూడా ఈ అంశంలో చేరి ఉన్నది.

**3. సిబ్బంది నియామకం:** ఈ విధి నిర్వహణలో, భర్తీచేయుట, ఎంపిక, నిర్ధిష్ట స్థానంలో నియమించుట, శిక్షణ మరియు వారి అభివృద్ధి మొ.నవి ముఖ్యమైనవి.

**4. నిర్దేశనం :** కార్యనిర్వహక విధులలో గురిచూపించటం ఒక ముఖ్యమైన విధి. సిబ్బందికి అవసరమైన సూచనలివ్వటం, మార్గనిర్దేశన నిచ్చి, పరిశీలనచేసి, మరియు సంస్థ సిబ్బందికి వారు పనిచేయు సంస్థ లక్ష్యాలు నెరవేర్చటానికి సహకరించవలెను.

**5. సమన్వయ పరచుట :** వివిధ విభాగాల కార్యకలాపాల మధ్య సామరస్య పూరకమైన ఐక్యతతో కావలసిన ఫలితాలను పొందవలెను.

©KTBS Not to be republished

**6. నియంత్రించుట** : ఇది ఒక ముఖ్యమైన కార్యనిర్వహక విధి, ఇది అన్ని కార్యనిర్వాహక కార్యకలాపాలకు వర్తిస్తుంది. ఇది కార్యనిర్వాహకులు ఇతర విధులను నియంత్రిస్తుంది. ఈ విధిని అన్ని సంస్థల అధికారులు నిర్వర్తిసచవలెను. నియంత్రణ యొక్క ముఖ్యమైన ధ్యేయాల పరిధి:-

ఎ) సంస్థలో క్రమశిక్షణతో కూడిన ఒక వాతావరణాన్ని ఏర్పరచి, సంస్థ కార్యకలాపాలు నిర్విఘ్నంగా సామరస్యంతో సాగిపోవటానికి అవకాశం కల్పించుట.

బి) ముందుగా నిర్ణయించిన ప్రణాళికల ప్రకారం వర్తమానంలో నిర్వహణను ధృవీకరించి భద్రపరచుట.

సి) సంస్థయొక్క సంపూర్ణ సామర్థ్యాన్ని పెంచటానికి సాధన చేయుట.

**సంస్థ కార్యకలాపాలలో నిర్ణయాలు**

ఒక సంస్థ కార్యకలాపాలలో నిర్ణయాలు తీసుకుకనే ప్రక్రియ మానసికమైనది. ఈ మానసిక ప్రక్రియద్వారా వివిధ కార్యకలాపాలకు సంబంధించిన ముఖ్యమైన సరియైన ఉత్తమైన నిర్ణయాలు తీసుకోబడును.

**నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం: (Decision making) :** ప్రతి వ్యాపార సంస్థకూ కొన్ని లక్ష్యాలు, కొనిలు ఉండును. ఈ ఉద్దేశాలు లక్షాలను, ధ్యేయాలను సాధించటానికై వ్యాపార సంస్థలు నిర్ణయాలు తిసుకోవలసి వస్తుంది. ఒక చిన్న విషయాలనికి సంబందించి కూడా ఎన్నో ప్రత్యామ్నాయాలు ఉండును. ఉదా: ఒక వ్యాపారస్తుడు తన సరుకులను రవాణా చేయటానికో ఒక నిర్ణయాన్ని తీసుకోవలసి ఉండును, అనగా ఏ రవాణా సౌకర్యాన్ని ఉపయోగించాలి, లారీ, టెంపో, రైలు, విమానం వీటిలో దేనిని ఉపయోగించి సరుకులు రవాణా చేయవలెను అన్న నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంటుంది. అతడు ఈ ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలలో సరి అయినదాన్ని ఎంచుకోవలెను. దాని వలన తక్కువ ఖర్చుతో మితవ్యయంతో అతడు తన సరుకులను రవాణా చేయగలుగుతాడు. ఇది ఆ వ్యాపారి తీసుకునే సరిఅయిన నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది, కనుక నిర్ణయాలు తీసుకోవటం వ్యాపారంలో అత్యంత అవసరం

ఈ నాడు భారత దేశంలో ప్రగతిచెందిన వివిధ రకాల సంస్థలు ఎన్నో సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. రాబోవు సంవత్సరల్లో ఇంకా ఎన్నో... సంస్థలు ఏర్పడతాయి. వివరణతో కూడిన సంఘటన పెరిగినది. అందువలన నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం ఎంతోఉంది. నిర్ణయం తీసుకునే ప్రక్రియ రెండు రకాలుగా విభజింపబడినది అవి ఏవనగా

1. వ్యక్తిగత నిర్ణయాలు 2) సమగ్ర నిర్ణయాలు.

ఏక వ్యక్తి నిర్వహించే ఒక చిన్న వ్యాపార సంస్థలో ఒక్క వ్యక్తి నిర్ణయాలకే ప్రాముఖ్యత ఉంటుంది. దీనిని వ్యక్తిగత నిర్ణయం అని అంటారు. ఈ నిర్ణయాలు ఒక వ్యక్తి నిర్ణయ సామర్థ్యం మీద ఆధారపడి ఉంటాయి.

అవి భాగస్వామ్య సంస్థలు, జాయింట్ పెట్టుబడి సంస్థలు, సహకార సంఘాలు తీసుకొను నిర్ణయాలవుతాయి.

©KTBS Not to be republished

**నిర్ణయాలు తిసుకోవటంలో పాటించాల్సిన ముఖ్యమైన అంశాలు :**

- లక్ష్య స్థాపన
- కార్య నిర్వచన
- ప్రత్యామ్నాయాల కొరకు వెతుకుట
- ప్రణాళికలను ఫలవంతం చేయుట
- తర్కబద్ధమేన మరియు సహేతుకమైన ఉద్దేశ్యాలు
- పరిస్థితి సమీక్షించుట
- మూల్యాంకనం.

**నిర్ణయ ప్రక్రియ-ప్రాముఖ్యత** : నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ వ్యాపార సంస్థలలో ఎన్నో సమస్యలను పరిష్కరించును. సరి అయిన సమయాన సరి అయిన నిర్ణయం తీసుకోగలిగితే సంస్థలాభాన్ని అర్జించగలదు. తప్పు నిర్ణయం నష్టానికి దారితీస్తుంది. ఒక నిర్ణయాన్ని తీసుకునే సమయాన క్రింది అంశాలు దృష్టిలో ఉంచుకోవాలి, సమయం, అనుభవం, ఉత్తమ నిర్ణయం, (జ్ఞానం), స్థిరత్వం, ధైర్యం, స్పష్టత.

సమస్య పరిష్కారం నేరుగా నిర్ణయంతో ముడిపడి ఉంటుంది. సమస్య పరిష్కారంలో నిర్ణయం తీసుకునేటపుడు కొన్ని అంశాలు గుర్తుంచుకోవలెను. అవి ఏవనగా

- సమస్య విశ్లేషణ
- కార్యక్రమ ప్రణాళిక
- ధైర్యం, ఓపిక కలిగి ఉండటం
- ముందుచూపు
- సత్వర, ఉత్తమ నిర్ణయం తీసుకోగల సమర్థత

## అభ్యాసాలు

**I క్రింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానం రాయండి.**

1. నిర్వహణ అనగానేమి?
2. నిర్ణయ ప్రక్రియ అనగా ఏమి?
3. వ్యక్తిగత నిర్ణయం మరియు సమగ్ర నిర్ణయం అనగా ఏమి?
4. నిర్వహణ సూత్రాలలో అధికార మరియు బాధ్యతాయుత సూత్రాలేవి?

**II క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. హెన్రీ ఫయోల్ సూచించిన నిర్వహణ సూత్రాలు ఏవి?
2. నిర్వహణ విధులేవి పేరొకనండి.

©KTBS Not to be republished

3. అధికారం మరియు బాధ్యత, తారతమ్య వర్గవ్యవస్థ వరస మరియు కేంద్రీకరణల నిర్వహణ సూత్రాలు వివరించండి.

4. వ్యాపార నిర్వహణలో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎందుకు?

5. నిర్ణయం ప్రక్రియ ముఖ్య అంశాలు ఏవి?

6. నిర్ణయాలు తీసుకునే సమయాన గుర్తుంచుకోవలసిన అంశాలు ఏవి?

7. ప్రణాళిక మరియు వ్యవస్థీకరణ నిర్వహణ విధులు. నిర్వహణయొక్క ముఖ్య కార్యక్షేత్రాలలో వహించు పాత్ర ఏమిటి?

8. కార్యనిర్వాహక వర్గపు పరిదుల్లో ప్రణాళిక, నిర్వహణలు చాలా ముఖ్యం ఎలా?

9. నియంత్రణయొక్క ముఖ్య ఉద్దేశ్యాలేమిటి?

10. నిర్దేశనం మరియు సమన్వయం రెండూ వ్యాపార నిర్వహణలో ఎలా ప్రముఖ పాత్రలు వహిస్తున్నాయి?

**III కార్యాచరణం**

1. మీరు నివసించే ప్రాంతంలో ఉన్న ఒక టోకువర్తకుడు (Sole trader) కలిసి, అతడు తన వ్యాపారంలో ప్రతిరోజు నిర్ణయాలు ఏ విధంగా తీసుకుంటాడో విచారించి ఒక వ్యాసం వ్రాయండి

✦✦✦✦✦

©KTBS Not to be republished